తర్పణములను, హోమములను చేయుదురో, బ్రాహ్మణులను భోజనములతో, దానములతో తృప్తిపఱచుదురో, ఎవరైతే నిన్ను పూజించుటకంటెను తమగురువులను ఎక్కువభక్తిభావముతో సేవించెదరో- (చౌ॥ 1-4)

దో- సబు కరి మాగహిఁ ఏక ఫలు, రామ చరన రతి హోఉ ।
తిన్హ కేఁ మన మందిర బసహు, సియ రఘునందన దోఉ ॥ 129 ॥

ఈ పనులను అన్నింటిని చేయుచునే 'శ్రీరామ చరణముల యందే ఎల్లప్పుడును మాకు భక్తియుండును గాక' అను ఏకైకఫలమును ఆశించువారి హృదయములనెడి మందిరముల యందే నీవు సీతాలక్ష్మణసమేతుడవై నివసింపుము.(1) (దో॥ 129)

చౌ- కామ కోహ మద మాన న మోహా । లోభ న ఛోభ న రాగ న ద్రోహా ॥
జిన్హ కేఁ కపట దంభ నహిఁ మాయా । తిన్హ కేఁ హృదయ బసహు రఘురాయా ॥ 1 ॥
సబ కే ప్రియ సబ కే హితకారీ । దుఖ సుఖ సరిస ప్రసంసా గారీ ॥
కహహిఁ సత్య ప్రియ బచన బిచారీ । జాగత సోవత సరన తుమ్హారీ ॥ 2 ॥
తుమ్హహి ఛాడి గతి దూసరి నాహీఁ । రామ బసహు తిన్హ కే మన మాహీఁ ॥
జననీ సమ జానహిఁ పరనారీ । ధను పరావ బిష తేఁ బిష భారీ ॥ 3 ॥
జే హరషహిఁ పర సంపతి దేఖీ । దుఖిత హోహిఁ పర బిపతి బిసేషీ ॥
జిన్హహి రామ తుమ్హ ప్రానపిఆరే । తిన్హ కే మన సుభ సదన తుమ్హారే ॥ 4 ॥

కామము, క్రోధము, మదము, అభిమానము, మోహము, లోభము, క్షోభము, రాగము, ద్వేషము, కపటము, దంభము, మాయ, అనునవి మచ్చునకైన లేని మనస్సులుగలవారి హృదయములలో నీవు నివసింపుము. అందఱికిని ప్రీతిపాత్రులు, హితకారులు, సుఖదుఃఖములను మానావమానములను సమానముగా భావించువారు, సత్యమునే గ్రహించి, బాగుగా ఆలోచించి ప్రియముగ పలికెడివారు, నిద్రించునపుడును, మేల్కొనియున్నప్పుడును నిన్నే శరణుజొచ్చువారు, నిన్ను తప్ప వేరెవరినిఆశ్రయింపనివారు, పరస్త్రీలను తల్లులవలెను పరధనమును విషము వలెను భావించువారు మహాత్ములు- అట్టివారి హృదయములలో నివసింపుము. ఇతరుల అభివృద్ధిని జూచి సంతోషపడువారు, ఇతరుల దుఃఖములనుగాంచి మిక్కిలి బాధపడు వారు, నిన్ను ప్రాణాధికముగా భావించి సేవించు వారు ధన్యాత్ములు. అట్టివారి హృదయములే నీకు నివాస స్థానములు. (చౌ॥ 1-4)

దో- స్వామి సఖా పితు మాతు గుర, జిన్హ కే సబ తుమ్హ తాత ।
మన మందిర తిన్హ కేఁ బసహు, సీయ సహిత దోఉ భ్రాత ॥ 130 ॥

1. కమలాక్షునర్చించుకరములు కరములు- ఆంధ్రమహాభాగవతము సప్తమస్కంధము - పద్యము. 169 - పోతన ప్రణీతము

ప్రభూ! స్వామి, మిత్రుడు, తల్లి, తండ్రి, గురువు, సర్వము నీవేయని భావించు మనస్సులుగలవారి హృదయమందిరములలో నీవు సీతాలక్ష్మణ సమేతుడవై నివసింపుము. (దో॥ 130)

చౌ- అవగున తజి సబ కే గున గహహీఁ । బిప్ర ధేను హిత సంకట సహహీఁ ॥
నీతి నిపున జిన్హ కఇ జగ లీకా । ఘర తుమ్హార తిన్హ కర మను నీకా ॥ 1 ॥
గున తుమ్హార సముఝఇ నిజ దోసా । జెహి సబ భాఁతి తుమ్హార భరోసా ॥
రామ భగత ప్రియ లాగహిఁ జేహీ । తెహి ఉర బసహు సహిత బైదేహీ ॥ 2 ॥
జాతి పాఁతి ధను ధరము బడాఈ । ప్రియ పరివార సదన సుఖదాఈ ॥
సబ తజి తుమ్హహి రహఇ ఉర లాఈ । తెహి కే హృదయఁ రహహు రఘురాఈ ॥ 3 ॥
సరగు నరకు అపబరగు సమానా । జహఁ తహఁ దేఖ ధరేఁ ధను బానా ॥
కరమ బచన మన రాఉర చేరా । రామ కరహు తెహి కేఁ ఉర డేరా ॥ 4 ॥

ఇతరులదోషములను ఏ మాత్రము పట్టించుకొనక, కేవలము వారిసద్గుణములనే స్వీకరించువారు, నీతి నైపుణ్యములద్వారా జగత్తునందు నియమనిబంధనలను నిల్పెడివారు, ఎన్ని కష్టములకైనను ఓర్చుకొని గోబ్రాహ్మణరక్షణకై పాటుపడువారు సుకృతాత్ములు. అట్టి వారి హృదయములలో నివసింపుము. గుణములు నీవిగా దోషములు తమవిగా భావించువారు, నీమీద అనన్యభక్తి గలిగి, నీ భక్తులను ప్రేమించువారు ధన్యజీవులు. అట్టి వారి హృదయములలో సీతాదేవితోగూడి నివసింపుము. తమజాతిని, బంధువులను, సంపదలను, లౌకికములైన సర్వధర్మములను, కీర్తి ప్రతిష్ఠలను, ప్రియపరివారములను , గృహసుఖసంతోషములను వదలి, కేవలము నిన్ను తమలో నిలుపుకొనువారిహృదయములే నీకు నివాసస్థానములు. ధనుర్బాణధారులైన మిమ్ములనే సర్వత్ర దర్శించువారు, స్వర్గ నరక, మోక్షములను సమానముగా భావించు వారు, మనోవాక్కాయ కర్మలచే మీకు దాసులు ఐన వారు పరమభక్తులు. అట్టి వారి హృదయములలో నివసింపుము. (చౌ॥ 1-4)

దో- జాహి న చాహిఅ కబహుఁ కఛు, తుమ్హ సన సహజ సనేహు ।
బసహు నిరంతర తాసు మన, సో రాఉర నిజ గేహు ॥ 131 ॥

నీపై సహజప్రేమ గలిగి, ఇంకేమియు అపేక్షింపనివానిమనస్సులోనే నీవు నిరంతరము నివాసము చేయుము- అదియే నీ నిజనివాసము." (దో॥ 131)

చౌ- ఏహి బిధి మునిబర భవన దెఖాఏ । బచన సప్రేమ రామ మన భాఏ ॥
కహ ముని సునహు భానుకులనాయక । ఆశ్రమ కహఉఁ సమయ సుఖదాయక ॥ 1 ॥
చిత్రకూట గిరి కరహు నివాసూ । తహఁ తుమ్హార సబ భాఁతి సుపాసూ ॥
సైలు సుహావన కానన చారూ । కరి కేహరి మృగ బిహగ బిహారూ ॥ 2 ॥
నదీ పునీత పురాన బఖానీ । అత్రిప్రియా నిజ తపబల ఆనీ ॥
సురసరి ధార నాఉఁ మందాకిని । జో సబ పాతక పోతక డాకిని ॥ 3 ॥

అత్రి ఆది మునిబర బహు బసహీం । కరహిం జోగ జప తప తన కసహీం ॥
చలహు సఫల శ్రమ సబ కర కరహూ । రామ దేహు గౌరవ గిరిబరహూ ॥ 4 ॥

ఈ విధముగా మునిశ్రేష్ఠుడైన వాల్మీకి శ్రీరామచంద్రుని నివాసస్థానములను దెల్పెను. ప్రేమపూర్ణములైన ఆ వచనములు శ్రీరామునకు మిక్కిలి ప్రీతిని గూర్చెను. మఱల ముని పల్కెను. "ఓ సూర్యకులతిలకా! నీకు ఒక సుఖప్రదమైన స్థానమును దెలిపెదను. నీవు చిత్రకూట పర్వతముపై నివసింపుము. నీకు కావలసిన వసతులన్నియును అచట గలవు. ఆ పర్వతము మిక్కిలి మనోహరమైనది. ఏనుగులు, సింహములు, జింకలు, పక్షులు నిర్భయముగా విహరించు ఆ వనము అతి రమణీయమైనది. అత్రిమహర్షిపత్నియైన అనసూయాదేవి తన తపః ప్రభావముచే రప్పించిన పవిత్రమందాకినీనది అచటగలదు. అది పురాణ ప్రసిద్ధమైనది. అది గంగానదియొక్క ఒక పాయ. ఢాకిని పసిబాలురను భక్షించినంత అవలీలగా పాపహారిణియైన ఈ పవిత్ర మందాకిని గోహత్యాది సమస్తఘోరపాపములను సైతము హరించును. యోగము, జపము, తపస్సులచే తమ శరీరములను తపింపజేయు 'అత్రి' మొదలగు పెక్కుమందిఋషులు అచటనే నివసింతురు. శ్రీరామా! అచటికి వెళ్లి, వారి తపస్సులను సఫలమొనర్చుము. చిత్రకూట పర్వత గౌరవమును పెంచుము." (చౌ॥ 1-4)

దో- చిత్రకూట మహిమా అమిత, కహీ మహాముని గాఇ।
ఆఇ నహాఏ సరిత బర, సియ సమేత దౌఉ భాఇ ॥ 132 ॥

వాల్మీకిమహాముని చిత్రకూటపర్వతముయొక్క అపారమహిమలను వర్ణించెను. సోదరులిద్దఱును సీతాదేవితో గూడి, ఆ పర్వతమును జేరి, మందాకినీపవిత్రజలములలో స్నానములు చేసిరి. (దో॥ 132)

చిత్రకూట నివాసము

చౌ- రఘుబర కహేఉ లఖన భల ఘాటూ । కరహు కతహుఁ అబ ఠాహర ఠాటూ ॥
లఖన దీఖ పయ ఉతర కరారా । చహుఁ దిసి ఫిరేఉ ధనుష జిమి నారా ॥ 1 ॥
నదీ పనచ సర సమ దమ దానా । సకల కలుష కలి సాఉజ నానా ॥
చిత్రకూట జను అచల అహేరీ । చుకఇ న ఘాత మార ముఠభేరీ ॥ 2 ॥
అస కహి లఖన ఠాఉఁ దెఖరావా । థలు బిలోకి రఘుబర సుఖు పావా ॥
రమేఉ రామ మను దేవన్హ జానా । చలే సహిత సుర థపతి ప్రధానా ॥ 3 ॥
కోల కిరాత బేష సబ ఆఏ । రచే పరన తృన సదన సుహాఏ ॥
బరని న జాహిం మంజు దుఇ సాలా । ఏక లలిత లఘు ఏక బిసాలా ॥ 4 ॥

రఘునాథుడు పలికెను. "లక్ష్మణా! ఈ నదీతీరము మిక్కిలి చూడముచ్చటగా నున్నది. ఇచ్చటనే ఒకచోట మనము ఉండుటకు ఏర్పాటు చేయుము. లక్ష్మణుడు పయస్వినీ(మందాకినీ) నదికి ఉత్తర దిశయందు నాలుగువైపుల విల్లువలె ప్రవహించు కాలువగల ఒక ఎత్తైన ప్రదేశమును జూచెను. "నదియే ఈ ధనుస్సు యొక్క అల్లెత్రాడు. శమదమదానములు బాణములు. కలియుగ పాపములు దానివేటజంతువులు. చిత్రకూటపర్వతమే ఒక మొక్కవోని

వేటగాడు. ఈ ధనుస్సుతో చిత్రకూటము చాటుమాటుగా గాక ఎదురుగానుండియే వేటాడును. కొట్టికొట్టి వాటిని పారద్రోలును. దానిగురి తప్పదు" అని పలుకుచు లక్ష్మణుడు ఆ స్థలమును రామునకు చూపించెను. ఆస్థలమును గాంచి శ్రీరాముడు సంతసించెను. శ్రీరాముని మనస్సును ఆ స్థలము తృప్తి పఱచినదని తెలిసికొనిన దేవతలు తమశిల్పియైన విశ్వకర్మను తోడ్కొని అచటికి వచ్చిరి. వారందఱును కోలుల, భిల్లుల వేషములలో వచ్చి, ఆకులతో గడ్డితో రమణీయములైన కుటీరములను రెండింటిని నిర్మించిరి. వాటిలో ఒకటి చిన్నది. రెండవది పెద్దది. (చౌ॥ 1-4)

దో- లఖన జానకీ సహిత ప్రభు, రాజత రుచిర నికేత।
సోహ మదను ముని బేష జను, రతి రితురాజ సమేత॥ 133 ॥

ఆ సుందరపర్ణకుటీరములయందు శ్రీరామచంద్రుడు సీతాలక్ష్మణులతో మదనుడే మునివేషమును దాల్చి, తన భార్యయైన రతీదేవితో, స్నేహితుడగు వసంతునితో గూడి ఉన్నాడా? అనునట్లు శోభాయమానుడైయుండెను. (దో॥ 133)

మాసపారాయణము-పదునేడవ విరామము

చౌ- అమర నాగ కిన్నర దిసిపాలా। చిత్రకూట ఆఏ తెహి కాలా॥
రామ ప్రనాము కీన్హ సబ కాహూ। ముదిత దేవ లహి లోచన లాహూ॥ 1 ॥
బరషి సుమన కహ దేవ సమాజూ। నాథ సనాథ భఏ హమ ఆజూ॥
కరి బినతీ దుఖ దుసహ సునాఏ। హరషిత నిజ నిజ సదన సిధాఏ॥ 2 ॥
చిత్రకూట రఘునందను ఛాఏ। సమాచార సుని సుని ముని ఆఏ॥
ఆవత దేఖి ముదిత మునిబృందా। కీన్హ దండవత రఘుకుల చందా॥ 3 ॥
ముని రఘుబరహి లాఇ ఉర లేహీం। సుఫల హోన హిత ఆసిష దేహీం॥
సియ సౌమిత్రి రామ ఛబి దేఖహిం। సాధన సకల సఫల కరి లేఖహిం॥ 4 ॥

ఒకనాడు దేవతలు, నాగులు, కిన్నరులు, దిక్పాలురు చిత్రకూటమునకు వచ్చిరి. వారికి శ్రీరాముడు ప్రణామములాచరించెను. ఆనందముతో వారిని దర్శించి దేవతలుగూడ తమనేత్ర సాఫల్యముల నొందిరి. వారు పుష్పములను గురిపించి, "ప్రభూ! సర్వరక్షకులైన మీ నీడలో మేము భద్రముగానుంటిమి. సర్వసమర్థులైన మీ రక్షణలో నుండుటచే మా గౌరవము ఇనుమడించినది. మా మనస్సులు స్తిమిత పడినవి" అని పలుకుచు, వారి కష్టములను ఏకరువు పెట్టిరి. శ్రీరాముని అనునయవాక్యములకు వారు తృప్తి చెంది, వెళ్లిపోయిరి. శ్రీరాముడు చిత్రకూటమునకు వచ్చిన వార్తను విని, పెక్కుమందిమునులు అచటికి చేరిరి. రఘువంశ చంద్రుడు ప్రసన్నచిత్తులైన ఆ మునులకు నమస్కరించెను. వారు ఆయనను గాఢాలింగములతో ఆదరించి, ఆశీర్వదించిరి. శ్రీ సీతారామ లక్ష్మణుల సౌందర్యములకు ముగ్ధులై తమ తపస్సులు ఫలించినవని భావించిరి. (చౌ॥ 1-4)

దో- జథాజోగ సనమాని ప్రభు, బిదా కిఏ మునిబృంద।
కరహిం జోగ జప జాగ తప, నిజ ఆశ్రమన్హి సుఛంద॥ 134 ॥

శ్రీరామచంద్రుడు వారిని సముచితగౌరవాదరములతో సమ్మానించి పంపెను. వారు తమఆశ్రమములకు వెళ్లి, నిరాటంకముగా తమయోగజపయజ్ఞములలో తపస్సులలో నిమగ్నులైరి. (దో॥ 134)

చౌ- యహ సుధి కోల కిరాతన్హ పాఈ । హరషే జను నవ నిధి ఘర ఆఈ ॥
కంద మూల ఫల భరి భరి దోనా । చలే రంక జను లూటన సోనా ॥ 1 ॥
తిన్హ మహఁ జిన్హ దేఖే దోఉ భ్రాతా । అపర తిన్హహి పూఁఛహిఁ మగు జాతా ॥
కహత సునత రఘుబీర నికాఈ । ఆఇ సబన్హి దేఖే రఘురాఈ ॥ 2 ॥
కరహిఁ జోహారు భేంట ధరి ఆగే । ప్రభుహి బిలోకహిఁ అతి అనురాగే ॥
చిత్ర లిఖే జను జహఁ తహఁ ఠాఢే । పులక సరీర నయన జల బాఢే ॥ 3 ॥
రామ సనేహ మగన సబ జానే । కహి ప్రియ బచన సకల సనమానే ॥
ప్రభుహి జోహారి బహోరి బహోరీ । బచన బినీత కహహిఁ కర జోరీ ॥ 4 ॥

అడవులలో నున్న కోలులు కిరాతులు ఈ సమాచారమును విని, నవనిధులు తమ ఇండ్లకు వచ్చినంతగా పొంగిపోయిరి. కందమూలఫలములను దొన్నెలలో దీసికొని, అత్యుత్సాహముతో నిర్ధనుడు బంగారు గనిని దోచుకొనుటకై పరుగులు దీసినట్లు, వారు బారులుదీర్చి, శ్రీరాముని గాంచుటకై పరుగెత్తిరి. అనగా వారు శ్రీరాముని అనుగ్రహరూపమైన బంగారమును దోచుకొనుటకై పరుగుదీసిరి. శ్రీరామలక్ష్మణులను ఇదివఱకే చూచినవారిని ఇతరులు త్రోవలో వారిని గూర్చి అడుగుచుండిరి. శ్రీరాముని అందచందములను గూర్చి మార్గమున చర్చించుకొనుచు వారందఱును వచ్చి రఘునాథుని జూచిరి. వారు తాము తెచ్చిన కానుకలను ప్రభువు ముందఱునుంచి, నమస్కరించి అతిప్రేమతో శ్రీరాముని జూడసాగిరి. ఎక్కడివారక్కడనే బొమ్మల వలె నిలిచిపోయిరి. వారి శరీరములు పులకరించెను. కన్నుల ప్రేమాశ్రువులు వరదలై పాఱెను. శ్రీరాముడు తనయెదుట ప్రేమమగ్నులైయున్న వారినందఱిని ప్రియవచనములతో గౌరవించెను. వారు శ్రీరామచంద్రునకు పదే పదే ప్రణమిల్లి, అంజలి ఘటించి వినయముతో పలికిరి. (చౌ॥ 1-4)

దో- అబ హమ నాథ సనాథ సబ, భఏ దేఖి ప్రభు పాయ ।
భాగ హమారేఁ ఆగమను, రాఉర కోసలరాయ ॥ 135 ॥

"ప్రభూ! మీ పాదదర్శనముతోడనే మాకుకొండంతఅండ లభించినది. మా భాగ్యవశమున మీరు ఇచటికి ఏతెంచితిరి. (దో॥ 135)

చౌ- ధన్య భూమి బన పంథ పహారా । జహఁ జహఁ నాథ పాఉ తుమ్హ ధారా ॥
ధన్య బిహగ మృగ కాననచారీ । సఫల జనమ భఏ తుమ్హహి నిహారీ ॥ 1 ॥
హమ సబ ధన్య సహిత పరివారా । దీఖ దరసు భరి నయన తుమ్హారా ॥
కీన్హ బాసు భల ఠాఉఁ బిచారీ । ఇహాఁ సకల రితు రహబ సుఖారీ ॥ 2 ॥

హమ సబ భాఁతి కరబ సెవకాఈ । కరి కేహరి అహి బాఘు బరాఈ ॥
బన బేహడ గిరి కందర ఖోహా । సబ హమార ప్రభు పగ పగ జోహా ॥ 3 ॥
తహఁ తహఁ తుమ్హహి అహేర ఖెలాఉబ । సర నిరఝర జలఠాఉఁ దెఖాఉబ ॥
హమ సేవక పరివార సమేతా । నాథ న సకుచబ ఆయసు దేతా ॥ 4 ॥

ప్రభూ! మీరు పాదముమోపినభూమి, అరణ్యములు, మార్గములు, పర్వతములు ధన్యములు. వనములలో సంచరించు పశు పక్ష్యాదులు గూడ ధన్యజీవులు. ఏలనన వాటి జన్మలు మీ దర్శనముచే సఫలములైనవి. కనుల పండువుగా మిమ్ములను దర్శించిన మేమందఱము మా కుటుంబములతో గూడ పునీతుల మైతిమి. మీరు నివసించుటకు మంచి చోటును ఎన్నుకొంటిరి. అన్ని కాలములలో (సర్వదా) ఇచట మీరు సుఖముగా ఉందురు. ఏనుగులు, సింహములు, సర్పములు, పులులు మొదలగువాటిప్రమాదములనుండి రక్షణపొందుటలో మేము తోడుగానుండి మిమ్ము సేవించుచుందుము. ఇక్కడి కీకారణ్యములను, పర్వతములను, గుహలను, లోయలను మేము అడుగడుగునను ఎఱుగుదుము. వేటాడుటకు మిమ్ము వేర్వేఱు ప్రదేశములకు తీసికొని వెళ్ళెదము. సరస్సులు, జలపాతములు మొదలగు జలాశయములను మీకు చూపగలము. మేము, మా పరివారములు మీకు సేవకులము. ప్రభూ! మమ్ములను ఆజ్ఞాపింపుడు. సంకోచింప వలదు- (చౌ॥ 1-4)

దో- బేద బచన ముని మన అగమ, తే ప్రభు కరునా ఐన ।
బచన కిరాతన్హ కే సునత, జిమి పితు బాలక బైన ॥ 136 ॥

వేదములు గూడ వర్ణింపలేని, మునుల మనస్సులకును గ్రాహ్యము గాని కరుణానిధియైన ప్రభువు వారి మాటలను తండ్రి బాలురమాటలనువలె ప్రేమతో వినెను. (దో॥ 136)

చౌ- రామహి కేవల ప్రేము పిఆరా । జాని లేఉ జో జాననిహారా ॥
రామ సకల బనచర తబ తోషే । కహి మృదు బచన ప్రేమ పరిపోషే ॥ 1 ॥
బిదా కిఏ సిర నాఇ సిధాఏ । ప్రభు గున కహత సునత ఘర ఆఏ ॥
ఎహి బిధి సియ సమేత దోఉ భాఈ । బసహిఁ బిపిన సుర ముని సుఖదాఈ ॥ 2 ॥
జబ తేఁ ఆఇ రహే రఘునాయకు । తబ తెఁ భయఉ బను మంగలదాయకు ॥
ఫూలహిఁ ఫలహిఁ బిటప బిధి నానా । మంజు బలిత బర బేలి బితానా ॥ 3 ॥
సురతరు సరిస సుభాయఁ సుహాఏ । మనహుఁ బిబుధ బన పరిహరి ఆఏ ॥
గుంజ మంజుతర మధుకర శ్రేనీ । త్రిబిధ బయారి బహఇ సుఖ దేనీ ॥ 4 ॥

"శ్రీరాముడు భక్తవత్సలుడు. అతడు భక్తులనుండి ప్రేమనే కోరుకొనును". అది తెలిసినవాడే నిజముగా తెలిసినవాడు. అప్పుడు రామచంద్రుడు వనవాసులైన కోలులను భిల్లులను ప్రేమపూర్వకవచనములతో సంతృప్తి పఱచి, వీడ్కొలిపెను. వారు శిరసా ప్రణమిల్లి, గృహోన్ముఖులై, వెళ్లుచు ప్రభు గుణములను ప్రశంసించుచు ముందునకు సాగిరి. ఈ విధముగా దేవతలకును, మునులకును సుఖదాయకులైన సోదరులు సీతాదేవితో గూడి, ఆ వనములో నివసించుచుండిరి. అది మొదలుకొని వనమంతయు మంగళప్రదమాయెను. వివిధవృక్షములు పుష్పఫల

భరితములాయెను. వాటిపై ప్రాకిన తీగెలు చక్కని లతామండపములను ఏర్పఱచెను. అవి కల్ప వృక్షములవలె సహజమనోహరములై నందనవనమునుండివచ్చినవా యనునట్లుండెను. భ్రమర శ్రేణులు మధురముగా ఝుంకారములను గావించుచుండెను. శీతల మంద సుగంధ పవనములు వీచుచుండెను. (చౌ॥ 1-4)

దో- నీలకంఠ కలకంఠ సుక, చాతక చక్క చకోర ।
భాఁతి భాఁతి బోలహిఁ బిహగ, శ్రవన సుఖద చిత చోర ॥ 137 ॥

నీలకంఠములు, (మయూరములు) కోయిలలు, చిలుకలు, గోరువంకలు, చక్రవాకములు, చకోరములు, మున్నగు వివిధములైన పక్షులు మనోహరములైన తమపలుకులతో వీనులవిందుగావించుచుండెను. (దో॥ 137)

చౌ- కరి కేహరి కపి కోల కురంగా । బిగతబైర బిచరహిఁ సబ సంగా ॥
ఫిరత అహేర రామ ఛబి దేఖీ । హోహిఁ ముదిత మృగబృంద బిసేషీ ॥ 1 ॥
బిబుధ బిపిన జహఁ లగి జగ మాహీఁ । దేఖి రామబను సకల సిహాహీఁ ॥
సురసరి సరసఇ దినకర కన్యా । మేకలసుతా గోదావరి ధన్యా ॥ 2 ॥
సబ సర సింధు నదీఁ నద నానా । మందాకిని కర కరహిఁ బఖానా ॥
ఉదయ అస్త గిరి అరు కైలాసూ । మందర మేరు సకల సురబాసూ ॥ 3 ॥
సైల హిమాచల ఆదిక జేతే । చిత్రకూట జసు గావహిఁ తేతే ॥
బింధి ముదిత మన సుఖు న సమాఈ । శ్రమ బిను బిపుల బడాఈ పాఈ ॥ 4 ॥

ఏనుగులు, సింహములు, వానరములు, అడవిపందులు, జింకలు మొదలగు జంతువులన్నియు తమతమ సహజవైరములను వదలి, మైత్రితో మసలుచుండెను. వనమున తిరుగుచున్న శ్రీరామచంద్రుని గాంచి, జంతువులన్నియును ఆనందించుచుండెను. విశ్వము నందలి దివ్య వనములన్నియును శ్రీరామవనమును జూచి, కొనియాడుచుండెను. గంగ యమున సరస్వతి నర్మద గోదావరి మొదలగు పుణ్య నదులును, సమస్త సరోవరములును, సముద్రములును, ఇతర నదీనదములును మందాకినిని ప్రస్తుతించుచుండెను. ఉదయాచలము, అస్తాచలము, కైలాసము, మేరువు, మందరాచలము మున్నగు దేవతానివాసస్థానములు, హిమాలయము మొదలగు పర్వతములు రామ నివాసమైన చిత్ర కూటమును పొగడుచుండెను. వింధ్యాచలము మిక్కిలి ప్రసన్నమై యుండెను. దాని యానందమునకు అవధి లేకుండెను. అనాయాసముగా దాని గౌరవము ఇనుమడించెను. (చౌ॥ 1-4)

దో- చిత్రకూట కే బిహగ మృగ, బేలి బిటప తృన జాతి ।
పున్య పుంజ సబ ధన్య అస, కహహిఁ దేవ దిన రాతి ॥ 138 ॥

చిత్రకూటము నందలి పశుపక్ష్యాదులు, లతా వృక్షములు, తృణములు, అంకురములు మొదలగునవి అన్నియును పుణ్యరాసులు- అని దేవతలు అహర్నిశలు కొనియాడుచుండిరి. (దో॥ 138)

చౌ- నయనవంత రఘుబరహి బిలోకీ । పాఇ జనమ ఫల హోహిఁ బిసోకీ ॥
పరసి చరన రజ అచర సుఖారీ । భఏ పరమ పద కే అధికారీ ॥ 1 ॥
సో బను సైలు సుభాయఁ సుహావన । మంగలమయ అతి పావన పావన ॥
మహిమా కహిఅ కవని బిధి తాసూ । సుఖసాగర జహఁ కీన్హ నివాసూ ॥ 2 ॥

పయ పయోధి తజి అవధ బిహాఈ । జహఁ సియ లఖను రాము రహె ఆఈ ॥
కహి న సకహిఁ సుషమా జసి కానన । జౌఁ సత సహస హోహిఁ సహసానన ॥ 3 ॥
సో మైఁ బరని కహౌఁ బిధి కేహీఁ । డాబర కమఠ కి మందర లేహీఁ ॥
సేవహిఁ లఖను కరమ మన బానీ । జాఇ న సీలు సనేహు బఖానీ ॥ 4 ॥

సకల ప్రాణులు శ్రీరాముని దర్శించి, కన్నులున్నందులకు తమ జన్మలు సఫలములైనవని భావించి, ఆనందించినవి. జడములైన గిరులు, తరులు, భూమి, నదులు మొదలగునవి భగవంతునిపాదధూళిని స్పృశించి, సుఖించినవి. ఈ విధముగ చరాచరములన్నియును పరమ పదప్రాప్తికి అర్హతను సంపాదించినవి. ఆ వనము, పర్వతము మిక్కిలి మనోజ్ఞములు, మంగళ ప్రదములు, అవి పవిత్రములైన వానినిగూడ అత్యంత పవిత్రములుగా జేయునవి. సుఖ సాగరుడైన శ్రీరామునకు నివాసస్థానమగు చిత్రకూటమును వర్ణించుటకు ఎవరికి తరము? లోక కల్యాణార్థమై క్షీరసాగరమును వదలి, అయోధ్యను గూడ వీడిన శ్రీరాముడు సీతాలక్ష్మణ సమేతుడై నివసించుచున్న ఆ వనశోభావైభవములను వేయితలలుగలశేషులు లక్షమందియైనను వర్ణింపజాలరు. ఇక దానిని వర్ణింప నేనెంతవాడను? చిన్న సరస్సులో ఉన్న తాబేలు మందరపర్వతమును ఎత్తగలదా? లక్ష్మణుడు మనోవాక్కాయ కర్మలచే అనవరతము శ్రీరాముని సేవలు చేయుచుండెను. అతని స్నేహశీలములు వర్ణనాతీతములు. (చౌ॥ 1-4)

దో- ఛిను ఛిను లఖి సియ రామ పద, జాని ఆపు పర నేహు ।
కరత న సపనేహుఁ లఖను చితు, బంధు మాతు పితు గేహు ॥ 139 ॥

శ్రీసీతారాముల పాదములను అనుక్షణము దర్శించుచు, వారికి తనపైగల వాత్సల్యమును తెలిసికొని, లక్ష్మణుడు స్వప్నములోగూడ తనసోదరులను, తల్లిదండ్రులను, ఇంటిని, బంధువులను స్మరింపకుండెను. (దో॥ 139)

చౌ- రామ సంగ సియ రహతి సుఖారీ । పుర పరిజన గృహ సురతి బిసారీ ॥
ఛిను ఛిను పియ బిధు బదను నిహారీ । ప్రముదిత మనహుఁ చకోరకుమారీ ॥ 1 ॥
నాహ నేహు నిత బఢత బిలోకీ । హరషిత రహతి దివస జిమి కోకీ ॥
సియ మను రామ చరన అనురాగా । అవధ సహస సమ బను ప్రియ లాగా ॥ 2 ॥
పరనకుటీ ప్రియ ప్రియతమ సంగా । ప్రియ పరివారు కురంగ బిహంగా ॥
సాసు ససుర సమ మునితియ మునిబర । అసను అమిఅ సమ కంద మూల ఫర ॥ 3 ॥
నాథ సాథ సాఁథరీ సుహాఈ । మయన సయన సయ సమ సుఖదాఈ ॥
లోకప హోహిఁ బిలోకత జాసూ । తెహి కి మోహి సక బిషయ బిలాసూ ॥ 4 ॥

అయోధ్యను, తనకుటుంబసభ్యులను, ఇంటినిగూడ మఱచి, సీతాదేవి తన పతియైన శ్రీరామునితో సంతోషముగా నుండెను. అనుక్షణము ఆమె చకోరము చంద్రుని జూచినట్లు తన పతిని జూచుచు

ఆనందించుచుండెను. తనపై పతిప్రేమగూడ నిత్యము పెఱుగుచుండుట జూచి, పగటిపూట చక్రవాకమువలె ప్రసన్నురాలగుచుండెను. సీతాదేవి మనస్సు శ్రీరామచంద్రుని పాదపద్మములపైననే మిక్కిలి మక్కువ గలిగియుండెను. ఆ వనము ఆమెకు వేయి అయోధ్యలను మించి ప్రీతి గొల్పుచుండెను. తన ప్రియునితో గూడి నివసించుచుండుటచే ఆ పర్ణకుటీరముగూడ ఆమెకు మిక్కిలి ఆనందదాయకముగానుండెను. మృగములు, పక్షులు, కుటుంబ పరివారములాయెను. మునిపత్నులు అత్తగార్లవలెను, మునీశ్వరులు మామగార్ల వలెను ఆమెపై వాత్సల్యమును ప్రకటించుచుండిరి. కందమూలఫలములు అమృతతుల్యములైయుండెను. తనస్వామితోగూడి శయనించిన కుశపత్రములశయ్యగూడ మన్మథునినూఱుపాన్పులతో సమానముగా హాయిని గొల్పుచుండెను. సకల వైభవములకును కుదురైన లక్ష్మీ(సీతా)దేవి దర్శనమాత్రమున జీవులు లోకపాలురగుచుండగా ఆమెను భోగవిలాస వస్తువులు మోహింపజేయునా? (చౌ॥ 1-4)

దో- సుమిరత రామహి తజహిఀ జన, తృన సమ బిషయ బిలాసు।
రామప్రియా జగ జనని సియ, కఛు న ఆచరజు తాసు ॥ **140** ॥

రామచంద్రునిస్మరణానందమును అనుభవించు భక్తులకు భోగవిలాసములు తృణప్రాయములు. అట్టి శ్రీరామచంద్రునిప్రియపత్నియు, జగన్మాతయు ఐన సీతాదేవి భోగవిలాసములను త్యాగము చేయుట ఏమాత్రమూ ఆశ్చర్యకరమైన విషయముగాదు (దో॥ 140)

చౌ- సీయ లఖన జెహి బిధి సుఖు లహహీఀ । సోఇ రఘునాథ కరహిఀ సోఇ కహహీఀ ॥
కహహిఀ పురాతన కథా కహానీ । సునహిఀ లఖను సియ అతి సుఖు మానీ ॥ **1** ॥
జబ జబ రాము అవధ సుధి కరహీఀ । తబ తబ బారి బిలోచన భరహీఀ ॥
సుమిరి మాతు పితు పరిజన భాఈ । భరత సనేహు సీలు సేవకాఈ ॥ **2** ॥
కృపాసింధు ప్రభు హోహిఀ దుఖారీ । ధీరజు ధరహిఀ కుసమఉ బిచారీ ॥
లఖి సియ లఖను బికల హోఇ జాహీఀ । జిమి పురుషహి అనుసర పరిఛాహీఀ ॥ **3** ॥
ప్రియా బంధు గతి లఖి రఘునందను । ధీర కృపాల భగత ఉర చందను ॥
లగే కహన కఛు కథా పునీతా । సుని సుఖు లహహిఀ లఖను అరు సీతా ॥ **4** ॥

శ్రీరాముడు నిరంతరము సీతాలక్ష్మణులు సంతోషముగా ఉండునట్లుచేయు చుండెను. ఆయన పౌరాణికకథలను ఉపాఖ్యానములను చెప్పుచుండగా వారు వాటిని మిక్కిలి శ్రద్ధగా విని ఆనందించుచుండిరి. అయోధ్యనుగూర్చి ఆలోచనలు వచ్చినప్పుడు శ్రీరామునికన్నులు చెమ్మగిల్లుచుండెను. తనతల్లిదండ్రులను, కుటుంబసభ్యులను, సోదరులను, భరతునిస్నేహసౌశీల్యసేవాభావములను తలంచుకొనినప్పుడు దయాళువైన శ్రీరాముడు దుఃఖితుడగుచుండెను. కాని అందులకు అది తగినసమయము గాదని తలచి, ధైర్యము వహించుచుండెను. శ్రీరాముడు దుఃఖితుడగుటను చూచినప్పుడు సీతా లక్ష్మణులును కలవరపడుచుండిరి. మనుష్యుని నీడ అతనినే అనుసరించును గదా! ధీరుడు, దయాళువు, భక్తులహృదయములను చందనమువలె చల్లబఱచువాడును ఐన శ్రీరామచంద్రుడు పత్నియైన సీతాదేవిదశను, సోదరుడైన లక్ష్మణుని స్థితినిచూచి, ధార్మిక కథలను చెప్పుచుండెను. వాటిని విని, వారు సుఖమును పొందుచుండిరి. (చౌ॥ 1-4)

దో- రాము లఖన సీతా సహిత, సోహత పరన నికేత।
జిమి బాసవ బస అమరపుర, సచీ జయంత సమేత ॥ **141** ॥

అమరావతీనగరమున ఇంద్రుడు తనభార్యయైన శచీదేవితో కుమారుడైన జయంతునితో శోభిల్లునట్లు శ్రీరాముడు ఆ పర్ణకుటీరములో సీతాలక్ష్మణులతో సుశోభితుడై యుండెను. (దో॥ 141)

చౌ- జొగవహిఁ ప్రభు సియ లఖనహిఁ కైసేఁ । పలక బిలోచన గోలక జైసేఁ ॥
సేవహిఁ లఖను సీయ రఘుబీరహి । జిమి అబిబేకీ పురుష సరీరహి ॥ **1** ॥
ఏహి బిధి ప్రభు బన బసహిఁ సుఖారీ । ఖగ మృగ సుర తాపస హితకారీ ॥
కహెఉఁ రామ బన గవను సుహావా । సునహు సుమంత్ర అవధ జిమి ఆవా ॥ **2** ॥

కనుతెప్పలు కన్నులను కాపాడుచుండునట్లు శ్రీ సీతారాములు లక్ష్మణుని పరిరక్షించు చుండిరి. అట్లే సామాన్య మానవుడు తనశరీరమునువలె లక్ష్మణుడు సీతారాములను నిరంతరము సేవించుచుండెను. ఈ విధముగా పక్షులకును, మృగములకును, దేవతలకును తాపసులకును హితకారియైన శ్రీరామచంద్రప్రభువు వనమునందు సుఖముగా నివసించుచుండెను. (తులసీదాసు చెప్పుచున్నాడు) నేనింత వఱకును మనోహరమైన రామవనగమనకథలను తెల్పితిని. సుమంత్రుడు అయోధ్యకు చేరినవిధమును వినుడు.[1] (చౌ॥ 1-2)

అయోధ్యకు సుమంత్రుని ఆగమనము

చౌ- ఫిరెఉ నిషాదు ప్రభుహి పహుఁచాఈ । సచివ సహిత రథ దేఖెసి ఆఈ ॥
మంత్రీ బికల బిలోకి నిషాదూ । కహి న జాఇ జస భయఉ బిషాదూ ॥ **3** ॥
రామ రామ సియ లఖన పుకారీ । పరెఉ ధరనితల బ్యాకుల భారీ ॥
దేఖి దఖిన దిసి హయ హిహినాహీఁ । జను బిను పంఖ బిహగ అకులాహీఁ ॥ **4** ॥

శ్రీరామచంద్రునినుండి సెలవుదీసికొని, నిషాదరాజు గృహోన్ముఖుడై తిరిగి వచ్చుచు శృంగబేరపురము కడ గంగాతీరమున సుమంత్రుని, ఆతని రథమును గుఱ్ఱములను జూచెను. వ్యాకులుడైన మంత్రిని జూచి, గుహుడు మిక్కిలి పరితపించెను. (నిషాదరాజు ఒంటరిగా వచ్చుటను జూచి) సుమంత్రుడు "హా రామా! హా సీతా! హా లక్ష్మణా!" అని రోదించుచు వ్యాకులత చెంది, నేలపై బడిపోయెను. రథమునకు గట్టిన గుఱ్ఱములు (రాముడు వెళ్లిన) దక్షిణ దిశకు మఱలి సకిలించు చుండెను. వాటిస్థితి ఱెక్కలు విఱిగిన పక్షులవలె నుండెను. (చౌ॥ 3-4)

---

1. శ్రీ సీతారామలక్ష్మణులు వాల్మీకి ఆశ్రమమునకు చేరకముందే యమునానదీ తీరమునుండి శ్రీరాముడు గుహుని శృంగబేరమునకు పంపివైచెను. (ఈ ప్రస్తావన 111వ దోహాలో గలదు) అంతవఱకును సీతారామ లక్ష్మణులు అయోధ్యకు మఱలివత్తురని భావించుచు వారి రాకకై సుమంత్రుడు శృంగబేరపురముకడ గంగాతీరమున నిరీక్షించు చుండెను. గుహుడు ఒక్కడే తిరిగి వచ్చుటచూచి అతడు నిరాశపడెను.

దో- నహిం తృన చరహిం న పిఅహిం జలు, మోచహిం లోచన బారి।
బ్యాకుల భఏ నిషాద సబ, రఘుబర బాజి నిహారి ॥ 142 ॥

ఆ గుఱ్ఱములు గడ్డిని మేయుటలేదు. నీరు త్రాగుటయు లేదు. దిగులుతో కన్నీరు కార్చుచున్నవి. వాటిని జూచి నిషాదులందఱును కలత చెందిరి. (దో॥ 142)

చౌ- ధరి ధీరజు తబ కహఇ నిషాదూ । అబ సుమంత్ర పరిహరహు బిషాదూ ॥
తుమ్హ పండిత పరమారథ గ్యాతా । ధరహు ధీర లఖి బిముఖ బిధాతా ॥ 1 ॥
బిబిధ కథా కహి కహి మృదు బానీ । రథ బైఠారేఉ బరబస ఆనీ ॥
సోక సిథిల రథు సకఇ న హాఁకీ । రఘుబర బిరహ పీర ఉర బాఁకీ ॥ 2 ॥
చరఫరాహిం మగ చలహిం న ఘోరే । బన మృగ మనహుఁ ఆని రథ జోరే ॥
అఢుకి పరహిం ఫిరి హేరహిం పీఛేం । రామ బియోగ బికల దుఖ తీఛేం ॥ 3 ॥
జో కహ రాము లఖను బైదేహీ । హింకరి హింకరి హిత హేరహిం తేహీ ॥
బాజి బిరహ గతి కహి కిమి జాతీ । బిను మని ఫనిక బికల జేహి భాఁతీ ॥ 4 ॥

ధైర్యము వహించి, నిషాదరాజు ఇట్లు పలికెను. "సుమంత్రా! విషాదమును మానుడు. మీరు జ్ఞానులు, పరమార్థమును ఎఱిగినవారు. విధాత ప్రతికూలుడని తెలిసికొని, ధైర్యమును పూనుడు." మృదుమధురముగా పెక్కుకథలను వినిపించి, ఓదార్చి, గుహుడు ఎట్టకేలకు సుమంత్రుని రథమునెక్కించెను. కాని మంత్రి శోకవిహ్వలుడగుటచే రథమును నడుపలేక పోయెను. శ్రీరామునివిరహమువలన అతనిమనస్సు మిక్కిలి బాధపడుచుండెను. రామవియోగ దుఃఖమున గుఱ్ఱములు మార్గమున సరిగా నడువ జాలకుండెను. వాటి అడుగులు తడబడు చుండెను. లాగుటకు అలవాటులేని అడవిజంతువులను దెచ్చి రథమునకు కట్టినట్లుండెను. అవి తట్టుకొని క్రిందపడుచుండెను. పదే పదే వెనుదిరిగి చూచుచుండెను. రామ వియోగముచే అవి మిక్కిలి దుఃఖపడుచుండెను. ఎవ్వరైనను సీతారామలక్ష్మణుల నామములను ఉచ్చరించినచో అవి వారి వైపు తిరిగి, సకిలించుచు ప్రేమతో చూచుచుండెను. వాటివిరహవ్యాకులస్థితి మణిరహిత సర్పమువలెనుండెను. (చౌ॥ 1-4)

దో- భయఉ నిషాదు బిషాదబస, దేఖత సచివ తురంగ।
బోలి సుసేవక చారి తబ, దిఏ సారథీ సంగ ॥ 143 ॥

మంత్రిని గుఱ్ఱములను గాంచి, నిషాదరాజుగూడ విషాదమునకు లోనయ్యెను. అతడు తనకు విశ్వాసపాత్రులైన నలుగురు సేవకులను సుమంత్రునితో పంపెను. (దో॥ 143)

చౌ- గుహ సారథిహి ఫిరేఉ పహుంచాఈ । బిరహు బిషాదు బరని నహిం జాఈ ॥
చలే అవధ లెఇ రథహి నిషాదా । హోహిం ఛనహిం ఛన మగన బిషాదా ॥ 1 ॥

సోచ సుమంత్ర బికల దుఖ దీనా । ధిగ జీవన రఘుబీర బిహీనా ॥
రహిహి న అంతహుఁ అధమ సరీరూ । జసు న లహేఉ బిఛురత రఘుబీరూ ॥ 2 ॥
భఏ అజస అఘ భాజన ప్రానా । కవన హేతు నహిఁ కరత పయానా ॥
అహహి మంద మను అవసర చూకా । అజహుఁ న హృదయ హోత దుఇ టూకా ॥ 3 ॥
మీజి హాథ సిరు ధుని పఛితాఈ । మనహుఁ కృపన ధన రాసి గవాఁఈ ॥
బిరిద బాఁధి బర బీరు కహాఈ । చలేఉ సమర జను సుభట పరాఈ ॥ 4 ॥

సుమంత్రునకు తోడుగా కొంతదూరము వెళ్లి, పిమ్మట ఆయునను వీడ్కొని, నిషాదరాజైన గుహుడు తనయింటికి మఱలెను. అతని విరహమును దుఃఖమును వర్ణించుటకు మాటలు చాలవు. నలుగురు నిషాదులును మంత్రి వెంట అయోధ్యకు పోవుచుండిరి. దీనావస్థకు లోనైన సుమంత్రుని, గుఱ్ఱములను జూచి, వారు అనుక్షణము శోకమగ్నులగుచుండిరి. వ్యాకులుడైన సుమంత్రుడు ఇట్లు ఆలోచించెను. "శ్రీ రఘువీరుడు లేకుండ నా జీవితము వ్యర్థము. ఈ తుచ్ఛ శరీరము ఏ విధముగను శాశ్వతము గాదు. శ్రీరాముడు వనములకు వెళ్లినంతనే ఈ శరీరము నశించియున్నచో కీర్తియైనను దక్కెడిది. నా ప్రాణములు అపయశమునకును, పాపములకును భాండములైనవి. ఇవి ఈ దేహమును ఏల వదలి పోలేకయున్నవి? ఓ మూఢమనసా! చక్కని సదవకాశమును నీవు కోల్పోయినావు. ఇప్పటికిని నా హృదయము ఏల ముక్కలు ముక్కలు గాలేదు?" చేతులునలుపుకొనుచు, తలబాదుకొనుచు, తన ధనమును కోల్పోయిన లోభివలె అతడు పశ్చాత్తాపపడసాగెను. ఉత్తమవీరుడనిపించుకొన్నవాడు వీరవేషముతో తలపాగా చుట్టి విజయాభిమానముతో రణరంగమునకు పోయి, మూలధనమునుకూడా కోల్పోయి, పాఱివచ్చినవానివలె అతడు ఇంటి ముఖము పట్టెను. (చౌ॥ 1-4)

దో- బిప్ర బిబేకీ బేదబిద, సమ్మత సాధు సుజాతి ।
జిమి ధోఖేఁ మదపాన కర, సచివ సోచ తెహి భాఁతి ॥ 144 ॥

ఒక వివేకవంతుడు, వేదవిదుడు, సదాచారనిరతుడు, ఐన ఉత్తమ బ్రాహ్మణుడు ప్రమాద వశమున సురాపానము చేసి, పశ్చాత్తప్తుడగుచున్నవానివలె సుమంత్రుడు శోకించుచు బాధపడుచుండెను. (దో॥ 144)

చౌ- జిమి కులీన తియ సాధు సయానీ । పతిదేవతా కరమ మన బానీ ॥
రహై కరమ బస పరిహరి నాహూ । సచివ హృదయఁ తిమి దారున దాహూ ॥ 1 ॥
లోచన సజల డీఠి భఇ థోరీ । సునఇ న శ్రవన బికల మతి భోరీ ॥
సూఖహిఁ అధరఁ లాగి ముఁహ లాటీ । జిఉ న జాఇ ఉర అవధి కపాటీ ॥ 2 ॥
బిబరన భయఉ న జాఇ నిహారీ । మారేసి మనహుఁ పితా మహతారీ ॥
హాని గలాని బిపుల మన బ్యాపీ । జమపుర పంథ సోచ జిమి పాపీ ॥ 3 ॥
బచను న ఆవ హృదయఁ పఛితాఈ । అవధ కాహ మైఁ దేఖబ జాఈ ॥
రామ రహిత రథ దేఖిహి జోఈ । సకుచిహి మోహి బిలోకత సోఈ ॥ 4 ॥

చతురురాలు, కులీనయైన సాధ్వి, మనోవాక్కాయ కర్మలచే పతిని దైవముగా ఆరాధించు ఒక స్త్రీ విధివశమున తనభర్తకు దూరమైనచో ఎట్లు హృదయపరితాపము నొందునో ఆ విధముగా సుమంత్రుడు దుఃఖించుచుండెను. నేత్రములు అశ్రుపూరితములాయెను. దృష్టి మందగించెను. చెవులకు ఏమియు వినబడకుండెను. వ్యాకులితమైన బుద్ధి నిలకడగా లేకుండెను. పెదవులు ఎండిపోయెను. నోరు పిడచగట్టుకొని పోయెను. ఐనను అతని ప్రాణములు మాత్రము పోకుండెను. ఏలనన పదునాలుగు సంవత్సరముల వనవాసానంతరము శ్రీరాముడు తిరిగి వచ్చుననెడి 'ఆశ' అతని హృదయములో మిగిలియుండెను. ఈ 'ఆశ' యనెడి కవాటమే అతని ప్రాణములను నిలిపెను. సుమంత్రునిముఖము చూచుటకు వీలులేనంతగా వివర్ణమై యుండెను. పశ్చాత్తాపమునకు లోనైన మాతాపితృహంతకునివలె ఆయనహృదయము గగ్గోలు పడుచుండెను. మహాపాపి యమపురికి(నరకమునకు) పోవుచు దారిలో ఆలోచించుచున్నట్లు ఆయనమనస్సు శ్రీరామవియోగమున విచారగ్రస్తమై యుండెను. అతని నోట మాటరాకుండెను. "అయోధ్యకు వెళ్లి నేను చూడవలసినదేమి? శ్రీరామచంద్రుడు లేని రథమును జూచి, ఎవ్వరును నా ముఖమునే చూడరు. (చౌ॥ 1-4)

దో- ధాఇ పూఀఛిహహిఀ మోహి జబ, బికల నగర నర నారి।
ఉతరు దేబ మైఀ సబహి తబ, హృదయఀ బజ్రు బైఠారి॥ 145 ॥

నగరములోని వికలురైన ప్రజలు పరుగెత్తుకొని వచ్చి అడిగినప్పుడు నేను నా గుండెను బాయి చేసికొని, వారిని సమాధాన పఱచవలెను. (దో॥ 145)

చౌ- పుఛిహహిఀ దీన దుఖిత సబ మాతా। కహబ కాహ మైఀ తిన్హహి బిధాతా॥
పూఛిహి జబహిఀ లఖన మహతారీ। కహిహఉఀ కవన సఀదేస సుఖారీ॥ 1 ॥
రామ జనని జబ ఆఇహి ధాఈ। సుమిరి బచ్ఛు జిమి ధేను లవాఈ॥
పూఀఛత ఉతరు దేబ మైఀ తేహీ। గే బను రామ లఖను బైదేహీ॥ 2 ॥
జోఇ పూఀఛిహి తెహి ఊతరు దేబా। జాఇ అవధ అబ యహు సుఖు లేబా॥
పూఀఛిహి జబహిఀ రాఉ దుఖ దీనా। జివను జాసు రఘునాథ అధీనా॥ 3 ॥
దేహఉఀ ఉతరు కౌను ముహు లాఈ। ఆయఉఀ కుసల కుఅఁర పహుఁచాఈ॥
సునత లఖన సియ రామ సఀదేసూ। తృన జిమి తను పరిహరిహి నరేసూ॥ 4 ॥

ఓ విధాతా! దీనవదనలై దుఃఖితలైన తల్లులు అడిగినప్పుడు నేనేమి చెప్పవలెను? లక్ష్మణుని తల్లి నన్నడిగినచో ఆమెకు ఏ సంతోషవార్తను తెల్పవలెను? అప్పుడే ప్రసవించిన గోవు తన దూడనుగూర్చి ఆలోచించుచు పరుగెత్తునట్లు కౌసల్యదేవి శ్రీరామచంద్రునిగూర్చి ఆలోచించుచు పరుగు పరుగున వచ్చినచో ఆమెకు నా సమాధాన మేమి? శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు వనములకేగిరి." అని మాత్రమే చెప్పవలసి వచ్చును. ఎవ్వరడిగినను ఈ సమాధానమునే ఇయ్యవలసివచ్చును. అయ్యో! అయోధ్యకు వెళ్లి, నేనుపొందెడిసుఖము ఇది? శోక విహ్వలుడైన దశరథమహారాజు తనపంచప్రాణములను శ్రీరామునిపైననే నిలుపుకొని, నన్నడిగినచో నేను ఏ మొగము పెట్టుకొని సమాధానమును ఇయ్యవలెను? "రాజకుమారులను అడవులలో భద్రముగా వదలి వచ్చినాను." అని సీతారామ లక్ష్మణులను గూర్చి వినినంతనే ఆ దశరథ మహారాజు గారి ప్రాణములు వెంటనే అనంతాకాశములో కలిసి పోవును. ఇంతమందిని కష్టపెట్టి ఇంకను బ్రతికి, నేను ఏమి బావుకొందును? (చౌ॥ 1-4)

దో- హృదఉ న బిదరెఉ పంక జిమి, బిఛురత ప్రీతము నీరు ।
జానత హౌం మెహి దీన్హ బిధి, యహు జాతనా సరీరు ॥ 146 ॥

నీరులేక ఎండిపోయిననేల నెఱ్ఱెలతో బీటలువాఱినట్లు ప్రియతముడైన శ్రీరాముని విరహముచే నాహృదయము బ్రద్దలు కావలసినది. కాని అట్లు కాలేదు. ప్రాణములు పోలేదు. జీవులకు మరణానంతరము ప్రాప్తించు యాతనా శరీరమును విధాత నాకు ఇప్పుడే ఇచ్చినాడని అనిపించుచున్నది. (దో॥ 146)

చౌ- ఏహి బిధి కరత పంథ పఛితావా । తమసా తీర తురత రథు ఆవా ॥
బిదా కిఏ కరి బినయ నిషాదా । ఫిరే పాయఁ పరి బికల బిషాదా ॥ 1 ॥
పైఠత నగర సచివ సకుచాఈ । జను మారెసి గుర బాంభన గాఈ ॥
బైఠి బిటప తర దివసు గవాఁవా । సాఁఝ సమయ తబ అవసరు పావా ॥ 2 ॥
అవధ ప్రబేసు కీన్హ అఁధిఆరేఁ । పైఠ భవన రథు రాఖి దుఆరేఁ ॥
జిన్హ జిన్హ సమాచార సుని పాఏ । భూప ద్వార రథు దేఖన ఆఏ ॥ 3 ॥
రథు పహిచాని బికల లఖి ఘోరే । గరహిఁ గాత జిమి ఆతప ఓరే ॥
నగర నారి నర బ్యాకుల కైసేఁ । నిఘటత నీర మీనగన జైసేఁ ॥ 4 ॥

సుమంత్రుడు ఈ విధముగా పరితపించుచుండగనే తమసానదీ తీరమునకు జేరెను. అతడు తనవెంట వచ్చిన నిషాదులను ప్రార్థనాపూర్వకముగా వీడ్కొలిపెను. వారు వ్యాకుల చిత్తులై సుమంత్రుని పాదములకు మ్రొక్కి, ఎట్టకేలకు గృహోన్ముఖులైరి. గోబ్రాహ్మణ గురువులను హత్య చేసిన వానివలె వెలవెలబోవుచు మంత్రి అయోధ్యా నగరమును సమీపించెను. ఒక చెట్టు క్రింద గూర్చొని దినమంతయు గడిపెను. సంధ్యాకాలమున చీకటి పడగానే నగరమున ప్రవేశించెను. సుమంత్రునిరాకను గూర్చి తెలియగనే జనులు రథమును జూచుటకు రాజద్వారమునొద్దకు వచ్చిరి. రథమును గుర్తించి, గుఱ్ఱముల దైన్యస్థితిని జూచిరి. వ్యాకులమైన శ్వేతహయములశరీరములు సూర్యాతపమున కఱిగిపోవుచున్న వడగండ్లవలె తోచెను. ఆ నగరపౌరులుగూడ ఎండిపోవుచున్న చెఱువులోని చేపలవలె వ్యాకుల చిత్తులైరి. (చౌ॥ 1-4)

సుమంత్రుడు ఓదార్చుట-పుత్ర శోకముతో దశరథుడు స్వర్గస్థుడగుట

దో- సచివ ఆగమను సునత సబు, బికల భయఉ రనివాసు ।
భవను భయంకరు లాగ తెహి, మానహుఁ ప్రేత నివాసు ॥ 147 ॥

ఒంటరిగా వచ్చిన మంత్రిని జూచి రాణివాసమంతయును శోకాకులమయ్యెను. రాజ భవనము ఆయనకు నిర్జీవమై ప్రేతభూమిగా కన్పట్టెను. (దో॥ 147)

చౌ- అతి ఆరతి సబ పూఀఛహిఀ రానీ । ఉతరు న ఆవ బికల భఇ బానీ ॥
సునఇ న శ్రవన నయన నహిఀ సూఝా । కహహు కహాఀ నృపు తెహి తెహి బూఝా ॥ 1 ॥
దాసిన్హ దీఖ సచివ బికలాఈ । కౌసల్యా గృహఀ గఈఀ లవాఈ ॥
జాఇ సుమంత్ర దీఖ కస రాజా । అమిఅ రహిత జను చందు బిరాజా ॥ 2 ॥
ఆసన సయన బిభూషన హీనా । పరేఉ భూమితల నిపట మలీనా ॥
లేఇ ఉసాసు సోచ ఎహి భాఀతీ । సురపుర తేఀ జను ఖఀసేఉ జజాతీ ॥ 3 ॥
లేత సోచ భరి ఛిను ఛిను ఛాతీ । జను జరి పంఖ పరేఉ సంపాతీ ॥
రామ రామ కహ రామ సనేహీ । పుని కహ రామ లఖన బైదేహీ ॥ 4 ॥

మిక్కిలి దుఃఖముతో రాణులు అతనిని ప్రశ్నించిరి. కాని సుమంత్రుడు ప్రత్యుత్తరము నీయలేక పోయెను. అతనిగొంతు మూగవోయెను. చెవులు వినబడుట లేదు. కన్నులు కనబడుట లేదు. కలిసినవారినందఱిని "రాజుగారెక్కడ? రాజుగారెక్కడ?" అనియడుగుచుండెను.. మంత్రిగారి వ్యాకులపాటును గమనించిన దాసీలు ఆయనను కౌసల్యాదేవిమందిరమునకు తీసికొని వెళ్లిరి. అక్కడ కళావిహీనుడైన చంద్రుని వలె పడియున్న మహారాజును అతడు చూచెను సింహాసనమును శయ్యను ఆభరణములను త్యజించి, ఆతడు అతిదీనావస్థలో నేలపై పడియుండెను. దీర్ఘనిశ్వాసములను విడుచుచు 'యయాతి'యే స్వర్గమునుండి క్రింద పడియున్నాడా? అనునట్లు చింతామగ్నుడై యుండెను. హృదయము విచారముచే వికలముకాగా గృధ్రరాజైన సంపాతి ఱెక్కలు కాలిపోగా నేలపైబడినట్లు రాజు వెక్కివెక్కి ఏడ్చుచు పడియుండెను. "ఓ రామ! రామా! సీతా! లక్ష్మణా! అని మాటిమాటికి అనుచు రోదించు చుండెను. (చౌ॥ 1-4)

దో- దేఖి సచివఀ జయ జీవ కహి, కీన్హేఉ దండ ప్రనాము ।
సునత ఉఠేఉ బ్యాకుల నృపతి, కహు సుమంత్ర కహఀ రాము ॥ 148 ॥

సుమంత్రుడు రాజును జూచి, 'మహారాజునకు జయము జయము' అనియనుచు ప్రణమిల్లెను. ఇది వినగానే రాజు వ్యాకులుడై కూర్చొని, "సుమంత్రా! రాముడెచ్చటనున్నాడో చెప్పుము" అనిపలికెను. (దో॥ 148)

చౌ- భూప సుమంత్రు లీన్హ ఉర లాఈ । బూడత కఛు అధార జను పాఈ ॥
సహిత సనేహ నికట బైఠారీ । పూఀఛత రాఉ నయన భరి బారీ ॥ 1 ॥
రామ కుసల కహు సఖా సనేహీ । కహఀ రఘునాథు లఖను బైదేహీ ॥
ఆనే ఫేరి కి బనహి సిధాఏ । సునత సచివ లోచన జల ఛాఏ ॥ 2 ॥
సోక బికల పుని పూఀఛ నరేసూ । కహు సియ రామ లఖన సందేసూ ॥
రామ రూప గున సీల సుభాఊ । సుమిరి సుమిరి ఉర సోచత రాఊ ॥ 3 ॥

రాఉ సునాఇ దీన్హ బనబాసూ । సుని మన భయఉ న హరషు హరాఁసూ ॥
సో సుత బిఛురత గఏ న ప్రానా । కో పాపీ బడ మోహి సమానా ॥ 4 ॥

నీటిలో మునిగిపోవుచున్న వానికి ఆధారము దొరికినవెంటనే పట్టుకొన్నట్లు దశరథుడు సుమంత్రుని తన హృదయమునకు హత్తుకొనెను. ప్రేమతో మంత్రిని తనయొద్ద కూర్చుండ బెట్టుకొని, అశ్రుపూర్ణ నేత్రుడై అడుగసాగెను. "ప్రియమైన నేస్తమా! రామచంద్రునికుశల వార్తను దెలుపుము. శ్రీరాముడు, లక్ష్మణుడు, జానకి ఎక్కడనున్నారు? తెల్పుము. నీవు వారిని తీసికొని వచ్చినావా? లేక వారు వనములకు వెళ్లినారా?" ఈ మాటలను వినగానే మంత్రి నేత్రములు అశ్రుపూరితములాయెను. శోకవిహ్వలుడైన రాజు "సీతారామలక్ష్మణుల సందేశమేమి?" అని ప్రశ్నించెను. శ్రీరాముని రూపగుణశీలస్వభావములను తలచుకొని, విచార పడుచు రాజు పలికెను. "రాజును చేయుదునని చెప్పి వనముల పాలు చేసితిని. వినను రాముని మనస్సులో హర్షముగాని విషాదముగాని లేవు. ఇట్టి కుమారుని ఎడబాటునకు గురియైగూడ నా ప్రాణములు పోవుట లేదు. నా వంటి మహాపాపి ఎవడుండును?

(చౌ॥ 1-4)

దో- సఖా రాము సియ లఖను జహఁ, తహాఁ మోహి పహుఁచాఉ ।
నాహిఁ త చాహత చలన అబ, ప్రాన కహఉఁ సతిభాఉ ॥ 149 ॥

మిత్రమా! శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు ఉన్న చోటికి నన్నును చేర్పుము. లేనిచో నిజము పల్కుచున్నాను నా ప్రాణములు వెంటనే పోవును."

(దో॥ 149)

చౌ- పుని పుని పూఁఛత మంత్రిహి రాఊ । ప్రియతమ సుఅన సఁదేస సునాఊ ॥
కరహి సఖా సోఇ బేగి ఉపాఊ । రాము లఖను సియ నయన దెఖాఊ ॥ 1 ॥
సచివ ధీర ధరి కహ మృదు బానీ । మహారాజ తుమ్హ పండిత గ్యానీ ॥
బీర సుధీర ధురంధర దేవా । సాధు సమాజు సదా తుమ్హ సేవా ॥ 2 ॥
జనమ మరన సబ దుఖ సుఖ భోగా । హాని లాభు ప్రియ మిలన బియోగా ॥
కాల కరమ బస హోహిఁ గోసాఈఁ । బరబస రాతి దివస కీ నాఈఁ ॥ 3 ॥
సుఖ హరషహిఁ జడ దుఖ బిలఖాహీఁ । దోఉ సమ ధీర ధరహిఁ మన మాహీఁ ॥
ధీరజ ధరహు బిబేకు బిచారీ । ఛాడిఅ సోచ సకల హితకారీ ॥ 4 ॥

రాజు మాటిమాటికిని మంత్రితో ఇట్లు పలికెను. "నా ప్రియతమపుత్రులసందేశమును వినిపింపుము. మిత్రమా! సీతారామలక్ష్మణులను నాయెదుట నిలుపుఉపాయమును ఆలోచింపుము." మంత్రి ధైర్యము వహించి, మృదుమధురముగా ఇట్లు పలికెను. "మహారాజా! మీరు పండితులు, జ్ఞానులు, శూరులు, వీరులు, ధీరులలో శ్రేష్ఠులు. మీరెల్లప్పుడు దేవతలను, సాధువులను సేవించువారు. జనన మరణములు, సుఖ దుఃఖములు, లాభ నష్టములు, ప్రియ వ్యక్తులతోడి సంయోగ వియోగములు మొదలగునవి యన్నియును కాల కర్మ వశములు. రాత్రింబవళ్లవలె ఇవి నిరంతరము పరిభ్రమించుచునేయుండెను. మూర్ఖులు సుఖములకు పొంగెదరు, దుఃఖములకు క్రుంగెదరు. ధీరులైనవారు సుఖదుఃఖములను సమానముగా జూచెదరు. మీరు వివేకముతో ధైర్యము వహింపుడు. మీరందఱికిని హితమును గూర్చువారు. కనుక విచారింప వలదు.

(చౌ॥ 1-4)

దో- ప్రథమ బాసు తమసా భయఉ, దూసర సురసరి తీర ।
న్హాఇ రహే జలపాను కరి, సియ సమేత దోఉ బీర ॥ 150 ॥

సీతారామలక్ష్మణులు మొదట తమసానదీతీరమునను, పిమ్మట పవిత్రగంగానదీ తటమునను బసచేసిరి. వారు గంగానదిలో స్నానములనాచరించి, పవిత్ర జలములను పానముచేసిరి. (దో॥ 150)

చౌ- కేవట కీన్హి బహుత సేవకాఈం । సో జామిని సింగరౌర గవాఁఈం ॥
హోత ప్రాత బట ఛీరు మగావా । జటా ముకుట నిజ సీస బనావా ॥ 1 ॥
రామ సఖాఁ తబ నావ మగాఈం । ప్రియా చఢాఇ చఢే రఘురాఈం ॥
లఖన బాన ధను ధరే బనాఈం । ఆపు చఢే ప్రభు ఆయసు పాఈం ॥ 2 ॥
బికల బిలోకి మోహి రఘుబీరా । బోలే మధుర బచన ధరి ధీరా ॥
తాత ప్రనాము తాత సన కహేహూ । బార బార పద పంకజ గహేహూ ॥ 3 ॥
కరబి పాయఁ పరి బినయ బహోరీ । తాత కరిఅ జని చింతా మోరీ ॥
బన మగ మంగల కుసల హమారేఁ । కృపా అనుగ్రహ పున్య తుమ్హారేఁ ॥ 4 ॥

గుహుడను నిషాదరాజు వారికి చాలాసేవలు చేసెను. వారు ఆరాత్రి శృంగిబేర పురమునందు గడిపిరి. రెండవ దినము ప్రాతఃకాలమున వారు మఱ్ఱిపాలను తెప్పించి దానితో శిరమున జటాజూటములను కట్టుకొనిరి. శ్రీరామచంద్రుని మిత్రుడైన నిషాదరాజు పడవను సిద్ధపఱచెను. శ్రీరాముడు మొదట తనధర్మపత్నియైన సీతాదేవిని ఎక్కించి, పిమ్మట తానెక్కెను. రాముని ఆజ్ఞ మేరకు లక్ష్మణుడు ధనుర్బాణములను అందులో నుంచి, తానుగూడ ఎక్కెను. నా వ్యాకుల పాటును జూచి, శ్రీరాముడు ధైర్యము వహించి, మృదుమధురముగా ఇట్లు పలికెను. "మిత్రమా! తండ్రి గారికి నా ప్రణామములను తెలుపుము. నాకు మాఱుగా వారికి నీవు పాదాభివందనములను జేయుము. నా మాటగా తండ్రి గారికి ఇట్లు విన్నవింపుము. 'మీరు నా గుఱించి చింతింపవలదు. మీ కృపతో అనుగ్రహముతో మీ పుణ్యకర్మల ఫలితముగా మా వనవాసము శుభప్రదమగును. (చౌ॥ 1-4)

ఛం- తుమ్హరేఁ అనుగ్రహ తాత కానన జాత సబ సుఖు పాఇహౌఁ ।
ప్రతిపాలి ఆయసు కుసల దేఖన పాయ పుని ఫిరి ఆఇహౌఁ ॥
జననీఁ సకల పరితోషి పరి పరి పాయఁ కరి బినతీ ఘనీ ।
తులసీ కరహు సోఇ జతను జేహిఁ కుసలీ రహహిఁ కోసలధనీ ॥

"తండ్రిగారూ! మీ దయచే వనమున నాకు శుభమే లభించును. మీ ఆజ్ఞాపాలనము చేసిన పిదప మీ పాదములను దర్శించెదను." మఱియునాతో ఇట్లనెను. తల్లులందఱి చరణములకు మ్రొక్కి వారిని సంతృప్తి పఱచి, వారికి విన్నవించుము. (తులసీదాసు ప్రభువైన శ్రీరాముడిట్లు పలికెను) 'కోసలపతియైన దశరథుడు క్షేమముగానుండుటకు అన్ని ప్రయత్నములను చేయుచుండుడు. (ఛం)

సో- గుర సన కహబ సఁదేసు, బార బార పద పదుమ గహి।
కరబ సోఇ ఉపదేసు, జెహిఁ న సోచ మొహి అవధపతి ॥ 151 ॥

గురువైన వసిష్ఠులవారిచరణములకు నా ప్రణామములను తెల్పుము. 'అయోధ్యాపతియైన దశరథ మహారాజు నాకొఱకై చింతింప కుండునట్లుగా ఉపదేశింపుడు'. అనుచు నా ప్రార్థనగా తెల్పుము. (సో॥ 151)

చౌ- పురజన పరిజన సకల నిహోరీ। తాత సునాఏహు బినతీ మోరీ ॥
సోఇ సబ భాఁతి మోర హితకారీ। జాతేఁ రహ నరనాహు సుఖారీ ॥ 1 ॥
కహబ సఁదేసు భరత కే ఆఏఁ। నీతి న తజిఅ రాజపదు పాఏఁ ॥
పాలెహు ప్రజహి కరమ మన బానీ। సేఏహు మాతు సకల సమ జానీ ॥ 2 ॥
ఓర నిబాహేహు భాయప భాఈ। కరి పితు మాతు సుజన సెవకాఈ ॥
తాత భాఁతి తెహి రాఖబ రాఊ। సోచ మోర జెహిఁ కరై న కాఊ ॥ 3 ॥
లఖన కహే కఛు బచన కఠోరా। బరజి రామ పుని మోహి నిహోరా ॥
బార బార నిజ సపథ దెవాఈ। కహబి న తాత లఖన లరికాఈ ॥ 4 ॥

నగర వాసులకును కుటుంబ సభ్యులకును నామాటగా తెల్పుము. రాజుగారి క్షేమమునకు పాటుపడువారే నాకు నిజమైన హితకారులు. భరతుడు వచ్చిన తరువాత నా సందేశమును వినిపింపుము. "రాజ పదవిని పొందిన తరువాత నీతిని విస్మరింపరాదు. (తమ్మునకు అన్నఇచ్చు ఈ ఉపదేశము నీతిశాస్త్ర సమ్మతమే మహారాజు రాజ పదవిని నీకు ఇచ్చెను. ఇయ్యబడిన రాజ్యమును త్యజింపరాదు. దానిని పాలింపవలెను. అని రాజనీతి తెల్పుచున్నది.) మనోవాక్కాయకర్మలచే ప్రజాపాలనము చేయవలెను. తల్లులను అందఱిని సమానముగా గౌరవింపుము. సోదరా! తల్లిదండ్రులకును స్వజనులకును సేవలొనర్చి, నీ భ్రాతృత్వమును కడవఱకు నిల్పుకొనుము. నన్నుగూర్చి చింతింపకుండునట్లు తండ్రిగారిని ప్రేమతో సేవించుచుండుము' ఈ సమయమున లక్ష్మణుడు కొన్ని నిష్ఠురోక్తులాడెను. కాని శ్రీరాముడు అతనిని వారించి, తనపై ప్రమాణము చేసి, పసివాడైన లక్ష్మణుని మాటలను చెప్ప వలదని నన్ను ప్రార్థించెను.(ఇది లక్ష్మణునకు రాముని యెడలగల ప్రేమకు నిదర్శనము). (చౌ॥ 1-4)

దో- కహి ప్రనాము కఛు కహన లియ, సియ భఇ సిథిల సనేహ।
థకిత బచన లోచన సజల, పులక పల్లవిత దేహ ॥ 152 ॥

సీతాదేవియు ప్రణమిల్లుచు ఏదియో చెప్పదలచెను. కాని ప్రేమవిహ్వలయైనందున గొంతుపెగలక ఏమియు చెప్పలేకపోయెను. ఆమె కన్నులలో నీరు నిండెను. శరీరము రోమాంచమాయెను. (దో॥ 152)

చౌ- తెహి అవసర రఘుబర రుఖ పాఈ। కేవట పారహి నావ చలాఈ ॥
రఘుకులతిలక చలే ఏహి భాఁతీ। దేఖఉఁ ఠాఢ కులిస ధరి ఛాతీ ॥ 1 ॥
మైఁ ఆపన కిమి కహౌఁ కలేసూ। జిఅత ఫిరేఉఁ లెఇ రామ సఁదేసూ ॥

మైం(ఆపన కిమి కహౌం(కలేసూ । జిఅత ఫిరెఉం(లెఇ రామ సందేసూ ॥
అస కహి సచివ బచన రహి గయఉ । హాని గలాని సోచ బస భయఉ ॥ 2 ॥
సూత బచన సునతహిం(నరనాహూ । పరెఉ ధరని ఉర దారున దాహూ ॥
తలఫత బిషమ మోహ మన మాపా । మాజా మనహుం(మీన కహుం(బ్యాపా ॥ 3 ॥
కరి బిలాప సబ రోవహిం(రానీ । మహా బిపతి కిమి జాఇ బఖానీ ॥
సుని బిలాప దుఖహూ దుఖు లాగా । ధీరజహూ కర ధీరజు భాగా ॥ 4 ॥

ఇంతలో నావికుడు శ్రీరామచంద్రుని అనుమతిని పొంది, పడవను ఆవలితీరమునకు చేర్చెను. రఘుకులమణియైన రామచంద్రుడు వనములకు వెళ్లిపోయెను. నేనుగుండెఱాయి చేసికొని చూచుచు నిలబడిపోయితిని. శ్రీరాముని ఈ సందేశమును తీసికొని వచ్చుటకే కాబోలు ఈ బొందిలో ప్రాణములు ఇంకను మిగిలియున్నవి. ఇట్లు చెప్పుచుండగనే దుఃఖాతిరేకమున మంత్రి నోటమాట పెగలలేదు. అతడు శోకతప్త హృదయుడాయెను. సారథియైన సుమంత్రుని మాటలు వినినంతనే దశరథుడు తొలకరి జల్లునుఱుగును సేవించిన చేపలాగున విలవిలలాడుచు నేలపై బడిపోయెను. దుఃఖముచే ఆయనహృదయము పరితపించిపోయెను. మనస్సు మోహవశమున కొట్టుమిట్టాడుచుండెను. రాణులందఱును విలపించుచుండిరి. హృదయవిదారకమైన ఈ దృశ్యము వర్ణింపనలవికానిది. ఈ విలాపమును విని, దుఃఖమునకే దుఃఖము కలుగుచుండెను. ధైర్యము యొక్క ధీరత్వము సడలు చుండెను. (చౌ॥ 1-4)

దో- భయఉ కొలాహలు అవధ అతి, సుని నృప రాఉర సోరు ।
బిపుల బిహగ బన పరెఉ నిసి, మానహుం(కులిస కఠోరు ॥ 153 ॥

మహారాణి కౌసల్యాదేవిభవనములోని ఈ రోదనములను విని, అయోధ్యా నగరమంతయును హాహాకారములతో నిండిపోయెను. విశాలమైనపక్షులవనమున రాత్రి సమయమున కఠోరవజ్రపాతము జరిగినట్లాయెను. (దో॥ 153)

చౌ- ప్రాన కంఠగత భయఉ భుఆలూ । మని బిహీన జను బ్యాకుల బ్యాలూ ॥
ఇంద్రీం(సకల బికల భఇం(భారీ । జను సర సరసిజ బను బిను బారీ ॥ 1 ॥
కౌసల్యాం(నృపు దీఖ మలానా । రబికుల రబి అంథయఉ జియం(జానా ॥
ఉర ధరి ధీర రామ మహతారీ । బోలీ బచన సమయ అనుసారీ ॥ 2 ॥
నాథ సముఝి మన కరిఅ బిచారూ । రామ బియోగ పయోధి అపారూ ॥
కరనధార తుమ్హ అవధ జహాజూ । చఢెఉ సకల ప్రియ పథిక సమాజూ ॥ 3 ॥
ధీరజు ధరిఅ త పాఇఅ పారూ । నాహిం(త బూడిహి సబు పరివారూ ॥
జౌం(జియం(ధరిఅ బినయ పియ మోరీ । రాము లఖను సియ మిలహిం(బహోరీ ॥ 4 ॥

రాజుగారిప్రాణములు కంఠగతములాయెను. అతడు మణినిగోల్పోయిన సర్పమువలె వ్యాకులుడాయెను. నీరులేనిసరస్సునందలి కమలములవలె ఆయన ఇంద్రియములన్నియును వికలములాయెను. రాజుగారిదుఃఖమును జూచి సూర్యవంశపుభానుడు అస్తమింప బోవుచున్నట్లు కౌసల్య గ్రహించెను. ధైర్యమును చిక్కబట్టుకొని ఆమె

సందర్భోచితముగా ఇట్లు పలికెను. "నాథా! యోచింపుడు శ్రీరామవియోగము అనెడి అపారసముద్రముపై ప్రయాణించు అయోధ్య యనెడి ఓడకు మీరు కర్ణధారులు. ఈ ప్రియజనులందఱును యాత్రికులు. వీరు ఈ ఓడను ఎక్కి వియోగసముద్రమును దాటదలచినారు. మీరు ధైర్యమును వహించినచో అందఱును తీరమును చేరగలరు. లేనిచో పరివారమంతయును అందు మునిగిపోవును. నా ప్రార్థనను మన్నించినచో సీతారామలక్ష్మణులను మఱల మీరు చూడగలరు. (చౌ॥ 1-4)

దో- ప్రియా బచన మృదు సునత నృపు, చితయఉ ఆఁఖి ఉఘారి ।
తలఫత మీన మలీన జను, సీఁచత సీతల బారి ॥ 154 ॥

కొనయూపిరితో కొట్టుకొనుచున్న చేపపై చల్లని నీరు చల్లినట్లు తన ప్రియపత్ని కౌసల్య మృదువచనములను పలుకగా వాటినివినసంతనే దశరథుడు తిన్నగా కన్నులు తెఱచి చూచెను. (దో॥ 154)

చౌ- ధరి ధీరజు ఉఠి బైఠ భుఆలూ । కహు సుమంత్ర కహఁ రామ కృపాలూ ॥
కహాఁ లఖను కహఁ రాము సనేహీ । కహఁ ప్రియ పుత్రబధూ బైదేహీ ॥ 1 ॥
బిలపత రాఉ బికల బహు భాఁతీ । భఇ జుగ సరిస సిరాతి న రాతీ ॥
తాపస అంధ సాప సుధి ఆఈ । కౌసల్యహి సబ కథా సునాఈ ॥ 2 ॥
భయఉ బికల బరనత ఇతిహాసా । రామ రహిత ధిగ జీవన ఆసా ॥
సో తను రాఖి కరబ మైఁ కాహా । జేహిఁ న ప్రేమ పను మోర నిబాహా ॥ 3 ॥
హా రఘునందన ప్రాన పిరీతే । తుమ్హ బినా జిఅత బహుత దిన బీతే ॥
హా జానకీ లఖన హా రఘుబర । హా పితు హిత చిత చాతక జలధర ॥ 4 ॥

రాజు ధైర్యము వహించి, లేచి కూర్చొని ఇట్లనెను. "సుమంత్రా! చెప్పుము. సుతిమెత్తని హృదయముగలవాడైన, దయాళువైన నా రాముడెక్కడ? చిన్నారి లక్ష్మణుడెక్కడ? స్నేహశీలియైన నా రాముడెక్కడ? నా ప్రాణములకు ప్రాణమైన మా కోడలు జానకి ఎక్కడ?" రాజు వికలుడై పరిపరివిధముల పరితపించుచుండెను. ఆ రాత్రి ఒక యుగమువలెగడిచెను. అప్పుడు ఆయనకు అంధుడైన తాపసి (శ్రవణకుమారుని తండ్రి) శాపము స్మృతికి వచ్చెను. ఆ కథనంతయును కౌసల్యకు వినిపించెను. ఆ గాథను వర్ణించుచు ఇంకను వికలమనస్కుడాయెను. "శ్రీరాముడు లేకుండ నేను జీవించుట అసంభవము. ప్రేమను సఫలము చేయలేని ఈ శరీరమువలన లాభమేమి? నా ప్రాణసమానా! రఘునందనా! నీవు కనబడకున్నను నేను ఇంతకాలము జీవించి యుంటిని. హా! జానకీ! హా! లక్ష్మణా! హా! రఘురామా! తండ్రి చిత్తమనెడి చాతకమునకు జీవనమునిచ్చు మేఘమా! (చౌ॥ 1-4)

దో- రామ రామ కహి రామ కహి, రామ రామ కహి రామ ।
తను పరిహరి రఘుబర బిరహఁ, రాఉ గయఉ సురధామ ॥ 155 ॥

రామా! రామా! "అని పదే పదే కలవరించుచు రాజు రామవియోగబాధను భరింపలేక శరీరమును వీడి స్వర్గస్థుడాయెను. (దో॥ 155)

చౌ- జిఅన మరన ఫలు దసరథ పావా । అండ అనేక అమల జసు ఛావా ॥
జిఅత రామ బిధు బదను నిహారా । రామ బిరహ కరి మరను సఁవారా ॥ 1 ॥
సోక బికల సబ రోవహిఁ రానీ । రూపు సీలు బలు తేజు బఖానీ ॥
కరహిఁ బిలాప అనేక ప్రకారా । పరహిఁ భూమితల బారహిఁ బారా ॥ 2 ॥
బిలపహిఁ బికల దాస అరు దాసీ । ఘర ఘర రుదను కరహిఁ పురబాసీ ॥
అఁథయఉ ఆజు భానుకుల భానూ । ధరమ అవధి గున రూప నిధానూ ॥ 3 ॥
గారీఁ సకల కైకఇహి దేహీఁ । నయన బిహీన కీన్హ జగ జేహీఁ ॥
ఎహి బిధి బిలపత రైని బిహానీ । ఆఏ సకల మహాముని గ్యానీ ॥ 4 ॥

దశరథుడు తనజీవితమునూ, మరణమునుగూడ సఫలము చేసికొనెను. ఆయననిర్మలకీర్తి బ్రహ్మాండములన్నింటను వ్యాపించెను. జీవితకాలమున శ్రీరామునిముఖచంద్రుని దర్శించెను. శ్రీరామునివిరహమున ఆ రాముని స్మరించుచునే అసువులనువీడి, మరణమునూ సార్థకము జేసికొనెను. రాణులందఱును శోకవిహ్వలలై విలపించిరి. రాజుగారిరూపశీలబలతేజస్సులను అనేకవిధముల వర్ణించుచు రోదించిరి. నేలపైబడి దొర్లిరి. దాసదాసీజనులు వ్యాకులపాటుతో పరితపించిరి. అయోధ్యానగరములోని ప్రతిగృహమునందును రోదనలే. నేడు "ధర్మమునకును, రూపగుణములకును, ఆధారము ఐన, సూర్యవంశదీపకుడు అస్తమించెను." అని ఎల్లరును అనుకొనుచుండిరి. లోకమును నయనవిహీనమొనర్చిన కైకేయిని తిట్టసాగిరి. ఏడ్పులతో పెడబొబ్బలతో ఆ రాత్రి గడచెను. ప్రాతఃకాలమున జ్ఞానులైన మునులు ఏతెంచిరి. (చౌ॥ 1-4)

దో- తబ బసిష్ఠ ముని సమయ సమ, కహి అనేక ఇతిహాస ।
సోక నెవారెఉ సబహి కర, నిజ బిగ్యాన ప్రకాస ॥ 156 ॥

వసిష్ఠ మహాముని సమయోచితముగా పెక్కు ఇతిహాసగాథలను చెప్పి, తన విజ్ఞానము ద్వారా వారి శోకమును కొంతవఱకు నివారించెను. (దో॥ 156)

అయోధ్యకు భరతుని ఆగమనము

చౌ- తేల నావఁ భరి నృప తను రాఖా । దూత బోలాఇ బహురి అస భాషా ॥
ధావహు బేగి భరత పహిఁ జాహూ । నృప సుధి కతహుఁ కహహు జని కాహూ ॥ 1 ॥
ఎతనెఇ కహేహు భరత సన జాఈ । గుర బోలాఇ పఠయఉ దోఉ భాఈ ॥
సుని ముని ఆయసు ధావన ధాఏ । చలే బేగ బర బాజి లజాఏ ॥ 2 ॥
అనరథు అవధ అరంభేఉ జబ తేఁ । కుసగున హోహిఁ భరత కహుఁ తబ తేఁ ॥
దేఖహిఁ రాతి భయానక సపనా । జాగి కరహిఁ కటు కోటి కలపనా ॥ 3 ॥
బిప్ర జెవాఁఇ దేహిఁ దిన దానా । సివ అభిషేక కరహిఁ బిధి నానా ॥
మాగహిఁ హృదయఁ మహేస మనాఈ । కుసల మాతు పితు పరిజన భాఈ ॥ 4 ॥

నావలో నూనెను నింపి, అందులో రాజుగారి కళేబరమును భద్రపఱచుటకు ఆ మహర్షి ఆదేశించెను. పిదప దూతలను పిలిచి, వారితో ఇట్లు పలికెను. "మీరు వేగముగా భరతునికడకు వెళ్లుడు. రాజుగారిమరణవార్తను ఎవ్వరికిని తెలుపవలదు. వెళ్లి 'గురువుగారు మీ ఇద్దఱిని వెంటనే బయలుదేఱి రమ్మనినారు' అని చెప్పుడు." గురువుగారి ఆజ్ఞతో దూతలు వెంటనే గుఱ్ఱముల కంటెను వేగముగా పరుగెత్తుకొని పోయిరి. అయోధ్యలో ఈ అనర్థములు ప్రారంభమైనప్పటినుండి భరతునకు అపశకునములే ఎదురగుచుండెను. రాత్రులయందు భయంకరస్వప్నములు వచ్చుచుండెను. మేల్కొనినపిదప పలురకములైనఆలోచనలు వచ్చుచుండెను. అతడు అరిష్టనివారణకొఱకు బ్రాహ్మణులను భోజనదానములతో తృప్తి పఱచుచుండెను. విధ్యుక్తముగా రుద్రాభిషేకములను చేయుచుండెను. మాతాపితరుల కుటుంబ సభ్యుల, సోదరుల క్షేమమునకై, పరమేశ్వరుని ప్రార్థించుచుండెను.(చౌ॥ 1-4)

దో- ఏహి బిధి సోచత భరత మన, ధావన పహుఁచే ఆఇ।
గుర అనుసాసన శ్రవన సుని, చలే గనేసు మనాఇ ॥ 157 ॥

ఈ విధముగా భరతుడు విచారగ్రస్తుడై యుండెను. ఇంతలో దూతలు వచ్చిరి. గురువుగారి ఆదేశమును వినగానే గణేశుని ప్రార్థించి, భరతుడు, శత్రుఘ్నునితోగూడి వెంటనే అయోధ్యకు బయలు దేఱెను. (దో॥ 157)

చౌ- చలే సమీర బేగ హయ హాఁకే । నాఘత సరిత సైల బన బాఁకే ॥
హృదయఁ సోచు బడ కఛు న సోహాఈ । అస జానహిఁ జియఁ జాఉఁ ఉడాఈ ॥ 1 ॥
ఏక నిమేష బరష సమ జాఈ । ఏహి బిధి భరత నగర నిఅరాఈ ॥
అసగున హోహిఁ నగర పైఠారా । రటహిఁ కుభాఁతి కుఖేత కరారా ॥ 2 ॥
ఖర సిఆర బోలహిఁ ప్రతికూలా । సుని సుని హోఇ భరత మన సూలా ॥
శ్రీహత సర సరితా బన బాగా । నగరు బిసేషి భయావను లాగా ॥ 3 ॥
ఖగ మృగ హయ గయ జాహిఁ న జోఏ । రామ బియోగ కురోగ బిగోఏ ॥
నగర నారి నర నిపట దుఖారీ । మనహుఁ సబన్హి సబ సంపతి హారీ ॥ 4 ॥

గుఱ్ఱములను వాయువేగముతో పఱుగులు దీయించుచు భరతుడు నదులను, కొండలను దుర్గమారణ్యములను దాటివచ్చెను. అతని మనస్సు పరిపరివిధముల ఆందోళన చెందుచుండెను. "ఆకాశమున ఎగిరిపోయిన బాగుండును." అని అతడు అనుకొనసాగెను. ఆయనకు ప్రతి క్షణము ఒక యుగముగా తోచుచుండెను. ఆలోచించుచు నగరమును సమీపించుచుండగా అపశకునములు పొడసూపెను. కాకులు చెడుస్థలములయందు కూర్చుండి అఱవసాగెను. గాడిదలు, నక్కలు అశుభములను సూచించుచు కూయసాగెను. వాటిని విని, భరతునిమనస్సు కలవరపడెను. నదులు, తటాకములు, వనములు, ఉపవనములు శోభావిహీనములుగా కన్పట్టుచుండెను. నగరము అతి భయానకముగా తోచెను. శ్రీరాముని వియోగమనెడి రోగముచే పీడింపబడు పశుపక్షులు, అశ్వములు గజములు దీనావస్థలోనుండెను. నగరపౌరులు తమ సంపదలను అన్నింటిని కోల్పోయినవారివలె దుఃఖితులైయుండిరి. (చౌ॥ 1-4)

దో- పురజన మిలహిఁ న కహహిఁ కఛు, గవహిఁ జోహారహిఁ జాహిఁ ।
భరత కుసల పూఁఛి న సకహిఁ, భయ బిషాద మన మాహిఁ ॥ **158** ॥

అయోధ్యావాసులు భరతునితో కలిసినను ఏమియు మాట్లాడక మౌనముగా నమస్కరించి వెళ్లుచుండిరి. భరతునిమనస్సు భయవిషాదములతో నిండియుండుటవలన అతడెవ్వరిని కుశలము అడుగకుండెను. పౌరులును అతనితో కుశలప్రశ్నలు చేయకుండిరి. (దో॥ 158)

చౌ- హాట బాట నహిఁ జాఇ నిహారీ । జను పుర దహఁ దిసి లాగి దవారీ ॥
అవత సుత సుని కైకయనందిని । హరషీ రబికుల జలరుహ చందిని ॥ **1** ॥
సజి ఆరతీ ముదిత ఉఠి ధాఈ । ద్వారెహిఁ భేఁటి భవన లెఇ ఆఈ ॥
భరత దుఖిత పరివారు నిహారా । మానహుఁ తుహిన బనజ బను మారా ॥ **2** ॥
కైకేఈ హరషిత ఎహి భాఁతీ । మనహుఁ ముదిత దవ లాఇ కిరాతీ ॥
సుతహి ససోచ దేఖి మను మారేఁ । పూఁఛతి నైహర కుసల హమారేఁ ॥ **3** ॥
సకల కుసల కహి భరత సునాఈ । పూఁఛీ నిజ కుల కుసల భలాఈ ॥
కహు కహఁ తాత కహాఁ సబ మాతా । కహఁ సియ రాము లఖన ప్రియ భ్రాతా ॥ **4** ॥

అంగళ్లు, వీధులు వెలవెలబోవుచుండెను. నగరమునకు అన్ని దిశలయందును దావానలము వ్యాపించినట్లుండెను. సూర్యవంశమనుకమలముపాలిటి వెన్నెలయైన కైకేయి తన కుమారుడైన భరతుని ఆగమనమునకు ఆనందించెను. హారతి సిద్ధపఱచి, లేచి పరుగెత్తి ద్వారమునొద్దనే భరతుని కలిసికొని, లోనికి తీసికొనివచ్చెను. భరతుడు తనపరివారమును జూడగా వారు తుషారపాతముచే కొట్టబడి, కాంతివిహీనమైన కమలోద్యానమువలె కనబడిరి. కైకేయి వనమును గాల్చినకిరాత స్త్రీవలె అతిప్రసన్నురాలైయుండెను. విచారగ్రస్తుడైన కుమారుని గాంచి "మా తల్లిగారి ఇంటిలో అందఱును కుశలమా?" అని ప్రశ్నించెను. 'కుశలమే' అని సమాధానమిచ్చి, భరతుడు తమఇంటిలోనివారిక్షేమసమాచారములను అడిగెను. "తండ్రిగారెక్కడ? తల్లులందఱును ఎక్కడ? సీతాదేవియు, ప్రియ సోదరులైన రామలక్ష్మణులును ఎక్కడ?" అని యడిగెను. (చౌ॥ 1-4)

దో- సుని సుత బచన సనేహమయ, కపట నీర భరి నైన ।
భరత శ్రవన మన సూల సమ, పాపిని బోలీ బైన ॥ **159** ॥

ప్రేమతో గూడిన భరతుని వచనములను విని, కైకేయి మొసలి కన్నీరు కార్చుచు పలికిన కపట వచనములు భరతుని చెవులకును మనస్సునకు శూలముల వలె గ్రుచ్చుకొనెను. (దో॥ 159)

చౌ- తాత బాత మైఁ సకల సఁవారీ । భై మంథరా సహాయ బిచారీ ॥
కఛుక కాజ బిధి బీచ బిగారెఉ । భూపతి సురపతి పుర పగు ధారెఉ ॥ **1** ॥

సునత భరతు భఏ బిబస బిషాదా । జను సహమెడ కరి కేహరి నాదా ॥
తాత తాత హా తాత పుకారీ । పరే భూమితల బ్యాకుల భారీ ॥ 2 ॥
చలత న దేఖన పాయఉఁ తోహీ । తాత న రామహి సౌఁపెహు మోహీ ॥
బహురి ధీర ధరి ఉఠే సఁభారీ । కహు పితు మరన హేతు మహతారీ ॥ 3 ॥
సుని సుత బచన కహతి కైకేఈ । మరము పాఁఛి జను మాహుర దేఈ ॥
ఆదిహు తేఁ సబ ఆపని కరనీ । కుటిల కఠోర ముదిత మన బరనీ ॥ 4 ॥

"నాయనా! నేను అన్నియు సక్రమముగనే ఏర్పాటు చేసితిని. మంథర నాకు చాల సహాయపడినది- కాని విధాత నా పనికి కొంత విఘాతమును కల్గించెను. రాజుగారు స్వర్గస్థులైరి" ఈ మాటలు వినినంతనే సింహగర్జనను వినిన ఏనుగువలె భరతుడు విషాదముతో వివశుడై "తండ్రీ! తండ్రీ! నాయనా!" అని రోదించుచు చతికిలబడెను. "తండ్రీ! మీ అవసాన కాలమున గూడ నేను మిమ్ముదర్శింపలేకపోయితిని. అయ్యో! మీరు నన్ను శ్రీరామచంద్రునకు అప్పగింపక పోయితిరి." పిమ్మట భరతుడు ధైర్యమును కూడగట్టుకొని, పలికెను. "అమ్మా! తండ్రిగారి మృతికి కారణమేమో తెలుపుము." సుతుని మాటలను విని కఠినాత్మురాలైన కైకేయి హర్షముతో తాను జేసిన పనిని మొదటినుండియు వివరించెను. ఆమె పలుకులు భరతునకు 'మర్మ స్థానమును గాయపఱచి, అందు విషము నింపినంతగా' మిక్కిలి బాధాకరములయ్యెను. (చౌ॥ 1-4)

భరతుని పరితాపము

దో- భరతహి బిసరెఉ పితు మరన, సునత రామ బన గౌను ।
హేతు అపనపఉ జాని జియఁ, థకిత రహే ధరి మౌను ॥ 160 ॥

శ్రీరామచంద్రునివనవాసవార్తను విని, భరతుడు తండ్రిగారిమరణ విషయమునే మఱచెను. దీనికంతటికిని తానే కారణమని గ్రహించి, కొంత తడవు మౌనమువహించి, కొయ్యబారిపోయెను. (దో॥ 160)

చౌ- బికల బిలోకి సుతహి సముఝావతి । మనహుఁ జరే పర లోను లగావతి ॥
తాత రాఉ నహిఁ సోచై జోగూ । బిఢఇ సుకృత జసు కీన్హెఉ భోగూ ॥ 1 ॥
జీవత సకల జనమ ఫల పాఏ । అంత అమరపతి సదన సిధాఏ ॥
అస అనుమాని సోచ పరిహరహూ । సహిత సమాజ రాజ పుర కరహూ ॥ 2 ॥
సుని సుఠి సహమెఉ రాజకుమారూ । పాకేఁ ఛత జను లాగ అఁగారూ ॥
ధీరజు ధరి భరి లేహిఁ ఉసాసా । పాపిని సబహి భాఁతి కుల నాసా ॥ 3 ॥
జౌఁ పై కురుచి రహీ అతి తోహీ । జనమత కాహె న మారే మోహీ ॥
పేడ కాటి తైఁ పాలఉ సీఁచా । మీన జిఅన నితి బారి ఉలీచా ॥ 4 ॥

మిక్కిలి క్షోభకులోనైన కుమారుని సమాధాన పఱచుటకు కైకేయి ప్రయత్నించెను. దాని వలన 'పుండుపై కారము చల్లినట్లు' భరతునకు మిక్కిలి బాధ కలిగెను. కైకేయి పలికెను. "నాయనా! మీ నాయనగారికై

దుఃఖింపకుము. ఆయన పుణ్యమును, యశమును సంపాదించికొనినాడు, విశేషసుఖములను అనుభవించినాడు. జీవితకాలమున తనజన్మను సార్థక మొనర్చుకొని కడకు స్వర్గలోకమును జేరినాడు. బాగుగా ఆలోచించి, విచారమును మాని, రాజ్యపాలనము చేపట్టుము." ఈ మాటలు చెవిన పడినంతనే భరతుడు తీవ్రమైన (పక్వమైన) గాయముపై నిప్పు కణికలు పడినట్లు ఉలిక్కిపడెను. ధైర్యమును వహించి పెద్దగా నిట్టూర్పులు విడిచి, ఇట్లనెను. "దుర్మార్గురాలా! నీవు మన వంశమును అన్నివిధములుగా సర్వనాశనము చేసితివి. నీకు ఇంత దురాశయే యున్నచో నన్ను పుట్టినప్పుడే ఏల చంపలేదు? నీవు చెట్టునుగొట్టి, దాని ఆకులను తడిపితివి. చేపలను బ్రతికించుటకై చెఱువులోని నీటిని తీసి వేసితివి. (చౌ॥ 1-4)

దో- హంసబంసు దసరథు జనకు, రామ లఖన సే భాఇ ।
జననీ తూఁ జననీ భఈ, బిధి సన కఛు న బసాఇ ॥ **161** ॥

విధాత ఒకవైపున నాకు సూర్యవంశమున జన్మను, దశరథునివంటితండ్రిని, రామలక్ష్మణులవంటి సోదరులను ప్రసాదించినాడు. కాని మఱొక వైపున నీ వంటి దుష్టురాలిని తల్లిగా జేసినాడు. విధికెదురీదుట నిష్ప్రయోజనము. (దో॥ 161)

చౌ- జబ తైఁ కుమతి కుమత జియఁ ఠయఊ । ఖండ ఖండ హోఇ హృదఉ న గయఊ ॥
బర మాగత మన భఇ నహిఁ పీరా । గరి న జీహ ముహఁ పరెఉ న కీరా ॥ **1** ॥
భూపఁ ప్రతీతి తోరి కిమి కీన్హీ । మరనకాల బిధి మతి హరి లీన్హీ ॥
బిధిహుఁ న నారి హృదయ గతి జానీ । సకల కపట అఘ అవగున ఖానీ ॥ **2** ॥
సరల సుసీల ధరమ రత రాఊ । సో కిమి జానై తీయ సుభాఊ ॥
అస కో జీవ జంతు జగ మాహీఁ । జెహి రఘునాథ ప్రానప్రియ నాహీఁ ॥ **3** ॥
భే అతి అహిత రాము తేఉ తోహీ । కో తూ అహసి సత్య కహు మోహీ ॥
జో హసి సో హసి ముహఁ మసి లాఈ । ఆఁఖి ఓట ఉఠి బైఠహి జాఈ ॥ **4** ॥

ఓ దుర్మతీ! నీ మనస్సున ఈ దురాలోచన రాగానే నీ హృదయము ఏల ముక్కలు ముక్కలు గాలేదు? వరములడిగినప్పుడు నీ అంతరాత్మ బాధపడలేదా? నీ నాలుక ఎండిపోలేదా? నీ నోటిలో పురుగులుపడలేదా? మహారాజు నీ మీద ఎట్లు విశ్వాసమును ఉంచెను? బహుశా మరణకాలమున విధాత ఆయన బుద్ధిని అపహరించి యుండవచ్చును. స్త్రీ హృదయమును బ్రహ్మకూడ తెలిసికొనజాలడు. అది పాపములకును కపటములకును, దుర్గుణములకును కూడలి. రాజుగారు వట్టి అమాయికుడు, సుశీలుడు, ధర్మపరాయణుడు, ఆయనకు స్త్రీ స్వభావము ఎట్లు తెలియును? ఈ ప్రపంచములో శ్రీరామచంద్రుని ప్రాణసమముగా ప్రేమించని ప్రాణులను చూపుము. అట్టి శ్రీరాముడు నీకు శత్రువాయెనా? ఇంతకూ నీవెవరు? చెప్పుము. నీవు ఎవరైనను సరే- ముఖమునకు మసిపూసికొనుము. నీ ముఖమునే నాకు చూపక నాయెదుట నుండి తొలగి పొమ్ము. (చౌ॥ 1-4)

దో- రామ బిరోధీ హృదయ తేఁ, ప్రగట కీన్హ బిధి మోహి ।
మో సమాన కో పాతకీ, బాది కహఉఁ కఛు తోహి ॥ **162** ॥

శ్రీరామునియెడ వైరభావము కలిగియున్న నీ వంటి స్త్రీకడుపున విధాత నన్ను పుట్టించినాడు. నా వంటి మహాపాపి ఎవ్వడును ఉండడు. నీకు ఏమి చెప్పినను వ్యర్థమే (దో॥ 162)

చౌ- సుని సత్రుఘున మాతు కుటిలాఈ । జరహిం గాత రిస కఛు న బసాఈ ॥
తెహి అవసర కుబరీ తహఁ ఆఈ । బసన బిభూషన బిబిధ బనాఈ ॥ 1 ॥
లఖి రిస భరేఉ లఖన లఘు భాఈ । బరత అనల ఘృత ఆహుతి పాఈ ॥
హుమగి లాత తకి కూబర మారా । పరి ముహ భర మహి కరత పుకారా ॥ 2 ॥
కూబర టూటెఉ ఫూట కపారూ । దలిత దసన ముఖ రుధిర ప్రచారూ ॥
ఆహ దఇఅ మైఁ కాహ నసావా । కరత నీక ఫలు అనఇస పావా ॥ 3 ॥
సుని రిపుహన లఖి నఖ సిఖ ఖోటీ । లగే ఘసీటన ధరి ధరి ఝోఁటీ ॥
భరత దయానిధి దీన్హి ఛడాఈ । కౌసల్యా పహిఁ గే దోఉ భాఈ ॥ 4 ॥

కైకేయి కుటిలత్వమునకు శత్రుఘ్నుడుకూడ కోపముతో మండిపడెను. కాని ఏమియు చేయలేకపోయెను. అదే సమయమున మంథర విలువైన వివిధ వస్త్రములను, ఆభరణములను ధరించి వచ్చెను. ఆమెరాక శత్రుఘ్నునకు అగ్నిలో ఆజ్యము పోసినట్లాయెను. వెంటనే కోపోద్రిక్తుడై వేగముగా ఆమె గూనిపై కాలితో తన్నెను. ఆమె ముఖము నేలకు కొట్టుకొని పడిపోయెను. గూని బ్రద్దలాయెను, తలపగిలెను, పండ్లూడెను. నోటినుండిరక్తము కారుచుండెను. "అయ్యో దేవుడా! నేనేమిచేసితిని? నేను చేసిన సేవలకు ఇది ప్రతిఫలమా? అనుచు కేకలుపెట్టెను. అది విని అతడు నఖశిఖ పర్యంతము దుష్టురాలైన ఆమె కొప్పును పట్టుకొని ఈడ్చెను. దయాళువైన భరతుడు ఆమెను విడిపించెను. ఆ సోదరులిద్దఱును కౌసల్యా మందిరమున కేగిరి. (చౌ॥ 1-4)

కౌసల్యా భరతుల సంవాదము

దో- మలిన బసన బిబరన బికల, కృస సరీర దుఖ భార ।
కనక కలప బర బేలి బన, మానహుఁ హనీ తుసార ॥ 163 ॥

కౌసల్యాదేవివస్త్రములు మలినములై యుండెను. ముఖము వివర్ణమైయుండెను. మనస్సు వ్యాకులతచెందియుండెను. దుఃఖభారముచే ఆమెశరీరము శుష్కించియుండెను. ఒక బంగారు కల్పలత మంచుచే కొట్టబడినట్లు ఆమె తేజోవిహీనయై కన్పట్టెను. (దో॥ 163)

చౌ- భరతహి దేఖి మాతు ఉఠి ధాఈ । మురుఛిత అవని పరీ ఝుఇఁ ఆఈ ॥
దేఖత భరతు బికల భఏ భారీ । పరే చరన తన దసా బిసారీ ॥ 1 ॥
మాతు తాత కహఁ దేహి దెఖాఈ । కహఁ సియ రాము లఖను దోఉ భాఈ ॥
కైకఇ కత జనమీ జగ మాఝా । జౌఁ జనమి త భఇ కాహె న బాఁఝా ॥ 2 ॥
కుల కలంకు జెహిఁ జనమెఉ మోహీ । అపజస భాజన ప్రియజన ద్రోహీ ॥
కో తిభువన మొహి సరిస అభాగీ । గతి అసి తోరి మాతు జెహి లాగీ ॥ 3 ॥

పితు సురపుర బన రఘుబర కేతూ । మైఁ కేవల సబ అనరథ హేతూ ॥
ధిగ మొహి భయఉఁ బేను బన ఆగీ । దుసహ దాహ దుఖ దూషన భాగీ ॥ 4 ॥

భరతుని చూడగనే ఆమె లేచి పరుగెత్తుకొని వచ్చెను. కాని తలతిరుగటచే మధ్యలోనే మూర్ఛిల్లి నేలపైబడెను. అదిచూచి భరతుడు మిగుల వ్యాకులుడై, తనస్థితినిగూడ మఱచి, ఆమె పాదములపై బడెను. అతడిట్లడిగెను. "అమ్మా! నాన్న గారెక్కడ? వారిని చూపుము. సీతాదేవియు, నా సోదరులిద్దఱును ఎక్కడ? ఈ లోకములో కైకేయి ఏల జననమందినది? జన్మించినను గొడ్రాలుగా ఏల ఉండలేదు. ఆమె కడుపున పుట్టిన నేరమునకు నేను అపకీర్తి పాలైతిని. ప్రియజనులకు ద్రోహినైతిని. వంశకళంకితుడనైతిని. అమ్మా! ముల్లోకములలో నా వంటి దురదృష్ట వంతుడు ఉండడు. నామూలముననే నీకు ఈ దుర్దశ ప్రాప్తించినది. తండ్రిగారు స్వర్గములో, రఘువంశశ్రేష్ఠుడైన శ్రీరామచంద్రుడు వనములలో ఉన్నారు. కేతుగ్రహము వలె నేను ఈ అనర్థములకు కారణమైతిని. ఇంక నా బ్రతుకే వ్యర్థము. వంశవనమునకు నేను అగ్నినైతిని. భరింపరాని దావాగ్నికిని, దుఃఖములకును, పాపాలకును కారకుడనైతిని.

(చౌ॥ 1-4)

దో- మాతు భరత కే బచన మృదు, సుని పుని ఉఠీ సఁభారి ।
లిఏ ఉఠాఇ లగాఇ ఉర, లోచన మోచతి బారి ॥ 164 ॥

కలతచెందినభరతునిమార్దవవచనములను విని, కౌసల్యాదేవి తనవేదనను తమాయించుకొని, లేచి కూర్చొనెను. ఆమె భరతుని లేవనెత్తి తనహృదయమునకు హత్తుకొనెను. ఆమె కన్నులలో నీరు నిండెను.

(దో॥ 164)

చౌ- సరల సుభాయ మాయఁ హియఁ లాఏ । అతి హిత మనహుఁ రామ ఫిరి ఆఏ ॥
భేఁటెఉ బహురి లఖన లఘు భాఈ । సోకు సనేహు న హృదయఁ సమాఈ ॥ 1 ॥
దేఖి సుభాఉ కహత సబు కోఈ । రామ మాతు అస కాహె న హోఈ ॥
మాతాఁ భరతు గోద బైఠారే । ఆఁసు పోఁఛి మృదు బచన ఉచారే ॥ 2 ॥
అజహుఁ బచ్ఛ బలి ధీరజ ధరహూ । కుసమఉ సముఝి సోక పరిహరహూ ॥
జని మానహు హియఁ హాని గలానీ । కాల కరమ గతి అఘటిత జానీ ॥ 3 ॥
కాహుహి దోసు దేహు జని తాతా । భా మొహి సబ బిధి బామ బిధాతా ॥
జో ఏతెహుఁ దుఖ మోహి జిఆవా । అజహుఁ కో జానఇ కా తెహి భావా ॥ 4 ॥

సరళ స్వభావయైన కౌసల్యాదేవి శ్రీరాముడే వనమునుండి తిరిగివచ్చినట్లు భావించి, అత్యంత ప్రేమతో భరతుని తనఅక్కున జేర్చుకొనెను. పిమ్మట లక్ష్మణానుజుడైన శత్రుఘ్నుని కౌగిలించు కొనెను. ఆమెహృదయములో ప్రేమశోకములు ఉప్పొంగెను. కౌసల్య స్వభావము నెఱింగిన వారు "ఆమె శ్రీరాముని తల్లిగదా! అందులకే ఆమె ప్రేమ స్వరూపిణి" అని పల్కుచుండిరి. ఆమె భరతుని తన యొడిలో కూర్చుండ బెట్టుకొని, అతని కన్నీరు తుడిచి, అనునయించుచు మృదువుగా ఇట్లు పలికెను. "కుమారా! ధైర్యముగా నుండుము. ఇది అపత్కాలమనిగ్రహించి,

శోకమును మానుము. కాలకర్మగతి అనివార్యము. దీనిని గ్రహించి, హృదయములో హానికి, గ్లానికి తావీయ వలదు. నాయనా! ఎవ్వరినీ దోషిగా భావింప రాదు. విధాత నాకన్ని విధములుగా ప్రతికూలుడైనాడు. ఇంత దుఃఖములోగూడ నాకు మరణమును ఇయ్యలేదు. అతని నిర్ణయమేమో? ఇంకను అతడు ఏమి చేయదలచినాడో? ఎవరికి తెలియును? (చౌ॥ 1-4)

దో- పితు ఆయస భూషన బసన, తాత తజే రఘుబీర ।
బిసముఉ హరషు న హృదయఁ కఛు, పహిరే బలకల చీర ॥ 165 ॥

నాయనా! తండ్రిగారిఆజ్ఞప్రకారము శ్రీరఘువీరుడు భూషణములను, వస్త్రములను త్యజించి, వల్కలములను ధరించినాడు. ఆతని హృదయములో హర్షవిషాదములు లేవు. (దో॥ 165)

చౌ- ముఖ ప్రసన్న మన రంగ న రోషూ । సబ కర సబ బిధి కరి పరితోషూ ॥
చలే బిపిన సుని సియ సఁగ లాగీ । రహఇ న రామ చరన అనురాగీ ॥ 1 ॥
సునతహిఁ లఖను చలే ఉఠి సాథా । రహహిఁ న జతన కిఏ రఘునాథా ॥
తబ రఘుపతి సబహీ సిరు నాఈ । చలే సంగ సియ అరు లఘు భాఈ ॥ 2 ॥
రాము లఖను సియ బనహి సిధాఏ । గఇఉఁ న సంగ న ప్రాన పఠాఏ ॥
యహు సబు భా ఇన్హ ఆంఖిన్హ ఆగేఁ । తఉ న తజా తను జీవ అభాగేఁ ॥ 3 ॥
మోహి న లాజ నిజ నేహు నిహారీ । రామ సరిస సుత మైఁ మహతారీ ॥
జిఐ మరై భల భూపతి జానా । మోర హృదయ సత కులిస సమానా ॥ 4 ॥

అతనిముఖము ప్రసన్నముగానుండెను, ఎవ్వరిపైనను ఆసక్తి గాని, ద్వేషముగాని లేవు. అందటినీ అన్ని విధములుగా సంతృప్తి పఱచి, వనములకుబోయెను. శ్రీరామునిచరణములపై మిక్కిలి అనురక్తిగల సీతయు ఆతనిని అనుసరించెను. లక్ష్మణుడును వారివెంట వెళ్లెను, ఆతనిని అపుటకు శ్రీరాముడు ఎంతగా ప్రయత్నించినను అతడు ఆగలేదు. అందఱికిని శిరసా ప్రణమిల్లి, శ్రీరామచంద్రుడు సీతాలక్ష్మణ సహితుడై బయలు దేఱెను. ఈ విధముగా వారు వనములకు వెళ్లిరి. వారితోనేనుగాని, నా ప్రాణములుగాని పోవుట జరుగ లేదు. ఇదియంతయు నా కనుల ముందే జరిగినను అభాగ్యురాలినైన నా ప్రాణములు మాత్రము నా శరీరమును వదల లేదు. రాజుగారు మాత్రము జీవించుట, మరణించుట అనువానిని చక్కగా ఎఱిగిరి. నా హృదయము మాత్రము వజ్రముకంటెను వందరెట్లు కఠినాతికఠినమైనది. ఇట్టినేను రాముని వంటి పుత్రునకు తల్లిని. నా ప్రేమపై నాకు సిగ్గువేయుటలేదు. (చౌ॥ 1-4)

దో- కౌసల్యా కే బచన సుని, భరత సహిత రనివాసు ।
బ్యాకుల బిలపత రాజగృహ, మానహుఁ సోక నెవాసు ॥ 166 ॥

కౌసల్య వచనములను విని, భరతుడును, ఇతర రాణి వాసమువారును శోక విహ్వలులైరి. రాజ భవనము శోకమునకు ఆవాసమయ్యెను. (దో॥ 166)

చౌ- బిలపహిఀ బికల భరత దోఉ భాఈఀ । కౌసల్యాఀ లిఏ హృదయఀ లగాఈఀ ॥
భాఀతి అనేక భరతు సముఝాఏ । కహి బిబేకమయ బచన సునాఏ ॥ 1 ॥
భరతహిఀ మాతు సకల సముఝాఈఀ । కహి పురాన శ్రుతి కథా సుహాఈఀ ॥
ఛల బిహీన సుచి సరల సుబానీ । బోలే భరత జోరి జుగ పానీ ॥ 2 ॥
జే అఘ మాతు పితా సుత మారేఀ । గాఇ గోఠ మహిసుర పుర జారేఀ ॥
జే అఘ తియ బాలక బధ కీన్హేఀ । మీత మహీపతి మాహుర దీన్హేఀ ॥ 3 ॥
జే పాతక ఉపపాతక అహహీఀ । కరమ బచన మన భవ కబి కహహీఀ ॥
తే పాతక మొహి హోహుఀ బిధాతా । జౌఀ యహు హోఇ మోర మత మాతా ॥ 4 ॥

భరత శత్రుఘ్నులు వ్యాకులపాటుతో విలపింపసాగిరి. కౌసల్య వారిని అక్కున జేర్చుకొని, ఓదార్చుచు వివేక యుక్తమైన పెక్కు వచనములను పలికెను. భరతుడును వేద పురాణములలోని అనేక ప్రస్తావనలతో రాజమాతలను ఓదార్చి, చేతులు జోడించి, నిష్కపటముగా ఋజుభావముతో పలికెను. "ఓ విధాతా! ఒకవేళ నా సమ్మతితో ఈ పని జరిగియున్నచో తలిదండ్రులను, పుత్రులను చంపిన పాపము, గోశాలలను, బ్రాహ్మణాగ్రహారములను తగుల బెట్టిన పాపము, స్త్రీ శిశు హత్యాపాపము, మిత్రునకును, రాజునకును విషమిచ్చిన పాపము మనోవాక్కర్మలచే చేసెడి పాపములన్నియును- నాకు అంటునుగాక. (చౌ॥ 1-4)

దో- జే పరిహరి హరి హర చరన, భజహిఀ భూతగన ఘోర ।
తెహి కఇ గతి మొహి దేఉ బిధి, జౌఀ జననీ మత మోర ॥ 167 ॥

మాతా! ఈ కుట్రలో నాకు భాగమున్నచో శ్రీహరిని, పరమేశ్వరుని వదలి, భయంకరములైన భూతప్రేతములను పూజించువారికి పట్టెడిగతి నాకు ప్రాప్తించు గాక. (దో॥ 167)

చౌ- బేచహిఀ బేదు ధరము దుహి లేహీఀ । పిసున పరాయ పాప కహి దేహీఀ ॥
కపటీ కుటిల కలహప్రియ క్రోధీ । బేద బిదూషక బిస్వ బిరోధీ ॥ 1 ॥
లోభీ లంపట లోలుపచారా । జే తాకహిఀ పరధను పరదారా ॥
పావౌఀ మైఀ తిన్హ కై గతి ఘోరా । జౌఀ జననీ యహు సమ్మత మోరా ॥ 2 ॥
జే నహిఀ సాధుసంగ అనురాగే । పరమారథ పథ బిముఖ అభాగే ॥
జే న భజహిఀ హరి నరతను పాఈ । జిన్హహి న హరి హర సుజసు సోహాఈ ॥ 3 ॥
తజి శ్రుతిపంథు బామ పథ చలహీఀ । బంచక బిరచి బేష జగు ఛలహీఀ ॥
తిన్హ కై గతి మొహి సంకర దేఊ । జననీ జౌఀ యహు జానౌఀ భేఊ ॥ 4 ॥

అమ్మా! ఈ కుట్రలో నాకు భాగమున్నట్లయితే వేదములను విక్రయించువారు, ధర్మము పేర ఇతరులను మోసగించు వారు, చాడీలు చెప్పెడివారు, పరదూషణ చేయువారు, కపటులు, కుటిలురు, మోసకారులు, పోట్లాడు

వారు, కోపిష్ఠులు, వేదనింద, పరిహాసములను చేయు వారు, లోకవిరోధులు, వ్యభిచారులు, చంచలస్వభావులు, పరస్త్రీలను, పరధనమును అపహరింప జూచువారు, పొందెడి దుర్గతి నాకు పట్టుగాక. అంతేగాక తల్లీ! సజ్జన సాంగత్యమునకు ఇష్టపడని వారు, పరమార్థమునకు విముఖులు, మానవజన్మనెత్తి హరిని భజింపని వారు, హరి హరుల గుణగానమునకు ఆనందింపనివారు, వైదికమార్గములను వదలి, వామమార్గములను అనుసరించువారు, కపటవేషములను ధరించి ధనార్జన చేయువారు, పొందెడి దురవస్థలను శంకరుడు నాకు ప్రసాదించు గాక.

(చౌ॥ 1-4)

దో- మాతు భరత కే బచన సుని, సాఁచే సరల సుభాయఁ।
కహతి రామ ప్రియ తాత తుమ్హ, సదా బచన మన కాయఁ॥ **168** ॥

భరతునినిష్కపటములైన స్వాభావికవచనములను విని, కౌసల్యాదేవి "నాయనా! నీవు త్రికరణ శుద్ధిగా సర్వదా శ్రీరామునకు ప్రీతిని గూర్చువాడవు. (శ్రీరామునకు ప్రీతిపాత్రుడవు)" అని పలికెను. (దో॥ 168)

చౌ- రామ ప్రానహు తేఁ ప్రాన తుమ్హారే। తుమ్హ రఘుపతిహి ప్రానహు తేఁ ప్యారే ॥
బిధు బిష చవై స్రవై హిము ఆగీ । హోఇ బారిచర బారి బిరాగీ ॥ **1** ॥
భఏఁ గ్యాను బరు మిటై న మోహూ । తుమ్హ రామహి ప్రతికూల న హోహూ ॥
మత తుమ్హార యహు జో జగ కహహీఁ । సో సపనేహుఁ సుఖ సుగతి న లహహీఁ ॥ **2** ॥
అస కహి మాతు భరతు హియఁ లాఏ । థన పయ స్రవహిఁ నయన జల ఛాఏ ॥
కరత బిలాప బహుత ఏహి భాఁతీ । బైఠేహిఁ బీతి గఈ సబ రాతీ ॥ **3** ॥
బామదేఉ వసిష్ఠ తబ ఆఏ । సచివ మహాజన సకల బోలాఏ ॥
ముని బహు భాఁతి భరత ఉపదేసే । కహి పరమారథ బచన సుదేసే ॥ **4** ॥

"శ్రీరాముడు నీకు ప్రాణములకంటెను ప్రియమైనవాడు. అట్లే శ్రీరామునకు నీవు ప్రీతి పాత్రుడవు. చంద్రుడు విషమును వెదజల్లవచ్చును, మంచు మంటలను చిమ్మవచ్చును, జలచరములు జలములయెడ విముఖత చూపవచ్చును, జ్ఞానులైనప్పటికినీ వారు మోహమునకు దూరము కాలేకపోవచ్చును, కాని ఎట్టి పరిస్థితులలోను నీవు శ్రీరామునకు ప్రతికూలుడవు కానే కావు. ఈ కుట్ర నీ సమ్మతితో జరిగినదని భావించిన వారికి ఈ జగత్తులో పుట్టగతులుండవు. వారికి కలలోగూడ సుఖశాంతులుండవు." ఇట్లు పలికి, కౌసల్య భరతుని అక్కున జేర్చుకొనెను. ఆమెకు స్తన్యములు (చనుబాలు) స్రవించెను. నేత్రములు అశ్రుపూర్ణములాయెను. ఈ విధముగా వారు విలపించుచుండగా ఆ రాత్రి గడిచెను. ఉదయముననే వామదేవుడును వసిష్ఠుడును అచటికి వచ్చిరి. వారు మంత్రులను, నగరములోని ప్రముఖులను పిలిపించిరి. పిమ్మట వసిష్ఠమహర్షి సందర్భోచితములైన పరమార్థ విషయములను దెలిపి, భరతునకు అనేకములైన ఉపదేశములను ఇచ్చెను. (చౌ॥ 1-4)

భరతుడు తండ్రికి అంత్య సంస్కారములను ఆచరించుట

దో- తాత హృదయఁ ధీరజు ధరహు, కరహు జో అవసర ఆజు।
ఉఠే భరత గుర బచన సుని, కరన కహేఉ సబు సాజు ॥ 169 ॥

వసిష్ఠ మహర్షి "నాయనా! ధైర్యమును వహించి, ఇప్పుడు చేయవలసిన విధులను ఆచరింపుము"- అని పలికెను. గురువుగారి మాటలను విని, భరతుడు లేచి, తండ్రిగారి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయవలసినదిగా తగినవారితో పలికెను. (దో॥ 169)

చౌ- నృపతను బేద బిదిత అన్హవావా । పరమ బిచిత్ర బిమాను బనావా ॥
గహి పద భరత మాతు సబ రాఖీ । రహీఁ రాని దరసన అభిలాషీ ॥ 1 ॥
చందన అగర భార బహు ఆఏ । అమిత అనేక సుగంధ సుహాఏ ॥
సరజు తీర రచి చితా బనాఈ । జను సురపుర సోపాన సుహాఈ ॥ 2 ॥
ఏహి బిధి దాహ క్రియా సబ కీన్హీ । బిధివత న్హాఇ తిలాంజులి దీన్హీ ॥
సోధి సుమ్రుతి సబ బేద పురానా । కీన్హ భరత దసగాత బిధానా ॥ 3 ॥
జహఁ జస మునిబర ఆయసు దీన్హా । తహఁ తస సహస భాఁతి సబు కీన్హా ॥
భఏ బిసుద్ధ దిఏ సబ దానా । ధేను బాజి గజ బాహన నానా ॥ 4 ॥

వేదోక్తముగా రాజుగారికళేబరమునకు స్నానాదివిధులు నిర్వహింపబడెను. పిదప విచిత్రముగా నిర్మింపబడిన విమానమున రాజమర్యాదలతో ఆకళేబరము, సరయూనదీతీరమునకు చేర్చబడెను. భరతుడు తల్లులకు పాదాభివందనము చేసి, సహగమనము చేయకుండ వారిని ఆపెను. వారును శ్రీరాముని దర్శనాభిలాషులై నిలిచిపోయిరి. చందనము, అగరు మొదలగు అనేకసుగంధద్రవ్యములు అచటికి తీసికొనిరాబడెను సరయూతీరమున 'చితి' ఏర్పాటు చేయబడెను. అది స్వర్గమును అధిరోహించుటకు 'నిచ్చెన'యా అనునట్లుండెను. దహనసంస్కారములు ముగిసినపిదప విధ్యుక్తముగా అందఱును స్నానములుచేసి, తిలాంజలులను అర్పించిరి. శ్రుతి, స్మృతి, పురాణములలో చెప్పబడిన రీతిగా పదిరోజుల కార్యక్రమములను భరతుడు సక్రమముగా నిర్వర్తించెను. వసిష్ఠునిఆజ్ఞలను అన్నింటిని భరతుడు చక్కగా నెఱవేర్చెను. శుచియైన పిమ్మట అతడు అనేక దానములను చేసెను. గోవులు, గుఱ్ఱములు, ఏనుగులు అనేక వాహనములు- (చౌ॥ 1-4)

దో- సింఘాసన భూషన బసన, అన్న ధరని ధన ధామ।
దిఏ భరత లహి భూమిసుర, భే పరిపూరన కామ ॥ 170 ॥

సింహాసనములు, ఆభరణములు, అన్నవస్త్రములు, భూములు గృహములు, మున్నగు దానములను చేసెను. ఆదానములతో బ్రాహ్మణులు సంతృప్తులైరి. (దో॥ 170)

చౌ- పితు హిత భరత కీన్హి జసి కరనీ । సో ముఖ లాఖ జాఇ నహిఁ బరనీ ।
సుదిను సోధి మునిబర తబ ఆఏ । సచివ మహాజన సకల బొలాఏ ॥ 1 ॥
బైఠే రాజసభాఁ సబ జాఈ । పఠఏ బోలి భరత దోఉ భాఈ ॥
భరతు బసిష్ఠ నికట బైఠారే । నీతి ధరమమయ బచన ఉచారే ॥ 2 ॥
ప్రథమ కథా సబ మునిబర బరనీ । కైకఇ కుటిల కీన్హి జసి కరనీ ॥
భూప ధరముబ్రతు సత్య సరాహా । జెహిఁ తను పరిహరి ప్రేము నిబాహా ॥ 3 ॥
కహత రామ గున సీల సుభాఊ । సజల నయన పులకెఉ మునిరాఊ ॥
బహురి లఖన సియ ప్రీతి బఖానీ । సోక సనేహ మగన ముని గ్యానీ ॥ 4 ॥

భరతుడు తండ్రిగారిఅంత్య క్రియలను విధివిధానముగా ఆచరించిన రీతియు, ఆతడు చూపిన భక్తి శ్రద్ధలును శ్లాఘనీయములు. పిదప ఒక శుభదినమున వసిష్ఠుడు మంత్రులను, విశిష్ట పౌరులను పిలిపించెను. అందఱును రాజసభలో ఆసీనులైనపిదప వసిష్ఠుడు భరత శత్రుఘ్నులను పిలిపించెను. భరతుని తనయొద్ద కూర్చుండబెట్టుకొని, పెక్కు నీతులను, ధర్మములను ఉపదేశించెను. మొదట ఆ మహాముని కైకేయినడిసిన కుటిలకార్యములను వివరించెను. అనంతరము రాజుగారి ధర్మవ్రతమును, సత్యనిష్ఠను ప్రశంసించెను. రాజుగారి ఈ ప్రాణత్యాగము ఆయనకు శ్రీరామచంద్రునిపైగల గాఢప్రేమను సూచించుచున్నదని అతడు పేర్కొనెను. శ్రీరామచంద్రునిగుణశీలస్వభావములను వర్ణించుచుండగా మునీశ్వరుని నేత్రములు అశ్రుపూరితములాయెను, శరీరము గగుర్పొడిచెను. శ్రీరామునియెడ సీతాలక్ష్మణుల ప్రేమను వర్ణించుచు ముని శోకస్నేహములలో మునిగిపోయెను. (చౌ॥ 1-4)

భరతునకు వసిష్ఠుని ఉపదేశము

దో- సునహు భరత భావీ ప్రబల, బిలఖి కహెఉ మునినాథ ।
హాని లాభు జీవను మరను, జసు అపజసు బిధి హాథ ॥ 171 ॥

వికల మనస్కుడైన వసిష్ఠుడు ఇట్లు పలికెను. "భరతా! వినుము. విధి చాల బలీయమైనది. హానివృద్ధులు, జీవన-మరణములు, కీర్తి-అపకీర్తులు విధి అధీనములు. (దో॥ 171)

చౌ- అస బిచారి కెహి దేఇఅ దోసూ । బ్యరథ కాహి పర కీజిఅ రోసూ ॥
తాత బిచారు కరహు మన మాహీఁ । సోచ జోగు దసరథు నృపు నాహీఁ ॥ 1 ॥
సోచిఅ బిప్ర జో బేద బిహీనా । తజి నిజ ధరము బిషయ లయలీనా ॥
సోచిఅ నృపతి జో నీతి న జానా । జెహి న ప్రజా ప్రియ ప్రాన సమానా ॥ 2 ॥
సోచిఅ బయసు కృపన ధనవానూ । జో న అతిథి సివ భగతి సుజానూ ॥
సోచిఅ సూద్రు బిప్ర అవమానీ । ముఖర మానప్రియ గ్యాన గుమానీ ॥ 3 ॥

సోచిఅ పుని పతి బంచక నారీ । కుటిల కలహప్రియ ఇచ్ఛాచారీ ॥
సోచిఅ బటు నిజ బ్రతు పరిహరఈ । జో నహిఁ గుర ఆయసు అనుసరఈ ॥ 4 ॥

ఈ విషయములను గ్రహించినచో ఎవ్వరినీ దోషిగా ఎంచరాదు, కోపగింపరాదు. దీనిని సావధానముగా ఆలోచింపుము. దశరథునికై విచారపడవలదు. వేదవిజ్ఞానహీనులై తమ విధ్యుక్త ధర్మములను వదలి, విషయ భోగములలో మునిగిన బ్రాహ్మణులకై విచారపడవలెను. నీతికిని ధర్మములకును తిలోకములిచ్చి, ప్రజలను ప్రాణసమానముగాచూడనిరాజులకై విచారపడవలెను. ధనవంతులైనను లోభులై, అతిథి సత్కారములను, శివపూజలను చేయని వైశ్యులకై విచారపడవలెను. బ్రాహ్మణులను అవమానపఱచుచు వాచాలురై, తమ గౌరవము, జ్ఞానమునందు మాత్రమే అభిమానముగల శూద్రులకై విచారపడవలెను. పతిని మోసగించు కుటిలస్వభావురాలు, కలహప్రియ, స్వేచ్ఛాచారిణి, ఐన స్త్రీకై విచారపడవలయును. బ్రహ్మ చర్య వ్రతమును వదలి, గురునాజ్ఞను ఆచరింపని బ్రహ్మచారికై విచారపడవలెను. (చౌ॥ 1-4)

దో- సోచిఅ గృహీ జో మోహ బస, కరఇ కరమ పథ త్యాగ ।
సోచిఅ జతీ ప్రపంచ రత, బిగత బిబేక బిరాగ ॥ 172 ॥

మోహవశమున కర్మమార్గమునువదలిన గృహస్థునకై, వివేకవైరాగ్యహీనుడై మాయా ప్రపంచమగ్నుడైన సన్న్యాసికై విచారపడవలెను. (దో॥ 172)

చౌ- బైఖానస సోఇ సోచై జోగూ । తపు బిహాఇ జెహి భావఇ భోగూ ॥
సోచిఅ పిసున అకారన క్రోధీ । జనని జనక గుర బంధు బిరోధీ ॥ 1 ॥
సబ బిధి సోచిఅ పర అపకారీ । నిజ తను పోషక నిరదయ భారీ ॥
సోచనీయ సబహిఁ బిధి సోఈ । జో న ఛాడి ఛలు హరి జన హోఈ ॥ 2 ॥
సోచనీయ నహిఁ కోసలరాఊ । భువన చారిదస ప్రగట ప్రభాఊ ॥
భయఉ న అహఇ న అబ హోనిహారా । భూప భరత జస పితా తుమ్హారా ॥ 3 ॥
బిధి హరి హరు సురపతి దిసినాథా । బరనహిఁ సబ దసరథ గున గాథా ॥ 4 ॥

తన తపస్సులను మాని, భోగలాలసుడైన వానప్రస్థునకై విచారపడవలయును. చాడీలను చెప్పెడివారు, అకారణముగ కోపగించువారు, తలిదండ్రులను గురువులను సోదరులను బంధువులను ద్వేషించు వారు మొదలగు వారికై విచారపడవలెను. ఇతరులకు కీడు తలపెట్టుచు తమఉదరపోషణార్థమైజీవించు నిర్దయులకై విచారపడవలెను. కపటస్వభావముగలిగిన హరిభక్తి హీనులకై విచారపడవలెను. కాని పదునాలుగు లోకములయందు కీర్తిగాంచిన కోసలాధిపతి దశరథునికై విచారపడనవసరమేలేదు. మీ తండ్రివంటి మహారాజు భూత, వర్తమాన కాలములలో ఇంతవఱకును ఉండలేదు. ఇక ముందు ఉండబోడు. బ్రహ్మ విష్ణు మహేశ్వరులు, ఇంద్రాది దిక్పాలకులు దశరథుని గుణములను కీర్తించెదరు. (చౌ॥ 1-4)

దో- కహహు తాత కెహి భాఁతి కొఉ, కరిహి బడాఈ తాసు ।
రామ లఖన తుమ్హ సత్రుహన, సరిస సుఅన సుచి జాసు ॥ 173 ॥

నాయనా! రామలక్ష్మణులను, శత్రుఘ్నుని, నిన్ను కుమారులనుగా గన్న ఆయన గొప్పదనమును ఎవరు వర్ణింపగలరు? నీవే తెలుపుము. (దో॥ 173)

చౌ- సబ ప్రకార భూపతి బడభాగీ । బాది బిషాదు కరిఅ తెహి లాగీ ॥
యహ సుని సముఝి సోచు పరిహరహూ । సిర ధరి రాజ రజాయసు కరహూ ॥ 1 ॥
రాయఁ రాజపదు తుమ్హ కహుఁ దీన్హా । పితా బచను ఫుర చాహిఅ కీన్హా ॥
తజే రాము జెహిఁ బచనహి లాగీ । తను పరిహరెఉ రామ బిరహాగీ ॥ 2 ॥
నృపహి బచన ప్రియ నహిఁ ప్రియ ప్రానా । కరహు తాత పితు బచన ప్రవానా ॥
కరహు సీస ధరి భూప రజాఈ । హఇ తుమ్హ కహఁ సబ భాఁతి భలాఈ ॥ 3 ॥
పరసురామ పితు అగ్యా రాఖీ । మారీ మాతు లోక సబ సాఖీ ॥
తనయ జజాతిహి జౌబను దయఊ । పితు అగ్యాఁ అఘ అజసు న భయఊ ॥ 4 ॥

రాజుగారు అన్నివిధములుగా అదృష్టవంతులు. ఆయన కొఱకు విచారింప వలదు. సావధానముగా ఆలోచించి, ఊరటను పొంది, రాజాజ్ఞను శిరసావహింపుము. ఆయన రాజ పదవిని నీకు ఇచ్చినాడు. ఆయనను గౌరవింపవలెను. సత్యవాక్య పాలనకొఱకే శ్రీరాముని వనవాసమునకు పంపినారు. శ్రీరాముని వియోగాగ్నికి తన ప్రాణములను ఆహుతిగా నిచ్చినారు. రాజుగారికి ప్రాణములకంటెను సత్యవాక్పరిపాలనమే ప్రియమైనది. కనుక నాయనా! ఆయన మాటను నిలబెట్టుము. రాజాజ్ఞను శిరసావహింపుము. దీనివలన నీకు మేలుకలుగును. పరశురాముడు తండ్రిగారి ఆజ్ఞను పాలించి, తల్లిని గూడ వధించెను. లోకములన్నియు దీనికి సాక్షులే. యయాతి పుత్రుడు తన యౌవనమును తండ్రికి ఇచ్చెను. పితృాజ్ఞాపరిపాలనమువలన వారికి పాపముగాని, అపకీర్తిగాని రాలేదు. (చౌ॥ 1-4)

దో- అనుచిత ఉచిత బిచారు తజి, జే పాలహిఁ పితు బైన ।
తే భాజన సుఖ సుజస కే, బసహిఁ అమరపతి ఐన ॥ 174 ॥

ఉచితానుచితములనుగూర్చి విచారింపక తండ్రి యాజ్ఞను పాలించు వారు లోకములో కీర్తి ప్రతిష్ఠలను, సుఖమును పొందెదరు. కడకు స్వర్గధామమును చేరెదరు. (దో॥ 174)

చౌ- అవసి నరేస బచన ఫుర కరహూ । పాలహు ప్రజా సోకు పరిహరహూ ॥
సురపుర నృపు పాఇహి పరితోషూ । తుమ్హ కహుఁ సుకృతు సుజసు నహిఁ దోషూ ॥ 1 ॥
బేద బిదిత సమ్మత సబహీ కా । జెహి పితు దేఇ సో పావఇ టీకా ॥
కరహు రాజు పరిహరహు గలానీ । మానహు మోర బచన హిత జానీ ॥ 2 ॥

సుని సుఖు లహబ రామ బైదేహీం । అనుచిత కహబ న పండిత కేహీం ॥
కౌసల్యాది సకల మహతారీం । తేఉ ప్రజా సుఖ హోహిం సుఖారీం ॥ 3 ॥
పరమ తుమ్హార రామ కర జానిహి । సో సబ బిధి తుమ్హ సన భల మానిహి ॥
సౌంపెహు రాజు రామ కే ఆఏం । సేవా కరెహు సనేహ సుహాఏం ॥ 4 ॥

రాజుగారి వచనములను సత్యము చేయుము. శోకమును వీడి, ప్రజలను పాలింపుము. దీని వలన స్వర్గము చేరిన రాజుగారు సంతోషించెదరు. నీకు పుణ్యము దక్కును. నీవు వాసికెక్కెదవు. దోషము అంటదు. తండ్రి ఎవరికి రాజ్యమును అప్పగించునో అతడే రాజగును- అని వేదములలో స్మృతిపురాణాది శాస్త్రములలో పేర్కొనబడినది. కావున నామాట విని, విచారమును మాని, రాజ్యమును పాలింపుము. నీవు రాజైనవార్తను విన్నచో సీతారాములును సంతసించెదరు. పండితులెవ్వరును దీనిని అనుచితముగా భావింపరు. ప్రజలు సుఖముగా నుండుటచే కౌసల్యాది రాజమాతలుగూడ తృప్తిపడెదరు. శ్రీరాముడు నీకు పరమ-ఆరాధ్యుడు. నీకును శ్రీరామునకును మధ్యగలప్రేమానురాగములను తెలిసినవారు అన్నివిధములుగా నిన్ను మెచ్చుకొందురు. శ్రీరామచంద్రుడు తిరిగివచ్చినపిదప రాజ్యమును ఆయనకు అప్పగించి, ప్రేమతో సేవచేయుము"- (చౌ॥ 1-4)

దో- కీజిఅ గుర ఆయసు అవసి, కహహిం సచివ కర జోరి ।
రఘుపతి ఆఏం ఉచిత జస, తస తబ కరబ బహోరి ॥ 175 ॥

మంత్రులు అంజలి ఘటించి, భరతుని ప్రార్థించిరి. "గురువుగారి ఆజ్ఞను అవశ్యముగా పాలింపుడు. శ్రీరాముడు తిరిగి వచ్చిన పిమ్మట మీకు ఉచితమని తోచినట్లు చేయుడు." (దో॥ 175)

చౌ- కౌసల్యా ధరి ధీరజు కహఈ । పూత పథ్య గుర ఆయసు అహఈ ॥
సో ఆదరిఅ కరిఅ హిత మానీ । తజిఅ బిషాదు కాల గతి జానీ ॥ 1 ॥
బన రఘుపతి సురపతి నరనాహూ । తుమ్హ ఏహి భాఁతి తాత కదరాహూ ॥
పరిజన ప్రజా సచివ సబ అంబా । తుమ్హహీ సుత సబ కహఁ అవలంబా ॥ 2 ॥
లఖి బిధి బామ కాలు కఠినాఈ । ధీరజు ధరహు మాతు బలి జాఈ ॥
సిర ధరి గుర ఆయసు అనుసరహూ । ప్రజా పాలి పరిజన దుఖు హరహూ ॥ 3 ॥
గుర కే బచన సచివ అభినందను । సునే భరత హియ హిత జను చందను ॥
సునీ బహోరి మాతు మృదు బానీ । సీల సనేహ సరల రస సానీ ॥ 4 ॥

ధైర్యమును కూడగట్టుకొని, కౌసల్యాదేవి పలికెను. "కుమారా! గురువుగారి ఆజ్ఞ శ్రేయోదాయకము. దానిని హితముగా భావించి ఆదరింపుము. ఇది యంతయు విధి నిర్ణయముగా తలంచి, విషాదమును వీడుము. శ్రీరామచంద్రుడు వనములలోనున్నాడు. మహారాజు స్వర్గస్థులైనారు. నాయనా! నీవు ఈ విధముగా వెనుకాడుచున్నావు. కుటుంబమునకును, ప్రజలకును, మంత్రులకును, తల్లులకును- అందరికిని నీవే ఆధారము.

విధి వైపరీత్యమును, ప్రతికూలకాల పరిస్థితిని గమనించి ధైర్యమును వహింపుము. నేను నీ తల్లిగా చెప్పుచున్నాను. గుర్వాజ్ఞను శిరసావహింపుము. ప్రజలను పాలించి, వారి దుఃఖములను పోగొట్టుము." భరతుడు గురువుగారి వచనములను, దానికి మంత్రుల సమర్థనను గ్రహించెను. అవి అతని హృదయమును చందనమువలె చల్లబఱచెను. కౌసల్యాదేవి సౌశీల్యముతో వాత్సల్యముతో పలికిన అమృతతుల్యములైన మృదువచనములనుగూడ వినెను. (చౌ॥ 1-4)

ఛం- సానీ సరల రస మాతు బానీ సుని భరతు బ్యాకుల భఏ ।
లోచన సరోరుహ స్రవత సీంచత బిరహ ఉర అంకుర నఏ ॥
సో దసా దేఖత సమయ తెహి బిసరీ సబహి సుధి దేహ కీ ।
తులసీ సరాహత సకల సాదర సీవఁ సహజ సనేహ కీ ॥

అతి కోమలములై నిష్కపటములైన మాతృవాక్యములను విని, భరతుడు మిక్కిలి కలత చెందెను. కమలములవంటి అతనికన్నులనుండి అశ్రువులు ప్రవహించి విరహాంకురములను తడుపసాగెను. అతని ఈ స్థితిని జూచి అందఱును తమ శరీరస్మృతిని గోల్పోయిరి. భరతుని ఈ సహజమైన భ్రాతృప్రేమలోకమునకే ఆదర్శమని ఎల్లరును శ్లాఘించిరి.- అని తులసీదాసు చెప్పుచున్నాడు. (ఛం)

సో- భరతు కమల కర జోరి, ధీర ధురంధర ధీర ధరి ।
బచన అమిఅఁ జను బోరి, దేత ఉచిత ఉత్తర సబహి ॥ 176 ॥

సహజముగా ధీరవరుడగుటచే భరతుడు ధైర్యమును కూడగట్టుకొని, తన కరకమలములను జోడించి, అమృతసిక్తములైన వాక్కులతో అందఱికిని సమాధానముల నీయసాగెను. (సో॥ 176)

మాసపారాయణము-పదునెనిమిదవ విరామము

భరతుని విన్నపము

చౌ- మొహి ఉపదేసు దీన్హ గుర నీకా । ప్రజా సచివ సమ్మత సబహీ కా ॥
మాతు ఉచిత ధరి ఆయసు దీన్హా । అవసి సీస ధరి చాహఉఁ కీన్హా ॥ 1 ॥
గుర పితు మాతు స్వామి హిత బానీ । సుని మన ముదిత కరిఅ భలి జానీ ॥
ఉచిత కి అనుచిత కిఏఁ బిచారూ । ధరము జాఇ సిర పాతక భారూ ॥ 2 ॥
తుమ్హ తౌ దేహు సరల సిఖ సోఈ । జో ఆచరత మోర భల హోఈ ॥
జద్యపి యహ సముఝత హఉఁ నీకేఁ । తదపి హోత పరితోషు న జీ కేఁ ॥ 3 ॥
అబ తుమ్హ బినయ మోరి సుని లేహూ । మొహి అనుహరత సిఖావను దేహూ ॥
ఊతరు దేఉఁ ఛమబ అపరాధూ । దుఖిత దోష గున గనహిఁ న సాధూ ॥ 4 ॥

"గురువుగారు నాకు మిక్కిలి మంచి ఉపదేశము నిచ్చిరి. మంత్రులకును ప్రజలకును అది సమ్మతమే. తల్లిగారు(కౌసల్య)కూడ అదే యుచితమని ఆదేశించిరి. నేను గూడ దానిని గౌరవముతో పాటింపదలచితిని. గురువు, తల్లి దండ్రులు, ప్రభువు, మిత్రులు- వీరిమాటలను సంతోషముతో స్వీకరింపవలెను. ఉచితానుచితములనుగూర్చి ఆలోచించినచో ధర్మము నష్టమగును. పాపమును తలపై మోయవలసివచ్చును. నాకు హితకరమైన దానిని అనుసరించుటకు మీరు సూచనలను ఇచ్చుచున్నారు. ఆ విషయమును నేను చక్కగా గ్రహించినను నా హృదయము ఊరట చెందుటలేదు. ఇంక నా విన్నపమును వినుడు. తరువాత నా శక్తి సామర్థ్యములను, స్వభావమును బట్టి నాకు ఏది ఉచితమో దానిని ఉపదేశింపుడు. దానిని నేను పాటించెదను. నేను ఇట్లు చెప్పుచున్నందులకు నన్ను మన్నింపుడు. 'మహాత్ములు దుఃఖితుల గుణదోషములను లెక్కింపరు.' (చౌ॥ 1-4)

దో- పితు సురపుర సియ రాము బన, కరన కహహు మొహి రాజు ।
ఎహి తేఁ జానహు మోర హిత, కై ఆపన బడ కాజు ॥ 177 ॥

తండ్రిగారు స్వర్గములోనున్నారు. శ్రీరామచంద్రుడు వనములలో నున్నాడు. మీరు నన్ను రాజ్యమును పాలింపుమనుచున్నారు. దీనివలన నాకు మంచి జరుగునా? లేక మీకేమైనను లాభము జరుగునని ఆసించుచున్నారా? (దో॥ 177)

చౌ- హిత హమార సియపతి సేవకాఈఁ । సో హరి లీన్హ మాతు కుటిలాఈఁ ॥
మైఁ అనుమాని దీఖ మన మాహీఁ । ఆన ఉపాయఁ మోర హిత నాహీఁ ॥ 1 ॥
సోక సమాజు రాజు కెహి లేఖేఁ । లఖన రామ సియ బిను పద దేఖేఁ ॥
బాది బసన బిను భూషన భారూ । బాది బిరతి బిను బ్రహ్మ బిచారూ ॥ 2 ॥
సరుజ సరీర బాది బహు భోగా । బిను హరిభగతి జాయఁ జప జోగా ॥
జాయఁ జీవ బిను దేహ సుహాఈ । బాది మోర సబు బిను రఘురాఈ ॥ 3 ॥
జాఉఁ రామ పహిఁ ఆయసు దేహూ । ఏకహిఁ ఆఁక మోర హిత ఏహూ ॥
మొహి నృప కరి భల ఆపన చహహూ । సోఉ సనేహ జడతా బస కహహూ ॥ 4 ॥

సీతాపతిసేవలోనే నాకు హితముగలదు. కాని, నా తల్లి కుటిలత్వముచేత అది హరింపబడినది. నేను నా మనస్సును చక్కగా శోధించిన పిమ్మట 'సీతారాముల సేవలు తప్ప మఱియే ఉపాయమువలనగూడ నాకు హితము కలుగదు' అని గ్రహించితిని. పరమసుఖ ప్రదమైన శ్రీ సీతారామ లక్ష్మణుల పాదములను దర్శింపని నాకు ఈ రాజ్యమువలన ఏమి ప్రయోజనము? నిజముగా ఇది శోకసముదాయహేతువే. వస్త్రములను ధరింపక ఎన్ని ఆభరణములను ధరించినను ఏమి ప్రయోజనము? వైరాగ్యములేకుండ బ్రహ్మవిచారమువలన ప్రయోజనమేమి? రోగగ్రస్తమైనశరీరమునకు వివిధభోగములు వ్యర్థములు. హరి భక్తిలేని జప యోగములూ, ఆత్మలేనిశరీరమూ నిష్ప్రయోజనములు. అట్లే శ్రీరాముడులేనిదే నాకు ఎన్నియున్నను వ్యర్థమే. నేను శ్రీరామునికడకు వెళ్లుటకు నాకు ఆజ్ఞను ప్రసాదింపుడు. దీని వలననే నాకు సర్వశ్రేయస్సులును కలుగునని నా ఏకైక నిశ్చయము. నన్ను రాజుగా జేసినచో మీకు లాభముండునని మీరు తలచుచున్నారు. కాని దానికి నామీద మీకుగల స్నేహజాడ్యమే (పిచ్చిమోహమే) కారణము. (చౌ॥ 1-4)

దో- కైకేఈ సుఅ కుటిలమతి, రామ బిముఖ గతలాజ ।
తుమ్హ చాహత సుఖు మోహబస, మొహి సే అధమ కెఁ రాజ ॥ 178 ॥

కైకేయి పుత్రుడు, కుటిలబుద్ధి, రామునకు విముఖుడు, లజ్జావిహీనుడు ఐన నావంటి అధమునిరాజ్యములో సుఖములను ఆసించుట కేవలము మోహముమాత్రమే. (దో॥ 178)

చౌ- కహఉఁ సాఁచు సబ సుని పతిఆహూ । చాహిఅ ధరమసీల నరనాహూ ॥
మోహి రాజు హఠి దేఇహహు జబహీఁ । రసా రసాతల జాఇహి తబహీఁ ॥ 1 ॥
మొహి సమాన కో పాప నివాసూ । జెహి లగి సీయ రామ బనబాసూ ॥
రాయఁ రామ కహుఁ కానను దీన్హా । బిఛురత గమను అమరపుర కీన్హా ॥ 2 ॥
మైఁ సఠు సబ అనరథ కర హేతూ । బైఠ బాత సబ సునఉఁ సచేతూ ॥
బిను రఘుబీర బిలోకి అబాసూ । రహే ప్రాన సహి జగ ఉపహాసూ ॥ 3 ॥
రామ పునీత బిషయ రస రూఖే । లోలుప భూమి భోగ కే భూఖే ॥
కహఁ లగి కహౌఁ హృదయ కఠినాఈ । నిదరి కులిసు జెహిఁ లహీ బడాఈ ॥ 4 ॥

నేను నిజమును పలుకుచున్నాను. అందఱును విని విశ్వసింపుడు. ధర్మశీలుడే రాజు కావలెను. మీరు బలవంతముగా నన్ను రాజునుజేసినచో ఈ భూతలము రసాతలమును జేరును. నాకారణముగా సీతాదేవియు, శ్రీరాముడును అడవులపాలైరి. అట్టి నావంటి పాపాత్ముడు ఎవ్వడుండును? రాజుగారు శ్రీరామునకు వనవాసమును ఇచ్చి, వారి వియోగమునకు తట్టుకొనలేక స్వర్గస్థులైరి. నేను దుష్టుడను, అన్ని అనర్థములకును మూలకారణమైనవాడను. ప్రాణములతో కూర్చొని మీ మాటలను వినుచున్నాను. శ్రీరఘునాథుడు లేని ఈ భవనమును శూన్యప్రాయముగా చూచుచును, లోకము చేయు పరిహాసమును భరించుచును, ఈ ప్రాణములు ఇంకను పోకున్నవి. ఈ ప్రాణములు పవిత్రమైన శ్రీరామునిప్రేమరసమునందు ఆసక్తములు కావు. ఇది ముమ్మాటికి నిజము- ఇవి రాజ్యలోభము, విషయభోగములకై ఆకలి గొనియున్నవి. నా హృదయము వజ్రముకంటెను కఠినమైనది. (చౌ॥ 1-4)

దో- కారన తేఁ కారజు కఠిన, హోఇ దోసు నహిఁ మోర ।
కులిస అస్థి తేఁ ఉపల తేఁ, లోహ కరాల కఠోర ॥ 179 ॥

కారణములకంటెను కార్యము కఠినమగును. కనుక ఇందులో నా దోషము ఏమియునులేదు. ఎముకకంటెను వజ్రము, ఱాతికంటెను ఇనుము కఠినమైనవి. (దో॥ 179)

చౌ- కైకేఈ భవ తను అనురాగే । పావఁర ప్రాన అఘాఇ అభాగే ॥
జౌఁ ప్రియ బిరహఁ ప్రాన ప్రియ లాగే । దేఖబ సునబ బహుత అబ ఆగే ॥ 1 ॥
లఖన రామ సియ కహుఁ బను దీన్హా । పఠఇ అమరపుర పతి హిత కీన్హా ॥
లీన్హ బిధవపన అపజసు ఆపూ । దీన్హేఉ ప్రజహి సోకు సంతాపూ ॥ 2 ॥

మోహి దీన్హ సుఖ సుజసు సురాజూ । కీన్హ కైకఈఁ సబ కర కాజూ ॥
ఏహి తేఁ మోర కాహ అబ నీకా । తేహి పర దేన కహహు తుమ్హ టీకా ॥ 3 ॥
కైకఇ జఠర జనమి జగ మాహీఁ । యహ మోహి కహఁ కఛు అనుచిత నాహీఁ ॥
మోరి బాత సబ బిధిహిఁ బనాఈ । ప్రజా పాఁచ కత కరహు సహాఈ ॥ 4 ॥

కైకేయిగర్భమునుండిజన్మించిన ఈ శరీరమును అంటిపెట్టుకొనియున్న ఈ నీచప్రాణములు మిక్కిలి అదృష్టహీనములు. నా ప్రేమనిధానమైనవానివియోగమునకు పిమ్మట గూడ నా ప్రాణములునాకు ప్రియమైనచో మున్ముందు ఇంకను చూడవలసినవి, వినవలసినవి ఐన దుర్భరవిషయములు ఎన్నియున్నవో? ఆమె (కైక) శ్రీరామలక్ష్మణులను, సీతాదేవిని అడవులకంపెను. పతిని దేవలోకమునకు పంపి ఆయనకు ఉపకారమే చేసెను. తాను దుర్భర వైధవ్యమును కొండంత అపకీర్తిని తలకెత్తుకొనెను. ప్రజలను శోకసంతప్తులనుజేసెను. నాకు మాత్రము సుఖమును, రాజ్యమును సత్కీర్తిని కట్టబెట్టెను. కైకేయి అందటి పనులను ఎంత నైపుణ్యముతో జేసినది? నాకింతకంటెను శుభమేముండును? ఇంతేగాక ఇంకను నన్ను మీరు రాజుగా చేయదలచుకొనినారు. కైకేయి గర్భమున జన్మించినందులకునేను రాజగుట అనుచితము ఏ మాత్రము గాదు. విధాతయే నాకు అన్నింటిని సమకూర్చినాడు. మీరును నా ప్రజలును కలిసి ఇంకను నాకు చేయవలసిన సహాయమేమున్నది? (చౌ॥ 1-4)

దో- గ్రహ గ్రహీత పుని బాత బస, తేహి పుని బీఛీ మార ।
తేహి పిఆఇఅ బారునీ, కహహు కాహ ఉపచార ॥ 180 ॥

క్రూరగ్రహములచేతనో లేక పిశాచముల వలననో గ్రసితుడైనవాడు వాతరోగముచే పీడితుడగుచుండగా వానిని తేలుకఱచినచో వానిచే మద్యమును త్రాగించుట చికిత్సయగునా? (అనగా వానికి ఎట్టి చికిత్సయును లేదు. వాడు బ్రతికి బయట పడలేడు.) (దో॥ 180)

చౌ- కైకఇ సుఅన జోగు జగ జోఈ । చతుర బిరంచి దీన్హ మోహి సోఈ ॥
దసరథ తనయ రామ లఘు భాఈ । దీన్హి మోహి బిధి బాది బడాఈ ॥ 1 ॥
తుమ్హ సబ కహహు కఢావన టీకా । రాయ రజాయసు సబ కహఁ నీకా ॥
ఉతరు దేఉఁ కేహి బిధి కేహి కేహీ । కహహు సుఖేన జథా రుచి జేహీ ॥ 2 ॥
మోహి కుమాతు సమేత బిహాఈ । కహహు కహిహి కే కీన్హ భలాఈ ॥
మో బిను కో సచరాచర మాహీఁ । జేహి సియ రాము ప్రానప్రియ నాహీఁ ॥ 3 ॥
పరమ హాని సబ కహఁ బడ లాహూ । అదిను మోర నహిఁ దూషన కాహూ ॥
సంసయ సీల ప్రేమ బస అహహూ । సబుఇ ఉచిత సబ జో కఛు కహహూ ॥ 4 ॥

కైకేయికొడుకుగా నేను దేనికి అర్హుడనో చతురుడైనవిధాత నాకు దానిని ప్రసాదించినాడు. కాని దశరథునిపుత్రునిగా శ్రీరామునితమ్మునిగా జేసి ప్రసాదించిన వరము వ్యర్థమైనది. ఇది చాలదన్నట్లు మీరు గూడ నన్ను పట్టాభిషిక్తుని కమ్మనుచున్నారు. ఇది రాజుగారి ఆజ్ఞ. మీకు అందటికిని సమ్మతమైనది. నేనూ ఎవరికి ఏ

విధముగా సమాధానమీయవలెను? ఎవరికి ఏది సుఖప్రదమో? దానిని తెల్పుడు. నా కుమాత, నేనూ తప్ప 'జరిగిన పని మంచిది' అని ఎవరు అందురు? తెల్పుడు. జడ చేతనాత్మకమైన ఈ జగత్తులో నేను తప్ప శ్రీ జానకీరామునకు ప్రాణసమానప్రియులు కానివారెవరు? ఈ పరమహాని మీకందఱికిని 'మేలు' అనిపించుచున్నదా? నాకివి చెడ్డరోజులు. ఇందులో ఎవరి దోషమూ లేదు. మీరు సంశయము, సౌశీల్యము, ప్రేమలకు వశులైనారు. కావున మీరు చెప్పుచున్నదంతయును ఉచితమేయనిపించును. (చౌ॥ 1-4)

దో- రామ మాతు సుఠి సరలచిత, మో పర ప్రేము బిసేషి ।
కహఇ సుభాయ సనేహ బస, మోరి దీనతా దేఖి ॥ 181 ॥

శ్రీరామచంద్రుని తల్లి అతి సరళ హృదయురాలు. నాపై మిక్కిలి ప్రేమ గలది. కనుక నా దైన్యస్థితిని జూచి, తనసహజప్రేమకు లోనై అట్లు పలికినది. (దో॥ 181)

చౌ- గుర బిబేక సాగర జగు జానా । జిన్హహి బిస్వ కర బదర సమానా ।
మో కహఁ తిలక సాజ సజ సోఊ । భఏఁ బిధి బిముఖ బిముఖ సబు కోఊ ॥ 1 ॥
పరిహరి రాము సీయ జగ మాహీఁ । కోఉ న కహిహి మోర మత నాహీఁ ॥
సో మైఁ సునబ సహబ సుఖు మానీ । అంతహుఁ కీచ తహాఁ జహఁ పానీ ॥ 2 ॥
డరు న మోహి జగ కహిహి కి పోచూ । పరలోకహు కర నాహిన సోచూ ॥
ఏకఇ ఉర బస దుసహ దవారీ । మొహి లగి భే సియ రాము దుఖారీ ॥ 3 ॥
జీవన లాహు లఖన భల పావా । సబు తజి రామ చరన మను లావా ॥
మోర జనమ రఘుబర బన లాగీ । ఝూఠ కాహ పఛితాఉఁ అభాగీ ॥ 4 ॥

గురుదేవులు వివేకసముద్రులు. ఇది జగమెఱిగిన సత్యము. వారికి విశ్వమంతయు కరతలామలకము. వారును నన్ను రాజ్యాభిషిక్తుని జేయసంకల్పించినారు. విధాతయే ప్రతికూలుడైనప్పుడు ప్రతివారును ప్రతికూలురేయగుదురు. ఇది తథ్యము. ఈ కుట్రలో నాకు భాగము లేదని శ్రీ సీతారాములు తప్ప ప్రపంచములో మఱియెవ్వరూ చెప్పరు. దీనిని పూర్తిగా విని, సుఖమనుకొని సహింపవలెను. ఏలనన నీరున్నచోట బురదకూడ ఉండును. ప్రపంచము'నన్ను' దూషించునని నాకు చింతలేదు. నాకు పరలోకచింతయులేదు. నా కారణమున శ్రీరామచంద్రుడు దుఃఖముల పాలయినాడు. అది నా హృదయములో ఒక దుస్సహ దావాగ్నియై మండుచున్నది. జీవితములో సర్వోత్తమమైన లాభమును లక్ష్మణుడు పూర్తిగా పొందెను. అన్నింటిని త్యజించి, అతడు తన చిత్తమును శ్రీరాముని పాదములయందే నిల్పెను. నా జన్మ శ్రీరాముని వనములకు పంపుటకే ఏర్పడినది. కనుక కపటినైన నేను పశ్చాత్తాపపడుట వృథా (చౌ॥ 1-4)

దో- ఆపని దారున దీనతా, కహఉఁ సబహి సిరు నాఇ ।
దేఖేఁ బిను రఘునాథ పద, జియ కై జరని న జాఇ ॥ 182 ॥

అందఱికిని శిరసా ప్రణమిల్లి దారుణమైన నాదైన్యస్థితిని వినిపించెదను. శ్రీరాముని చరణములను దర్శింపనిదే నా ఆత్మక్షోభ చల్లారదు. (దో॥ 182)

చౌ- ఆన ఉపాఉ మోహి నహిఁ సూఝా । కో జియ కై రఘుబర బిను బూఝా ॥
ఏకహిఁ ఆఁక ఇహఇ మన మాహీఁ । ప్రాతకాల చలిహఉఁ ప్రభు పాహీఁ ॥ 1 ॥
జద్యపి మైఁ అనభల అపరాధీ । భై మోహి కారన సకల ఉపాధీ ॥
తదపి సరన సనముఖ మోహి దేఖీ । ఛమి సబ కరిహహిఁ కృపా బిసేషీ ॥ 2 ॥
సీల సకుచ సుఠి సరల సుభాఊ । కృపా సనేహ సదన రఘురాఊ ॥
అరిహుక అనభల కీన్హ న రామా । మైఁ సిసు సేవక జద్యపి బామా ॥ 3 ॥
తుమ్హ పై పాఁచ మోర భల మానీ । ఆయసు ఆసిష దేహు సుబానీ ॥
జెహిఁ సుని బినయ మోహి జను జానీ । ఆవహిఁ బహురి రాము రజధానీ ॥ 4 ॥

మఱియొక ఉపాయమేమియు నాకు కనబడుటలేదు. శ్రీరాముడు తప్ప నా మనసులోని మాటను ఇతరులెవ్వరును తెలిసికొనజాలరు. నేను తిరుగులేని ఒక నిర్ణయమునకు వచ్చితిని. ప్రాతఃకాలముననే బయలుదేఱి శ్రీరామచంద్రప్రభు సన్నిధికి చేరెదను. ఒక వేళ నేను అపరాధిననియు ఈ అనర్థములకు నేనే కారణమనియు ఆయన భావించినను, శరణుజొచ్చిన నన్ను జూచి శ్రీరామచంద్రుడు నా అపరాధములను క్షమించి, తప్పక నాపై మిక్కిలి కృప జూపును. శ్రీ రఘునాథుడు సుశీలుడు, అత్యంతసరళస్వభావుడు. కృపాస్నేహములకు పట్టుగొమ్మ. శత్రువులకును ఆయన అపకారమును తలపెట్టడు. నేనతనికి కీడుచేసినను బాలుడను, సేవకుడను ఐన నన్నతడు క్షమించును. కావున మీరు నా నిర్ణయమును మంచిగా భావించి, శ్రీరామచంద్రుని పిలుచుకొని వచ్చుటకు ప్రసన్నమనస్కులై నాకు ఆశీర్వాదములను, అనుజ్ఞను దయచేయుడు. నా విన్నపమును ఆలించి, నన్ను తనదాసునిగా తలంచి, శ్రీరామచంద్రుడు రాజధానికి తిరిగి రాగలడు. (చౌ॥ 1-4)

దో- జద్యపి జనము కుమాతు తేఁ, మైఁ సఠు సదా సదోస ।
ఆపన జాని న త్యాగిహహిఁ, మోహి రఘుబీర భరోస ॥ 183 ॥

"నేను కుమాతగర్భమున జన్మించినను, దుష్టుడను దోషిని ఐనను శ్రీరాముడు నన్ను తనవానినిగా భావించును, వదలడు." అను విశ్వాసము నాకు కలదు. (దో॥ 183)

చౌ- భరత బచన సబ కహఁ ప్రియ లాగే । రామ సనేహ సుధాఁ జను పాగే ॥
లోగ బియోగ బిషమ బిష దాగే । మంత్ర సబీజ సునత జను జాగే ॥ 1 ॥
మాతు సచివ గుర పుర నర నారీ । సకల సనేహఁ బికల భఏ భారీ ॥
భరతహి కహహిఁ సరాహి సరాహీ । రామ ప్రేమ మూరతి తను ఆహీ ॥ 2 ॥
తాత భరత అస కాహె న కహహూ । ప్రాన సమాన రామ ప్రియ అహహూ ॥
జో పావఁరు అపనీ జడతాఈఁ । తుమ్హహి సుగాఇ మాతు కుటిలాఈఁ ॥ 3 ॥

సో సఠు కోటిక పురుష సమేతా । బసిహి కలప సత నరక నికేతా ॥
అహి అఘ అవగున నహిఁ మని గహఈ । హరఇ గరల దుఖ దారిద దహఈ ॥ 4 ॥

భరతుని వచనములు అందఱికిని ప్రియములాయెను. అవి స్నేహామృతములో ముంచబడినవిగా ఉండెను. జనులందఱును రామవియోగమనెడి భీషణవిషాగ్నిచే దగ్ధమగుచుండిరి. బీజయుక్తమైన మంత్రముచే ఆ విషము దిగిపోయినట్లు భరతుని వచనామృత సేచనములచే వారు ఉపశమనమును పొందిరి. హర్షితులైరి. అప్పుడు తల్లులు, మంత్రులు, గురువులు నగరములోని స్త్రీ పురుషులు ప్రేమ విహ్వలులై యుండిరి. భరతుని మాటలతో వారు తేరుకొని, ఆయనను శ్లాఘించుచు, "మీరు ఆకృతి దాల్చిన శ్రీరామప్రేమయే" అని ప్రశంసించిరి. "నాయనా! భరతా! నీ వంటి వానిపలుకులు ఇట్లుగాక మఱి ఎట్లుండును? నీవు శ్రీరామునకు ప్రాణసముడవు. ఇందు సందేహము లేదు. ఎవ్వడైన నీచుడు తన అజ్ఞానమువలన మీ తల్లి కైకేయి కుటిలత్వ కారణమున నిన్ను సందేహించినచో వాడు తన వంశమువారితోసహా నూఱు కల్పములవఱకును నరకమును అనుభవించును. సర్పము తలపైనున్న మణికి ఆ సర్పము చేసిన పాపములును దోషములును అంటవు. పైగా ఆ మణి సర్పదష్టులైనవారిని పరిరక్షించును. దుఃఖ దారిద్ర్యములను రూపుమాపును. (కైకేయి చేసిన దుష్కృత్యముల ఫలితములు భరతునకు అంటవు. పైగా అతడు బాధితులను ఆదుకొనును, సేవించును) (చౌ॥ 1-4)

భరతుడు సపరివారముగా చిత్రకూటమునకు బయలుదేఱుట

దో- అవసి చలిఅ బన రాము జహఁ, భరత మంత్రు భల కీన్హ।
సోక సింధు బూడత సబహి, తుమ్హ అవలంబను దీన్హ ॥ 184 ॥

"భరతా! నీ నిర్ణయము సరియైనదే. శ్రీరాముడున్న వనమునకు మనము అందఱము వెళ్లుదము. శోక సముద్రమున మునిగియున్న మాకు అందఱికిని నీవు చేయూత నిచ్చితివి. (దో॥ 184)

చౌ- భా సబ కేఁ మన మోదు న థోరా । జను ఘన ధుని సుని చాతక మోరా ॥
చలత ప్రాత లఖి నిరనఉ నీకే । భరతు ప్రానప్రియ భే సబహీ కే ॥ 1 ॥
మునిహి బంది భరతహి సిరు నాఈ । చలే సకల ఘర బిదా కరాఈ ॥
ధన్య భరత జీవను జగ మాహీఁ । సీలు సనేహు సరాహత జాహీఁ ॥ 2 ॥
కహహిఁ పరసపర భా బడ కాజూ । సకల చలై కర సాజహిఁ సాజూ ॥
జేహి రాఖహిఁ రహు ఘర రఖవారీ । సో జానఇ జను గరదని మారీ ॥ 3 ॥
కోఉ కహ రహన కహిఅ నహిఁ కాహూ । కో న చహఇ జగ జీవన లాహూ ॥ 4 ॥

మేఘగర్జనలను వినిన చాతకపక్షులవలెను, నెమళ్లవలెను భరతునివచనములకు అందఱును ఆనందించిరి. ప్రాతఃకాలముననే బయలుదేఱవలెనని నిర్ణయించిన భరతుడు అందఱికిని ప్రాణప్రియుడాయెను. వసిష్ఠ మహామునికిని, భరతునకును నమస్కరించి ఎల్లరును, సెలవు గైకొని, తమతమ ఇండ్లకు తరలిపోయిరి. తనహృదయమును శ్రీరామునకు అంకిత మొనర్చిన భరతునివంటి ధన్యజీవి మఱియొకడు లేడని, పౌరులెల్లరును

అయనస్నేహ శీలములను పొగడుచు వెళ్లిరి. 'చాలా మంచిపని జరిగినది' అని తమలో తామనుకొనుచు వారు అందఱును శ్రీరామునికడకు వెళ్లుటకు సిద్ధమైరి. 'ఇంటి సంరక్షణకై నీవు ఇచటనే యుండుము' అని ఎవ్వరికైనను చెప్పినచో వారు తమ మెడపై కత్తివేటు పడినట్లు భావించుచుండిరి. "ఎవ్వరినీ ఆపవద్దు. తమ జీవితములను సఫలమొనర్చుకొనుటకు ఎవరు ఇష్టపడరు? అని కొందరు అనుచుండిరి. (చౌ॥ 1-4)

దో- జరఉ సో సంపతి సదన సుఖు, సుహృద మాతు పితు భాఇ।
సనముఖ హోత జొ రామ పద, కరై న సహస సహాఇ ॥ 185 ॥

'శ్రీరామచంద్రుని చరణములను దర్శించుటకు తోడ్పడని సంపదలు, గృహములు, సుఖములు, మిత్రులు, తల్లిదండ్రులు, సోదరులు, అంతరించినను దిగులు పడవలసిన పనిలేదు' అని పల్కుచుండిరి. (దో॥ 185)

చౌ- ఘర ఘర సాజహిఁ బాహన నానా। హరషు హృదయఁ పరభాత పయానా ॥
భరత జాఇ ఘర కీన్హ బిచారూ। నగరు బాజి గజ భవన భండారూ ॥ 1 ॥
సంపతి సబ రఘుపతి కై ఆహీ। జౌఁ బిను జతన చలౌఁ తజి తాహీ ॥
తౌ పరినామ న మోరి భలాఈ। పాప సిరోమని సాఇఁ దోహాఈ ॥ 2 ॥
కరఇ స్వామి హిత సేవకు సోఈ। దూషన కోటి దేఇ కిన కోఈ ॥
అస బిచారి సుచి సేవక బోలే। జే సపనెహుఁ నిజ ధరమ న డోలే ॥ 3 ॥
కహి సబు మరము ధరము భల భాషా। జో జెహి లాయక సో తెహిఁ రాఖా ॥
కరి సబు జతను రాఖి రఖవారే। రామ మాతు పహిఁ భరతు సిధారే ॥ 4 ॥

ప్రతి గృహమునందును ప్రజలు వాహనములను సిద్ధపఱచుకొనుచుండిరి. ప్రాతఃకాలము నందే బయలుదేఱవలెనని వారిహృదయములు ఆరాటపడుచు హర్షోల్లాసములలో మునిగియుండెను. భరతుడు తనభవనమునకు వెళ్లి, ఇట్లు ఆలోచించెను. "ఈ నగరము, గుఱ్ఱములు, ఏనుగులు, భవనములు, సంపదలు అన్నియును శ్రీరామునివే. వీటిరక్షణకు ఏర్పాట్లు చేయకుండ వెళ్లినచో పరిణామము నాకు క్షేమకరముగాదు. ఏలనన స్వామి ద్రోహమునకు మించిన పాపమేయుండదు. ఇతరులు ఎంతగా దూషించినను స్వామి హితమును కోరువాడే నిజమైన సేవకుడు." ఇట్లు ఆలోచించి, స్వప్నములోగూడ తమధర్మ పథమును వీడని విశ్వాసపాత్రులైన సేవకులను పిలిపించెను. భరతుడు వారికి ముఖ్య విషయములను అన్నింటిని వివరముగా తెలిపి, వారిని తగినపనులయందు నియమించెను. రక్షణకై ఏర్పాట్లు పూర్తిచేసి, రక్షకులను నియమించి, కౌసల్యాదేవి యొద్దకు వెళ్లెను. (చౌ॥ 1-4)

దో- ఆరత జననీ జాని సబ, భరత సనేహ సుజాన।
కహెఉ బనావన పాలకీఁ, సజన సుఖాసన జాన ॥ 186 ॥

ప్రేమస్వరూపమును దెలిసిన భరతుడు శ్రీరామవిరహార్తులైన తల్లులకై పల్లకీలను, వాటిలో సుఖాసనములను సిద్ధము చేయించెను. (దో॥ 186)

చౌ- చక్క చక్కి జిమి పుర నర నారీ । చహత ప్రాత ఉర ఆరత భారీ ॥
జాగత సబ నిసి భయఉ బిహానా । భరత బొలాఏ సచివ సుజానా ॥ 1 ॥
కహేఉ లేహు సబు తిలక సమాజా । బనహిఁ దేబ ముని రామహి రాజా ॥
బేగి చలహు సుని సచివ జొహారే । తురత తురగ రథ నాగ సఁవారే ॥ 2 ॥
అరుంధతీ అరు అగిని సమాఊ । రథ చఢి చలే ప్రథమ మునిరాఊ ॥
బిప్రబృంద చఢి బాహన నానా । చలే సకల తప తేజ నిధానా ॥ 3 ॥
నగర లోగ సబ సజి సజి జానా । చిత్రకూట కహఁ కీన్హ పయానా ॥
సిబికా సుభగ న జాహిఁ బఖానీ । చఢి చఢి చలత భఈఁ సబ రానీ ॥ 4 ॥

చక్రవాకపక్షులవలె నగరములోని స్త్రీపురుషులు అత్యంతార్తితో ప్రాతఃకాలమునకై వేచియుండిరి. ఆ రాత్రియంతయు మెలకువతోడనే యుండిరి. ప్రభాతసమయమున భరతుడు సర్వసమర్థులైన మంత్రులను పిలిపించి పలికెను."రాజ్యాభిషేకమునకు వలసిన వస్తువులను అన్నింటిని తీసికొని వెళ్లుదము. వనమునందే వసిష్ఠమహర్షి శ్రీరామునకు రాజ్యమును అప్పగించును." వెంటనే మంత్రులు 'చిత్తము' అని పలికి, ప్రణమిల్లి వెళ్లిరి. గుఱ్ఱములు, ఏనుగులు, రథములు సిద్ధపఱచబడెను. మొదట వసిష్ఠ మహర్షి తన భార్యయైన అరుంధతితోపాటు హోమములకు అవసరమగు వస్తువులనన్నింటిని తీసికొని రథమును అధిరోహించెను. పిమ్మట తపస్తేజోనిధులైన విప్రులు వేర్వేఱు వాహనములను ఎక్కిరి. నగర ప్రజలు తమతమ వాహనములపై నెక్కి బయలుదేఱిరి. వారందఱును చిత్రకూటమునకు పయనమైరి. చిత్ర విచిత్రములై వర్ణనాతీతములైన పల్లకీలలో రాణులు ప్రయాణమైరి. (చౌ॥ 1-4)

దో- సౌంపి నగర సుచి సేవకని, సాదర సకల చలాఇ ।
సుమిరి రామ సియ చరన తబ, చలే భరత దొఉ భాఇ ॥ 187 ॥

విశ్వాసపాత్రులైనసేవకులకు నగరరక్షణభారమును అప్పగించి, అందఱిని ముందు వరుసలలో పంపి, భరతశత్రుఘ్నులు శ్రీరాముని చరణములను సంస్మరించుచు బయలు దేఱిరి. (దో॥ 187)

చౌ- రామ దరస బస సబ నర నారీ । జను కరి కరిని చలే తకి బారీ ॥
బన సియ రాము సముఝి మన మాహీఁ । సానుజ భరత పయాదేహిఁ జాహీఁ ॥ 1 ॥
దేఖి సనేహు లోగ అనురాగే । ఉతరి చలే హయ గయ రథ త్యాగే ॥
జాఇ సమీప రాఖి నిజ డోలీ । రామ మాతు మృదు బానీ బోలీ ॥ 2 ॥
తాత చఢహు రథ బలి మహతారీ । హోఇహి ప్రియ పరివారు దుఖారీ ॥
తుమ్హరేఁ చలత చలిహి సబు లోగూ । సకల సోక కృస నహిఁ మగ జోగూ ॥ 3 ॥

సిర ధరి బచన చరన సిరు నాఈ । రథ చఢి చలత భఏ దోఉ భాఈ ॥
తమసా ప్రథమ దివస కరి బాసూ । దూసర గోమతి తీర నివాసూ ॥ 4 ॥

దప్పిగొన్నఏనుగులు నీటికై వేగముగా పరుగెత్తునట్లు శ్రీరామదర్శనలాలసతో స్త్రీ పురుషులెల్లరును పరుగులు దీయసాగిరి. "శ్రీరామచంద్రుడు వనములలో కష్టములు అనుభవించుచుండును" అనితలంచుచు భరతశత్రుఘ్నులు కాలినడకతోడనే పోవుచుండిరి. భరతుని ప్రేమను జూచి, ప్రజలు తాము గూడ ప్రేమమగ్నులై తమవాహనములపైనుండి దిగి నడవసాగిరి. తన పల్లకీని భరతుని సమీపమున ఆపి, కౌసల్యాదేవి కోమలవచనములను పలికెను. "నాయనా! నా మాట వినుము. రథమును ఎక్కుము. లేనిచో పరివారమంతయును బాధపడును. నీవు కాలినడకతో వెళ్లినచో అందఱును అట్లే చేసెదరు. శోకతప్తులై వారు మొదటనే బలహీనులైరి, నడువలేరు." మాతృవచనములను తలదాల్చి, ఆమెకు ప్రణమిల్లి, ఇద్దఱును రథము నెక్కిరి. మొదటినాడు తమసానదీతీరముననను, రెండవనాడు గోమతీనదీతీరముననను వారు బసచేసిరి. (చౌ॥ 1-4)

దో- పయ అహార ఫల అసన ఏక, నిసి భోజన ఏక లోగ ।
కరత రామ హిత నేమ బ్రత, పరిహరి భూషన భోగ ॥ 188 ॥

కొందఱు కేవలము పాలుత్రాగియుండిరి. కొందఱు ఫలములను మాత్రమే భుజించిరి. మఱికొందఱు రాత్రులయందుమాత్రమే భుజించిరి. భూషణములను, భోగవిలాస వస్తువులను త్యజించి, అందఱును శ్రీరామచంద్రుని కొఱకు నియమవ్రతములను పూనిరి. (దో॥ 188)

భరత గుహుల సమాగమము

చౌ- సఈ తీర బసి చలే బిహానే । సృంగబేరపుర సబ నిఅరానే ॥
సమాచార సబ సునే నిషాదా । హృదయఀ బిచార కరఇ సబిషాదా ॥ 1 ॥
కారన కవన భరతు బన జాహీఀ । హై కఛు కపట భాఉ మన మాహీఀ ॥
జౌఀ పై జియఀ న హోతి కుటిలాఈ । తౌ కత లీన్హ సంగ కటకాఈ ॥ 2 ॥
జానహిఀ సానుజ రామహి మారీ । కరఉఀ అకంటక రాజు సుఖారీ ॥
భరత న రాజనీతి ఉర ఆనీ । తబ కలంకు అబ జీవన హానీ ॥ 3 ॥
సకల సురాసుర జురహిఀ జుఝారా । రామహి సమర న జీతనిహారా ॥
కా ఆచరజు భరతు అస కరహీఀ । నహిఀ బిష బేలి అమిఅ ఫల ఫరహీఀ ॥ 4 ॥

ఆ రాత్రి 'సఈ' నదీతీరమున గడిపి, రెండవనాడు తెలవాఱగనే బయలు దేఱి శృంగవేర పురమును సమీపించిరి. భరతుడు చతురంగ బలములతో వచ్చు విషయమునంతయును నిషాదరాజైన గుహుడు విని, దుఃఖితుడై మనస్సులో ఇట్లు ఆలోచించెను. "భరతుడు వనమునకు వచ్చు కారణము ఏమై యుండును? ఈతని మనస్సున ఏదో కపటభావము ఉన్నది. లోపల కుటిలత్వము లేనిచో సైన్యములతో రావలసిన పనియేమున్నది?

లక్ష్మణునితో సహా శ్రీరాముని జంపి, నిష్కంటకముగా రాజ్యమును ఏలదలచి యుండును. కాని భరతుడు రాజనీతినిగూర్చి ఆలోచింపలేదు. మొదటనే ఈతనికి కళంకము అంటినది. ఇప్పుడు జీవితమునే చాలింపవలసివచ్చును. దేవదానవులందఱును ఏకమైవచ్చినను రణభూమిలో శ్రీరాముని ఎదురింపలేరు. భరతుడీవిధముగా ప్రవర్తించుటలో ఆశ్చర్యము లేదు. విషపుతీగెలకు అమృత ఫలములు కాయవుగదా! (చౌ॥ 1-4)

దో- అస బిచారి గుహఁ గ్యాతి సన, కహేఉ సజగ సబ హోహు ।
హథవాఁసహు బోరహు తరని, కీజిఅ ఘాటారోహు ॥ 189 ॥

ఈ విధముగా ఆలోచించి, నిషాదరాజు గుహుడు తనజాతివారితో "అందఱును జాగ్రత్తగా నుండుడు." అని హెచ్చరించెను. "నావలను స్వాధీనములో ఉంచుకొనుడు. వాటిని నీటిలో ముంచుడు. అన్ని రేవులను మూసి వేయుడు." అనియనెను. (దో॥ 189)

చౌ- హోహు సఁజోఇల రోకహు ఘాటా । ఠాటహు సకల మరై కే ఠాటా ॥
సనముఖ లోహ భరత సన లేఊఁ । జిఅత న సురసరి ఉతరన దేఊఁ ॥ 1 ॥
సమర మరను పుని సురసరి తీరా । రామ కాజు ఛనభంగు సరీరా ॥
భరత భాఇ నృపు మైఁ జన నీచూ । బడేఁ భాగ అసి పాఇఅ మీచూ ॥ 2 ॥
స్వామి కాజ కరిహఉఁ రన రారీ । జస ధవళిహఉఁ భువన దస చారీ ॥
తజఉఁ ప్రాన రఘునాథ నిహోరేఁ । దుహూఁ హాథ ముద మోదక మోరేఁ ॥ 3 ॥
సాధు సమాజ న జాకర లేఖా । రామ భగత మహుఁ జాసు న రేఖా ॥
జాయఁ జిఅత జగ సో మహి భారూ । జననీ జౌబన బిటప కుఠారూ ॥ 4 ॥

"యుద్ధసామగ్రిని సిద్ధమొనర్చుకొని, రేవులయొద్దనుండుడు. మరణించుట కైనను సిద్ధముగా ఉండుడు. నేను ముందుండి భరతుని ఎదుర్కొనెదను. నా బొందిలో ప్రాణములున్నంతవఱకును అతనిని గంగానదిని దాటనీయను. ఈ శరీరము క్షణభంగురము. ఏదో ఒకనాడు పోవలసినదే. యుద్ధములో మరణించుట, అదియు గంగానదీ తీరమున, అందునా శ్రీరాముని కార్యార్థమై! ఇంతకంటెనుపుణ్యమేముండును? భరతుడు శ్రీరాముని సోదరుడు, మఱియు రాజు. నేను సామాన్య సేవకుడను ఇట్టి మృత్యువు లభించుట నా భాగ్యము. నా స్వామికొఱకు నేను యుద్ధమొనర్తును. పదునాల్గు లోకములలో కీర్తిని గాంచెదను. శ్రీరామునికై నాఅసువులను అర్పించెదను. జయమైనను, అపజయమైనను నాకు ఆనందమే. నాకు ఏ విధముగనైనను మేలే జరుగును. సాధుసమాజములో చేరనివాడు, శ్రీరామభక్తుడు కానివాడు పృథ్వికిభారముగా ప్రపంచమున జీవించుటవ్యర్థము- అట్టివాడు మాతృయౌవనమనెడి వృక్షమును నఱకుగొడ్డలి వంటివాడు. (చౌ॥ 1-4)

దో- బిగత బిషాద నిషాదపతి, సబహి బఢాఇ ఉఛాహు ।
సుమిరి రామ మాగెఉ తురత, తరకస ధనుష సనాహు ॥ 190 ॥

నిషాదరాజు విషాదరహితుడై తనవారిఉత్సాహమును ఇనుమడింపజేసి, శ్రీరాముని స్మరించుచు తన అమ్ముల పొదిని, ధనుస్సును, కవచమును అడిగెను. (దో॥ 190)

చౌ- బేగహు భాఇహు సజహు సఁజోఊ । సుని రజాఇ కదరాఇ న కోఊ ॥
భలేహిఁ నాథ సబ కహహిఁ సహరషా । ఏకహిఁ ఏక బఢావఇ కరషా ॥ 1 ॥
చలే నిషాద జోహారి జోహారీ । సూర సకల రన రూచఇ రారీ ॥
సుమిరి రామ పద పంకజ పనహీఁ । భాథీఁ బాఁధి చఢాఇన్హి ధనహీఁ ॥ 2 ॥
అఁగరీ పహిరి కూఁడి సిర ధరహీఁ । ఫరసా బాఁస సేల సమ కరహీఁ ॥
ఏక కుసల అతి ఓడన ఖాఁడే । కూదహిఁ గగన మనహుఁ ఛితి ఛాఁడే ॥ 3 ॥
నిజ నిజ సాజు సమాజు బనాఈ । గుహ రాఉతహి జోహారే జాఈ ॥
దేఖి సుభట సబ లాయక జానే । లై లై నామ సకల సనమానే ॥ 4 ॥

"సోదరులారా! నా ఆజ్ఞను వినినంతనే వెంటనే యుద్ధమునకు సిద్ధముగా ఉండుడు. ఎవ్వరునూ పిరికితనమునకు లోనుకారాదు." అందఱును సంతోషముతో "అట్లే ప్రభూ" అని పలికిరి. వారు ఒకరినొకరు ఉత్సాహపఱచుకొనిరి. నిషాదులందఱును తమరాజునకు వందనమాచరించి, యుద్ధసన్నద్ధులై నదీతీరమునకు చేరిరి. వారందఱును రణశూరులు, వీరులు. యుద్ధము చేయుట యనిన వారికి వెన్నతోబెట్టినవిద్య. శ్రీరామచరణకమలముల పాదుకలను స్మరించుచు వారు కవచములను తూణీరములను, ధనుస్సులను శిరస్త్రాణములను ధరించిరి. గొడ్డళ్లకును, ఈటెలకును, బల్లెములకును పదునుపెట్టిరి. కొందఱు ఖడ్గయుద్ధములో నిపుణులు: వారు భూమిని వదలి ఆకాశములో ఎగురుచున్నంత ఉత్సాహముతో ఉండిరి. వారు తమఆయుధములను ధరించి, జట్టుకట్టి నిషాదరాజునకు నమస్కరించిరి. తమవీర సైనికులను జూచి, గుహుడు పేరుపేరున వారిని పిలిచి, గౌరవించెను. (చౌ॥ 1-4)

దో- భాఇహు లావహు ధోఖ జని, ఆజు కాజ బడ మోహి ।
సుని సరోష బోలే సుభట, బీర అధీర న హోహి ॥ 191 ॥

నిషాదరాజైన గుహుడు పలికెను. "సోదరులారా! మృత్యువునకు భయపడవలదు. ఈ దినము మనకొకమహత్కార్యము లభించినది." ఇది విని, శూరులును, వీరులును, రణోత్సాహముతో పలికిరి. "ఓ వీరాధివీరా! ధైర్యముగా నుండుడు." (దో॥ 191)

చౌ- రామ ప్రతాప నాథ బల తోరే । కరహిఁ కటకు బిను భట బిను ఘోరే ॥
జీవత పాఉ న పాఛే ధరహీఁ । రుండ ముండమయ మేదిని కరహీఁ ॥ 1 ॥
దీఖ నిషాదనాథ భల టోలూ । కహేఉ బజాఉ జుఝాఊ ఢోలూ ॥
ఏతనా కహత ఛీఁక భఇ బాఁఏ । కహేఉ సగునిఅన్హ ఖేత సుహాఏ ॥ 2 ॥

బూఝు ఏకు కహ సగున బిచారీ । భరతహి మిలిఅ న హోఇహి రారీ ॥
రామహి భరతు మనావన జాహీం । సగున కహఇ అస బిగ్రహు నాహీం ॥ 3 ॥
సుని గుహ కహఇ నీక కహ బూఢా । సహసా కరి పఛితాహిం బిమూఢా ॥
భరత సుభాఉ సీలు బిను బూఝేం । బడి హిత హాని జాని బిను జూఝేం ॥ 4 ॥

ప్రభూ! శ్రీరామచంద్రుని ప్రతాపముతో, మీ బలములతో భరతుని సైన్యములో వీరులుగాని, గుఱ్ఱములగాని లేకుండ చేసెదము. ప్రాణములున్నంతవరకు వెనుకడుగువేయము. పృథ్విని తలలతో మొండెములతో నింపెదను." నిషాదరాజు వీరులను జూచి పలికెను. "యుద్ధ భేరీలను మ్రోగింపుడు." ఈ మాటపలుకగానే ఎడమవైపున ఎవరోతుమ్మిరి. శకునములను తెలిసినవాడొకడు "తుమ్ము మంచిదిశనుండి వచ్చినది" మనకు విజయము తథ్యము" అనెను. మఱియొక వృద్ధుడు శకునమును పరిశీలించి పలికెను. "మనము వెళ్లి భరతుని కలియవలెను. అతనితో యుద్ధము చేయవలదు. భరతుడు శ్రీరామచంద్రుని 'తిరిగి అయోధ్యకురమ్ము' అని ప్రార్థించుటకై వచ్చుచున్నాడు. విరోధము ఉండదు. పోరాటము జరుగదు. శకునము చెప్పుచున్నదిదియే." ఈ మాటలను విని గుహుడు పలికెను. "ఈ వృద్ధుడు మంచిమాటనే వచించుచున్నాడు. మూర్ఖులు తొందరపడి పనిచేయుదురు. తరువాత పశ్చాత్తాపపడెదరు. భరతుని శీలస్వభావములను ఎఱుంగక యుద్ధము చేయుటలో మేలుకంటెను హానియే ఎక్కువగా కలదు. (చౌ॥ 1-4)

దో- గహహు ఘాట భట సమిటి సబ, లేఉం మరమ మిలి జాఇ।
బూఝి మిత్ర అరి మధ్య గతి, తస తబ కరిహఉం ఆఇ ॥ 192 ॥

సైనికులారా! మీరందఱును ఒకచోట చేరి, రేవులను మూసి వేయుడు. నేను వెళ్లి భరతుని కలిసి, అతని ఉద్దేశ్యమును తెలిసికొనెదను. అతని మనోభావము మైత్రితోకూడియుండెనా? వైరముతో కూడియుండెనా? తటస్థముగా ఉండెనా? దీనిని ఎఱింగిన తరువాతనే తగిన ఏర్పాట్లను చేయుదము. (దో॥ 192)

చౌ- లఖబ సనేహు సుభాయం సుహాఏం । బైరు ప్రీతి నహిం దురఇం దురాఏం ॥
అస కహి భేంట సంజోవన లాగే । కంద మూల ఫల ఖగ మృగ మాగే ॥ 1 ॥
మీన పీన పాఠీన పురానే । భరి భరి భార కహారన్హ ఆనే ॥
మిలన సాజు సజి మిలన సిధాఏ । మంగల మూల సగున సుభ పాఏ ॥ 2 ॥
దేఖి దూరి తేం కహి నిజ నామూ । కీన్హ మునీసహి దండ ప్రనామూ ॥
జాని రామప్రియ దీన్హి అసీసా । భరతహి కహేఉ బుఝాఇ మునీసా ॥ 3 ॥
రామ సఖా సుని సందను త్యాగా । చలే ఉతరి ఉమగత అనురాగా ॥
గాఉం జాతి గుహం నాఉం సునాఈ । కీన్హ జోహారు మాథ మహి లాఈ ॥ 4 ॥

అతని స్నేహస్వభావముచేతనే అతని ప్రేమను తెలిసికొన గలను. ఏలనన ప్రేమగాని, వైరముగాని దాచినను దాగదు." ఈ విధముగా పలికి, అతడు కానుకలను సమకూర్చుకొనెను. పిమ్మట కందమూలఫలములకై, పక్షులకై జింకలకై సేవకులను పంపెను. బెస్తవారు పెద్ద పెద్ద పహినా చేపలను దెచ్చిరి. ఈ విధముగా కానుకలను ఏర్పఱచుకొని, గుహుడు భరతుని కలియుటకై పోయెను. త్రోవలో అతనికి శుభశకునములు ఎదురాయెను. మునీశ్వరుడైన వసిష్ఠుని జూచి నిషాదరాజు అతనికి తనపేరును తెల్పుచు దూరమునుండియే దండప్రణామములను ఆచరించెను. అతడు శ్రీరామునకు ప్రియ భక్తుడని యెఱింగి, వసిష్ఠుడు ఆశీర్వదించెను. అతనిని శ్రీరామునిమిత్రునిగా భరతునకు పరిచయము చేసెను. అతడు రాముని సఖుడని వినినంతనే భరతుడు రథమును దిగి అనురాగముప్పొంగగా అతనిని కలిసి కొనుటకు వచ్చెను. గుహుడు తన పేరును, ఊరును, జాతిని దెలిపి, భూమిపై తలమోపి నమస్కరించెను. (చౌ॥ 1-4)

దో- కరత దండవత దేఖి తెహి, భరత లీన్హ ఉర లాఇ ।
మనహుఁ లఖన సన భేఁట భఇ, ప్రేము న హృదయఁ సమాఇ ॥ **193** ॥

గుహుడు దండ ప్రణామములను ఆచరించుటను జూచి, భరతుడు అతనిని లేపి, గుండెకు హత్తుకొనెను. భరతుని హృదయములో ప్రేమ కట్టలుతెంచుకొని, ప్రవహించెను. అతడు లక్ష్మణుని కలిసినంత ఆనందమును అనుభవించెను. (దో॥ 193)

చౌ- భేఁటత భరతు తాహి అతి ప్రీతీ । లోగ సిహాహిఁ ప్రేమ కై రీతీ ॥
ధన్య ధన్య ధుని మంగల మూలా । సుర సరాహి తెహి బరిసహిఁ ఫూలా ॥ **1** ॥
లోక బేద సబ భాఁతిహిఁ నీచా । జాసు ఛాఁహ ఛుఇ లేఇఅ సీఁచా ॥
తెహి భరి అంక రామ లఘు భ్రాతా । మిలత పులక పరిపూరిత గాతా ॥ **2** ॥
రామ రామ కహి జే జముహాహీఁ । తిన్హహి న పాప పుంజ సముహాహీఁ ॥
యహ తౌ రామ లాఇ ఉర లీన్హా । కుల సమేత జగు పావన కీన్హా ॥ **3** ॥
కరమనాస జలు సురసరి పరఈ । తెహి కో కహహు సీస నహిఁ ధరఈ ॥
ఉలటా నాము జపత జగు జానా । బాలమీకి భఏ బ్రహ్మ సమానా ॥ **4** ॥

భరతుడు గుహుని అత్యంత ప్రేమతో ఆలింగనము చేసికొనుట చూచి, ప్రజలందఱును ప్రశంసింపసాగిరి. వారు అందఱును 'ధన్యులు ధన్యులు' అని జయ జయ ధ్వానములు చేయుచుండగా దేవతలు గుహుని కొనియాడుచు పూలవర్షము కురిపించిరి. "ఈ నిషాదుడు నిమ్నజాతివాడనియు, అతనినీడసోకినను స్నానమాచరింపవలెననియు లోకులు, వేదములు భావించును. అట్టి నిషాదుని శ్రీరామచంద్రునిసోదరుడు అతిప్రేమతో హృదయమునకు హత్తుకొనుచున్నాడు. అతనిశరీరము రోమాంచమగుచున్నది." అని వారు పలుకుచుండిరి. ఆవులించుచు రామనామస్మరణ చేయువారి సమీపమునకు పాపములు రానేరావు. ఇక శ్రీరాముడేస్వయముగా అట్టిగుహుని ఆలింగనము చేసికొని, అతనిని, అతని జాతిని పావనమొనర్చుటచే జగత్తునే

పవిత్రమొనర్చువానినిగా జేసెను. 'కర్మనాశ' నది గంగానదిని గలిసినప్పుడు దాని జలములను ఎవరు నెత్తిన చల్లుకొనరు? అనగా ఆ నీటిని సాదరముగా గ్రహింతురు. వాల్మీకి రామనామమును తలక్రిందులుగా 'మరా మరా' యని జపించినను అతడు బ్రహ్మ సమానుడైన విషయము జగద్విదితము. (చౌ॥ 1-4)

దో- స్వపచ సబర ఖస జమన జడ, పావఁర కోల కిరాత ।
రాము కహత పావన పరమ, హోత భువన బిఖ్యాత ॥ **194** ॥

చండాలురు, శబరులు, ఖసులు, యవనులు, కోలురు, కిరాతులు మొదలగు నిమ్నజాతివారు, మూర్ఖులు సైతము రామనామమును స్మరించుటచే పవిత్రులై ముల్లోకములలో ప్రసిద్ధులయ్యెదరు. ఆ రామనామ ప్రభావము అట్టిది. (దో॥ 194)

చౌ- నహిఁ అచిరిజు జుగ జుగ చలి ఆఈ । కెహి న దీన్హి రఘుబీర బడాఈ ॥
రామ నామ మహిమా సుర కహహీఁ । సుని సుని అవధ లోగ సుఖు లహహీఁ ॥ **1** ॥
రామసఖహి మిలి భరత సప్రేమా । పూఁఛీ కుసల సుమంగల ఖేమా ॥
దేఖి భరత కర సీలు సనేహూ । భా నిషాద తెహి సమయ బిదేహూ ॥ **2** ॥
సకుచ సనేహు మోదు మన బాఢా । భరతహి చితవత ఏకటక ఠాఢా ॥
ధరి ధీరజు పద బంది బహోరీ । బినయ సప్రేమ కరత కర జోరీ ॥ **3** ॥
కుసల మూల పద పంకజ పేఖీ । మైఁ తిహుఁ కాల కుసల నిజ లేఖీ ॥
అబ ప్రభు పరమ అనుగ్రహ తోరేఁ । సహిత కోటి కుల మంగల మోరేఁ ॥ **4** ॥

శ్రీరఘునాథుడు భక్తులను కరుణించుచుండుట యుగయుగములనుండియు జరుగుచునే యున్నది. కావున గుహుని కరుణించి ఇంతటియోగ్యునిగా జేయుటలో ఆశ్చర్యము లేదు. ఈ విధముగా దేవతలు శ్రీరామనామమహిమను పొగడుటను విని, అయోధ్యావాసులు పొంగిపోయిరి. శ్రీరాముని మిత్రుడైన నిషాదరాజును అత్యంత ప్రేమతో కలిసి, భరతుడు ఆయన క్షేమసమాచారములను అడిగెను. భరతుని సౌశీల్య ప్రేమస్వభావములను, భ్రాతృప్రేమను జూచి గుహుడు ముగ్ధుడై, తన్నుతానుమఱచెను. నిషాదరాజు మొదట మనస్సులో సంకోచపడెను. పిమ్మట స్నేహము ఆనందము పెల్లుబుకగా అతడు నిశ్చేష్టుడై ఱెప్పలార్పక భరతుని జూడసాగెను. పిదప ధైర్యమును దెచ్చుకొని, భరతునిపాదములకు మఱల మ్రొక్కి, సాదరముగా చేతులు జోడించి, విన్నవింపసాగెను. ప్రభూ! మీ పాదములు శుభములకు మూలములు. వాటిని జూచి, సర్వదా సర్వథా ధన్యుడనైనట్లు భావించుచున్నాను. ఇప్పుడు మీ పరమానుగ్రహమువలన నాకు తరతరాలకు మేలేజరుగును. (చౌ॥ 1-4)

దో- సముఝి మోరి కరతూతి కులు, ప్రభు మహిమా జియఁ జోఇ ।
జో న భజఇ రఘుబీర పద, జగ బిధి బంచిత సోఇ ॥ **195** ॥

'నేను అటవికుడను, నిమ్నజాతివాడను. ఐనను శ్రీరాముడు నన్ను అనుగ్రహించి ధన్యునిగా జేసెను. ఇట్టి శ్రీరామమహిమలను ఎఱింగియు, ఆయన చరణములను భజింపని వాడు జగత్తులో విధివంచితుడగును. (దో॥ 195)

చౌ- కపటీ కాయర కుమతి కుజాతీ । లోక బేద బాహెర సబ భాఁతీ ॥
రామ కీన్హ ఆపన జబహీ తేఁ । భయఉఁ భువన భూషన తబహీ తేఁ ॥ 1 ॥
దేఖి ప్రీతి సుని బినయ సుహాఈ । మిలెఉ బహోరి భరత లఘు భాఈ ॥
కహి నిషాద నిజ నామ సుబానీఁ । సాదర సకల జోహారీఁ రానీఁ ॥ 2 ॥
జాని లఖన సమ దేహిఁ అసీసా । జిఅహు సుఖీ సయ లాఖ బరీసా ॥
నిరఖి నిషాదు నగర నర నారీ । భఏ సుఖీ జను లఖను నిహారీ ॥ 3 ॥
కహహిఁ లహెఉ ఏహిఁ జీవన లాహూ । భేఁటెఉ రామభద్ర భరి బాహూ ॥
సుని నిషాదు నిజ భాగ బడాఈ । ప్రముదిత మన లఇ చలెఉ లెవాఈ ॥ 4 ॥

కపటిని, పిఱికివాడను, దుర్బుద్ధిని, నిమ్నజాతివాడను, లోకముచే వేదములచే బహిష్కరింప బడినవాడను- ఐన నేను శ్రీరామచంద్రునిచే అనుగ్రహింపబడుటవలన లోకమున గౌరవార్హుడనైతిని"- నిషాదరాజు యొక్క ప్రేమను జూచి, అతని వినయవచనములను విని, శత్రుఘ్నుడు అతనిని కలిసెను. నిషాదరాజు తనపేరు తెల్పుకొని, సాదరముగా రాణులందఱికిని ప్రణమిల్లెను. వారు అతనిని లక్ష్మణునితో సమానముగా భావించి 'నీవు కలకాలము సుఖముగా వర్ధిల్లుము' అని ఆశీర్వదించిరి. అయోధ్యావాసులు నిషాదరాజును గాంచి, లక్ష్మణుని జూచినంత ఆనందమును పొందిరి. 'కల్యాణ స్వరూపుడైన శ్రీరామచంద్రుని గాఢాలింగన సౌఖ్యమును అనుభవించిన ఇతని జీవితము నిజముగా ధన్యమైనది" అని వారు అనుకొనిరి. తన భాగ్యమును వారు కొనియాడుటను విని ప్రసన్నచిత్తుడైన నిషాదరాజు వారిని అందఱిని తనతో పాటు తీసికొని పోయెను. (చౌ॥ 1-4)

దో- సనకారే సేవక సకల, చలే స్వామి రుఖ పాఇ ।
ఘర తరు తర సర బాగ బన, బాస బనాఏన్హి జాఇ ॥ 196 ॥

అతడు తన సేవకులకు సైగ చేసెను. వారు అతనిఅభిమతమును గ్రహించి, తమ ఇండ్లలోను, వృక్షచ్ఛాయలయందును, చెఱువుగట్టులపైనను, ఉపవనములయందును విడుదులను ఏర్పాటు చేసిరి. (దో॥ 196)

చౌ- స్పంగబేరపుర భరత దీఖ జబ । భే సనేహఁ సబ అంగ సిథిల తబ ॥
సోహత దిఏఁ నిషాదహి లాగూ । జను తను ధరేఁ బినయ అనురాగూ ॥ 1 ॥
ఏహి బిధి భరత సేను సబు సంగా । దీఖి జాఇ జగ పావని గంగా ॥
రామఘాట కహఁ కీన్హ ప్రనామూ । భా మను మగను మిలే జను రామూ ॥ 2 ॥
కరహిఁ ప్రనామ నగర నర నారీ । ముదిత బ్రహ్మమయ బారి నిహారీ ॥
కరి మజ్జను మాగహిఁ కర జోరీ । రామచంద్ర పద ప్రీతి న థోరీ ॥ 3 ॥
భరత కహెఉ సురసరి తవ రేనూ । సకల సుఖద సేవక సురధేనూ ॥
జోరి పాని బర మాగఉఁ ఏహూ । సీయ రామ పద సహజ సనేహూ ॥ 4 ॥

భరతుడు 'శృంగవేర' పురమును జూడగనే స్నేహవశమున అతని శరీరము పులకించెను. భరతుడు నిషాదరాజు భుజముపై చేయివేసి నడచునప్పుడు వినయానురాగములు ఆకృతిదాల్చినట్లు ఉండెను. భరతుడు తనసేనతోపాటు జగత్పావనియైన గంగానదిని దర్శించెను. శ్రీరామఘట్టమును దర్శించి, నమస్కరించి, స్వయముగా శ్రీరాముని జూచినంత ఆనందమును పొందెను. నగర వాసులు దివ్యగంగానదిని జూచి, ప్రసన్న చిత్తులై ప్రణమిల్లిరి. ఆ నదిలో స్నానమాచరించి, అంజలి ఘటించి వారు 'శ్రీరామునిపై మా భక్తి వర్ధిల్లుచు ఉండుగాక' అని ప్రార్థించిరి. భరతుడు ఇట్లు పలికెను. ' ఓగంగాభవానీ! నీ ఇసుకరేణువులు సమస్తసుఖములకును మూలములు. సేవించు వారికి నీవు కామధేనువవు. శ్రీ సీతారాముల చరణములపై నాకు అనన్య భక్తి ఉండుగాక' అని నిన్ను ప్రార్థించుచున్నాను.
(చౌ॥ 1-4)

దో- ఏహి బిధి మజ్జను భరతు కరి, గుర అనుసాసన పాఇ ।
మాతు నహానీఁ జాని సబ, డేరా చలే లవాఇ ॥ 197 ॥

భరతుడు స్నానమాచరించి, గురువాజ్ఞను పొంది, తల్లులందఱును స్నానాదులాచరించిన పిదప, తమగుడారములను వేఱొక చోటికి తరలించెను.
(దో॥ 197)

చౌ- జహఁ తహఁ లోగన్హ డేరా కీన్హా । భరత సోధు సబహీ కర లీన్హా ॥
సుర సేవా కరి ఆయసు పాఈ । రామ మాతు పహిఁ గే దోఉ భాఈ ॥ 1 ॥
చరన చాఁపి కహి కహి మృదు బానీ । జననీఁ సకల భరత సనమానీ ॥
భాఇహి సౌఁపి మాతు సెవకాఈ । ఆపు నిషాదహి లీన్హ బోలాఈ ॥ 2 ॥
చలే సఖా కర సోఁ కర జోరేఁ । సిథిల సరీరు సనేహ న థోరేఁ ॥
పూఁఛత సఖహి సో ఠాఉఁ దెఖాఊ । నేకు నయన మన జరని జుడాఊ ॥ 3 ॥
జహఁ సియ రాము లఖను నిసి సోఏ । కహత భరే జల లోచన కోఏ ॥
భరత బచన సుని భయఉ బిషాదూ । తురత తహాఁ లఇ గయఉ నిషాదూ ॥ 4 ॥

ఆ మాఱినప్రదేశమున జనులుగూడ తమతమ గుడారములను అక్కడక్కడ ఏర్పఱచుకొనిరి. అందఱును సురక్షితముగా వచ్చిచేరిన విషయమును భరతుడు తెలిసికొనెను. దేవతలను పూజించి, గురువుగారి ఆజ్ఞతో భరతశత్రుఘ్నులు కౌసల్యాదేవియొద్దకు వెళ్లిరి. భరతుడు తల్లులందఱికిని పాదములొత్తి, మృదుమధురవచనములతో వారిని ఆదరించెను. పిదప శత్రుఘ్నునకు మాతృసేవలబాధ్యతలను అప్పగించి, తాను నిషాదరాజును పిలిపించెను. గుహుడు భరతుడు చేతులు కలిపినడిచిరి. ప్రేమాతిశయముచే వారితనువులు పులకరించెను. "శ్రీరాముడు విశ్రమించిన స్థలమును చూపి, నా నేత్రములను మనస్సును చల్లబఱచుము" అని భరతుడు గుహుని అడిగెను. 'శ్రీ సీతారాములు, లక్ష్మణుడు రాత్రివేళ ఎక్కడ విశ్రమించిరి?' అని పలుకుచుండగా అతని కన్నులలో అశ్రువులు నిండెను. భరతుని మాటలకు నిషాదుడు దుఃఖితుడాయెను. వెంటనే ఆ స్థలమునకు ఆయనను గొనిపోయెను.
(చౌ॥ 1-4)

దో- జహఀ సింసుపా పునీత తర, రఘుబర కియ బిశ్రాము ।
అతి సనేహఀ సాదర భరత, కీన్హెఉ దండ ప్రనాము ॥ **198** ॥

శ్రీరాముడు విశ్రమించిన శింశుపావృక్షమునకు భరతుడు ప్రేమాదరములతో దండ ప్రణామములాచరించెను.
(దో॥ 198)

చౌ- కుస సాఀథరీ నిహారి సుహాఈ । కీన్హ ప్రనాము ప్రదచ్ఛిన జాఈ ॥
చరన రేఖ రజ ఆఀఖిన్హ లాఈ । బనఇ న కహత ప్రీతి అధికాఈ ॥ **1** ॥
కనక బిందు దుఇ చారిక దేఖే । రాఖే సీస సీయ సమ లేఖే ॥
సజల బిలోచన హృదయఀ గలానీ । కహత సఖా సన బచన సుబానీ ॥ **2** ॥
శ్రీహత సీయ బిరహఀ దుతిహీనా । జథా అవధ నర నారి బిలీనా ॥
పితా జనక దేఉఀ పటతర కేహీ । కరతల భోగు జోగు జగ జేహీ ॥ **3** ॥
ససుర భానుకుల భాను భుఆలూ । జెహి సిహాత అమరావతిపాలూ ॥
ప్రాననాథు రఘునాథ గోసాఈఀ । జో బడ హోత సో రామ బడాఈఀ ॥ **4** ॥

అచటి దర్భశయ్యను జూచి, దానికి ప్రదక్షిణమొనర్చి నమస్కరించెను. శ్రీరామచంద్రుని పాదముద్రలధూళిని కన్నులకు అద్దుకొనెను. అతని ప్రేమాధిక్యస్థితి వర్ణింపనలవికానిది. సీతాదేవి వస్త్రములనుండి, ఆభరణముల నుండి రాలిన రెండు మూడు కనకబిందువులను జూచి, వాటిని సీతాదేవితో సమానముగా గౌరవించి, శిరస్సున ధరించెను. అతని నేత్రములు సజలములాయెను. హృదయము పరితపించుచుండగా తనసఖునితో మిక్కిలి విచారపడుచు పలికెను. "శ్రీరాముని వియోగ కారణమున అయోధ్యయందలి స్త్రీ పురుషులవలె ఈ కనక బిందువులుగూడ సీతాదేవివియోగమునకు లోనై కాంతిని గోల్పోయి, నిస్తేజములైనవి. సీతాదేవికి తండ్రియైన జనకమహారాజునకు ప్రపంచములోని భోగయోగములు రెండును కరతలామలకములు. అట్టి మహాత్ముని ఎవరితో పోల్చగలను? ఆమెమామగారైనదశరథ మహారాజుయొక్క ప్రతాప-ఐశ్వర్యములను జూచి అమరాధిపతియైన దేవేంద్రుడు ఈర్ష్యపడియు కొనియాడుచుండెను. ఆమె ప్రాణనాథుడైన శ్రీరామునివైభవముచేతనే లోకులందఱును గొప్పదనమును పొందెదరు.
(చౌ॥ 1-4)

దో- పతి దేవతా సుతీయ మని, సీయ సాఀథరీ దేఖి ।
బిహరత హృదఉ న హహరి హర, పబి తేఀ కఠిన బిసేషి ॥ **199** ॥

అట్టి పతివ్రతాశిరోమణియైన సీతాదేవి పరుండిన ఈ దర్భశయ్యను జూచి, నా హృదయము 'హాహాకారము'లతో ఏల బ్రద్దలు కాదు? ఈశ్వరా! నా హృదయము వజ్రమువలె, కాదు అంత కంటెను కఠినమైనది.
(దో॥ 199)

చౌ- లాలన జోగు లఖన లఘు లోనే । భే న భాఇ అస అహహిఀ న హోనే ॥
పురజన ప్రియ పితు మాతు దులారే । సియ రఘుబీరహి ప్రానపిఆరే ॥ **1** ॥

మృదు మూరతి సుకుమార సుభాఊ । తాత బాఉ తన లాగ న కాఊ ॥
తే బన సహహిఀ బిపతి సబ భాఀతీ । నిదరే కోటి కులిస ఎహిఀ ఛాతీ ॥ 2 ॥
రామ జనమి జగు కీన్హ ఉజాగర । రూప సీల సుఖ సబ గున సాగర ॥
పురజన పరిజన గుర పితు మాతా । రామ సుభాఉ సబహి సుఖదాతా ॥ 3 ॥
బైరిఉ రామ బడాఈ కరహీఀ । బోలని మిలని బినయ మన హరహీఀ ॥
సారద కోటి కోటి సత సేషా । కరి న సకహిఀ ప్రభు గున గన లేఖా ॥ 4 ॥

నాతమ్ముడు లక్ష్మణుడు పసివాడు. ముద్దుచేయదగినవాడు. మృదుమనోహర స్వభావుడు. అట్టి సోదరుడు 'న భూతో న భవిష్యతి' పౌరులకు ప్రీతిపాత్రుడు. తల్లిదండ్రులకు గారాల బిడ్డడు. సీతారాములకు ప్రాణతుల్యుడు. అతని దేహము కోమలము, స్వభావము సుకుమారము. అతని శరీరము ఎన్నడును వేడిగాలులకు తట్టుకొనలేదు. అయినను అతడు వనములలో ఆపదలను ఓర్చుకొనుచున్నాడు. నా ఈ హృదయము కోటివజ్రములకంటెను కఠినమైనది. శ్రీరామచంద్రుడవతరించి లోకమునంతటిని ప్రకాశింపజేసెను. ఆయన రూపగుణశీలసుఖసముద్రుడు. పురవాసులకును, కుటుంబ సభ్యులకును, గురువులకును, తలిదండ్రులకును అందఱికిని సుఖప్రదుడు. ఆయనయెడ శత్రుభావముకలవారుగూడ ఆయనను శ్లాఘింతురు. అతనిపలుకులు, ప్రవర్తన, వినయము ఎల్లరిని ముగ్ధులను గావించును. కోటిమంది సరస్వతీదేవతలు గాని, శతకోటి శేషులుగాని శ్రీరామచంద్రుని గుణములను లెక్కింపజాలరు. (చౌ॥ 1-4)

దో- సుఖస్వరూప రఘుబంసమని, మంగల మోద నిధాన ।
తే సోవత కుస డాసి మహి, బిధి గతి అతి బలవాన ॥ 200 ॥

సుఖస్వరూపుడు, రఘుకుల శిరోమణి, శుభములకును, ఆనందములకు పెన్నిధియైన శ్రీరామచంద్రుడు ఈ దర్భశయ్యపై పరుండినాడు. విధి యెంత బలీయమైనది? (దో॥ 200)

చౌ- రామ సునా దుఖు కాన న కాఊ । జీవనతరు జిమి జోగవఇ రాఊ ॥
పలక నయన ఫని మని జెహి భాఀతీ । జోగవహిఀ జనని సకల దిన రాతీ ॥ 1 ॥
తే అబ ఫిరత బిపిన పదచారీ । కంద మూల ఫల ఫూల అహారీ ॥
ధిగ కైకఈ అమంగల మూలా । భఇసి ప్రాన ప్రియతమ ప్రతికూలా ॥ 2 ॥
మైఀ ధిగ ధిగ అఘ ఉదధి అభాగీ । సబు ఉతపాతు భయఉ జెహి లాగీ ॥
కుల కలంకు కరి సృజేఉ బిధాతాఀ । సాఇఀదోహ మోహి కీన్హ కుమాతాఀ ॥ 3 ॥
సుని సప్రేమ సముఝావ నిషాదూ । నాథ కరిఅ కత బాది బిషాదూ ॥
రామ తుమ్హహి ప్రియ తుమ్హప్రియ రామహి । యహ నిరజోసు దోసు బిధి బామహి ॥ 4 ॥

శ్రీరాముడు 'దుఃఖము' అనుమాటనే వినియెఱుగడు. మా తండ్రి ఆయనను స్వయముగా తన జీవన తరువుగా పెంచిరి. తల్లులందఱును కంటికి రెప్పవలె, మణిని పామువలె అహర్నిశలు కాపాడుకొనుచు వచ్చిరి. అట్టి శ్రీరాముడు వనములలో కాలినడకన ప్రయాణించుచున్నాడు. కందమూలఫలములను భుజించుచున్నాడు. తనను

ప్రాణసమానముగా చూచుకొనిన పతియెడ ప్రతికూలముగా ప్రవర్తించి, ఈ అమంగళములకు (అనర్థములకు) మూలమైన కైకేయి జీవితము వ్యర్థము. పాపసముద్రుడను, దురదృష్టవంతుడను, ఈ ఉపద్రవములకుకారణమైన నేను బ్రతుకుటయే నిష్ప్రయోజనము. విధాత నన్ను వంశమునకు కళంకముగా పుట్టించెను. నా 'కుమాత' నన్ను స్వామిద్రోహిగా చేసెను." ఈ మాటలను విని, నిషాదరాజు ప్రేమాదరములతో భరతునకు నచ్చజెప్పసాగెను. "ప్రభూ! మీరేల వృథాగా విచారపడెదరు? శ్రీరామచంద్రుడు మీకు ప్రియతముడు. మీరు ఆయనకు ప్రియతములు. ఇది ముమ్మాటికి నిజము. ఈ దోషము విధివైపరీత్యమువలన గలిగినది. (చౌ॥ 1-4)

ఛం- బిధి బామ కీ కరనీ కఠిన జెహిఁ మాతు కీన్హీ బావరీ ।
తెహి రాతి పుని పుని కరహిఁ ప్రభు సాదర సరహనా రావరీ ॥
తులసీ న తుమ్హ సో రామ ప్రీతము కహతు హౌఁ సౌఁహేఁ కిఏఁ ।
పరినామ మంగల జాని అపనే ఆనిఏ ధీరజు హిఏఁ ॥

విధి వైపరీత్యము క్రూర మైనది. అది కైకేయీ మాతకు పిచ్చెక్కించినది. ఆ రాత్రి ప్రభువు మిమ్ములను సౌజన్యముతో మాటిమాటికిని శ్లాఘించెను. తులసీదాసు చెప్పుచున్నాడు "శ్రీరామచంద్రునకు మీతో సమానమైన ప్రీతిపాత్రులులేరు. చివరకు శుభమే జరుగును. నేను ప్రమాణము చేసి చెప్పుచున్న మాటయిది. కనుక మీరు ధైర్యమును వహింపుడు." (ఛం)

సో- అంతరజామీ రాము, సకుచ సప్రేమ కృపాయతన ।
చలిఅ కరిఅ బిశ్రాము, యహ బిచారి దృఢ ఆని మన ॥ 201 ॥

"శ్రీరామచంద్రుడు అంతర్యామి. వినయప్రేమదయాస్వరూపుడు. దీనిని విశ్వసించి ఎట్టిచింతయులేక మీరు హాయిగా విశ్రమింపుడు." అని నిషాదుడనెను. (సో॥ 201)

చౌ- సఖా బచన సుని ఉర ధరి ధీరా । బాస చలే సుమిరత రఘుబీరా ॥
యహ సుధి పాఇ నగర నర నారీ । చలే బిలోకన ఆరత భారీ ॥ 1 ॥
పరదఖినా కరి కరహిఁ ప్రనామా । దేహిఁ కైకఇహి ఖోరి నికామా ॥
భరి భరి బారి బిలోచన లేహీఁ । బామ బిధాతహి దూషన దేహీఁ ॥ 2 ॥
ఏక సరాహహిఁ భరత సనేహూ । కోఉ కహ నృపతి నిబాహేఉ నేహూ ॥
నిందహిఁ ఆపు సరాహి నిషాదహి । కో కహి సకఇ బిమోహ బిషాదహి ॥ 3 ॥
ఏహి బిధి రాతి లోగు సబు జాగా । భా భినుసార గుదారా లాగా ॥
గురహి సునావఁ చఢాఇ సుహాఈఁ । నఈఁ నావ సబ మాతు చఢాఈఁ ॥ 4 ॥
దండ చారి మహఁ భా సబు పారా । ఉతరి భరత తబ సబహి సఁభారా ॥ 5 ॥

తన సఖుని పలుకులను విని, మనస్సును దిటవుచేసికొని, శ్రీరామచంద్రుని స్మరించుచు భరతుడు తనబసకు చేరెను. ఇంతలో అయోధ్యా పురజనులు శ్రీరాముని విశ్రాంతి స్థలమును దర్శించుటకై ఆతురతతో వెళ్లిరి. వారాస్థలమును గాంచి, ప్రదక్షిణపూర్వకముగా ప్రణమిల్లిరి. కైకేయి దోషములను ప్రస్తావించి, ఆమెను నిందించిరి. కంటనీరు పెట్టుచు విధాతను తప్పుపట్టిరి. కొందఱు భరతునిప్రేమను ప్రశంసించుచుండిరి. మఱికొందఱు "రాజు రామునిపై తనకు గల ప్రేమను బాగుగా నిరూపించుకొనెను. అందులకై తనప్రాణములనే అర్పించెను." అని అనుచుండిరి. అందఱును తమను నిందించుకొనుచు నిషాదరాజును కొనియాడుచుండిరి. ఆ సమయమున వారు పొందిన విషాదమును, మోహమును ఎవరు వర్ణింపగలరు? జనులందఱును ఆ రాత్రి మేల్కొనియే యుండిరి. ప్రాతః కాలమున నావలద్వారా పౌరులు నదినిదాటుచుండిరి. భరతుడు ముందుగా ఒక చక్కని నావపై గురువును ఎక్కించి, మఱియొక క్రొత్తనావపై తల్లులను సుఖాసీనలను జేసెను. నాలుగు గడియలలో అందఱును నదిని దాటిరి. భరతుడు గంగను దాటి అందఱూ వచ్చినదీ లేనిదీ చూచుకొనెను. (చౌ॥ 1-4)

దో- ప్రాతక్రియా కరి మాతు పద, బంది గురహి సిరు నాఇ ।
ఆగేఁ కిఏ నిషాద గన, దీన్హేఉ కటకు చలాఇ ॥ 202 ॥

ప్రాతఃకాల కృత్యములను నిర్వర్తించుకొని, భరతుడు తల్లులకు పాదాభివందనమొనర్చెను. గురువుగారికి ప్రణమిల్లెను. నిషాదరాజును ముందుంచుకొని, తన పరివారములను నడిపించెను. (దో॥ 202)

చౌ- కియఉ నిషాదనాథు అగుఆఈఁ । మాతు పాలకీఁ సకల చలాఈఁ ॥
సాథ బోలాఇ భాఇ లఘు దీన్హా । బిప్రన్హ సహిత గవను గుర కీన్హా ॥ 1 ॥
ఆపు సురసరిహి కీన్హ ప్రనామూ । సుమిరే లఖన సహిత సియ రామూ ॥
గవనే భరత పయాదేహిఁ పాఏ । కోతల సంగ జాహిఁ డోరిఆఏ ॥ 2 ॥
కహహిఁ సుసేవక బారహిఁ బారా । హోఇఅ నాథ అస్వ అసవారా ॥
రాము పయాదేహి పాయఁ సిధాఏ । హమ కహఁ రథ గజ బాజి బనాఏ ॥ 3 ॥
సిర భర జాఉఁ ఉచిత అస మోరా । సబ తేఁ సేవక ధరము కఠోరా ॥
దేఖి భరత గతి సుని మృదు బానీ । సబ సేవక గన గరహిఁ గలానీ ॥ 4 ॥

నిషాదరాజు ముందుండి దారిచూపు చుండెను. తరువాత రాజమాతలపల్లకీలు శత్రుఘ్నుని రక్షణలో ముందునకు సాగుచుండెను. వసిష్ఠుడు బ్రాహ్మణులతోగూడి పయనించు చుండెను. భరతుడు గంగకు ప్రణమిల్లి, శ్రీ సీతారామ లక్ష్మణులను స్మరించుచూ, కాలినడకతోడనే వెళ్లుచుండెను. రౌతు ఆయన ప్రక్కన కళ్లెముతో గుఱ్ఱమును పట్టుకొని నడచు చుండెను. విశ్వాసపాత్రులైన సేవకులు మాటిమాటికిని 'ప్రభూ! మీరు గుఱ్ఱమునధిరోహింపుడు' అని ప్రార్థించుచుండిరి. భరతుడు ఇట్లు పలికెను. "శ్రీరామచంద్రుడు కాలినడకనే వెళ్లెను. మనకొఱకై గుఱ్ఱములను ఏనుగులను రథములను ఉంచిపోయెనా! నేను శిరస్సును భూమికానించి నడచుట ఉచితము. సేవకుని ధర్మము అన్ని ధర్మముల కంటెను కఠినాతికఠినము." భరతుని సౌశీల్యమునకును, అతని పలుకులకును సేవకులందఱును సిగ్గుపడిరి. (చౌ॥ 1-4)

ప్రయాగను చేరి భరతుడు భరద్వాజ మహర్షిని దర్శించుట

దో- భరత తీసరే పహర కహఁ, కీన్హ ప్రబేసు ప్రయాగ ।
కహత రామ సియ రామ సియ,ఉమగి ఉమగి అనురాగా ॥ **203** ॥

అపరిమితమైన భక్తితో 'సీతారామ్-సీతారామ్' అని స్మరించుచు భరతుడు సపరివారముగా మూడు జాముల వేళకు ప్రయాగను చేరెను. (దో॥ 203)

చౌ- ఝలకా ఝలకత పాయన్హ కైసేఁ । పంకజ కోస ఓస కన జైసేఁ ॥
భరత పయాదెహిఁ ఆఏ అజూ । భయఉ దుఖిత సుని సకల సమాజూ ॥ **1** ॥
ఖబరి లీన్హ సబ లోగ నహాఏ । కీన్హ ప్రనాము త్రిబేనిహిఁ ఆఏ ॥
సబిధి సితాసిత నీర నహానే । దిఏ దాన మహిసుర సనమానే ॥ **2** ॥
దేఖత స్యామల ధవల హలోరే । పులకి సరీర భరత కర జోరే ॥
సకల కామ ప్రద తీరథరాఊ । బేద బిదిత జగ ప్రగట ప్రభాఊ ॥ **3** ॥
మాగఉఁ భీఖ త్యాగి నిజ ధరమూ । ఆరత కాహ న కరఇ కుకరమూ ॥
అస జియఁ జాని సుజాన సుదానీ । సఫల కరహిఁ జగ జాచక బానీ ॥ **4** ॥

కమలముకుళములపైగల మంచుబిందువులవలె భరతునికోమలపాదములపై బొబ్బలు కన్పట్టెను. భరతునికాలినడక ప్రయాణమునుగూర్చి విని, అందఱును బాధపడిరి. అందఱును స్నానములను ఆచరించిన పిదప భరతుడు 'త్రివేణీ సంగమము'నకు వచ్చి ప్రణమిల్లెను. విధ్యుక్తముగా గంగాయమునల 'శ్వేత శ్యామజలసంగమము'న స్నానవిధులను ఆచరించెను. బ్రాహ్మణులను దానములతో సమ్మానించెను. సంగమస్థానమునందు ధవళనీలజలములను జూచి, పులకిత శరీరుడై చేతులు జోడించి పలికెను. "ఓ తీర్థరాజా! నీవు అందఱికోర్కెలను తీర్చువాడవు. నీ ప్రభావము వేదములలో ఖ్యాతికెక్కినది. అది లోకవిదితము. నా క్షత్రియ ధర్మమును గూడ వీడి, నేను నిన్ను భిక్షనడుగు చున్నాను. దుఃఖములలో మునిగినవాడు ఏ అధర్మమునకు దిగడు? దీని భావమును గమనించి, సజ్జన శ్రేష్ఠుడైన దాత యాచకులకు వరములను ఇచ్చును. (చౌ॥ 1-4)

దో- అరథ న ధరమ న కామ రుచి, గతి న చహఉఁ నిరబాన ।
జనమ జనమ రతి రామ పద, యహ బరదాను న ఆన ॥ **204** ॥

నాకు ధనముపై అభిలాషలేదు. ధర్మము, కామము, మోక్షము గూడ నాకు అక్కరయే లేదు. జన్మజన్మలయందును శ్రీరామునిచరణములయందే నాకు దృఢమైన భక్తిని ప్రసాదింపుము. దీనిని తప్ప ఇంకే వరమును కోరను. (దో॥ 204)

చౌ- జానహుఀ రామ కుటిల కరి మోహీ । లోగ కహఉ గుర సాహిబ ద్రోహీ ॥
సీతా రామ చరన రతి మోరేఀ । అనుదిన బఢఉ అనుగ్రహ తోరేఀ ॥ 1 ॥
జలదు జనమ భరి సురతి బిసారఉ । జాచత జలు పబి పాహన డారఉ ॥
చాతకు రటని ఘటేఀ ఘటి జాఈ । బఢేఀ ప్రేము సబ భాఀతి భలాఈ ॥ 2 ॥
కనకహిఀ బాన చఢఇ జిమి దాహేఀ । తిమి ప్రియతమ పద నేమ నిబాహేఀ ॥
భరత బచన సుని మాఝ త్రిబేనీ । భఇ మృదు బాని సుమంగల దేనీ ॥ 3 ॥
తాత భరత తుమ్హ సబ బిధి సాధూ । రామ చరన అనురాగ అగాధూ ॥
బాది గలాని కరహు మన మాహీఀ । తుమ్హ సమ రామహి కోఉ ప్రియ నాహీఀ ॥ 4 ॥

శ్రీరాముడు స్వయముగా నన్ను కుటిలుడని భావించినను, ప్రజలు నన్ను 'స్వామిద్రోహి' 'గురుద్రోహి' అనుచు దూషించినను, నీ దయవలన నాకు శ్రీ సీతారాముల చరణములపై ప్రేమ దినదినాభివృద్ధిగాంచు గాక. మేఘము చాతకమును దానిజీవితాంతము వఱకును విస్మరించి, అది నీరడిగినప్పుడు పిడుగులను, వడగండ్లను వర్షింపవచ్చును. కాని చాతక పక్షి మాత్రము మేఘమునెడ తన ప్రేమను వీడి, 'పీ, పీ' అనుచు జలమును కోరనిచో, అదియే అప్రతిష్ఠపాలగును. మేఘముపై ప్రీతిని కల్గియుండుటయే దానికి మేలు. అట్లే ప్రభువైన శ్రీరామునియెడ భక్తి కల్గి యుండుటయే భరతునకు శ్రేయస్కరము. బంగారము అగ్నిలో తప్తమైనప్పుడే అది వన్నెకెక్కును. అట్లే ప్రియప్రభుని చరణములపై భక్తి ఎక్కువయైనప్పుడే సేవకుని ప్రతిష్ఠపెఱుగును." భరతుని వాక్యములను విని, త్రివేణీ సంగమమధ్యనుండి మంగళ ప్రదమైన మధురవాణి వినిపించెను. "నాయనా! భరతా! నీవు అన్ని విధముల ఉత్తముడవు. శ్రీరాముని చరణములపైన నీకు గాఢమైన భక్తిగలదు. మనస్సులో అనవసరముగా కలత చెందుచున్నావు. శ్రీరామచంద్రునకు నీతో సమానముగా ప్రీతి పాత్రులైన వారు ఎవ్వరును లేరు. (చౌ॥ 1-4)

దో- తను పులకేఉ హియఀ హరషు సుని, బేని బచన అనుకూల ।
భరత ధన్య కహి ధన్య సుర, హరషిత బరషహిఀ ఫూల ॥ 205 ॥

త్రివేణీదేవి యొక్క అనుగ్రహ వచనములను విని, భరతుని శరీరము పులకితమయ్యెను, హృదయము ఆనందముతో పొంగిపోయెను. "భరతుడు ధన్యుడు ధన్యుడు ధన్యుడు" అనుచు దేవతలు హర్షోల్లాసములతో పూలను వర్షించిరి. (దో॥ 205)

చౌ- ప్రముదిత తీరథరాజ నివాసీ । బైఖానస బటు గృహీ ఉదాసీ ॥
కహహిఀ పరసపర మిలి దస పాఀచా । భరత సనేహు సీలు సుచి సాఀచా ॥ 1 ॥
సునత రామ గున గ్రామ సుహాఏ । భరద్వాజ మునిబర పహిఀ ఆఏ ॥
దండ ప్రనాము కరత ముని దేఖే । మూరతిమంత భాగ్య నిజ లేఖే ॥ 2 ॥
ధాఇ ఉఠాఇ లాఇ ఉర లీన్హే । దీన్హి అసీస కృతారథ కీన్హే ॥
ఆసను దీన్హ నాఇ సిరు బైఠే । చహత సకుచ గృహఀ జను భజి పైఠే ॥ 3 ॥

ముని పూఁఛబ కఛు యహ బడ సోచూ । బోలే రిషి లఖి సీలు సఁకోచూ ॥
సునహు భరత హమ సబ సుధి పాఈ । బిధి కరతబ పర కిఛు న బసాఈ ॥ 4 ॥

తీర్థరాజమైన ప్రయాగలో నివసించు బ్రహ్మచారులు, గృహస్థులు, వానప్రస్థులు, సన్న్యాసులు- అందఱును అత్యంతప్రసన్నచిత్తులైరి. చిన్న చిన్న గుంపులుగా చేరి 'భరతుని శీలస్నేహములు పవిత్రములు, సత్యములు' అని పరస్పరము చెప్పికొనుచుండిరి. శ్రీరామచంద్రుని మనోహర గుణములను వారి ద్వారా వినుచు భరతుడు భరద్వాజ ముని కడకు వెళ్లెను. తనకు సాష్టాంగనమస్కారములు చేయుచున్న భరతుని జూచి, భరద్వాజ మహర్షి తన సౌభాగ్యము ఆకృతి దాల్చి వచ్చెనని తలంచెను. మహర్షి దిగ్గున లేచి భరతుని లేవనెత్తి, హృదయమునకు హత్తుకొని, ఆశీర్వాదమునిచ్చి, కృతార్థుని జేసెను. ముని ఆయనకు ఉచితాసనమునిచ్చి, ఆదరించెను. భరతుడు తనముఖమును క్రిందికి వాల్చి, పాఱిపోయిన వాడు తిరిగి వచ్చి, ఇంటిలో ప్రవేశించి, సంకోచ పడుచున్నట్లు కూర్చొనెను. 'ముని అడిగినచో తాను ఏమని సమాధానమియ్య వలెను?' అని అతడు మనస్సులో మిక్కిలి చింతించుచుండెను. భరతుని శీలసంకోచములను గ్రహించి, భరద్వాజమహర్షి పలికెను. "భరతా! వినుము. నాకంతయును తెలిసినది. విధాత కృత్యములు మన అధీనములో ఉండవు. (చౌ॥ 1-4)

దో- తుమ్హ గలాని జియఁ జని కరహు, సముఝి మాతు కరతూతి ।
తాత కైకఇహి దోసు నహిఁ, గఈ గిరా మతి ధూతి ॥ 206 ॥

నీ తల్లి చేసిన కృత్యమునకు నీవు చింతింపకుము. నాయనా! వాస్తవముగా ఇందులో కైకేయి దోషము కూడ లేదు. ఆమె బుద్ధిని సరస్వతి దేవి కలుషితమొనర్చినది. (దో॥ 206)

చౌ- యహఉ కహత భల కహిహి న కోఊ । లోకు బేదు బుధ సమ్మత దోఊ ॥
తాత తుమ్హార బిమల జసు గాఈ । పాఇహి లోకఉ బేదు బడాఈ ॥ 1 ॥
లోక బేద సమ్మత సబు కహఈ । జెహి పితు దేఇ రాజు సో లహఈ ॥
రాఉ సత్యబ్రత తుమ్హహి బోలాఈ । దేత రాజు సుఖు ధరము బడాఈ ॥ 2 ॥
రామ గవను బన అనరథ మూలా । జో సుని సకల బిస్వ భఇ సూలా ॥
సో భావీ బస రాని అయానీ । కరి కుచాలి అంతహుఁ పఛితానీ ॥ 3 ॥
తహఁఉఁ తుమ్హార అలప అపరాధూ । కహై సో అధమ అయాన అసాధూ ॥
కరతెహు రాజు త తుమ్హహి న దోషూ । రామహి హోత సునత సంతోషూ ॥ 4 ॥

అట్లని సరస్వతీ దేవిపై దోషారోపణ చేయుటగూడ సమంజసము గాదు. ఏలనన ఆమెను దేవతలు తమ కార్యమునకై ఆ విధముగా ప్రేరేపించిరి. లోకదృష్టిలో కైకేయి దోషి. వేద ప్రమాణమునుసరించి, కైకేయి నిర్దోషి. పండితులు వేదప్రమాణములను, జనవాక్యమును రెండింటినీ గౌరవింతురు. కావున, ఓ నాయనా! నీ నిర్మలయశస్సును కొనియాడి, వేదములు, లోకులుగూడ కీర్తి ప్రతిష్ఠలను పొందుచున్నారు. 'తండ్రి ఎవరికి రాజ్యమునప్పగించునో అతడే రాజ్యాధికారి' అనుమాటను వేదములు ఆమోదించును, లోకులును సమ్మతింతురు. మీ తండ్రి సత్య ప్రతిజ్ఞుడు. నిన్ను పిలిచి, రాజ్యమును అప్పగించినచో అతనికి సంతోషము, ధర్మనిష్ఠ, యశస్సు,

దక్కియుండెడివి. కాని శ్రీరాముని వనగమనము అన్ని అనర్థములకును మూలమాయెను. దానిని విని ప్రపంచమంతయు శోకమున మునిగెను. ఈ రాముని వనగమనము గూడ భగవంతుని ఇచ్ఛయే. రాణి తాను చేసిన పనికి పశ్చాత్తాప పడినది. నిన్ను దోషిగా భావించినవాడు, నీచుడు, అసాధువు, బుద్ధిహీనుడు, నీవు రాజ్యమును అంగీకరించి యున్నప్పటికిని నీ దోషము ఏమియు ఉండెడిదిగాదు. శ్రీరాముడు గూడ దానిని విని, సంతోషించి యుండెడివాడు. (చౌ॥ 1-4)

దో- అబ అతి కీన్హెహు భరత భల, తుమ్హహి ఉచిత మత ఏహు।
సకల సుమంగల మూల జగ, రఘుబర చరన సనేహు ॥ 207 ॥

కాని భరతా! ఇప్పుడు నీవు చేసినపని మిక్కిలి ఉత్తమమైనది, సముచితమైనది. రఘునాథుని చరణములపై భక్తి కలుగుటయే సమస్త శుభములకు మూలము. (దో॥ 207)

చౌ- సో తుమ్హార ధను జీవను ప్రానా । భూరిభాగ కో తుమ్హహి సమానా ॥
యహ తుమ్హార ఆచరజు న తాతా । దసరథ సుఅన రామ ప్రియ భ్రాతా ॥ 1 ॥
సునహు భరత రఘుబర మన మాహీं । పేమపాత్రు తుమ్హ సమ కొఉ నాహీं ॥
లఖన రామ సీతహి అతి ప్రీతీ । నిసి సబ తుమ్హహి సరాహత బీతీ ॥ 2 ॥
జానా మరము నహాత ప్రయాగా । మగన హోహిं తుమ్హరేं అనురాగా ॥
తుమ్హ పర అస సనేహు రఘుబర కేं । సుఖ జీవన జగ జస జడ నర కేं ॥ 3 ॥
యహ న అధిక రఘుబీర బడాఈ । ప్రనత కుటుంబ పాల రఘురాఈ ॥
తుమ్హ తౌ భరత మోర మత ఏహూ । ధరేं దేహ జను రామ సనేహూ ॥ 4 ॥

అది (శ్రీరాముని పాదములపై గల భక్తి)యే నీకు ధనము, జీవనము, ప్రాణము. నాయనా! నీ వంటి భాగ్యశాలి ఎవడు? ఈ విషయము ఏ మాత్రము ఆశ్చర్యకరముగాదు. ఏలనన నీవు దశరథమహారాజుకుమారుడవు, శ్రీరామచంద్రునిప్రియసోదరుడవు. భరతా! వినుము. శ్రీరామచంద్రునకు నీతోసమానముగా ప్రీతిపాత్రుడైనవాడు ఎవ్వడును లేడు. శ్రీ సీతారామలక్ష్మణులు ప్రయాగలో (ఇక్కడ) ఉన్నప్పుడు ఆ రాత్రి యంతయు నీ ప్రశంసలోనే గడిపిరి. నేను ఈ సంగతిని వారు త్రివేణీ సంగమములో స్నానములుచేయుచుండగా గ్రహించితిని. ప్రయాగలో శ్రీరాముడు స్నానముచేయుసమయమున స్నాన సంకల్పమును జెప్పుచు, 'భరతఖండే' అనునప్పుడు మాటిమాటికిని 'భరత! భరత! అనుచు నీ ప్రేమలో మగ్నుడై గంగలో మునకలువేయుచుండెను. ప్రయాగలోనివారందఱును ఈ విషయమునుఎఱుగుదురు. వారికి నీపై గల ప్రేమానురాగములు అసమానములు. అజ్ఞానికి ప్రపంచములో సుఖమయ జీవితమునెడ ఎంత మక్కువ యుండునో - శ్రీరామునకు నీమీద అంతటి ప్రగాఢ ప్రేమ గలదు. అది అతని సహజ స్వభావము. రఘునాథుడు శరణాగతులను, వారికుటుంబములను కాపాడును. నీవు మూర్తీభవించిన శ్రీరాముని ప్రేమావతారము- అని నా అభిప్రాయము. (చౌ॥ 1-4)

దో- తుమ్హ కహఁ భరత కలంక యహ, హమ సబ కహఁ ఉపదేసు ।
రామ భగతి రస సిద్ధి హిత, భా యహ సమఉ గనేసు ॥ 208 ॥

భరత! నీవు 'కళంకము' అని అనుకొనిన విషయము లోకమునకు ఉపదేశము. శ్రీరామభక్తి రసామృతమును పొందుటకు ఇది శుభారంభము.(అనగా నిన్ను జూచి రామునిపై భక్తిని అలవరుచు కొందురు) (దో॥ 208)

చౌ- నవ బిధు బిమల తాత జసు తోరా । రఘుబర కింకర కుముద చకోరా ॥
ఉదిత సదా అఁథఇహి కబహూఁ నా । ఘటిహి న జగ నభ దిన దిన దూనా ॥ 1 ॥
కోక తిలోక ప్రీతి అతి కరిహీ । ప్రభు ప్రతాప రబి ఛబిహి న హరిహీ ॥
నిసి దిన సుఖద సదా సబ కాహూ । గ్రసిహి న కైకఇ కరతబు రాహూ ॥ 2 ॥
పూరన రామ సుపేమ పియూషా । గుర అవమాన దోష నహిఁ దూషా ॥
రామ భగత అబ అమిఅఁ అఘాహూఁ । కీన్హేహు సులభ సుధా బసుధాహూఁ ॥ 3 ॥
భూప భగీరథ సురసరి ఆనీ । సుమిరత సకల సుమంగల ఖానీ ॥
దసరథ గున గన బరని న జాహీఁ । అధికు కహా జెహి సమ జగ నాహీఁ ॥ 4 ॥

నాయనా! నీ నిర్మల కీర్తి చంద్రికా ప్రసారముతో శ్రీరామ భక్తులు అనెడి కుముదములు, చకోరములు హాయిగా తృప్తి గాంచును. నీ యశోరూపమైన చంద్రునిపై త్రిలోకములనెడి చకోరములు అత్యంతప్రేమను కల్గియుండును. (అనగా ముల్లోకములును నీపై ప్రేమ కలిగియుండును. శ్రీరాముడు నిన్ను ప్రేమించును) నీ కీర్తి చంద్రుడు ఎల్లప్పుడును వెల్గుచునే యుండును. ఎన్నడును అస్తమింపడు. పైగా దినదినము వృద్ధిగాంచును. శ్రీరాముని ప్రతాపమనెడిభానునికాంతులకు నీ కీర్తిచంద్రికలు వెలవెలబోవు. నీ నిర్మలకీర్తిచంద్రుడు రాత్రింబవళ్లు అందఱికిని సుఖమును గూర్చును. కైకేయి కృత్యములనెడి రాహువు ఈ చంద్రుని కబళింపజాలడు. వెన్నెలలు శ్రీరాముని అమృతమయమైన ప్రేమతో నిండినవి. బృహస్పతి శిష్యుడైన చంద్రునకు గురుద్రోహ కళంకము కలదు. కాని నీయశో రూపచంద్రునకు ఎట్టి కళంకమూలేదు. రామభక్తి రసామృతమును నీవు జగమునందంతటను పంచితివి. దానిని శ్రీరామ భక్తులు అవలీలగా పొంది, తనివితీర ఆస్వాదించి, ఆనందింతురు. నీ వంశపూర్వజుడైన భగీరథుడు 'గంగ'ను భూమికి దీసికొనివచ్చెను. గంగాస్మరణము సర్వశుభములకును మూలము. దశరథునిగుణములు వర్ణింపనలవికానివి. అతనికి సమానుడెవ్వడును లేడు. ఇక అధికుడెట్లుండును? (చౌ॥ 1-4)

దో- జాసు సనేహ సకోచ బస, రామ ప్రగట భఏ ఆఇ ।
జే హర హియ నయనని కబహుఁ, నిరఖే నహీఁ అఘాఇ ॥ 209 ॥

ఆ దశరథుని ప్రేమకును, సౌశీల్యమునకును వశుడై స్వయముగా ఆ పరమాత్మయే శ్రీరాముడుగా అవతరించెను. శంకరునియంతటివాడు తనమనోనేత్రముతో నిరంతరము శ్రీరామచంద్రుని జూచుచు, స్మరించుచుగూడ తృప్తి చెందడు. (దో॥ 209)

చౌ- కీరతి బిధు తుమ్హ కీన్హ అనూపా । జహఁ బస రామ పేమ మృగరూపా ॥
తాత గలాని కరహు జియఁ జాఏఁ । డరహు దరిద్రహి పారసు పాఏఁ ॥ 1 ॥
సునహు భరత హమ ఝూఠ న కహహీఁ । ఉదాసీన తాపస బన రహహీఁ ॥
సబ సాధన కర సుఫల సుహావా । లఖన రామ సియ దరసను పావా ॥ 2 ॥
తెహి ఫల కర ఫలు దరస తుమ్హారా । సహిత పయాగ సుభాగ హమారా ॥
భరత ధన్య తుమ్హ జసు జగు జయఊ । కహి అస పేమ మగన ముని భయఊ ॥ 3 ॥
సుని ముని బచన సభాసద హరషే । సాధు సరాహి సుమన సుర బరషే ॥
ధన్య ధన్య ధుని గగన పయాగా । సుని సుని భరతు మగన అనురాగా ॥ 4 ॥

వారి కంటెను ఎక్కువగా నీవు కీర్తిచంద్రుని సృష్టించితివి. అందులో శ్రీరామభక్తి యనెడి మృగచిహ్నము అలరారును. నాయనా! నీవు అనవసరముగా దుఃఖించుచున్నావు. పరుసవేదిని పొందియు, దారిద్ర్యమునకు భయపడుచున్నావు- భరతా! వినుము. నేను పల్కునది పూర్తిగా యథార్థము. నేను విరాగిని, తాపసిని, వనవాసిని. మా సకలతపస్సాధనల ఫలమే శ్రీసీతారామలక్ష్మణుల దర్శనము. వారి దర్శన ఫలస్వరూపమే నీ దర్శనము. ఈ ప్రయాగతో పాటు మేమును భాగ్యశాలురమైతిమి. భరతా! నీవు ధన్యుడవు. నీ కీర్తి ప్రభావముచే నీవు సమస్త జగత్తును జయించితివి." ఈ విధముగా పలికి మునీశ్వరుడు భరతప్రేమలో మగ్నుడాయెను. ముని వచనములను విని, సభాసదుల్లెరును ప్రసన్నచిత్తులైరి. 'బాగు,బాగు' అనుచు దేవతలు విరులవాన కురిసిరి. ఆకాశమునందును, ప్రయాగలోను 'ధన్యుడు, ధన్యుడు' అను మాటలను విని, భరతుడు అనురాగ మగ్నుడాయెను. (చౌ॥ 1-4)

దో- పులక గాత హియఁ రాము సియ, సజల సరోరుహ నైన ।
కరి ప్రనాము ముని మండలిహి, బోలే గదగద బైన ॥ 210 ॥

అతని శరీరము పులకించెను. హృదయమున శ్రీ సీతారాములు నిలిచిరి. కమలముల వంటి నేత్రములు ఆనందాశ్రుపూర్ణములాయెను. మునులకు నమస్కరించి, భరతుడు గద్గదస్వరముతో పలికెను. (దో॥ 210)

చౌ- ముని సమాజు అరు తీరథరాజూ । సాఁచిహుఁ సపథ అఘాఇ అకాజూ ॥
ఏహిఁ థల జౌఁ కిఛు కహిఅ బనాఈ । ఏహి సమ అధిక న అఘ అధమాఈ ॥ 1 ॥
తుమ్హ సర్బగ్య కహఉఁ సతిభాఊ । ఉర అంతరజామీ రఘురాఊ ॥
మొహి న మాతు కరతబ కర సోచూ । నహిఁ దుఖు జియఁ జగు జానిహి పోచూ ॥ 2 ॥
నాహిన డరు బిగరిహి పరలోకూ । పితహు మరన కర మోహి న సోకూ ॥
సుకృత సుజస భరి భుఅన సుహాఏ । లఛిమన రామ సరిస సుత పాఏ ॥ 3 ॥
రామ బిరహఁ తజి తను ఛనభంగూ । భూప సోచ కర కవన ప్రసంగూ ॥
రామ లఖన సియ బిను పగ పనహీఁ । కరి ముని బేష ఫిరహిఁ బన బనహీఁ ॥ 4 ॥

"మునుల సమూహములో ఆదియును సర్వతీర్థరాజమైన ప్రయాగలో సత్యము మీద ప్రమాణము చేయుటగూడ ఒక మహాపాపము. ఇట్టి ప్రదేశములో అసత్యమాడినచో దానికి సమానమగు మహాపాపముగాని, నీచకృత్యముగాని మఱియొకటి ఉండదు. నేను విశుద్ధ భావముతో పల్కుచున్నాను. మీరు సర్వజ్ఞులు. శ్రీరామచంద్రుడు అంతర్యామి. అందఱిమనస్సులలోని భావములను గ్రహించువాడు. నా తల్లియైనకైకేయికృత్యములకును నాకు విచారము లేదు. లోకము నన్ను నీచునిగా భావించుననుదుఃఖముగూడ నాకు లేదు. పరలోకగతినిగూర్చిన భయముగూడ నాకులేదు. తండ్రిగారిమృత్యుశోకము గూడ లేదు. ఏలనన వారి కీర్తి పుణ్యములు విశ్వవ్యాప్తములు. శ్రీరామలక్ష్మణులవంటి అనుపమపుత్రరత్నములనుగన్న పుణ్యాత్ముడాయన. శ్రీరామచంద్రునివియోగబాధను భరింపలేక క్షణభంగురమైన పార్థివశరీరమును వదలెను. అట్టి మహా పురుషునకై విచారింపనేల? కాని శ్రీ సీతారామలక్ష్మణులు పాదరక్షలుగూడ లేకుండ ముని వేషములతో వనములలో సంచరించుటయే నాకు విచారమును కలిగించు విషయము. (చౌ॥ 1-4)

దో- అజిన బసన ఫల అసన మహి, సయన డాసి కుస పాత ।
బసి తరు తర నిత సహత హిమ, ఆతప బరషా బాత ॥ 211 ॥

వారు అజినములను వల్కలములను ధరించి, కందమూలఫలములనుమాత్రమే భుజించుచు ఆకులలములే శయ్యగా భూమిపై పరుండి చెట్లక్రింద నివసించుచున్నారు. అనుక్షణము వారు శీతవర్షాతపవాతబాధలకు గురియగుచున్నారు. (దో॥ 211)

చౌ- ఏహి దుఖ దాహఁ దహఇ దిన ఛాతీ । భూఖ న బాసర నీద న రాతీ ॥
ఏహి కురోగ కర ఔషధు నాహీఁ । సోధేఉఁ సకల బిస్వ మన మాహీఁ ॥ 1 ॥
మాతు కుమత బఢఈ అఘ మూలా । తేహిఁ హమార హిత కీన్హ బఁసూలా ॥
కలి కుకాఠ కర కీన్హ కుజంత్రూ । గాడి అవధి పఢి కఠిన కుమంత్రూ ॥ 2 ॥
మొహి లగి యహు కుఠాటు తేహిఁ ఠాటా । ఘాలేసి సబ జగు బారహబాటా ॥
మిటఇ కుజోగు రామ ఫిరి ఆఏఁ । బసఇ అవధ నహిఁ ఆన ఉపాఏఁ ॥ 3 ॥
భరత బచన సుని ముని సుఖు పాఈ । సబహిఁ కీన్హి బహు భాఁతి బడాఈ ॥
తాత కరహు జని సోచు బిసేషీ । సబ దుఖు మిటిహి రామ పగ దేఖీ ॥ 4 ॥

ఈ దుఃఖతాపము నిత్యము నా హృదయమును దహించివేయుచున్నది. పగలు ఆకలి వేయుటలేదు. రాత్రులయందు నిద్రపట్టుటలేదు. ఎంతగా గాలించినను ఈ భయంకర రోగమునకు ఔషధమే కన్పట్టుటలేదు. నా తల్లి చెడు ఆలోచనలే ఈ పాపకార్యములకు మూలములు. నాకు హితము చేయగోరి, ఆసాకుతో ఆమె ఈ దురాలోచనలను పెంచుకొనినది. నా తల్లి దురాలోచనయే ఈ అనర్థములకు మూలమైన ఒక వడ్రంగి. అతడు నా హితమనెడి 'బాడిస'ను చేసెను. దానితో కలహరూపమనెడి కొయ్యను సిద్ధపఱచి, దానిని 'శ్రీరామ వనవాసము' అను

మంత్రమును పఠించుచు అయోధ్యలో నాటెను. (శత్రువులను రూపుమాపుటకై తాంత్రికులు 'శాతబడి' వంటి దుష్ట ప్రయోగములను జేసెదరు. ఈ సందర్భమున అట్టి దుష్ట వామాచార ప్రయోగములను గూర్చి తులసీదాసు వ్రాయుచున్నాడు.) నాకొఱకే ఆమె ఈ కుతంత్రములను పన్ని జగత్తును ఛిన్నాభిన్నము చేసి, చెఱుపు చేసినది. శ్రీరామచంద్రుడు తిరిగివచ్చిననేగాని ఈ ఉపద్రవము చల్లారదు. అప్పుడే అయోధ్య నిలబడును. మఱియొక ఉపాయమేలేదు." భరతుని వచనములకు ముని సంతుష్టుడాయెను. అతనిని పెక్కు విధముల ప్రశంసించెను. భరద్వాజుడు పలికెను. "నాయనా! నీవింత ఎక్కువగా మథనపడవలదు. శ్రీరామచంద్రుని చరణములను దర్శించినంతనే నీ దుఃఖమంతయు చల్లారును. (చౌ॥ 1-4)

భరతునకు భరద్వాజుని ఆతిథ్యము

దో- కరి ప్రబోధు మునిబర కహేఉ, అతిథి పేమప్రియ హోహు।
కంద మూల ఫల ఫూల హమ, దేహిఁ లేహు కరి ఛోహు ॥ 212 ॥

ఈ విధముగా అనునయించి, ముని శ్రేష్ఠుడైన భరద్వాజుడు భరతునితో పలికెను. "ఇప్పుడు మీరు అందఱును మాకు ప్రియమైన అతిథులు. మేమిచ్చిన ఈ కందమూల ఫలములు, పూవులు దయతో స్వీకరింపుడు." (దో॥ 212)

చౌ- సుని ముని బచన భరత హియఁ సోచూ । భయఉ కుఅవసర కఠిన సఁకోచూ ॥
జాని గరుఇ గుర గిరా బహోరీ । చరన బంది బోలే కర జోరీ ॥ 1 ॥
సిర ధరి ఆయసు కరిఅ తుమ్హారా । పరమ ధరమ యహు నాథ హమారా ॥
భరత బచన మునిబర మన భాఏ । సుచి సేవక సిష నికట బొలాఏ ॥ 2 ॥
చాహిఅ కీన్హి భరత పహునాఈ । కంద మూల ఫల ఆనహు జాఈ ॥
భలెహిఁ నాథ కహి తిన్హ సిర నాఏ । ప్రముదిత నిజ నిజ కాజ సిధాఏ ॥ 3 ॥
మునిహి సోచ పాహున బడ నెవతా । తసి పూజా చాహిఅ జస దేవతా ॥
సుని రిధి సిధి అనిమాదిక ఆఈఁ । ఆయసు హోఇ సో కరహిఁ గొసాఈఁ ॥ 4 ॥

ముని వచనములను విని, భరతుడు మనసులోనే అనుకొనెను. "అనవసరముగా ఈ సమస్య వచ్చి పడినది." కాని పెద్దల మాటలు శిరోధార్యములని తలచి, ఆయన పాదములకు నమస్కరించి, అంజలి ఘటించి పలికెను. "ప్రభూ! మీ ఆజ్ఞ శిరోధార్యము. దానిని పాలించుట నాకు పరమధర్మము." భరతుని మాట మునీశ్వరునకు మిక్కిలి ప్రియమును గూర్చెను. అతడు విశ్వాసపాత్రులైన సేవకులను శిష్యులను పిలిచి యిట్లు చెప్పెను. "భరతునకు ఆతిథ్యమును ఇయ్యవలెను. వెళ్ళి కందమూలఫలములను తీసికొని రండు." వారు చిత్తము అని తలలూపి, సంతోషముతో తమపనులను నిర్వర్తించుటకై వెళ్ళిరి. ముని తనమనస్సులో ఆలోచించెను. "నేనొక గొప్ప అతిథిని ఆహ్వానించినాను. అతిథి దేవుని ఔన్నత్య స్థితిని బట్టి అతనికి తగిన మర్యాదలను నెరపవలెను." ముని ఆలోచనలను గ్రహించి, కుబేరుని సేవకులైన ఋద్ధులు, అణిమాది-అష్ట సిద్ధులు ప్రత్యక్షమై "ప్రభూ! మాకు ఆజ్ఞను ఇండు." అని పలికిరి. (చౌ॥ 1-4)

దో- రామ బిరహ బ్యాకుల భరతు, సానుజ సహిత సమాజ ।
పహునాఈ కరి హరహు శ్రమ, కహా ముదిత మునిరాజ ॥ 213 ॥

మునివరుడు ప్రసన్నుడై పలికెను. "భరతుడును, అతని సోదరుడైన శత్రుఘ్నుడును వారి పరివారములును శ్రీరాముని విరహమువలన వ్యాకులపాటునకు లోనైరి. వారికి తగిన అతిథి సపర్యలు గావించి వారి శ్రమను తొలగింపుడు. (దో॥ 213)

చౌ- రిధి సిధి సిర ధరి మునిబర బానీ । బడభాగిని ఆపుహి అనుమానీ ॥
కహహిఁ పరసపర సిధి సముదాఈ । అతులిత అతిథి రామ లఘు భాఈ ॥ 1 ॥
ముని పద బంది కరిఅ సోఇ ఆజూ । హోఇ సుఖీ సబ రాజ సమాజూ ॥
అస కహి రచేఉ రుచిర గృహ నానా । జెహి బిలోకి బిలఖాహిఁ బిమానా ॥ 2 ॥
భోగ బిభూతి భూరి భరి రాఖే । దేఖత జిన్హహి అమర అభిలాషే ॥
దాసీఁ దాస సాజు సబ లీన్హేఁ । జోగవత రహహిఁ మనహి మను దీన్హేఁ ॥ 3 ॥
సబ సమాజు సజి సిధి పల మాహీఁ । జే సుఖ సురపుర సపనేహుఁ నాహీఁ ॥
ప్రథమహిఁ బాస దిఏ సబ కేహీ । సుందర సుఖద జథా రుచి జేహీ ॥ 4 ॥

ఋద్ధులు, సిద్ధులు ముని ఆజ్ఞను 'శిరోధార్యము' గానెంచి, తాము అదృష్టవంతులైనట్లు భావించుకొనిరి. వారు తమలో తాము ఇట్లనుకొనసాగిరి. "శ్రీరామచంద్రుని సోదరుడైన భరతుడు సాటిలేని అరుదైన అతిథి. మునిచరణములను పూజించి, ఈ రాజ సమూహమంతయు తృప్తి పడునట్లు మనము నేడు తగు ఏర్పాట్లు చేయవలెను." ఇట్లు అనుకొని దేవతల ప్రాసాదములను గూడ త్రోసి పుచ్చు సౌధములను కల్పించిరి. వాటిలో అనేక భోగైశ్వర్య సామగ్రులను ఉంచిరి. వాటిని జూచి, దేవతలుగూడ వాటిని పొందుటకై ఉబలాటపడిరి. దాస దాసీలు అవసరములగు వస్తువులను అన్నింటిని ప్రసన్న చిత్తములతో సమకూర్చి, ఎవరేది కోరినను దానిని అందించుటకు సిద్ధముగా నిల్చిరి. స్వర్గములో స్వప్నములోగూడ చూడని సుఖములను సిద్ధులు క్షణములో సమకూర్చిరి. మొదట అయోధ్యావాసులందఱికిని వారివారి అభిరుచులకు తగినట్లు సుందరములును, సుఖదములును ఐన నివాసములను కల్పించిరి. (చౌ॥ 1-4)

దో- బహురి సపరిజన భరత కహుఁ, రిషి అస ఆయసు దీన్హ ।
బిధి బిసమయ దాయకు బిభవ, మునిబర తపబల కీన్హ ॥ 214 ॥

పిమ్మట భరతునకును, అతనికుటుంబసభ్యులకును అదే విధముగా తగు నివాస స్థానములను ఏర్పఱచిరి. ఏలనన భరద్వాజుని ఆజ్ఞ అట్టిది. మునీశ్వరుని తపోబలమునకు బ్రహ్మ గూడ ఆశ్చర్యపడెను. (దో॥ 214)

చౌ- ముని ప్రభాఉ జబ భరత బిలోకా । సబ లఘు లగే లోకపతి లోకా ॥
సుఖ సమాజు నహిఁ జాఇ బఖానీ । దేఖత బిరతి బిసారహిఁ గ్యానీ ॥ 1 ॥
ఆసన సయన సుబసన బితానా । బన బాటికా బిహగ మృగ నానా ॥
సురభి ఫూల ఫల అమిఅ సమానా । బిమల జలాసయ బిబిధ బిధానా ॥ 2 ॥

అసన పాన సుచి అమిఅ అమీ సే । దేఖి లోగ సకుచాత జమీ సే ॥
సుర సురభీ సురతరు సబహీ కేం । లఖి అభిలాషు సురేస సచీ కేం ॥ 3 ॥
రితు బసంత బహ త్రిబిధ బయారీ । సబ కహం సులభ పదారథ చారీ ॥
స్రక చందన బనితాదిక భోగా । దేఖి హరష బిసమయ బస లోగా ॥ 4 ॥

ముని ప్రభావము చూచిన భరతునకు లోకపాలకుల వైభవములుగూడ అల్పములని పించెను. వర్ణనాతీతమైన ఆ సుఖ సామగ్రిని చూచి, పరమ జ్ఞానులు గూడ తమ వైరాగ్యములను మఱచెదరు. ఆసనములు, పఱుపులు, సుందరవస్త్రములు గుడారములు, వనములు, ఉపవనములు వివిధ పశుపక్ష్యాదులు, సుగంధ పుష్పములు, రుచిగలఫలములు, నిర్మల జలాశయములు, అమృతతుల్యములైన స్వాదిష్టఖాద్యపదార్థములు ఏర్పఱచబడెను. (వాటిని జూచి కనివిని యెఱుగని ఆ సుఖభోగవస్తువులను తాము అనుభవింపవచ్చునో లేదోయని అయోధ్యా వాసులు సంకోచించుచు విరక్తులవలె నిలిచి పోయిరి.) శ్రీరామ వియోగమువలన అయోధ్యావాసులు వ్రత దీక్షలో ఉన్నందున సంయమమును అవలంబించుచుండిరి. వారు ఈ భోగైశ్వర్యములను పొందుటకు విరక్తులవలె సంకోచించు చుండిరి. ప్రతి గృహమున కామధేనువు, కల్పతరువు ఉండెను. వాటిని గాంచి ఇంద్రుడును శచీదేవియు ఆశ పడుదురు. వసంత ఋతువునందువలె శీతలమందసుగంధవాయువులు వీచుచుండెను. చతుర్విధ పురుషార్థఫలములు అచట అందుబాటులో ఉన్నట్లుండెను. స్రక్చందనవనితాది భోగ్య వస్తువులను జూచి జనులందఱును హర్ష విస్మయములకు లోనగుచు ఉండిరి. (చౌ॥ 1-4)

దో- సంపతి చకఈ భరతు చక,ముని ఆయస ఖెలవార ।
తెహి నిసి ఆశ్రమ పింజరాం, రాఖే భా భినుసార ॥ 215 ॥

ఈ సంపద ఆడుచక్రవాకము వంటిది. భరతుడు మగచక్రవాకము వంటివాడు. ముని ఆజ్ఞ తన లీలలచే వాటిని ఆడించు చుండెను. ఈ రెండును ఆ రాత్రి ఆశ్రమమనెడి పంజరములో బంధింపబడెను. (ఒకే పంజరములో నున్నను రాత్రివేళ స్త్రీ పురుష చక్రవాకములు కలియనట్లు ప్రలోభ పఱచు విలాసవస్తువుల మధ్యనున్నను భరతుని మనస్సు వాటిచే ఆకర్షితము కాలేదు) ఇంతలో ప్రాతఃకాలమాయెను. (దో॥ 215)

మాసపారాయణము - పందొమ్మిదవ విరామము

చౌ- కీన్హ నిమజ్జను తీరథరాజా । నాఇ మునిహి సిరు సహిత సమాజా ॥
రిషి ఆయసు అసీస సిర రాఖీ । కరి దండవత బినయ బహు భాషీ ॥ 1 ॥
పథగతి కుసల సాథ సబ లీన్హేం । చలే చిత్రకూటహిం చితు దీన్హేం ॥
రామసఖా కర దీన్హే లాగూ । చలత దేహ ధరి జను అనురాగూ ॥ 2 ॥
నహిం పద త్రాన సీస నహిం ఛాయా । పేము నేము బ్రతు ధరము అమాయా ॥
లఖన రామ సియ పంథ కహానీ । పూంఛత సఖహి కహత మృదు బానీ ॥ 3 ॥

రామ బాస థల బిటప బిలోకేఀ । ఉర అనురాగ రహత నహిఀ రోకేఀ ॥
దేఖి దసా సుర బరిసహిఀ ఫూలా । భఇ మృదు మహి మగు మంగల మూలా ॥ 4 ॥

ప్రాతఃకాలమున భరతుడు తీర్థరాజమైన ప్రయాగలో త్రివేణీ స్నానములను ఆచరించి, సవినయముగా, సపరివారముగా మునికి నమస్కరించి, ఆయనఆజ్ఞను, ఆశీర్వాదమును పొందెను. పిదప త్రోవలను ఎఱిగిన వారిని, ఇతర జనులను తనతోపాటు వెంటనిడుకొని, భరతుడు చిత్రకూటమున మనస్సును నిలిపి బయలుదేఱెను. సాక్షాత్తు శ్రీరామ ప్రేమయే ఆకృతి దాల్చినదా? అనునట్లు రామసఖుడైనగుహునిచేతిలో చేయివేసి, అతడు నడచుచుండెను. కాళ్లకు పాదరక్షలు లేవు. శిరమునకు ఆచ్ఛాదనముగా ఛత్రములేదు. అతని ప్రేమ, నియమము, వ్రతము, ధర్మము నిష్కపటములైనవి. శ్రీ సీతారాములేవిధముగా సంచరించినదియు తెల్పుమని అతడు నిషాదరాజును కోరెను. అతడు ఆ విషయములను అన్నింటిని భరతునకు మృదుమధురముగా తెల్పుచు నడచుచుండెను. శ్రీరాముడాగిన స్థలములను, ఆచటి వృక్షములను జూచి భరతుని హృదయములోని ప్రేమ ఆపినను ఆగకయుండెను. భరతుని ఈ స్థితిని జూచి దేవతలు పూలను వర్షించిరి. పృథ్వి కోమలమాయెను. త్రోవలు సుఖప్రదములుగా నుండెను.(చౌ॥ 1-4)

దో- కిఏఀ జాహిఀ ఛాయా జలద, సుఖద బహఇ బర బాత ।
తస మగు భయఉ న రామ కహఀ, జస భా భరతహి జాత ॥ 216 ॥

మేఘములు వారికి నీడనిచ్చెను. వాయువులు హాయినిగొల్పుచుండెను. భరతుని ప్రయాణము శ్రీరాముని ప్రయాణము కంటెను సుఖదాయకముగా నుండెను. (దో॥ 216)

చౌ- జడ చేతన మగ జీవ ఘనేరే । జే చితఏ ప్రభు జిన్హ ప్రభు హేరే ॥
తే సబ భఏ పరమపద జోగూ । భరత దరస మేటా భవ రోగూ ॥ 1 ॥
యహ బడి బాత భరత కఇ నాహీఀ । సుమిరత జినహి రాము మన మాహీఀ ॥
బారక రామ కహత జగ జేఊ । హోత తరన తారన నర తేఊ ॥ 2 ॥
భరతు రామ ప్రియ పుని లఘు భ్రాతా । కస న హోఇ మగు మంగలదాతా ॥
సిద్ధ సాధు మునిబర అస కహహీఀ । భరతహి నిరఖి హరషు హియఀ లహహీఀ ॥ 3 ॥
దేఖి ప్రభాఉ సురేసహి సోచూ । జగు భల భలేహి పోచ కహుఀ పోచూ ॥
గుర సన కహేఉ కరిఅ ప్రభు సోఈ । రామహి భరతహి భేట న హోఈ ॥ 4 ॥

మార్గమున శ్రీరామునిజూచినవి, ఆయనచే జూడబడినవిఐన జడ, చేతన జీవులన్నియును తత్ క్షణమే మోక్షాధికారమును పొందినవి. కాని ఇప్పుడు భరతుని దర్శనముచే అవి జనన మరణ రూపములైన భవరోగములనుండి ముక్తినందినవి. భరతునకిది గొప్ప విషయముగాదు. ఏలనన శ్రీరాముడే స్వయముగా తన మనస్సున భరతుని స్మరించును. "ఈ ప్రపంచములో ఒక్కసారియైనను 'శ్రీరామ' అని స్మరించినచో ఆ వ్యక్తి తాను తరించుటయే గాక ఇతరులను గూడ తరింపజేయును. భరతుడు అయితే శ్రీరామునకు ప్రీతిపాత్రుడు మాత్రమే గాక అతనికి తమ్ముడు గూడ. అట్టి స్థితిలో ఆతనిమార్గము శుభప్రదమేలగాదు?" అని ఈ విధముగా సిద్ధులు,

సాధువులు, మునీశ్వరులును పల్కుచుండిరి. భరతునిజూచి, వారి హృదయములు ఆనందమున ఉప్పొంగుచుండెను. భరతుని ఈ ప్రేమ పారవశ్యములను జూచి (ఈ ప్రేమకు వశమై శ్రీరాముడు తిరిగి అయోధ్యకు మఱలి పోయినచో తమ కార్యము నెఱవేఱదేమోయని) ఇంద్రునకు భయము కలిగెను. ప్రపంచము మంచివారికి మంచిగా చెడ్డ వారికి చెడ్డగా కన్పట్టును. ఇంద్రుడు తమ గురువగు బృహస్పతితో పలికెను. "ప్రభూ! భరతునకు శ్రీరాముని దర్శనమే కలుగకుండ జేయుడు. (చౌ॥ 1-4)

ఇంద్రుని భయము - బృహస్పతి అభయము

దో- రాము సఁకోచీ ప్రేమ బస, భరత సపేమ పయోధి।
బనీ బాత బెగరన చహతి, కరిఅ జతను ఛలు సోధి ॥ 217 ॥దో

శ్రీరామచంద్రుడు సౌశీల్యము, ప్రేమ కలవాడు. భరతుడు ప్రేమసముద్రుడు. ఇంత వఱకు ఫలించిన మన ప్రయాస వృథా కావచ్చును. కావున ఏదైననొక కపటోపాయమును ఆలోచింపుడు." (దో॥ 217)

చౌ- బచన సునత సురగురు ముసుకానే। సహసనయన బిను లోచన జానే ॥
మాయాపతి సేవక సన మాయా। కరఇ త ఉలటి పరఇ సురరాయా ॥ 1 ॥
తబ కిఛు కీన్హ రామ రుఖ జానీ। అబ కుచాలి కరి హోఇహి హానీ ॥
సును సురేస రఘునాథ సుభాఊ। నిజ అపరాధ రిసాహిఁ న కాఊ ॥ 2 ॥
జో అపరాధు భగత కర కరఈ। రామ రోష పావక సో జరఈ ॥
లోకహుఁ బేద బిదిత ఇతిహాసా। యహ మహిమా జానహిఁ దురబాసా ॥ 3 ॥
భరత సరిస కో రామ సనేహీ। జగు జప రామ రాము జప జేహీ ॥ 4 ॥

ఇంద్రునిమాటలను విని, దేవగురువైన బృహస్పతి చిఱునవ్వుతో "ఇతడు వేయి కన్నులున్నను గ్రుడ్డివాడే" అని భావించుచు ఇట్లనెను. "దేవేంద్రా! మాయాప్రభువైన శ్రీరామచంద్రుని సేవకుని పైననే మాయోపాయములను పన్నినచో అది పన్నినవానినే దెబ్బతీయును. మొదట నేను శ్రీరాముని సంకల్పానుసారమే చేసితిని. ఇప్పుడు దానికి విరుద్ధముగా ఎట్టి పన్నాగమును పన్నినను హాని జరుగును. ఇంద్రా! రఘునాథుని స్వభావమును వినుము. అతడు తన యెడ అపరాధము చేసిన వారినెవ్వరిని కోపగింపడు. కాని ఆయనభక్తుని యెడ అపరాధము చేసిన వాడు శ్రీరామునిక్రోధాగ్నికి ఆహుతి యగును. వేదములలో ప్రస్తావింపబడిన ఈ విషయము లోకప్రసిద్ధము. దీనిని దుర్వాసుడు బాగుగా ఎఱుగును. (మహా భక్తుడైన అంబరీషుని యెడ అపరాధమొనర్చి, దుర్వాసుడు అనేకకష్టములపాలయ్యెను ఈ కథ సుప్రసిద్ధము.) లోకములన్నియును శ్రీరామ నామమును జపించును. ఆ శ్రీరాముడు భరతుని నామమును స్మరించును. శ్రీరామునకు భరతునితో సమానమైన ప్రీతిపాత్రుడు ఎవ్వడును లేడు. (చౌ॥ 1-4)

దో- మనహుఁ న ఆనిఅ అమరపతి, రఘుబర భగత అకాజు ।
అజసు లోక పరలోక దుఖ, దిన దిన సోక సమాజు ॥ 218 ॥

కావున ఇంద్రా! రఘుకులశ్రేష్ఠుడైన శ్రీరామచంద్రునిభక్తునకు అహితభావమును ఎప్పుడునూ ఏ రూపముననూ మనస్సునకు రానీయకుము. లేనిచో ఈ లోకములో అపకీర్తి, పరలోకములో దుఃఖము కల్గును. అనుక్షణము శోకము వెంటాడును. (దో॥ 218)

చౌ- సును సురేస ఉపదేసు హమారా । రామహి సేవకు పరమ పిఆరా ॥
మానత సుఖు సేవక సెవకాఈఁ । సేవక బైర బైరు అధికాఈఁ ॥ 1 ॥
జద్యపి సమ నహిఁ రాగ న రోషూ । గహహిఁ న పాప పూను గున దోషూ ॥
కరమ ప్రధాన బిస్వ కరి రాఖా । జో జస కరఇ సో తస ఫలు చాఖా ॥ 2 ॥
తదపి కరహిఁ సమ బిషమ బిహారా । భగత అభగత హృదయ అనుసారా ॥
అగున అలేప అమాన ఏకరస । రాము సగున భఏ భగత పేమ బస ॥ 3 ॥
రామ సదా సేవక రుచి రాఖీ । బేద పురాన సాధు సుర సాఖీ ॥
అస జియఁ జాని తజహు కుటిలాఈ । కరహు భరత పద ప్రీతి సుహాఈ ॥ 4 ॥

దేవేంద్రా! నా ఉపదేశమును వినుము. శ్రీరామునకు తన భక్తుడు అత్యంత ప్రియుడు. తన భక్తులను సేవించిన వారికి అతడు ప్రసన్నుడగును. తన భక్తులకు ప్రతికూలురైన వారిని శత్రువులుగా భావించును. ప్రభువు సమదృష్టి గలవాడు. ఆయనలో రాగద్వేషములుండవు. ఇతరుల పాపపుణ్యములను గాని, గుణదోషములను గాని, ఆయన గ్రహింపడు. విశ్వమునందు జీవుల సుఖదుఃఖములకు కర్మయే ప్రధానకారణము. ఎవరెట్టి కర్మలను ఆచరింతురో వారు వాటికి తగిన ఫలితములను అనుభవించెదరు. ఐనను భక్తులయెడ సమవ్యవహారమును, భక్తులను బాధించువారియెడ విషమవ్యవహారమును జరుపును. (అతడు భక్తులను ప్రేమతో అక్కున చేర్చుకొనును. తన భక్తులను బాధించు వారిని సంహరించి, మోక్షము ప్రసాదించును.) శ్రీరాముడు త్రిగుణాతీతుడు, నిస్సంగుడు, నిరహంకారి, శాశ్వతుడు. ఐనను భక్తుల ప్రేమకు వశుడై సగుణుడుగాగూడ ఒప్పుచుండును. శ్రీరాముడు ఎల్లప్పుడును తన భక్తుల కోరికలను తీర్చుచుండును. వేద పురాణములు, సాధువులు, దేవతలు దీనికి సాక్ష్యముగా నిలుతురు. దీనిని మనస్సులో గ్రహించి, నీ కుటిలత్వమును మానుము. భరతుని చరణములను బాగుగా ప్రేమించుము. (చౌ॥ 1-4)

దో- రామ భగత పరహిత నిరత, పర దుఖ దుఖీ దయాల ।
భగత సిరోమని భరత తేఁ, జని డరపహు సురపాల ॥ 219 ॥

ఇంద్రా! రామభక్తులు నిరంతరము ఇతరులహితమునందే నిరతులైయుందురు. ఇతరులు దుఃఖితులైనప్పుడు వారును దుఃఖితులగుదురు. దయజూపుదురు. భరతుడు భక్త శిరోమణి. కావున అతనిని గూర్చి నీవు భయపడవలదు. (దో॥ 219)

చౌ- సత్యసంధ ప్రబు సుర హితకారీ । భరత రామ ఆయస అనుసారీ ॥
స్వారథ బిబస బికల తుమ్హ హోహూ । భరత దోసు నహిఁ రాఉర మోహూ ॥ 1 ॥
సుని సురబర సురగుర బర బానీ । భా ప్రమోదు మన మిటీ గలానీ ॥
బరషి ప్రసూన హరషి సురరాఊ । లగే సరాహన భరత సుభాఊ ॥ 2 ॥
ఎహి బిధి భరత చలే మగ జాహీఁ । దసా దేఖి ముని సిద్ధ సిహాహీఁ ॥
జబహిఁ రాము కహి లేహిఁ ఉసాసా । ఉమగత పేము మనహుఁ చహు పాసా ॥ 3 ॥
ద్రవహిఁ బచన సుని కులిస పషానా । పురజన పేము న జాఇ బఖానా ॥
బీచ బాస కరి జమునహిఁ ఆఏ । నిరఖి నీరు లోచన జల ఛాఏ ॥ 4 ॥

ప్రభువు సత్యప్రతిజ్ఞుడు. దేవతలకు హితమునుగూర్చువాడు. భరతుడు శ్రీ రామచంద్రుని ఆజ్ఞనే అనుసరించి, నడచువాడు. నీవు నీ స్వార్థమున మునిగి అనవసరముగా కలవరపడుచున్నావు, ఇందు భరతునిదోషమేమియు లేదు. ఇది నీ అజ్ఞానము మాత్రమే." దేవ గురువైన బృహస్పతి పలికిన హితవచనములను విని, ఇంద్రుని మనస్సు ప్రశాంతత నొందెను. అతని చింత దూరమాయెను. అతడు ప్రసన్న చిత్తుడై, భరతుని స్వభావమును ప్రశంసించుచు పుష్ప వృష్టిని గురిపించెను. భరతుడు దారివెంట భక్తి ప్రపత్తులతో వెళ్లుచుండగా మునులు, సిద్ధులు ఆయనను కొనియాడుచుండిరి. ఆయన నిట్టూర్పులలో గూడ రామ! రామ! అని వినిపించుచుండగా నాలుగుదెసల ప్రేమ పొంగిపొరలుచుండెను. అతని మాటలకు జాళ్లు, వజ్రములు గూడ కరిగిపోవుచుండెను. అయోధ్యావాసులకు సీతారాములపై గల ప్రేమ వర్ణింపనలవి కానిది. దారిలో అచ్చటచ్చట బస చేయుచు భరతుడు యమునాతీరమునకు జేరెను. యమునా నదీ జలములను దర్శింపగనే ఆయన కన్నులు చెమర్చెను. (చౌ॥ 1-4)

దో- రఘుబర బరన బిలోకి బర, బారి సమేత సమాజ ।
హోత మగన బారిధి బిరహ, చఢే బిబేక జహాజ ॥ 220 ॥

శ్రీరామవిరహసముద్రములో మునిగిన భరతుడు, అతని పరివారము శ్యామవర్ణ శోభితములైన యమునానదీ జలములను జూచి, ప్రేమ విహ్వలురైరి. పిమ్మట వారు వివేకమనెడి ఓడనెక్కి, శ్రీరామదర్శనమునకై ఉత్సాహితులైరి. (దో॥ 220)

చౌ- జమున తీర తెహి దిన కరి బాసూ । భయఉ సమయ సమ సబహి సుపాసూ ॥
రాతిహిఁ ఘాట ఘాట కీ తరనీ । ఆఈఁ అగనిత జాహిఁ న బరనీ ॥ 1 ॥
ప్రాత పార భఏ ఏకహి ఖేవాఁ । తోషే రామసఖా కీ సేవాఁ ॥
చలే నహాఇ నదిహి సిర నాఈ । సాథ నిషాదనాథ దోఉ భాఈ ॥ 2 ॥
ఆగేఁ మునిబర బాహన ఆఛేఁ । రాజసమాజ జాఇ సబు పాఛేఁ ॥
తెహి పాఛేఁ దోఉ బంధు పయాదేఁ । భూషన బసన బేష సుఠి సాదేఁ ॥ 3 ॥
సేవక సుహ్రుద సచివసుత సాథా । సుమిరత లఖను సీయ రఘునాథా ॥
జహఁ జహఁ రామ బాస బిశ్రామా । తహఁ తహఁ కరహిఁ సప్రేమ ప్రనామా ॥ 4 ॥

ఆ దినమున వారు యమునా తీరమున బసచేసిరి. సమయాను కూలముగా వారికి భోజన, వసతి సౌకర్యములు ఏర్పఱచబడెను. నిషాదరాజుఆజ్ఞచే రాత్రికి రాత్రే అన్ని ఘట్టముల యందును అసంఖ్యాకములైన ఓడలు వచ్చి చేరెను. వాటి శోభలు కన్నులకు మిఱుమిట్లు గొలుపు చుండెను. ఉదయమున ఒకే సారి అందఱును నదిని దాటిరి. రామ సఖుడైన గుహుని సేవలకు ఎల్లరును సంతసించిరి. యమునానదిలో స్నానములనాచరించి, ప్రణమిల్లి నిషాద రాజుతో పాటు సోదరులిద్దఱును బయలుదేఱిరి. ముందుగా అందమైన వాహనములలో వసిష్ఠుడు మున్నగు మునీశ్వరులుండిరి, వారి వెంట రాజ పరివారము ఉండెను, వారి వెంట సోదరులిద్దఱును అతిసామాన్యములైన దుస్తులు ధరించి, నడచుచు పోవుచుండిరి. వారి ననుసరించి, సేవకులు, మిత్రులు, మంత్రికుమారులు శ్రీ సీతారామలక్ష్మణులను స్మరించుచు నడుచుచుండిరి.[1] శ్రీరాముడు విశ్రమించిన ప్రదేశములకు భక్తితో ప్రణమిల్లు చుండిరి. (చౌ॥ 1-4)

దో- మగబాసీ నర నారి సుని, ధామ కామ తజి ధాఇ।
దేఖి సరూప సనేహ సబ, ముదిత జనమ ఫలు పాఇ ॥ 221 ॥

మార్గముల ప్రక్కన గల గ్రామవాసులు వారి రాకను విని, వెంటనే తమ పనులనన్నింటిని మానుకొని వచ్చి, వారి (భరతాదుల) స్వరూపములను, ప్రేమను చూచి, తమ జన్మలు సఫలములైనవని భావించుచుండిరి.

(దో॥ 221)

చౌ- కహహిఁ సపేమ ఏక ఎక పాహీఁ । రాము లఖను సఖి హోహిఁ కి నాహీఁ ॥
బయ బపు బరన రూపు సోఇ ఆలీ । సీలు సనేహు సరిస సమ చాలీ ॥ 1 ॥
బేషు న సో సఖి సీయ న సంగా । ఆగేఁ అనీ చలీ చతురంగా ॥
నహిఁ ప్రసన్న ముఖ మానస ఖేదా । సఖి సందేహు హోఇ ఎహిఁ భేదా ॥ 2 ॥
తాసు తరక తియగన మన మానీ । కహహిఁ సకల తేహి సమ న సయానీ ॥
తేహి సరాహి బానీ ఫురి పూజీ । బోలీ మధుర బచన తియ దూజీ ॥ 3 ॥
కహి సపేమ సబ కథాప్రసంగూ । జేహి బిధి రామరాజ రస భంగూ ॥
భరతహి బహురి సరాహన లాగీ । సీల సనేహ సుభాయ సుభాగీ ॥ 4 ॥

---

1) శ్రీరఘురామ! చారుతులసీదళదామ! శమక్షమాది శృం
గారగుణాభిరామ! త్రిజగన్నుతశౌర్య రమాలలామ! దు
ర్వారకబంధ రాక్షసవిరామ! జగజ్జన కల్మషార్ణవో
త్తారకనామ! భద్రగిరి దాశరథీ! కరుణాపయోనిధీ! (1)
రాముడు, ఘోర పాతక విరాముడు, సద్గుణకల్పవల్లికా
రాముడు, షడ్వికార జయరాముడు, సాధుజనావనవ్రతో
ద్దాముడు, రాముడే పరమ దైవము మాకని సీయడుంగు కెం
దామరలే భజించెదను దాశరథీ! కరుణాపయోనిధీ! (2)

భరత శత్రుఘ్నులనుజూచి స్త్రీలు ప్రేమపూర్వకముగా తమలోతాము ఇట్లనుకొనుచుండిరి. "చెలీ! వీరు రామలక్ష్మణులా? కాదు. కాని వీరి వయస్సులు శరీర వర్ణములు, రూపములు ఆ విధముగనే యున్నవి. వీరి శీల స్నేహములు గూడ అట్లే యున్నవి. వీరి నడకలుగూడ ఆ తీరుననే యున్నవి. కాని వీరి వేషములట్లు లేవు. వీరు మునుల వలె వల్కలధారులై లేరు. సీతాదేవియు తోడుగా లేదు. "వీరి ముందు చతురంగబలములు నడచుచున్నవి. వీరి ముఖములు ప్రసన్నములుగా లేవు. మనస్సులలో విచారమున్నది. ఈ వ్యత్యాసములవలన సందేహములు కలుగుచున్నవి." వీరి సహేతుకములైన సంభాషణలు తదితర స్త్రీలకును నిజమనిపించెను. వారు ఒక వనితతో ఇట్లనిరి. "నీ వంటి బుద్ధిమంతురాలు ఎవ్వరును లేరు." ఆమెను పొగడుచు, 'నీ మాటలు నిజము' అని పల్కుచు ఆమెతో మధురవచనములను నుడివిరి. శ్రీరాముని రాజ్యపట్టాభిషేకము భంగమైన రీతిని, దానికి సంబంధించిన పూర్తివృత్తాంతమును వారు సంభాషించు కొనుచు, భరతుని స్నేహశీలములను, సౌభాగ్యమును ప్రశంసించిరి.

(చౌ॥ 1-4)

దో- చలత పయాదేఁ ఖాత ఫల, పితా దీన్హ తజి రాజు ।
జాత మనావన రఘుబరహి, భరత సరిస కో ఆజు ॥ 222 ॥

చూడుము. తండ్రిగారు ఇచ్చిన రాజ్యమునుగూడ వదలిపెట్టి వీరు కందమూలములను భుజించుచు కాలినడకన వచ్చుచున్నారు. 'మఱల అయోధ్యకు రమ్ము' అని శ్రీరాముని వేడుకొనుటకు భరతుడు ఏతెంచుచున్నాడు. ఇట్టి భరతునకు సాటిరాగలవారెవ్వరు? (దో॥ 222)

చౌ- భాయప భగతి భరత ఆచరనూ । కహత సునత దుఖ దూషన హరనూ ॥
జో కిఛు కహబ థోర సఖి సోఈ । రామ బంధు అస కాహె న హోఈ ॥ 1 ॥
హమ సబ సానుజ భరతహి దేఖేఁ । భఇన్హ ధన్య జుబతీ జన లేఖేఁ ॥
సుని గున దేఖి దసా పఛితాహీఁ । కైకఇ జనని జోగు సుతు నాహీఁ ॥ 2 ॥
కోఉ కహ దూషను రానిహి నాహిన । బిధి సబు కీన్హ హమహి జో దాహిన ॥
కహఁ హమ లోక బేద బిధి హీనీ । లఘు తియ కుల కరతూతి మలీనీ ॥ 3 ॥
బసహిఁ కుదేస కుగాఁవ కుబామా । కహఁ యహ దరసు పున్య పరినామా ॥
అస అనందు అచిరిజు ప్రతి గ్రామా । జను మరుభూమి కలపతరు జామా ॥ 4 ॥

భరతునిభ్రాతృభావము, అతని భక్తిఆచరణలను కీర్తించుటవలన, వినుటవలన దుఃఖములు, దోషములు అంతరించును. చెల్లీ! ఈ విషయమున ఎంత చెప్పినను తక్కువయే. అతడు శ్రీరామచంద్రుని సోదరుడుగదా! ఇట్టి మహాత్మ్యసంపన్నుడగుటలో ఆశ్చర్యమేమున్నది? తమ్మునితోగూడియున్న భరతునిజూచి మనమందఱము ధన్యురాండ్రమైతిమి. భరతుని సద్గుణములను విని, అతని ప్రస్తుత స్థితిని జూచి, స్త్రీలు విచారపడుచు 'కైకేయి వంటి కుటిల మహిళ కడుపున పుట్టవలసినవాడు కాడితడు" అని యనుచుండిరి. మఱొక వనిత "ఇందులో రాణి దోషము లేదు. ఇది విధాతకల్పితము. ఒక విధముగా ఇట్లు జరుగుట మనఅదృష్టము. లేనిచో లోకమునకును, వేద విదులకును కులగౌరవములకును నిమ్నస్థితిలోనుండి, కుగ్రామములలో నివసించుచున్న మనకు ఈ మహాపుణ్యపురుషుల

దర్శనము ఎట్లు లభించును?" అని పలికెను. పల్లె సీమలకు వారి ఆగమనము మఱుభూములలో కల్పవృక్షము వెలసినట్లుండెను. ఇందువలన ప్రతిపల్లెయందును ఆశ్చర్యానందములు వెల్లి విరియుచుండెను. (చౌ॥ 1-4)

దో- భరత దరసు దేఖత ఖులెఉ, మగ లోగన్హ కర భాగు।
జను సింఘలబాసిన్హ భయఉ, బిధి బస సులభ ప్రయాగు ॥ **223** ॥

సింహళద్వీపవాసులకు దైవయోగముచే తీర్థరాజమైన ప్రయాగయే నడచివచ్చి దర్శనమిచ్చినట్లు దారిప్రక్కనగల పల్లెప్రజలకు పుణ్యపురుషుడైన భరతుడు స్వయముగా దర్శనమిచ్చుటచే వారు తమ భాగ్యములు పండినట్లు మురిసిపోయిరి. (దో॥ 223)

చౌ- నిజ గున సహిత రామ గున గాథా । సునత జాహిఁ సుమిరత రఘునాథా ॥
తీరథ ముని ఆశ్రమ సురధామా । నిరఖి నిమజ్జహిఁ కరహిఁ ప్రనామా ॥ **1** ॥
మనహీఁ మన మాఁగహిఁ బరు ఏహూ । సీయ రామ పద పదుమ సనేహూ ॥
మిలహిఁ కిరాత కోల బనబాసీ । బైఖానస బటు జతీ ఉదాసీ ॥ **2** ॥
కరి ప్రనాము పూఁఛహిఁ జెహి తేహీ । కెహి బన లఖను రాము బైదేహీ ॥
తే ప్రభు సమాచార సబ కహహీఁ । భరతహి దేఖి జనమ ఫలు లహహీఁ ॥ **3** ॥
జే జన కహహిఁ కుసల హమ దేఖే । తే ప్రియ రామ లఖన సమ లేఖే ॥
ఏహి బిధి బూఝత సబహి సుబానీ । సునత రామ బనబాస కహానీ ॥ **4** ॥

తన గుణములతోపాటు శ్రీరామచంద్రునిగుణప్రశంసలను వినుచు శ్రీరఘునాథుని స్మరించుచు భరతుడు ముందునకు సాగిపోవుచుండెను. అతడు తీర్థములలో స్నానములాడుచు, ఋష్యాశ్రమములను, దైవమందిరములను దర్శించుచు వినమ్రుడై ప్రణమిల్లుచుండెను. శ్రీరామచంద్రుని చరణకమలములపై నిరంతరము తనభక్తి చెక్కుచెదరకుండునట్లు వరమును ప్రసాదింపుమని భరతుడు ప్రార్థించు చుండెను. దారిలో ఆయనను కోలులు, కిరాతులు మున్నగు వనవాసులును, వానప్రస్థులును సన్న్యాసులును, బ్రహ్మచారులును, విరాగులును కలిసికొనుచుండిరి. వారికి ప్రణమిల్లి, శ్రీ సీతారామలక్ష్మణులు ఏవనములో ఉన్నారు? అని అడుగుచుండెను. వారు ప్రభువుల సమాచారములను తెలుపుచుండిరి. భరతుని దర్శనముచే జన్మసాఫల్యములను పొందుచుండిరి. 'సీతారామలక్ష్మణులను క్షేమముగా దర్శించినాము' అని తెలిపిన వారిని భరతుడు రామలక్ష్మణులతో సమానులుగా భావించు చుండెను. ఈ విధముగా శ్రీరాముని వనవాస విశేషములను గూర్చి వినుచు భరతాదులు ముందునకు సాగుచుండిరి. (చౌ॥ 1-4)

దో- తెహి బాసర బసి ప్రాతహీఁ, చలే సుమిరి రఘునాథ।
రామ దరస కీ లాలసా, భరత సరిస సబ సాథ ॥ **224** ॥

ఆనాడు అక్కడ ఆగి, మఱునాటి ఉదయముననే రాముని స్మరించుచు వారు బయలుదేఱిరి. భరతునివెంటనున్న వారందఱును అతనివలెనే శ్రీరామ దర్శనోత్సుకులై యుండిరి. (దో॥ 224)

చౌ- మంగల సగున హోహిఀ సబ కాహూ । ఫరకహిఀ సుఖద బిలోచన బాహూ ॥
భరతహి సహిత సమాజ ఉఛాహూ । మిలిహహిఀ రాము మిటిహి దుఖ దాహూ ॥ 1 ॥
కరత మనోరథ జస జియఀ జాకే । జాహిఀ సనేహ సురాఀ సబ ఛాకే ॥
సిథిల అంగ పగ మగ డగి డోలహిఀ । బిహబల బచన పేమ బస బోలహిఀ ॥ 2 ॥
రామసఖాఀ తెహి సమయ దెఖావా । సైల సిరోమని సహజ సుహావా ॥
జాసు సమీప సరిత పయ తీరా । సీయ సమేత బసహిఀ దౌఉ బీరా ॥ 3 ॥
దేఖి కరహిఀ సబ దండ ప్రనామా । కహి జయ జానకి జీవన రామా ॥
ప్రేమమగన అస రాజసమాజా । జను ఫిరి అవధ చలే రఘురాజా ॥ 4 ॥

అందఱికిని శుభ శకునములు కనబడెను. పురుషులకు, స్త్రీలకు క్రమముగా కుడి, ఎడమ నేత్రములు, భుజములు అదరినవి. భరతుడు, అతనిపరివారము 'శ్రీరాముని దర్శనము అగును, మన దుఃఖదాహము తీరును' అని భావించిరి. హృదయములోని భావములకు అనుగుణముగనే కోరికలు కలుగు చుండును. అందఱును స్నేహ మదిరామత్తులైయుండిరి. వారి తనువులు ప్రేమ విహ్వలములై యుండెను. కాళ్ళు తడబడుచుండెను. మాటలు అస్పష్టములై యుండెను. అదే సమయమున రామసఖుడైన నిషాదరాజు సహజసుందరమై, పర్వత శిరోమణియైన 'కామదగిరి'ని వారికి చూపించెను. 'దానికి సమీపముననే పయస్వినీ నదీతీరమున సీతాలక్ష్మణులతో గూడి శ్రీరాముడు నివసించుచున్నాడు' అని తెలిపెను. ఆ పర్వతమును చూడగానే అందఱును జానకీజీవనశ్రీరామప్రభువునకు జయము' అనుచు సాష్టాంగదండ ప్రణామములను ఆచరించిరి. అప్పుడు వారు 'శ్రీ రఘునాథుడు అయోధ్యకు తిరిగి వచ్చినంతగా' ఆనందించిరి. (చౌ॥ 1-4)

దో- భరత ప్రేము తెహి సమయ జస, తస కహి సకఇ న సేషు ।
కబిహి అగమ జిమి బ్రహ్మసుఖు, అహ మమ మలిన జనేషు ॥ 225 ॥

ఆ సమయమున భరతుడు పొందిన భక్తిపారవశ్యములను ఆ ఆదిశేషుడుగూడ వర్ణింప జాలడు. అహంకార మమకారములతో మలిన హృదయులైన వారికి బ్రహ్మానందముఅగమ్యమైనట్లు కవులకు భరతుని ప్రేమ పారవశ్యస్థితిని వర్ణించుట అసాధ్యము. (దో॥ 225)

చౌ- సకల సనేహ సిథిల రఘుబర కేఀ । గఏ కోస దుఇ దినకర ఢరకేఀ ॥
జలు థలు దేఖి బసే నిసి బీతేఀ । కీన్హ గవన రఘునాథ పిరీతేఀ ॥ 1 ॥
ఉహాఀ రాము రజనీ అవసేషా । జాగే సీయఀ సపన అస దేఖా ॥
సహిత సమాజ భరత జను ఆఏ । నాథ బియోగ తాప తన తాఏ ॥ 2 ॥
సకల మలిన మన దీన దుఖారీ । దేఖీఀ సాసు ఆన అనుహారీ ॥
సుని సియ సపన భరే జల లోచన । భఏ సోచబస సోచబిమోచన ॥ 3 ॥
లఖన సపన యహ నీక న హోఈ । కఠిన కుచాహ సునాఇహి కోఈ ॥
అస కహి బంధు సమేత నహానే । పూజి పురారి సాధు సనమానే ॥ 4 ॥

శ్రీరామ భక్తి పారవశ్యములతో విహ్వలులై యున్నందున ఆ దినమంతయును అందఱును రెండుక్రోసులదూరముమాత్రమే నడువ గలిగిరి. ఇంతలో సూర్యుడు అస్తమించెను. జలస్థల వసతులను జూచి, ఆ రాత్రి అచటనే (నిరాహారముగా) బసచేసిరి. ప్రాతఃకాలమున రామభక్తుడైన భరతుడు ముందుగా ప్రయాణము సాగించెను. అక్కడ శ్రీరామచంద్రుడు వేకువ జాముననే మేల్కొనెను. సపరివారముగా భరతుడు వచ్చినట్లు కలగన్న సీతాదేవి తనస్వప్నమును శ్రీరామునకు వివరించుచుండెను. "ప్రభువు యొక్క వియోగాగ్నిలో భరతునితనువు తప్తమైనది. అతని అనుయాయులందఱును దైన్యదుఃఖములతో విచారగ్రస్తులై యుండిరి. అత్తగార్ల స్వరూపములు పూర్తిగా మాఱిపోయినవి." సీతాదేవి స్వప్న వృత్తాంతమును విని, శ్రీరాముని కన్నులలో నీరునిండెను. అందఱిని శోకమునుండి విముక్తులను జేయు ప్రభువే శోకమగ్నుడాయెను. శ్రీరాముడు "ఈ స్వప్నము మంచిది గాదు. ఏదో అశుభవార్తను వినబోవుచున్నాము" అని పలికి, తమ్మునితోపాటు స్నానమాచరించి, మహాదేవుని పూజించి, సాధువులను సమ్మానించెను. (చౌ॥ 1-4)

ఛం- సనమాని సుర ముని బంది బైఠే ఉతర దిసి దేఖత భఏ।
నభ ధూరి ఖగ మృగ భూరి భాగే బికల ప్రభు ఆశ్రమ గఏ॥
తులసీ ఉఠే అవలోకి కారను కాహ చిత సచకిత రహే।
సబ సమాచార కిరాత కోలన్హి ఆఇ తేహి అవసర కహే॥

దేవతలను పూజించి, మునులకు వందనములొనర్చి, శ్రీరామచంద్రుడు ఆసీనుడై ఉత్తర దిశకు చూడసాగెను. ఆకాశము ధూళి దూసరితమై యుండెను పశుపక్ష్యాదులు వ్యాకులపాటుతో పరుగెత్తుకొని ఆశ్రమమువైపునకు వచ్చుట చూచెను. శ్రీరాముడు లేచి నిలబడి 'దీనికి కారణము ఏమైయుండును?' అని ఆలోచింపసాగెను. మనస్సు ఆశ్చర్యచకితమగుచుండగా, కోలులు, కిరాతులు భరతుని ఆగమన సమాచారమును పూర్తిగా దెలిపిరి- అని తులసీదాసు పలుకుచున్నాడు. (ఛం)

భరతుడు చిత్రకూటమును చేరుట

సో- సునత సుమంగల బైన, మన ప్రమోద తన పులక భర।
సరద సరోరుహ నైన, తులసీ భరే సనేహ జల॥ 226॥

ఆహ్లాదకరములైన మంగళవచనములను వినగానే శ్రీరాముని మనస్సు సంతసించెను, తనువు పులకరించెను. ఆయన యొక్క కమలములవంటి కన్నులలో నీరునిండెను- అని తులసీదాసు నుడువుచున్నాడు. (సో॥ 226)

చౌ- బహురి సోచబస భే సియరవనూ। కారన కవన భరత ఆగవనూ॥
ఏక ఆఇ అస కహా బహోరీ। సేన సంగ చతురంగ న థోరీ॥ 1॥
సో సుని రామహి భా అతి సోచూ। ఇత పితు బచ ఇత బంధు సకోచూ॥
భరత సుభాఉ సముఝి మన మాహీం। ప్రభు చిత హిత థితి పావత నాహీం॥ 2॥

సమాధాన తబ భా యహ జానే । భరతు కహే మహు సాధు సయానే ॥
లఖన లఖెఉ ప్రభు హృదయఁ ఖభారూ । కహత సమయ సమ నీతి బిచారూ ॥ 3 ॥
బిను పూఛేఁ కఛు కహఉఁ గోసాఈఁ । సేవకు సమయఁ న ఢీఠ ఢిఠాఈఁ ॥
తుమ్హ సర్బగ్య సిరోమని స్వామీ । ఆపని సముఝి కహఉఁ అనుగామీ ॥ 4 ॥

"భరతునిరాకకు కారణమేమి?" శ్రీరాముడు ఆలోచనలో మునిగెను. మఱియొకరువచ్చి, "ఆయనవెంట చతురంగబలములు గూడ ఉన్నవి" అని తెలిపిరి. ఇది వినగానే శ్రీరాముడు మిక్కిలి విచారపడెను. ఒకవైపు తండ్రియాజ్ఞ. మఱియొకవైపు సోదరునియెడ ప్రేమ. భరతుని స్వభావమును బాగుగాఎఱిగిన శ్రీరామచంద్రునిమనస్సునకు నిలకడ చిక్కలేదు. (భరతుని స్వభావమును, అతనికి తనపైగల భక్తి విశ్వాసములను పూర్తిగా తెలిసినవాడు గావున ఒక వేళ భరతుడు తండ్రిగారి ఆజ్ఞను త్రోసి రాజని రాజ్యమును చేపట్టక పోయినచో ఏమి చేయవలెను? అని ప్రభువు ఆలోచింపసాగెను) 'భరతుడు సాధుస్వభావుడు, బుద్ధిమంతుడు, నామాట మీఱడు' అని ఆలోచించి, మనస్సును కుదుటబఱచుకొనెను. అప్పుడు లక్ష్మణుడు ప్రభుహృదయము క్షోభపడుచుండుట చూచి, సమయానుకూలముగా, నీతియుక్తముగా ఇట్లు పలికెను. "స్వామీ! మీరు అడుగకయున్నను నేనొక విషయమును చెప్పెదను. సేవకుడు సాహసించి పలికినచో హద్దుమీఱినట్లు అగునేమో? ఐనను సందర్భమును అనుసరించి దృఢముగా నుడువుచున్నాను. నాచొరవను మన్నింపగలరు. ప్రభూ! మీరు సర్వజ్ఞులు. ఐనను నేను నా మనసులోని మాటను తెల్పుచున్నాను. (చౌ॥ 1-4)

దో- నాథ సుహ్రద సుఠి సరల చిత, సీల సనేహ నిధాన ।
సబ పర ప్రీతి ప్రతీతి జియఁ, జానిఅ ఆపు సమాన ॥ 227 ॥

ప్రభూ! మీరు అవ్యాజకరుణామయులు. సరళస్వభావులు. స్నేహసౌశీల్యసముద్రులు. మీరు అందఱిని సమానముగా ప్రేమించెదరు, విశ్వసించెదరు. అందఱును మీ వలెనే యుందురని భావించెదరు. (దో॥ 227)

చౌ- బిషఈ జీవ పాఇ ప్రభుతాఈ । మూఢ మోహ బస హోహిఁ జనాఈ ॥
భరతు నీతి రత సాధు సుజానా । ప్రభు పద ప్రేము సకల జగు జానా ॥ 1 ॥
తేఊ ఆజు రామ పదు పాఈ । చలే ధరమ మరజాద మెటాఈ ॥
కుటిల కుబంధు కుఅవసరు తాకీ । జాని రామ బనబాస ఏకాకీ ॥ 2 ॥
కరి కుమంత్రు మన సాజి సమాజూ । ఆఏ కరై అకంటక రాజూ ॥
కోటి ప్రకార కలపి కుటిలాఈ । ఆఏ దల బటోరి దోఉ భాఈ ॥ 3 ॥
జౌఁ జియఁ హోతి న కపట కుచాలీ । కెహి సోహాతి రథ బాజి గజాలీ ॥
భరతహి దోసు దేఇ కో జాఏఁ । జగ బౌరాఇ రాజపదు పాఏఁ ॥ 4 ॥

కాని మూఢులు, విషయలోలురైనవారు రాజ్యాధికారమును పొందినచో వారు మోహపరవశులగుదురు. అప్పుడు వారినిజస్వరూపములు బయటపడుచుండును. భరతుడు నీతి పరాయణుడు, సాధువు, సమర్థుడు, మీపై

అమితప్రేమగలవాడు. ఇది లోకవిదితము. కాని నేడు ఆ భరతుడే మీ రాజ్యాధికారమును పొంది, ధర్మ మార్గమును వీడి, వచ్చుచున్నాడు. కుటిలుడైన భరతుడు ఈ సమయమును ఎన్నుకొనినాడు. మీరు వనవాసములో ఒంటరిగా ఉన్నారు. అతడు దుర్బుద్ధితో తనసైన్యమును వెంటబెట్టుకొని రాజ్యమును నిష్కంటక మొనర్చుకొనుటకై వచ్చుచున్నాడు. ఈ సోదరులు పెక్కు కుటిలోపాయములను పన్ని, సేనలను సమీకరించుకొని వచ్చుచున్నారు. వారిలో ఎట్టి దురుద్దేశ్యములు లేనిచో రథములను, ఏనుగులను, గుఱ్ఱములను కాల్బలములను వెంటదీసికొని రావలసిన పనియేమి? భరతుని నిందించి లాభమేమి? జగత్తులో రాజ్యాధికారము ఎట్టివారినైనను మదోన్మత్తులనుగా జేయును. (చౌ॥ 1-4)

దో- ససి గురతియగామీ నఘుషు, చఢేఉ భూమిసుర జాన।
లోక బేద తేఁ బిముఖ భా, అధమ న బేన సమాన ॥ **228** ॥

చంద్రుడు గురుపత్నిగామియయ్యెను. నహుషుడు మహర్షులచే బ్రహ్మరథమును మోయించుకొనెను. లోకమునకును వేదములకును విరుద్ధముగా ప్రవర్తించిన వేనరాజువంటి అధముడు లోకములో ఎవ్వడును ఉండడు. (దో॥ 228)

చౌ- సహసబాహు సురనాథు త్రిసంకూ। కెహి న రాజమద దీన్హ కలంకూ॥
భరత కీన్హ యహ ఉచిత ఉపాఊ। రిపు రిన రంచ న రాఖబ కాఊ॥ **1** ॥
ఏక కీన్హి నహిఁ భరత భలాఈ। నిదరే రాము జాని అసహాఈ॥
సమురిఝ పరిహి సోఉ ఆజు బిసేషీ। సమర సరోష రామ ముఖు పేఖీ॥ **2** ॥
ఎతనా కహత నీతి రస భూలా। రన రస బిటపు పులక మిస ఫూలా॥
ప్రభు పద బంది సీస రజ రాఖీ। బోలే సత్య సహజ బలు భాషీ॥ **3** ॥
అనుచిత నాథ న మానబ మోరా। భరత హమహి ఉపచార న థోరా॥
కహఁ లగి సహిఅ రహిఅ మను మారేఁ। నాథ సాథ ధను హాథ హమారేఁ॥ **4** ॥

సహస్రబాహువు, ఇంద్రుడు, త్రిశంకుడు మొదలగు వారినందఱిని రాజ్యాధికారమదము కళంకితులనుగా జేసెను. శత్రుశేషమును, ఋణశేషమును ఏమాత్రమూ మిగులనీయరాదని భరతుడీయుపాయమును పన్నియుండవచ్చును. కాని మీకు సహాయపడువారు ఎవ్వరును లేరని తలచియే కాబోలు నిరాదరముతో ఈ పనికి పూనుకొనుట భరతునివంటివానికి ఎంతమాత్రమూ తగదు. నేడు సమరములో మీరోషపరాక్రమములను రుచిచూచి అతడు తన తప్పును తెలిసికొనగలడు." -ఈ విధముగా పలికి, లక్ష్మణుడు ఔచిత్యమును మఱచెను. అతనివీరరసవృక్షము వెంటనే పుష్పించెను. ప్రభుచరణములకు ప్రణమిల్లి, ఆయన పాదధూళిని శిరమున దాల్చి, అతడు తన సహజమైన ఆవేశముతో పలికెను. "స్వామీ! నేను చెప్పెడి విషయమును అనుచితమని భావింపవలదు. భరతునివలన మనకు తక్కువ హాని జరుగలేదు. ఈ దుష్కృత్యములను మనమెంతవఱకు సహింప గలము? ప్రభువు నా సమీపముననే ఉన్నప్పుడు, ధనుస్సు చేతిలో ఉన్నప్పుడు నా మనస్సు ఎట్లు ఓర్చుకొనును? (చౌ॥ 1-4)

దో- ఛత్రి జాతి రఘుకుల జనము, రామ అనుగ జగు జాన।
లాతహుఁ మారేఁ చఢతి సిర, నీచ కొ ధూరి సమాన ॥ 229 ॥

నేను క్షత్రియుడను, రఘువంశమున జన్మించినవాడను. శ్రీరాముని అనుసరించు సేవకుడను. ఇది లోకవిదితము. ధూళికంటెను నీచమైనదేది? కాని అదికూడ కాలితో తన్నినచో పైకిలేచి శిరముపై వ్రాలును. (దో॥ 229)

చౌ- ఉఠి కర జోరి రజాయసు మాగా । మనహుఁ బీర రస సోవత జాగా ॥
బాఁధి జటా సిర కసి కటి భాథా । సాజి సరాసను సాయకు హాథా ॥ 1 ॥
ఆజు రామ సేవక జసు లేఊఁ । భరతహి సమర సిఖావన దేఊఁ ॥
రామ నిరాదర కర ఫలు పాఈ । సోవహుఁ సమర సేజ దౌఉ భాఈ ॥ 2 ॥
ఆఇ బనా భల సకల సమాజూ । ప్రగట కరఉఁ రిస పాఛిల ఆజూ ॥
జిమి కరి నికర దలఇ మృగరాజూ । లేఇ లపేటి లవా జిమి బాజూ ॥ 3 ॥
తైసెహిఁ భరతహి సేన సమేతా । సానుజ నిదరి నిపాతఉఁ ఖేతా ॥
జౌఁ సహాయ కర సంకరు ఆఈ । తౌ మారఉఁ రన రామ దోహాఈ ॥ 4 ॥

ఈ విధముగా పలికి, లక్ష్మణుడు నిలబడి అంజలిఘటించి, భరతుని ఎదుర్కొనుటకై ఆజ్ఞను ఇమ్మని ప్రార్థించెను. నిద్రించిన వీరరసము మేల్కొనినదా? అన్నట్లు అతడుండెను. శిరస్సున జడలను కొప్పుగా జేసికొని, నడుమునకు తూణీరమును కట్టుకొని, చేతులలో ధనుర్బాణములను ధరించి, ఇట్లనెను. "నేడు నేను శ్రీరామునిసేవకుడను - అను కీర్తిని పొందెదను. భరతునకు గుణపాఠమును నేర్పెదను. శ్రీరాముని అవమానించిన నేరమునకు భరత శత్రుఘ్నులు ఇద్దఱును రణరంగమున భూశయ్యపై పరుండెదరు. పరివారములన్నియు ఒకేసారి వచ్చుట మంచిదే ఐనది. నాలోదాగియున్న క్రోధమును నేడు ప్రకటించెదను. సింహము గజయూధములను చీల్చి చెండాడినట్లు, డేగ తన గోళ్లతో పిట్టలను పట్టినట్లు, భరతుని ఆయన సేనలతో సహా, సోదరునితో గూడ యుద్ధభూమిలో పరాజితులను గావించెదను. శ్రీరామునిపై ప్రమాణముచేసి చెప్పుచున్నాను. శంకరుడే అతనికి సహాయపడినను రణభూమిలో భరతుని మట్టి కఱపించెదను. (చౌ॥ 1-4)

దో- అతి సరోష మాఖే లఖను, లఖి సుని సపథ ప్రవాన।
సభయ లోక సబ లోకపతి, చాహత భభరి భగాన ॥ 230 ॥

లక్ష్మణుడు క్రోధాగ్నితో మండి పడుటను జూచి, అతడు చేసిన ప్రతిజ్ఞను విని లోకములు కంపించెను. లోకపాలకులు తమలోకములను వీడి భయముతో పాఱిపోవుచుండిరి. (దో॥ 230)

చౌ- జగు భయ మగన గగన భఇ బానీ । లఖన బాహుబలు బిపుల బఖానీ ॥
తాత ప్రతాప ప్రభాఉ తుమ్హారా । కో కహి సకఇ కొ జాననిహారా ॥ 1 ॥

అనుచిత ఉచిత కాజు కిఛు హోఈ । సముఝి కరిఅ భల కహ సబు కోఈ ॥
సహసా కరి పాఛేఁ పఛితాహీఁ । కహహిఁ బేద బుధ తే బుధ నాహీఁ ॥ 2 ॥
సుని సుర బచన లఖన సకుచానే । రామ సీయఁ సాదర సనమానే ॥
కహీ తాత తుమ్హ నీతి సుహాఈ । సబ తేఁ కఠిన రాజమదు భాఈ ॥ 3 ॥
జో అచవఁత నృప మాతహిఁ తేఈ । నాహిన సాధుసభా జెహిఁ సేఈ ॥
సునహు లఖన భల భరత సరీసా । బిధి ప్రపంచ మహఁ సునా న దీసా ॥ 4 ॥

జగత్తంతయు భయముతో గడగడవణకెను. అప్పుడు లక్ష్మణుని అపార బాహుబలమును ప్రశంసించుచు ఆకాశవాణిపలికెను. "నాయనా! నీ ప్రతాపప్రభావములను ప్రశంసించుటకు ఎవరికి సాధ్యము? నీబలసామర్థ్యములను ఎవరెఱుంగగలరు? కాని ఏకార్యమునైనను ఉచితానుచితములను బాగుగా పరిశీలించి చేయవలెను. అపుడందఱును మెచ్చుకొందురు. అనాలోచితముగా తొందరపాటుతో ఏదైననొక పనిచేసి, తరువాత పశ్చాత్తాపపడుట బుద్ధిమంతుల లక్షణముకాదని వేదములు, బుధులు నొక్కిపల్కుచున్నారు. "ఈ దివ్య వచనములను విని, లక్ష్మణుడు పునరాలోచనలో పడెను. శ్రీరాముడును సీతాదేవియు ప్రేమాదరములతో ఇట్లు పలికిరి. "నాయనా! నీవు పల్కినది లోకసహజమే. రాజ్యమదము ఎవ్వరినైనను ఉన్మత్తులనుగా జేయును. సాధుపుంగవులను సేవింపనివారు రాజ్యాధికారమదిరచే ఉన్మత్తులయ్యెదరు. కాని! లక్ష్మణా! వినుము. బ్రహ్మ సృష్టిలో ఇంతవఱకును భరతునివంటి ఉత్తముని కని,విని, ఎఱుగము. (చౌ॥ 1-4)

దో- భరతహి హోఇ న రాజమదు, బిధి హరి హర పద పాఇ ।
కబహుఁ కి కాఁజీ సీకరని, ఛీరసింధు బినసాఇ ॥ 231 ॥

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులపదవులు లభించినను భరతుడు రాజ్యమదమునకు లోనుకాడు. ఇంక అయోధ్యరాజ్యాధికారము అనగా ఎంత? అనగా పుల్లనిగంజిబొట్లు కొన్నింటిని చిలకరించినంత మాత్రమున పాల సముద్రము విఱిగి పోవునా? (దో॥ 231)

చౌ- తిమిరు తరున తరనిహి మకు గిలఈ । గగను మగన మకు మేఘహిఁ మిలఈ ॥
గోపద జల బూడహిఁ ఘటజోనీ । సహజ ఛమా బరు ఛాడై ఛోనీ ॥ 1 ॥
మసక ఫూఁక మకు మేరు ఉడాఈ । హోఇ న నృపమదు భరతహి భాఈ ॥
లఖన తుమ్హార సపథ పితు ఆనా । సుచి సుబంధు నహిఁ భరత సమానా ॥ 2 ॥
సగును ఖీరు అవగున జలు తాతా । మిలఇ రచఇ పరపంచు బిధాతా ॥
భరతు హంస రబిబంస తడాగా । జనమి కీన్హ గున దోష బిభాగా ॥ 3 ॥
గహి గున పయ తజి అవగున బారీ । నిజ జస జగత కీన్హి ఉజిఆరీ ॥
కహత భరత గున సీలు సుభాఊ । పేమ పయోధి మగన రఘురాఊ ॥ 4 ॥

మధ్యాహ్న సూర్యుని అంధకారము కబళించుగాక, అనంతాకాశము మేఘములలో పూర్తిగా విలీనమైపోవుగాక, సముద్రమును ఆపోశనము పట్టిన అగస్త్యుడు గోష్పదమంత నీటిలో మునుగు గాక, పృథ్వి తనసహజసహనశీలమును గోల్పోవును గాక, దోమల నిట్టూర్పులకు మేరు పర్వతము ఎగిరిపోవును గాక, సోదరా! భరతునకు రాజ్యమదము ఎన్నటికిని కలుగదు. లక్ష్మణా! నీ మీద, తండ్రిగారి మీద ప్రమాణము చేసి చెప్పుచున్నాను. భరతునివంటి సర్వశ్రేష్ఠుడైన సోదరుడు ఎక్కడను దొరకడు. నాయనా! సద్గుణములుగల పాలను, దుర్గుణములుగల నీటిని గలిపి, బ్రహ్మ ఈ జగత్తును సృష్టించెను. కాని సూర్యవంశమనెడి సరస్సులో భరతుడను హంస జన్మించి, నీరక్షీరములను అనగా గుణదోషములను వేర్వేరు చేసెను. సద్గుణరూపమైన పాలను గ్రహించి, దుర్గుణరూపమైన నీటిని త్యజించి, అతడు తనయశమును ప్రపంచమున ప్రకాశింపజేసెను." భరతుని గుణశీలస్వభావములను వర్ణించుచు శ్రీరాముడు ప్రేమసాగరమున మునిగి పోయెను. (చౌ॥ 1-4)

దో- సుని రఘుబర బానీ బిబుధ, దేఖి భరత పర హేతు ।
సకల సరాహత రామ సో, ప్రభు కో కృపానికేతు ॥ 232 ॥

శ్రీరామచంద్రుని పలుకులను విని, భరతునిపై ఆయనకు గల ప్రేమను జూచి, దేవతలు ఆయనను శ్లాఘించిరి. శ్రీరామునివంటి దయామయుడైన ప్రభువు ఎవరు? అని పొగడిరి. (దో॥ 232)

చౌ- జౌఀ న హోత జగ జనమ భరత కో । సకల ధరమ ధుర ధరని ధరత కో ॥
కబి కుల అగమ భరత గున గాథా । కో జానఇ తుమ్హ బిను రఘునాథా ॥ 1 ॥
లఖన రామ సియఀ సుని సురబానీ । అతి సుఖు లహేఉ న జాఇ బఖానీ ॥
ఇహాఀ భరతు సబ సహిత సహాఏ । మందాకినీఀ పునీత నహాఏ ॥ 2 ॥
సరిత సమీప రాఖి సబ లోగా । మాగి మాతు గుర సచివ నియోగా ॥
చలే భరతు జహఀ సియ రఘురాఈ । సాథ నిషాదనాథు లఘు భాఈ ॥ 3 ॥
సముఝి మాతు కరతబ సకుచాహీఀ । కరత కుతరక కోటి మన మాహీఀ ॥
రాము లఖను సియ సుని మమ నాఊఀ । ఉఠి జని అనత జాహిఀ తజి ఠాఊఀ ॥ 4 ॥

"ప్రపంచములో భరతుడు జన్మించనిచో భూమిపై ధర్మమును నిలబెట్టెడి వారెవ్వరు? రఘునాథా! కవులకు గూడ ఊహలకందని భరతునిగుణములనుగూర్చి నీవుతప్ప ఇతరులు ఎవ్వరెఱుగుదురు?" శ్రీ సీతారామలక్ష్మణులు ఈ దివ్యవాణిని విని, అంతులేని ఆనందమును పొందిరి. ఇక్కడ భరతుడు తనపరివారములతోగూడి పవిత్రమందాకినిలో స్నానములను ఆచరించెను. అందఱినీ మందాకినీతీరమున ఉంచి, తల్లుల యొక్క, గురువుల యొక్క, మంత్రుల యొక్క ఆజ్ఞలను పొంది, నిషాదరాజును శత్రుఘ్నుని తన వెంటబెట్టుకొని, భరతుడు శ్రీ సీతారాములున్న చోటికి బయలు దేఱెను. అతడు తనతల్లి కైకేయి చేసిన కృత్యములను దలచుకొని 'శ్రీ సీతారామలక్ష్మణులు నా రాకను వినగానే ఆ స్థలమును వదలి వేఱే ప్రదేశమునకు వెళ్లుదురేమో?' యను జంకుతో-ఆలోచనలో పడెను. (చౌ॥ 1-4)

దో- మాతు మతే మహుఁ మాని మొహి, జో కఛు కరహిఁ సొ థోర ।
అఘ అవగున ఛమి ఆదరహిఁ, సముఝి ఆపనీ ఓర ॥ 233 ॥

వారు నన్ను 'మాతృపక్షమువాడనని' భావించి, ఏమైనను చేయవచ్చును. కాని వారట్లు చేయరు. వారు తమసహజస్వభావమునుబట్టి నా పాపములను, అవగుణములను పరిగణింపక మన్నించి, నన్ను తప్పక ఆదరింపగలరు. (దో॥ 233)

చౌ- జౌఁ పరిహరహిఁ మలిన మను జానీ । జౌఁ సనమానహిఁ సేవకు మానీ ॥
మోరేఁ సరన రామహి కి పనహీ । రామ సుస్వామి దోసు సబ జనహీ ॥ 1 ॥
జగ జస భాజన చాతక మీనా । నేమ పేమ నిజ నిపున నబీనా ॥
అస మన గునత చలే మగ జాతా । సకుచ సనేహఁ సిథిల సబ గాతా ॥ 2 ॥
ఫేరతి మనహుఁ మాతు కృత ఖోరీ । చలత భగతి బల ధీరజ ధోరీ ॥
జబ సముఝత రఘునాథ సుభాఊ । తబ పథ పరత ఉతాఇల పాఊ ॥ 3 ॥
భరత దసా తెహి అవసర కైసీ । జల ప్రబాహఁ జల అలి గతి జైసీ ॥
దేఖి భరత కర సోచు సనేహూ । భా నిషాద తెహి సమయఁ బిదేహూ ॥ 4 ॥

నన్ను మలినమనస్కునిగా భావించి, త్యజించునుగాక. లేక సేవకుడనని నన్ను ఆదరించునుగాక. (ఏమైనను చేయనిమ్ము) నాకు శ్రీరామునిపాదుకలే శరణ్యములు. శ్రీరాముడు గొప్ప ప్రభువు. ఈ దాసుడే నిజముగా దోషి. ప్రపంచములో చాతక పక్షులు, చేపలు యశమునకు పాత్రములు. ఏలనన అవి తమ నియమములను, ప్రేమను నిత్యనూతనముగా చేసికొనుటలో సమర్థములు." ఇట్లు ఆలోచించుచు భరతుడు వారినివాసప్రదేశమును సమీపించుచుండెను. సంకోచముచే, ప్రేమపారవశ్యములచే అతడు విహ్వలస్థితిని అనుభవించుచుండెను. తల్లి దుష్కృత్యములవలన మనస్సు అతనిని వెనుకకు లాగుచుండెను. కాని భక్తి, ధైర్యము అను ఎద్దుల జంట అతనిని ముందుకు తీసికొని పోవుచుండెను. శ్రీరాముని స్వభావమును స్మరించినంతనే మార్గమున అతనికాళ్లు త్వరత్వరగా నడువసాగెను. ఆ సమయమున అతని స్థితి నీటి ప్రవాహమున కొట్టుకొని పోవు నీటి తుమ్మెదవలె నుండెను. భరతుని ఆందోళనను, ప్రేమను జూచి నిషాదరాజు తన్ను తాను మఱచి పోయెను. (చౌ॥ 1-4)

దో- లగే హోన మంగల సగున, సుని గుని కహత నిషాదు ।
మిటిహి సోచు హోఇహి హరషు, పుని పరినామ బిషాదు ॥ 234 ॥

ఇంతలో శుభశకునములాయెను. వాటిని గమనించి, నిషాదరాజు పలికెను. "విచారము పోవును, సంతోషము కలుగును. కాని ఫలితము మాత్రము దుఃఖకరమేయగును- (దో॥ 234)

చౌ- సేవక బచన సత్య సబ జానే । ఆశ్రమ నికట జాఇ నిఅరానే ॥
భరత దీఖ బన సైల సమాజూ । ముదిత ఛుధిత జను పాఇ సునాజూ ॥ 1 ॥

ఈంతి భీతి జను ప్రజా దుఖారీ । త్రిబిధ తాప పీడిత గ్రహ మారీ ॥
జాఇ సురాజ సుదేస సుఖారీ । హోహిఁ భరత గతి తెహి అనుహారీ ॥ 2 ॥
రామ బాస బన సంపతి భ్రాజా । సుఖీ ప్రజా జను పాఇ సురాజా ॥
సచివ బిరాగు బిబేకు నరేసూ । బిపిన సుహావన పావన దేసూ ॥ 3 ॥
భట జమ నియమ సైల రజధానీ । సాంతి సుమతి సుచి సుందర రానీ ॥
సకల అంగ సంపన్న సురాఊ । రామ చరన ఆశ్రిత చిత చాఊ ॥ 4 ॥

భరతుడు భక్తుడైనగుహుడుపల్కిన ప్రతివచనమును సత్యమని నమ్మెను. వారు ఆశ్రమమును సమీపించిరి. భరతుడు అక్కడి వనములను పర్వత శ్రేణులను జూచి, ఆకలి గొన్నవాడు రుచికరమైన ఆహారము పొందినంతగా సంతోషించెను. పంటలకు నష్టము కలిగించు ఈతిబాధలభయముచేతను, ఆధ్యాత్మిక-ఆధిదైవిక-ఆధిభౌతిక, తాపత్రయములచేతను, దుష్టగ్రహములచేతను, వ్యాధులచేతను పీడింపబడుజనులు మఱియొక సుందరమైన సుభిక్షదేశమునకు వెళ్లి, సంతోషించినట్లు భరతుడు ఆనందించెను. మంచిరాజుపాలనలో ప్రజలవలె శ్రీరాముడు నివసించు వనసంపద శోభాయమానమై యుండెను. ఆ మనోహరవనమే పవిత్రరాజ్యము. వివేకమేదానికి రాజు. వైరాగ్యము మంత్రి. యమ(అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము) నియమములు. (శౌచసంతోష తపస్స్వాధ్యాయ- ఈశ్వర ప్రణిధానములు) ఆ రాజ్యమునకు యోధులు. పర్వతమే రాజధాని. శాంతి సుబుద్ధులు అనునవి రాణులు. శ్రేష్ఠుడైన వివేకమనెడి రాజు సర్వరాజ్యాంగములచే సుసంపన్నుడు. శ్రీరాముని చరణ కమలములను ఆశ్రయించుటచే అతని చిత్తము ఆనందోత్సాహములతో నిండియుండెను. (చౌ॥ 1-4)

దో- జీతి మోహ మహిపాలు దల, సహిత బిబేక భుఆలు ।
కరత అకంటక రాజు పురఁ, సుఖ సంపదా సుకాలు ॥ 235 ॥

వివేకమను ఆ రాజు మోహమనెడి శత్రురాజును తనదళముచే, బలముచే జయించి, రాజ్యమును నిష్కంటకముగా చేయుచుండెను. అతని రాజ్యము సుఖసంపదలతో తులతూగుచు సుభిక్షముగా నుండెను. (దో॥ 235)

చౌ- బన ప్రదేస ముని బాస ఘనేరే । జను పుర నగర గాఉఁ గన ఖేరే ॥
బిపుల బిచిత్ర బిహగ మృగ నానా । ప్రజా సమాజు న జాఇ బఖానా ॥ 1 ॥
ఖగహా కరి హరి బాఘ బరాహా । దేఖి మహిష బృష సాజు సరాహా ॥
బయరు బిహాఇ చరహిఁ ఎక సంగా । జహఁ తహఁ మనహుఁ సేన చతురంగా ॥ 2 ॥
ఝరనా ఝరహిఁ మత్త గజ గాజహిఁ । మనహుఁ నిసాన బిబిధి బిధి బాజహిఁ ॥
చక చకోర చాతక సుక పిక గన । కూజత మంజు మరాల ముదిత మన ॥ 3 ॥
అలిగన గావత నాచత మోరా । జను సురాజ మంగల చహు ఓరా ॥
బేలి బిటప తృన సఫల సఫూలా । సబ సమాజు ముద మంగల మూలా ॥ 4 ॥

ఆ వన ప్రాంతమున గల ముని ఆశ్రమములే నగరములు, పట్టణములు, గ్రామములు, పల్లెలు. అనేక చిత్ర విచిత్రములైన పశుపక్ష్యాదులే అక్కడి ప్రజలు, అచటి ఖడ్గ మృగములు, ఏనుగులు, సింహములు, పులులు, అడవిపందులు, ఎద్దులు మొదలగునవి చతురంగ బలములు. అవి పరస్పర వైరములను మాని అన్యోన్యముగా నుండెను. అచటి నీటి ప్రవాహముల ధ్వనులు, మదపుటేనుగులఘీంకారములు నగారాల మ్రోతలవలెనుండెను. చక్రవాకచకోరములు, చాతకములు, కోయిలలు, చిలుకలు, హంసలు ప్రసన్నచిత్తములతో మధురముగా కూయుచుండెను. తుమ్మెదలు 'ఝుం' అని రొదచేయుచుండెను. నెమళ్ళు పురులువిప్పి నాట్యమాడుచుండెను. ఆ రాజ్యములో అంతయు మంగళ ప్రదమే. అచట లతలు, వృక్షములు, తృణములు, ఫలములు, పుష్పములు పుష్కలముగా నున్నవి. ఈ విధముగా ఆ రాజ్యము ఆనందమయమై సుఖశాంతులతో అలరారుచుండెను.

(చౌ॥ 1-4)

దో- రామ సైల సోభా నిరఖి, భరత హృదయఁ అతి పేము ।
తాపస తప ఫలు పాఇ జిమి, సుఖీ సిరానేఁ నేము ॥ 236 ॥

శ్రీరాముడు వసించు చిత్రకూటపర్వతమును జూచిన భరతుని హృదయము తాపసి నియమదీక్షానంతరము తన తపఃఫలములను పొందినట్లు, అత్యంతానందమును పొందెను. (దో॥ 236)

మాసపారాయణము - ఇరువదియవ విరామము

నవాహ్నికపారాయణము - ఐదవ విరామము

చౌ- తబ కేవట ఊఁచేఁ చఢి ధాఈ । కహేఉ భరత సన భుజా ఉఠాఈ ॥
నాథ దేఖిఅహిఁ బిటప బిసాలా । పాకరి జంబు రసాల తమాలా ॥ 1 ॥
జిన్హ తరుబరన్హ మధ్య బటు సోహా । మంజు బిసాల దేఖి మను మోహా ॥
నీల సఘన పల్లవ ఫల లాలా । అబిరల ఛాహఁ సుఖద సబ కాలా ॥ 2 ॥
మానహుఁ తిమిర అరునమయ రాసీ । బిరచీ బిధి సఁకేలి సుసమా సీ ॥
ఏ తరు సరిత సమీప గొసాఁఈ । రఘుబర పరనకుటీ జహఁ ఛాఈ ॥ 3 ॥
తులసీ తరుబర బిబిధ సుహాఏ । కహుఁ కహుఁ సియఁ కహుఁ లఖన లగాఏ ॥
బట ఛాయాఁ బేదికా బనాఈ । సియఁ నిజ పాని సరోజ సుహాఈ ॥ 4 ॥

అప్పుడు గుహుడు పరుగుపరుగున బోయి, ఒక ఎత్తైన ప్రదేశమున నిలిచి, రెండు చేతులను చాచి, భరతునితో పలికెను. "ప్రభూ! వచ్చి చూడుడు. ఇచ్చట జువ్వి, నేరేడు, మామిడి, తమాల వృక్షములున్నవి. ఈ తరువరముల మధ్య ఒక సుందరవిశాలవటవృక్షము గలదు. దానిని జూచినమనస్సు ముగ్ధమగును. దానిదట్టమైన పచ్చనిఆకులు, ఎఱ్ఱనిపండ్లు చూడముచ్చటగా ఉన్నవి. దాని చల్లనినీడ అన్ని ఋతువుల యందును ఆహ్లాదకరముగా నుండును. విధాత దట్టమైన ఆకులనీలిమ అనెడి అంధకారమును, బాగుగా పండినపండ్ల

ఎట్టిదనమును ఒకే చోటచేర్చి, సర్వ శోభలను కేంద్రీకృతము చేసినాడా? అనునట్లున్నవి. ఈ వృక్షములు నదీతీరమునకుసమీపమున గలవు. అచటనే శ్రీరాముని పర్ణకుటీరము శోభిల్లుచున్నది. అక్కడ పెక్కురకములైన తులసిమొక్కలు గలవు. కొన్ని సీతాదేవిచేతను, మఱికొన్ని లక్ష్మణుని చేతను నాటబడెను. ఈ వటవృక్షచ్ఛాయలోనే సీతాదేవి స్వయముగా తన కరకమలములతో ఒక అందమైన వేదికను సిద్ధపఱచినది. (చౌ॥ 1-4)

దో- జహాఁ బైఠి మునిగన సహిత, నిత సియ రాము సుజాన।
సునహిఁ కథా ఇతిహాస సబ, ఆగమ నిగమ పురాన ॥ 237 ॥

ఆ వేదికపైన కూర్చొని జ్ఞానస్వరూపుడైన శ్రీరామచంద్రుడు మునులద్వారా వేదశాస్త్ర పురాణములను, ఇతిహాసములను వినుచున్నాడు. (దో॥ 237)

శ్రీరామ భరతుల సమాగమము

చౌ- సఖా బచన సుని బిటప నిహారీ। ఉమగే భరత బిలోచన బారీ॥
కరత ప్రనామ చలే దోఉ భాఈ। కహత ప్రీతి సారద సకుచాఈ॥ 1 ॥
హరషహిఁ నిరఖి రామ పద అంకా। మానహుఁ పారసు పాయఉ రంకా॥
రజ సిర ధరి హియఁ నయనన్హి లావహిఁ। రఘుబర మిలన సరిస సుఖ పావహిఁ ॥ 2 ॥
దేఖి భరత గతి అకథ అతీవా। ప్రేమ మగన మృగ ఖగ జడ జీవా॥
సఖహి సనేహ బిబస మగ భూలా। కహి సుపంథ సుర బరషహిఁ ఫూలా ॥ 3 ॥
నిరఖి సిద్ధ సాధక అనురాగే। సహజ సనేహు సరాహన లాగే॥
హోత న భూతల భాఉ భరత కో। అచర సచర చర అచర కరత కో ॥ 4 ॥

సఖుడైన నిషాదరాజుమాటలను విని, ఆ వటవృక్షమును గాంచి, భరతుని నేత్రములనుండి ఆనందబాష్పములు ప్రవహించెను. సోదరు(భరత శత్రుఘ్ను)లిద్దఱును నమస్కరించుచు ఆశ్రమ సమీపమునకు చేరిరి. వారి ప్రేమలను వాగ్దేవియు వర్ణింపజాలదు. శ్రీరామచంద్రుని పాదచిహ్నములను జూచి, వారు నిరుపేదకు పరుసవేది లభించినంత ఆనందమును పొందిరి. ఆయన పాదధూళిని కన్నులకద్దుకొని, శిరములదాల్చి శ్రీరామచంద్రుని కలిసినంత ఆనందమును అనుభవించిరి. భరతుని ఈ అనిర్వచనీయస్థితినిజూచి, వనములోని పశుపక్ష్యాదులు, జడచేతనములును ప్రేమపరవశములాయెను. ప్రేమ పారవశ్యమున నిషాదరాజు మార్గమును మఱచెను. అపుడు దేవతలు మార్గమును దెలిపి పుష్పవృష్టిని కురిపించిరి. భరతుని సహజప్రేమను జూచి, సిద్ధులు, సాధకులు అనురాగములో మునిగిరి. వారు అతనిని కొనియాడుచు "భరతుడీ భువిపై జన్మించనిచో చేతనములు అచేతనములుగను, అచేతనములు చేతనములుగను ఎట్లు మాఱెడివి?" అని యనుకొనుచుండిరి. (చౌ॥ 1-4)

దో- పేమ అమిఅ మందరు బిరహు, భరతు పయోధి గఁభీర।
మథి ప్రగటేఉ సుర సాధు హిత, కృపాసింధు రఘుబీర॥ 238 ॥

రామ ప్రేమయే అమృతము. శ్రీరామవిరహమే మందరాచలమనెడి కవ్వము. భరతుడే అగాధమైన క్షీరసముద్రము. కృపానిధియైన శ్రీరామచంద్రుడు సజ్జనులైన రామభక్తులనెడి దేవతల హితార్థము స్వయముగా (భరతుడనెడి క్షీరసముద్రమును విరహమనెడి మందరా చలనమను కవ్వముతో) చిలికి, భరతునిలోగుప్తమైయున్న రామప్రేమామృతమును వెలికి దీసెను. (దానిని సజ్జనులకు పంచగా వారు ఆ ప్రేమామృతమును గ్రోలి పరవశులగుచున్నారు.) (దో॥ 238)

చౌ- సఖా సమేత మనోహర జోటా । లఖెఉ న లఖన సఘన బన ఓటా ॥
భరత దీఖ ప్రభు ఆశ్రము పావన । సకల సుమంగల సదను సుహావన ॥ 1 ॥
కరత ప్రబేస మిటే దుఖ దావా । జను జోగీం పరమారథు పావా ॥
దేఖే భరత లఖన ప్రభు ఆగే । పూంఛే బచన కహత అనురాగే ॥ 2 ॥
సీస జటా కటి మునిపట బాంధేం । తూన కసేం కర సరు ధను కాంధేం ॥
బేదీ పర ముని సాధు సమాజూ । సీయ సహిత రాజత రఘురాజూ ॥ 3 ॥
బలకల బసన జటిల తను స్యామా । జను మునిబేష కీన్హ రతి కామా ॥
కర కమలని ధను సాయకు ఫేరత । జియ కీ జరని హరత హంసి హేరత ॥ 4 ॥

దట్టమైన వనచ్ఛాయలలో నిషాదరాజుతోగూడిన భరతశత్రుఘ్నులను లక్ష్మణుడు చూడజాలక పోయెను. కాని భరతుడుమాత్రము సమస్తశుభములకును ఆకరమైన శ్రీరామచంద్రునిసుందరపవిత్రాశ్రమమును చూడగల్గెను. భరతుడు ఆశ్రమములో ప్రవేశింపగనే అతనిదుఃఖతాపము చల్లారెను. యోగికి పరమాత్ముడు లభించినంతగా ఆతడానందించెను. లక్ష్మణుడు ప్రభువునెదుట బద్ధాంజలియై నిలబడియుండెను. ప్రభువు అడిగిన దానికి లక్ష్మణుడు వినయముతో సమాధానమునిచ్చుటను భరతుడు చూచెను. అతడు శిరస్సున జటాజూటమును, నడుమునకు వల్కలమును ధరించియుండెను. వీపున తూణీరమును, చేతిలో బాణమును భుజముపైన ధనుస్సును కలిగియుండెను. వేదికపై మునులు, సాధువులతోడను సీతాదేవితోనుగూడి శ్రీరామచంద్రుడు విరాజిల్లుచుండెను. శ్రీరాముడును జటావల్కలములను ధరించియుండెను. శ్యామలశరీరముతో శ్రీరాముడును, సీతాదేవియు రతీమన్మథులే మునివేషధారులైయున్నట్లు ఉండిరి. శ్రీరామచంద్రుడు ధనుర్బాణములను లీలగాత్రిప్పుచున్నట్లుండెను. ఆయనచిఱునవ్వుతో చూచినవారిహృదయవేదనలు మాయమై, వారికి పరిపూర్ణానందము కలుగుచుండెను. (చౌ॥ 1-4)

దో- లసత మంజు ముని మండలీ, మధ్య సీయ రఘుచందు।
గ్యాన సభాం జను తను ధరేం, భగతి సచ్చిదానందు ॥ 239 ॥

జ్ఞాన సభలో సాక్షాత్తుగా భక్తి, సచ్చిదానందములే ఆకృతి దాల్చినట్లు మునీశ్వరుల మధ్య సీతారాములు విరాజిల్లుచుండిరి. (దో॥ 239)

చౌ- సానుజ సఖా సమేత మగన మన । బిసరే హరష సోక సుఖ దుఖ గన ॥
పాహి నాథ కహి పాహి గోసాఈం । భూతల పరే లకుట కీ నాఈం ॥ 1 ॥

బచన సప్రేమ లఖన పహిచానే । కరత ప్రనాము భరత జియఁ జానే ॥
బంధు సనేహ సరస ఏహి ఓరా । ఉత సాహిబ సేవా బస జోరా ॥ 2 ॥
మిలి న జాఇ నహిఁ గుదరత బనఈ । సుకబి లఖన మన కీ గతి భనఈ ॥
రహే రాఖి సేవా పర భారూ । చఢీ చంగ జను ఖైఁచ ఖెలారూ ॥ 3 ॥
కహత సప్రేమ నాఇ మహి మాథా । భరత ప్రనామ కరత రఘునాథా ॥
ఉఠే రాము సుని పేమ అధీరా । కహుఁ పట కహుఁ నిషంగ ధను తీరా ॥ 4 ॥

భరతశత్రుఘ్నులు, నిషాదరాజైన గుహుడు ఆది చూచి భక్తి పరవశులైరి. వారిహర్ష శోకములు, సుఖ దుఃఖములు అన్నియును మాయమాయెను. "ప్రభూ! నన్ను రక్షింపుము రక్షింపుము" అనుచు భరతుడు ఒక కఱ్ఱ (దండము) వలె నేలపై వ్రాలెను. అతని ప్రేమ పూరితములైన మాటలను విని, భరతుడు ప్రణమిల్లుచున్నాడని లక్ష్మణుడు గ్రహించెను. ఒకవైపు భరతునియందలి సరసమైన సోదరపరమప్రేమ, మఱియొకవైపు స్వామిసేవాపారవశ్యము. ఇట్లు లక్ష్మణుడు భరతునితో కలియనూలేడు- స్వామి సేవను ఆపనూలేడు. అప్పటి లక్ష్మణుని డోలాయమానమానసస్థితిని ఒక మహాకవియే వర్ణింపగలడు. ఆకాశములో పైకెగిరిన గాలిపటమును వెనుకకులాగినట్లు, భరతుని వైపు మొగ్గిన తనమనోవృత్తిని వెనుకకులాగి, లక్ష్మణుడు దానిని శ్రీరామసేవయందే లగ్నమొనర్చెను. వెంటనే అతడు తలను నేలకానించి, "రఘునాథా! భరతుడు ప్రణమిల్లుచున్నాడు" అని నుడివెను. ఈ మాటలు వినగానే శ్రీరామచంద్రుడు ప్రేమపరవశుడై, తటాలున లేచెను. ఉత్తరీయము, అంబులపొది, ధనుర్బాణములు ఇటునటు పడిపోయెను.
(చౌ॥ 1-4)

దో- బరబస లిఏ ఉఠాఇ ఉర, లాఏ కృపానిధాన ।
భరత రామ కీ మిలని లఖి, బిసరే సబహి అపాన ॥ 240 ॥

దయాసాగరుడైన శ్రీరామచంద్రుడు బలవంతముగా భరతుని లేవనెత్తి హృదయమునకు హత్తుకొనెను. శ్రీరామభరతులకలయికను వీక్షించి, అందఱును తమను తాము మఱచిపోయిరి. (దో॥ 240)

చౌ- మిలని ప్రీతి కిమి జాఇ బఖానీ । కబికుల అగమ కరమ మన బానీ ॥
పరమ పేమ పూరన దోఉ భాఈ । మన బుధి చిత అహమితి బిసరాఈ ॥ 1 ॥
కహహు సుపేమ ప్రగట కో కరఈ । కెహి ఛాయా కబి మతి అనుసరఈ ॥
కబిహి అరథ ఆఖర బలు సాఁచా । అనుహరి తాల గతిహి నటు నాచా ॥ 2 ॥
అగమ సనేహ భరత రఘుబర కో । జహఁ న జాఇ మను బిధి హరి హర కో ॥
సో మైఁ కుమతి కహౌఁ కెహి భాఁతీ । బాజ సురాగ కి గాఁడర తాఁతీ ॥ 3 ॥
మిలని బిలోకి భరత రఘుబర కీ । సురగన సభయ ధకధకీ ధరకీ ॥
సముఝాఏ సురగురు జడ జాగే । బరషి ప్రసూన ప్రసంసన లాగే ॥ 4 ॥

ఈ దివ్య సమాగమమును ఎట్లు వర్ణింపగలము? కవుల మనోవాక్కర్మలకుగూడ అది అగోచరము. సోదరులిద్దఱును మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారములను (అంతఃకరణ చతుష్టయమును) మఱచి పూర్తిగా పారవశ్యములో మునిగిరి. ఈ దివ్యప్రేమను వర్ణింపనెవరితరము? కవిబుద్ధి ఏ ఛాయను అనుసరించును? కవి శబ్దార్థములను అనుసరించియే వర్ణింపగలడు. నర్తకుడు తాళగతిని అనుసరించి ఆడును. శ్రీరాఘుభరతుల ప్రేమ అగమ్యము. బ్రహ్మ విష్ణు మహేశ్వరులకును అది అగ్రాహ్యము. మందబుద్ధినైన నేను ఆప్రేమను ప్రకటింపగలనా? గడ్డిపరకలచే కట్టబడిన వాద్యముపై మధుర సంగీతము సాధ్యమా? ఆ యిరువురి సమాగమ దృశ్యమును జూచి, దేవతలు భయపడిరి. వారి గుండెలలో 'దడ' పుట్టెను. బృహస్పతి సమాధానపఱచిన పిదప వారి అజ్ఞానము నశించెను. వారు పుష్ప వృష్టిని గురిపించి ప్రశంసించిరి.. (చౌ॥ 1-4)

దో- మిలి సపేమ రిపుసూదనహి, కేవటు భేఁటేఉ రామ।
భూరి భాయఁ భేఁటే భరత, లఛిమన కరత ప్రనామ॥ 241॥

శత్రుఘ్నుని గూడ ప్రేమతో కౌగిలించుకొనిన పిమ్మట శ్రీరామచంద్రుడు నిషాదరాజైన గుహుని ఆదరించెను. లక్ష్మణుడు తనకు ప్రణమిల్లుటను చూచి, భరతుడు అతనిని గాఢాలింగనముతో గౌరవించెను. (దో॥ 241)

చౌ- భేఁటేఉ లఖన లలకి లఘు భాఈ। బహురి నిషాదు లీన్హ ఉర లాఈ॥
పుని మునిగన దుహుఁ భాఇన్హ బందే। అభిమత ఆసిష పాఇ అనందే॥ 1॥
సానుజ భరత ఉమగి అనురాగా। ధరి సిర సియ పద పదుమ పరాగా॥
పుని పుని కరత ప్రనామ ఉఠాఏ। సిర కర కమల పరసి బైఠాఏ॥ 2॥
సీయఁ అసీస దీన్హి మన మాహీఁ। మగన సనేహఁ దేహ సుధి నాహీఁ॥
సబ బిధి సానుకూల లఖి సీతా। భే నిసోచ ఉర అపడర బీతా॥ 3॥
కోఉ కిఛు కహఇ న కోఉ కిఛు పూఁఛా। ప్రేమ భరా మన నిజ గతి ఛూఁఛా॥
తెహి అవసర కేవటు ధీరజు ధరి। జోరి పాని బినవత ప్రనాము కరి॥ 4॥

పిమ్మట లక్ష్మణుడు తన తమ్ముడైన శత్రుఘ్నుని పట్టలేని ఆనందముతో గాఢముగా కౌగిలించుకొనెను. నిషాదరాజైన గుహుని తనహృదయమునకు హత్తుకొనెను. భరత శత్రుఘ్నులిద్దఱును మునులకు నమస్కరించిరి, మనోవాంఛలు నెఱవేఱునట్లు వారి ఆశీస్సులను పొందిరి. వారిద్దఱును భక్తి ప్రపత్తులతో సీతాదేవిపాదధూళిని తలదాల్చి ఆమె చరణ కమలములకు పదేపదే ప్రణమిల్లిరి. సీతాదేవి తన కరకమలములతో వారి శిరస్సులను స్పృశించి, వారిని కూర్చుండ బెట్టెను. మనస్సులోనే వారికి దీవెనలను ఇచ్చెను. వాత్సల్య పారవశ్యమున ఆమె తనను తాను మఱచిపోయెను. ప్రసన్నురాలైన సీతాదేవిని గాంచి, భరతుడు శోకరహితుడాయెను. అతని మనస్సులోని కల్పిత భయాందోళనలు తొలగిపోయెను. ప్రేమాతిరేకముచే ఎవ్వరినోటను మాటరాలేదు. అందఱి మనస్సులు ప్రేమ పూర్ణములగుటవలన తమను తాము మఱచిపోయిరి. కడకు గుహుడు ధైర్యము వహించి, చేతులు జోడించి, ప్రణమిల్లి, ఇట్లు వినతి చేసెను. (చౌ॥ 1-4)

దో- నాథ సాథ మునినాథ కే, మాతు సకల పుర లోగ।
సేవక సేనప సచివ సబ, ఆఏ బికల బియోగ ॥ **242** ॥

"ప్రభూ! ముని శ్రేష్ఠుడైన వసిష్ఠుడు, తల్లులు, పురజనులు సేవకులు, సేనాపతులు, మంత్రులు- అందఱును మీ వియోగముచే వ్యాకుల చిత్తులై ఇచటికి విచ్చేసినారు." (దో॥ 242)

చౌ- సీలసింధు సుని గుర ఆగవనూ। సియ సమీప రాఖే రిపుదవనూ ॥
చలే సబేగ రాము తెహి కాలా। ధీర ధరమ ధుర దీనదయాలా ॥ **1** ॥
గురహి దేఖి సానుజ అనురాగే। దండ ప్రనామ కరన ప్రభు లాగే ॥
మునిబర ధాఇ లిఏ ఉర లాఈ। ప్రేమ ఉమగి భేంటే దోఉ భాఈ ॥ **2** ॥
ప్రేమ పులకి కేవట కహి నామూ। కీన్హ దూరి తేఁ దండ ప్రనామూ ॥
రామసఖా రిషి బరబస భేంటా। జను మహి లుఠత సనేహ సమేటా ॥ **3** ॥
రఘుపతి భగతి సుమంగల మూలా। నభ సరాహి సుర బరిసహిఁ ఫూలా ॥
ఏహి సమ నిపట నీచ కోఉ నాహీఁ। బడ బసిష్ఠ సమ కో జగ మాహీఁ ॥ **4** ॥

గురువైన వసిష్ఠునిఆగమనవార్తను విని, సౌశీల్యసాగరుడైన శ్రీరామచంద్రుడు సీతాదేవియొద్ద శత్రుఘ్నునిఉంచెను. పరమధీరుడు, ధర్మ ధురంధురుడు, దీన దయాళువు ఐన శ్రీరాముడు వెంటనే త్వరత్వరగా వెళ్లెను. లక్ష్మణసహితుడై గురువుగారిని దర్శించి ఆతడు ప్రేమవిహ్వలుడయ్యెను. ఆయనకు దండ ప్రణామములను ఆచరింపబూనెను. ఇంతలో వసిష్ఠుడు వేగముగా ముందునకు వచ్చి, వారిని అక్కున చేర్చుకొని, ఆదరించెను. ప్రేమచే పులకితుడైన గుహుడు తన పేరు తెలుపుకొని వసిష్ఠునకు కొంతదూరము నుండి, దండప్రణామములను ఆచరించెను. ఋషి అతడు రామసఖుడు అని యెఱింగి, భూమిపై బడిన స్నేహమును సేకరించినట్లు అతనిని లేపి, తన హృదయమునకు హత్తుకొనెను. "శ్రీరామునిపై భక్తియే సర్వ శుభములకును మూలము. అని ప్రశంసించుచు దేవతలు పూలవానను కురిపించిరి. "ప్రపంచములో వసిష్ఠమహర్షి శ్రేష్ఠులలోనెల్ల శ్రేష్ఠుడు. గుహుడో అతి సామాన్యుడు. (చౌ॥ 1-4)

దో- జెహి లఖి లఖనహు తేఁ అధిక, మిలే ముదిత మునిరాఉ।
సో సీతాపతి భజన కో, ప్రగట ప్రతాప ప్రభాఉ ॥ **243** ॥

ఐనప్పటికిని మునీశ్వరుడు అతనిని ఆలింగనము చేసికొని, లక్ష్మణుని కంటెను ఎక్కువ ప్రేమతో ఆదరించెను. ఇదియంతయును శ్రీ సీతారాములపై అతనికి గల భక్తి ప్రభావము, సేవా మహత్త్వము. (దో॥ 243)

చౌ- ఆరత లోగ రామ సబు జానా। కరునాకర సుజాన భగవానా ॥
జో జెహి భాయఁ రహా అభిలాషీ। తెహి తెహి కై తసి తసి రుఖ రాఖీ ॥ **1** ॥
సానుజ మిలి పల మహుఁ సబ కాహూ। కీన్హ దూరి దుఖు దారున దాహూ ॥
యహ బడి బాత రామ కై నాహీఁ। జిమి ఘట కోటి ఏక రబి ఛాహీఁ ॥ **2** ॥

మిలి కేవటహి ఉమగి అనురాగా । పురజన సకల సరాహహిఁ భాగా ॥
దేఖీఁ రామ దుఖిత మహతారీఁ । జను సుబేలి అవలీఁ హిమ మారీఁ ॥ 3 ॥
ప్రథమ రామ భేఁటీ కైకేఈ । సరల సుభాయఁ భగతి మతి భేఈ ॥
పగ పరి కీన్హ ప్రబోధు బహోరీ । కాల కరమ బిది సిర ధరి ఖోరీ ॥ 4 ॥

కరుణానిధియు, జ్ఞానస్వరూపుడును ఐన శ్రీరాముడు ప్రజలందఱును దుఃఖితులనియెఱింగి, వారి యభిలాషలననుసరించి, వారిని ఆదరించెను. ఒక్క క్షణములో సలక్ష్మణుడైన శ్రీరాముడు వారి నందఱిని కలిసి తన మృదుమధురవచనములతో వారి విరహాగ్నిని చల్లార్చెను. అనేకకోట్లఘటములయందు ఒకేసమయమున సూర్యుడు ప్రతిబింబములుగా భాసించునట్లు శ్రీరాముడు ఒక్క క్షణములో అందఱితో కలిసెను. సర్వసమర్థుడైన శ్రీరామచంద్రప్రభువునకు ఇది సామాన్యవిషయము. అయోధ్య వాసులందఱును ప్రేమపూర్వకముగా నిషాదరాజును కౌగిలించుకొని, అతని అదృష్టమును కొనియాడిరి. మంచుతాకిడికి లోనైన లతలవలె ఒప్పుచు శోక విహ్వలలైయున్న తల్లులను శ్రీరాముడు దర్శించెను. మొదట కైకేయికి ప్రణమిల్లి, తన సరళ స్వభావమును, ప్రకటించి, భక్తిప్రత్తులతో ఆమెమనోవ్యథను చల్లార్చెను. ఆమెను ఊరడించెను. కాల, కర్మ, విధి వైపరీత్యములను దోషులుగా పేర్కొనెను.

(చౌ॥ 1-4)

దో- భేఁటీఁ రఘుబర మాతు సబ, కరి ప్రబోధు పరితోషు ।
అంబ ఈస ఆధీన జగు, కాహు న దేఇఅ దోషు ॥ 244 ॥

శ్రీ రఘునాథుడు తల్లులందఱికిని ప్రణమిల్లి, వారిని ఓదార్చెను. "తల్లులారా! ఈ జగత్తంతయు ఈశ్వరాధీనము. జరిగిన సంఘటనలకు ఎవ్వరును దోషులు కారు, (దో॥ 244)

చౌ- గురతియ పద బందే దుహు భాఈఁ । సహిత బిప్రతియ జే సంగ ఆఈఁ ॥
గంగ గౌరి సమ సబ సనమానీఁ । దేహిఁ అసీస ముదిత మృదు బానీఁ ॥ 1 ॥
గహి పద లగే సుమిత్రా అంకా । జను భేఁటీ సంపతి అతి రంకా ॥
పుని జననీ చరనని దోఉ భ్రాతా । పరే పేమ బ్యాకుల సబ గాతా ॥ 2 ॥
అతి అనురాగ అంబ ఉర లాఏ । నయన సనేహ సలిల అన్హవాఏ ॥
తెహి అవసర కర హరష బిషాదూ । కిమి కబి కహై మూక జిమి స్వాదూ ॥ 3 ॥
మిలి జననిహి సానుజ రఘురాఊ । గుర సన కహెఉ కి ధారిఅ పాఊ ॥
పురజన పాఇ మునీస నియోగూ । జల థల తకి తకి ఉతరెఉ లోగూ ॥ 4 ॥

పిదప రామలక్ష్మణులిద్దఱును గురుపత్నియైన అరుంధతీ చరణకమలములకును, ఆమెతో గూడియున్న బ్రాహ్మణ స్త్రీలకును నమస్కరించిరి. వారిని గంగాగౌరీదేవతలతో సమానముగా భావించిరి. వారందఱును ప్రసన్నచిత్తలై, ఆ ఇరువురిని ఆశీర్వదించిరి. సోదరులిద్దఱును సుమిత్రాదేవి పాదములకు నమస్కరించి, నిఱుపేదకు నిధి లభించినట్లు ఆనందించిరి. పిమ్మట కౌసల్యామాతచరణములకు ప్రణమిల్లిరి. ఆమె ప్రేమానురాగములతో వారిని

హృదయమునకు హత్తుకొని, తన కన్నీటితో తడిపెను. ఆసమయమునందలి వారి హర్ష విషాదములను కవి యెట్లు వర్ణింపగలడు? తాను తిన్న మధురపదార్థములరుచులను మూగవాడు ఎట్లు ప్రకటింపగలడు? కౌసల్యాదేవిని దర్శించిన పిదప సోదరులిద్దఱును తమ ఆశ్రమమునకు రావలసినదని గురువైన వసిష్ఠుని ప్రార్థించిరి. వసిష్ఠముని ఆజ్ఞతో అయోధ్యావాసులు జలస్థల సౌకర్యములను జూచుకొని అచట వసించిరి. (చౌ॥ 1-4)

దో- మహిసుర మంత్రీ మాతు గుర, గనే లోగ లిఏ సాథ ।
పావన ఆశ్రమ గవను కియ, భరత లఖన రఘునాథ ॥ 245 ॥

బ్రాహ్మణులు, మంత్రులు తల్లులు గురువు మున్నగు ముఖ్యులను వెంటనిడుకొని శ్రీరామలక్ష్మణభరతులు ఆశ్రమము జేరిరి. (దో॥ 245)

చౌ- సీయ ఆఇ మునిబర పగ లాగీ । ఉచిత అసీస లహీ మన మాగీ ॥
గురపతినిహి మునితియన్హ సమేతా । మిలీ పేము కహి జాఇ న జేతా ॥ 1 ॥
బంది బంది పగ సియ సబహీ కే । ఆసిరబచన లహే ప్రియ జీ కే ॥
సాసు సకల జబ సీయఁ నిహారీం । మూదే నయన సహమి సుకుమారీం ॥ 2 ॥
పరీం బధిక బస మనహుఁ మరాలీం । కాహ కీన్హ కరతార కుచాలీం ॥
తిన్హ సియ నిరఖి నిపట దుఖు పావా । సో సబు సహిఅ జో దైఉ సహావా ॥ 3 ॥
జనకసుతా తబ ఉర ధరి ధీరా । నీల నలిన లోయన భరి నీరా ॥
మిలీ సకల సాసున్హ సియ జాఈ । తెహి అవసర కరునా మహి ఛాఈ ॥ 4 ॥

సీతాదేవి వసిష్ఠ మహర్షి పాదములకు ప్రణమిల్లెను. అతడు ఆమె మనోరథము తీరునట్లు ఆశీర్వదించెను. పిమ్మట ఆమె మునిపత్నులతోనున్న అరుంధతీదేవిని అమితప్రేమతో ఆదరించెను. వారి పరస్పరానురాగములు వర్ణనాతీతములు. ఆమె అందఱికిని నమస్కరించి, తనమనోవాంఛానుగుణముగ ఆశీర్వాదములను పొందెను. తన అత్తగార్లను చూడగానే ఆ సుకుమారి భయముతో కన్నులు మూసికొనెను. ఆమెకు వారు వేటగానివలలో చిక్కుకొనిన హంసలవలె గోచరించిరి. అత్తగార్ల దుస్థితిని జూచి, ఆమె దుఃఖించి, విధాత వారికి ఎంత దుర్దశను తెచ్చిపెట్టెను? అని చింతించెను." వారును ఆమెను జూచి దుఃఖించుచు విధిని అనుభవింపక తప్పదు" అని పలికిరి. పిదప జనకసుత ధైర్యము తెచ్చుకొని, నల్లకలువలబోలు తన కన్నులలో నీరు నింపుకొని, అత్తలను కలిసికొనెను. ఆ సమయమున పృథ్వి కరుణామయమయ్యెను. (చౌ॥ 1-4)

దో- లాగి లాగి పగ సబని సియ, భేంటతి అతి అనురాగ ।
హృదయఁ అసీసహిం పేమ బస, రహిఅహు భరీ సోహాగ ॥ 246 ॥

సీతాదేవి వరుసగా అత్తగార్లకు పాదాభివందనమాచరించెను. అందఱూ ప్రేమపూర్వకముగా "నీవు సర్వదా సుమంగళివిగా ఉండుము.' అని తమ మనస్సులలోనే ఆమెను ఆశీర్వదించిరి. (దో॥ 246)

చౌ- బికల సనేహఀ సీయ సబ రానీఀ। బైఠన సబహి కహేఉ గుర గ్యానీఀ ॥
కహి జగ గతి మాయిక మునినాథా। కహే కఛుక పరమారథ గాథా ॥ 1 ॥
నృప కర సురపుర గవను సునావా। సుని రఘునాథ దుసహ దుఖు పావా ॥
మరన హేతు నిజ నేహు బిచారీ। భే అతి బికల ధీర ధుర ధారీ ॥ 2 ॥
కులిస కఠోర సునత కటు బానీ। బిలపత లఖన సీయ సబ రానీ ॥
సోక బికల అతి సకల సమాజా। మానహుఀ రాజు అకాజేఉ ఆజూ ॥ 3 ॥
మునిబర బహురి రామ సముఝాఏ। సహిత సమాజ సుసరిత నహాఏ ॥
బ్రతు నిరంబు తేహి దిన ప్రభు కీన్హా। మునిహు కహేఀ జలు కాహుఀ న లీన్హా ॥ 4 ॥

సీతాదేవియు, రాజమాతలును ప్రేమాతిరేకకారణముగా వ్యాకులపాటుతో నుండుట జూచి, గురువైన వసిష్ఠుడు "కూర్చుండుడు" అని అందఱిని ఆదేశించెను. పిదప మునీశ్వరుడు మాయామేయము, నశ్వరము అగు జగత్తును గూర్చిన వేదాంత రహస్యమును దెల్పెను. పిదప దశరథ మహారాజు స్వర్గస్థుడైన వార్తను గూడ దెల్పెను. దానిని విని శ్రీరాముడు దుస్సహమైన వేదనకు గురియయ్యెను. తనమీది ప్రేమకారణముగనే రాజు అసువులు వీడెనని తెలిసికొని, ధీరోదాత్తుడైన శ్రీరాముడుగూడ మిక్కిలి వ్యాకులచిత్తుడయ్యెను. పిడుగుపాటు వంటి భయంకర వార్తను విని, లక్ష్మణుడును, సీతాదేవియు విలపించిరి. రాణులందరును రోదించిరి. ఆదినమునినే దశరథుడు ప్రాణములను త్యజించెనా? అన్నట్లు అందఱును శోకసముద్రమున మునిగిరి. వసిష్ఠుడు శ్రీరామునకు ధైర్యము చెప్పి ఓదార్చెను. రామాదులు పరివారములతో మందాకినిలో స్నానములను ఆచరించిరి. ఆదినమున ప్రభువు 'నిర్జలవ్రతము'ను పూనెను. ముని ఎంతగా చెప్పినను ఎవ్వరునూ జలములను కూడ గ్రహింపలేదు. (చౌ॥ 1-4)

దో- భోరు భఏఀ రఘునందనహి, జో ముని ఆయసు దీన్హ।
శ్రద్ధా భగతి సమేత ప్రభు, సో సబు సాదరు కీన్హ ॥ 247 ॥

మఱునాడు ప్రాతఃకాలమున మునియాదేశానుసారము శ్రీరామచంద్రుడు సర్వకార్యములను శ్రద్ధాభక్తులతో నిర్వర్తించెను. (దో॥ 247)

చౌ- కరి పితు క్రియా బేద జసి బరనీ। భే పునీత పాతక తమ తరనీ ॥
జాసు నామ పావక అఘ తూలా। సుమిరత సకల సుమంగల మూలా ॥ 1 ॥
సుద్ధ సో భయఉ సాధు సమ్మత అస। తీరథ ఆవాహన సురసరి జస ॥
సుద్ధ భఏఀ దుఇ బాసర బీతే। బోలే గుర సన రామ పిరీతే ॥ 2 ॥
నాథ లోగ సబ నిపట దుఖారీ। కంద మూల ఫల అంబు అహారీ ॥
సానుజ భరతు సచివ సబ మాతా। దేఖి మోహి పల జిమి జుగ జాతా ॥ 3 ॥

సబ సమేత పుర ధారిఅ పాఊ । అపు ఇహాఁ అమరావతి రాఊ ॥
బహుత కహాఉఁ సబ కియఉఁ ఢిఠాఈ । ఉచిత హోఇ తస కరిఅ గొసాఁఈ ॥ 4 ॥

శ్రీరామచంద్రుడు వేదోక్తముగా తనతండ్రిగారిశ్రాద్ధకర్మలను నిర్వర్తించెను. పాపములనెడి నిబిడాంధకారములకు సూర్యుడైన శ్రీరాముడు పితృ-ఋణమును దీర్చుకొని పవిత్రుడాయెను. ఎవనినామస్మరణము పాపములనెడిప్రత్తికి అగ్నితో సమానమో, సమస్తమంగళములకు నిలయమో, అట్టి శుద్ధస్వరూపుడు శ్రీరాముడు పరిశుద్ధుడాయెను. ఇది తీర్థములసంపర్కములచే గంగానది పవిత్రమైనట్లుగా ఉన్నదని మునులు భావించిరి. రెండు దినములు గడచినపిమ్మట శ్రీరాముడు ప్రియముగా గురువుతో పలికెను. "ప్రభూ! కందమూలఫలములను, నీటిని ఆహారముగా గొని జనులందఱును దుఃఖితులుగా ఉన్నారు. భరతశత్రుఘ్నులను, మంత్రులను, తల్లులను జూచి, నాకు క్షణమొక యుగముగా తోచుచున్నది. (శ్రీరామచంద్రుడు తన క్లేశములకు విచారపడుట లేదు. అతడు తన ఆత్మీయులకై పరితపించుచున్నాడు. కావున వారు క్షణమైన అక్కడ ఉండుట ఉచితముగాదని భావించుచున్నాడు) కనుక మీరు అందఱును సపరివారముగా అయోధ్యకు చేరుటయుక్తమని నా ప్రార్థన. మీరు ఇక్కడ, తండ్రి స్వర్గములో, మఱి అయోధ్య శూన్యమైనది గదా! ఈ విషయమున నా సాహసమును మన్నించి, మీకు ఉచితమనిపించిన రీతిగా చేయుడు." (చౌ॥ 1-4)

దో- ధర్మ సేతు కరునాయతన, కస న కహహు అస రామ ।
లోగ దుఖిత దిన దుఇ దరస, దేఖి లహహుఁ విశ్రామ ॥ 248 ॥

గురువు గారు ఇట్లు పలికిరి "రామా! నీవు ధర్మమునకు వంతెనవంటి వాడవు. కరుణాధాముడవు. నీవు ఇట్లు పలుకుటలో ఆశ్చర్యము లేదు. ప్రజలు దుఃఖితులైనను నీ దర్శనభాగ్యముచే వారిని కొన్ని దినములు ఇచట సుఖశాంతులతో ఉండనిమ్ము. (దో॥ 248)

చౌ- రామ బచన సుని సభయ సమాజా । జను జలనిధి మహుఁ బికల జహాజా ॥
సుని గుర గిరా సుమంగల మూలా । భయఉ మనహుఁ మారుత అనుకూలా ॥ 1 ॥
పావన పయ తిహుఁ కాల నహాహీఁ । జో బిలోకి అఘ ఓఘ నసాహీఁ ॥
మంగలమూరతి లోచన భరి భరి । నిరఖహిఁ హరషి దండవత కరి కరి ॥ 2 ॥
రామ సైల బన దేఖన జాహీఁ । జహఁ సుఖ సకల సకల దుఖ నాహీఁ ॥
ఝరనా ఝరహిఁ సుధాసమ బారీ । త్రిబిధ తాపహర త్రిబిధ బయారీ ॥ 3 ॥
బిటప బేలి తృన అగనిత జాతీ । ఫల ప్రసూన పల్లవ బహు భాఁతీ ॥
సుందర సిలా సుఖద తరు ఛాహీఁ । జాఇ బరని బన ఛబి కెహి పాహీఁ ॥ 4 ॥

పైన చెప్పబడిన శ్రీరామునివచనములను విని ప్రజలందఱును మొదట భయపడిరి. సముద్రముమధ్యలో నావ మునిగిపోవుచున్నట్లు వారు భావించిరి. కాని పిదప వసిష్ఠుని మంగళకరవచనములను విని, నావను తీరమునకు చేర్చు అనుకూలవాయువులు వీచినంత హాయిని అనుభవించిరి. వారు ప్రతిదినము సకలపాపహారిణియైన

పయస్వినీ(మందాకినీ) నదియందు మూడేసి సార్లు స్నానమాచరించుచుండిరి. మంగళమూర్తియైన శ్రీరామచంద్రునకు దండప్రణామములొనర్చుచు, నేత్రానందకరముగా ఆయనను దర్శించుకొనుచుండిరి. అయోధ్యావాసులందఱును శ్రీరాముడున్న చిత్రకూటమునందలి కామదగిరి పర్వతమును, వనములను చూచివచ్చుచుండిరి. అచట అన్ని సుఖములును గలవు. దుఃఖమను మాటయే లేదు. అక్కడి సెలయేర్లు, అమృతజలములతో ప్రవహించుచుండెను. శీతలమందసుగంధపవనములు వారి దైహిక, దైవిక, భౌతిక తాపత్రయములను హరించివేయుచుండెను. వృక్షములు, లతలు, తృణములు, వివిధ ఫల పుష్పములు, పల్లవములు సమృద్ధిగానుండెను. సుందరశిలలు, వృక్షచ్ఛాయలు సుఖదాయకములై యుండెను. ఆ వన శోభలను వర్ణించుట కెవరితరము. (చౌ॥ 1-4)

దో- సరని సరోరుహ జల బిహగ, కూజత గుంజత భృంగ ।
బైర బిగత బిహరత బిపిన, మృగ బిహంగ బహురంగ ॥ 249 ॥

సరోవరములయందు కమలములు వికసించుచుండెను. జలపక్షులకూజితములు, తుమ్మెదల ఝుంకారములు, చిత్రవిచిత్రములైన పక్షులకిలకిలారావములు ఆహ్లాదకరముగా నుండెను. పశుపక్ష్యాదులు వైరములు మాని యథేచ్ఛగా విహరించుచుండెను. (దో॥ 249)

అయోధ్యావాసులకు కోలుల భిల్లుల ఆతిథ్యము

చౌ- కోల కిరాత భిల్ల బనబాసీ । మధు సుచి సుందర స్వాదు సుధా సీ ॥
భరి భరి పరన పుటీఀ రచి రూరీ । కంద మూల ఫల అంకుర జూరీ ॥ 1 ॥
సబహి దేహిఀ కరి బినయ ప్రనామా । కహి కహి స్వాద భేద గున నామా ॥
దేహిఀ లోగ బహు మోల న లేహీఀ । ఫేరత రామ దోహాఈ దేహీఀ ॥ 2 ॥
కహహిఀ సనేహ మగన మృదు బానీ । మానత సాధు పేమ పహిచానీ ॥
తుమ్హ సుకృతీ హమ నీచ నిషాదా । పావా దరసను రామ ప్రసాదా ॥ 3 ॥
హమహి అగమ అతి దరసు తుమ్హారా । జస మరు ధరని దేవధుని ధారా ॥
రామ కృపాల నిషాద నెవాజా । పరిజన ప్రజఉ చహిఅ జస రాజా ॥ 4 ॥

కోలులు, కిరాతులు, భిల్లులు మొదలగు ఆటవికులు స్వచ్ఛమైన అమృతతుల్య మధువులను చక్కని దొన్నెలలో తెచ్చియిచ్చుచుండిరి. అట్లే కందమూలఫలములను దెచ్చి, వినయముతో సమర్పించి, వాటి రుచులను, గుణ విశేషములను గూర్చి అందటికిని వివరించు చుండిరి. ప్రజలు వాటికి మూల్యమును చెల్లింపబోగా వారు స్వీకరింపకుండిరి. "మూల్యము గ్రహింపనిచో మేము వీటిని స్వీకరింపము." అని పలుకుచు ప్రజలువాటిని తిరిగి ఇచ్చి వేయుచుండిరి. అప్పుడు వనవాసులు "వీటిని మీరు తిరిగిఇచ్చినచో రామునిపై ఆన" అని అనుచుండిరి. "ప్రేమతో మేము ఇచ్చిన దానిని సాధు జనులు అంగీకరించెదరు. (మీరు సాధు పురుషులు. మేము ప్రేమతో ఇచ్చిన దానికి ధర కట్టినను లేదా తిరిగి ఇచ్చినను మా ప్రేమను అవమానపఱచినట్లే) మీ వంటి పుణ్యాత్ములెక్కడ? మావంటి

అల్పులెక్కడ? శ్రీరాముని కృపవలననే మాకు మీ దర్శనభాగ్యము గలినది. మరుభూములకు గంగానదివలె మాకు మీ దర్శనము అతి దుర్లభము. కృపాళువైన శ్రీరామునకు నిషాదునిపై ఎంత కృప? రాజు వలెనే అతని కుటుంబము, ప్రజలు కూడా ఉండవలెను. అనగా మీరును మాపై కృపజూప వలెను. (చౌ॥ 1-4)

దో- యహ జియఁ జాని సఁకోచు తజి, కరిఅ ఛోహు లఖి నేహు ।
హమహి కృతారథ కరన లగి, ఫల తృన అంకుర లేహు॥ 250 ॥

కావున మనస్సులలో సంకోచమును వదలి, మా ప్రేమను ఆదరించి, దయచేసి, మేమిచ్చిన కందమూలఫలములను, అంకురములను గ్రహించి, మమ్ము కృతార్థులనుగా జేయుడు. (దో॥ 250)

చౌ- తుమ్హ ప్రియ పాహునె బన పగు ధారే । సేవా జోగు న భాగ హమారే ॥
దేబ కాహ హమ తుమ్హహి గొసాఁఈ । ఈఁధను పాత కిరాత మితాఈ ॥ 1 ॥
యహ హమారి అతి బడి సెవకాఈ । లేహిఁ న బాసన బసన చొరాఈ ॥
హమ జడ జీవ జీవ గన ఘాతీ । కుటిల కుచాలీ కుమతి కుజాతీ ॥ 2 ॥
పాప కరత నిసి బాసర జాహీఁ । నహిఁ పట కటి నహిఁ పేట అఘాహీఁ ॥
సపనెహుఁ ధరమబుద్ధి కస కాఊ । యహ రఘునందన దరస ప్రభాఊ ॥ 3 ॥
జబ తేఁ ప్రభు పద పదుమ నిహారే । మిటే దుసహ దుఖ దోష హమారే ॥
బచన సునత పురజన అనురాగే । తిన్హ కే భాగ సరాహన లాగే ॥ 4 ॥

పవిత్రులైన మీరు మావనములకు అతిథులుగా వచ్చితిరి. సామాన్యముగా మీకు సేవచేయు భాగ్యము, యోగ్యతలు మాకు లేవు. స్వామీ! మీకు మేము ఏమి ఈయగలము? అటవికుల మైత్రి ఇంధనములు(కట్టెలు) పత్రములకే(ఆకులవఱకే) పరిమితము. మేము మీ వస్త్రములను, పాత్రలను దొంగలింపకుండటయే మావలన మీకు లభించు గొప్ప సేవ. మేము పామరులము. జీవహింస చేయువారము. కుటిలురము, దుష్టబుద్ధులము, నిమ్నజాతుల వారము మా జీవితములు రేయింబవళ్ళు పాపకార్యములను చేయుటలోనే గడిచిపోవుచున్నవి. ఐనను ఒంటిపై బట్ట, తినుటకు తిండి కఱవైనవి. కావున కలలోనైనను ధర్మబుద్ధి యెట్లు కలుగును? ఇదియంతయును శ్రీరామచంద్రునిదర్శనప్రభావమే. ప్రభువుయొక్క పాదపద్మములను దర్శించినప్పుడే మా దుఃఖములును, దోషములును తొలగిపోయినవి"- వనవాసుల వచనములను విని, అయోధ్య వాసులు ప్రేమమగ్నులై వారి భాగ్యమును ప్రశంసించిరి. (చౌ॥ 1-4)

ఛం- లాగే సరాహన భాగ సబ అనురాగ బచన సునావహీఁ ।
బోలని మిలని సియ రామ చరన సనేహు లఖి సుఖు పావహీఁ ॥
నర నారి నిదరహిఁ నేహు నిజ సుని కోల భిల్లని కీ గిరా ।
తులసీ కృపా రఘుబంసమని కీ లోహ లై లౌకా తిరా ॥

అందఱును వారి భాగ్యమును ప్రశంసించిరి, అనురాగ వచనములను పలికిరి. వారి మాటల తీరును, వ్యవహార సరళిని, శ్రీ సీతారాములపై వారికి గల భక్తి శ్రద్ధలను జూచి ఎల్లరును ఆనందించిరి. ఆ కోలుల, భిల్లులమాటలను విన్నతరువాత స్త్రీ, పురుషులందఱును సీతారాములపై తమకుగలప్రేమ అత్యల్పమని భావించిరి. తులసీదాసు చెప్పుచున్నాడు రఘువంశమణియైన శ్రీరామచంద్రునికృపాప్రభావమున ఇనుము తనపై లావుతుంబను మోయుచున్నది. ఇనుము సహజముగా నీటిలో తాను మునుగును, తనను ఆశ్రయించిన వారిని గూడ ముంచును. కాని లావుతుంబ (ఎండు సొఱకాయ) నీటిలో తాను తేలుచుండును, తనను ఆశ్రయించిన వారిని గూడ నీటిపైన తేలియుండునట్లుగా జేయును. (ఛంద్)

[ఆటవికులైన భిల్లులు, కోలులు ఇనుమువంటివారు. నాగరికులైన అయోధ్యావాసులు లావుతుంబ (ఎండు సొరకాయ) వంటివారు భిల్లులు, కోలులు భక్తితో నిరంతరము రాముని సేవించుచు రామానుగ్రహమునకు పాత్రులగుచుండిరి. రామభక్తి తత్పరులైన (ఇనుమువంటి) భిల్లుల కోలుల రామభక్తి నేడు లావుతుంబ (ఎండు సొరకాయ)వంటి అయోధ్యా వాసులకు ఆదర్శప్రాయమైనది. రామభక్తులు తాము తరింతురు. ఇతరులను తరింపజేయుదురు.]

సో- బిహరహిఀ బన చహు ఓర, ప్రతిదిన ప్రముదిత లోగ సబ ।
జల జ్యోఀ దాదుర మోర, భఏ పీన పావస ప్రథమ ॥ 251 ॥

గ్రీష్మతపముచే విలవిలలాడుచున్న కప్పలు, నెమళ్లు తొలకరి వానలతో ఆనందముగా ఎగిరెగిరి, గంతులు వేయును, నాట్యములాడును. అట్లే శ్రీరామవిరహతాపమున శుష్కించిన అయోధ్యావాసులు చిత్రకూటమున శ్రీరామ ప్రేమవర్షమున తడిసి, ఆనందముతో వనమున నలుదెసల విహరించుచుండిరి. (సో॥ 251)

చౌ- పురనర నారి మగన అతి ప్రీతీ । బాసర జాహిఀ పలక సమ బీతీ ॥
సీయ సాసు ప్రతి బేష బనాఈ । సాదర కరఇ సరిస సెవకాఈ ॥ 1 ॥
లఖా న మరము రామ బిను కాహూఀ । మాయా సబ సియ మాయా మాహూఀ ॥
సీయఀ సాసు సేవా బస కీన్హీఀ । తిన్హ లహి సుఖ సిఖ ఆసిష దీన్హీఀ ॥ 2 ॥
లఖి సియ సహిత సరల దౌఉ భాఈ । కుటిల రాని పఛితాని అఘాఈ ॥
అవని జమహి జాచతి కైకేఈ । మహి న బీచు బిధి మీచు న దేఈ ॥ 3 ॥
లోకహుఀ బేద బిదిత కబి కహహీఀ । రామ బిముఖ థలు నరక న లహహీఀ ॥
యహు సంసఉ సబ కే మన మాహీఀ । రామ గవను బిధి అవధ కి నాహీఀ ॥ 4 ॥

అయోధ్యావాసులైన స్త్రీ పురుషులు అత్యంత ప్రేమమగ్నులై దినమొక క్షణముగా గడుపుచుండిరి. సీతాదేవి తన అత్తలందఱికిని ఒక్కొక్కరికి ఒక్కొక్క రూపములో సాదరముగా సేవలు చేయుచుండెను. ఈ రహస్యము శ్రీరామునకు దప్ప ఇతరులకెవ్వరికిని దెలియదు. ఏలనన సీతాదేవి పరాశక్తి, మాయా స్వరూపిణి. ఆమె తన సేవల

ద్వారా అత్తగార్లను సంతృప్తి పఱచెను. వారు ఆమెకు ఉపదేశములను, ఆశీస్సులను ఇచ్చిరి. సీతారామలక్ష్మణుల శాంత స్వభావములను జూచి, కుటిల స్వభావురాలైన కైకేయి మిక్కిలి పశ్చాత్తాపపడెను. "ఈ భూమిపగిలి, నన్నేల కబళింపదు? విధాత ఏల నాకు చావును ప్రసాదింపడు?" అని ఆమె పృథ్విని, యముని ప్రార్థించు చుండెను. "శ్రీరామునకు విముఖులైన వారికి నరకములోగూడ స్థానము ఉండదు"- అని వేదములలో ప్రస్తావింపబడిన మాట లోకవిదితము. శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చునా? రాడా? అని ప్రతివ్యక్తిమనస్సులో సందేహము కలుగుచుండెను. (చౌ॥ 1-4)

దో- నిసి న నీద నహిఀ భూఖ దిన, భరతు బికల సుచి సోచ ।
నీచ కీచ బిచ మగన జస, మీనహి సలిల సఀకోచ ॥ 252 ॥

భరతుడు ఆకలి దప్పులను మఱచెను. అతనికి రాత్రులయందును నిద్రపట్టుట లేదు. కొద్దిగా నీరున్నమడుగులో బురదలోనున్న చేపవలె భరతుడు మిగుల విలవిలలాడు చుండెను. (దో॥ 252)

చౌ- కీన్హి మాతు మిస కాల కుచాలీ । ఈతి భీతి జస పాకత సాలీ ॥
కెహి బిధి హోఇ రామ అభిషేకూ । మొహి అవకలత ఉపాఉ న ఏకూ ॥ 1 ॥
అవసి ఫిరహిఀ గుర ఆయసు మానీ । ముని పుని కహబ రామ రుచి జానీ ॥
మాతు కహేహుఀ బహురహిఀ రఘురాఊ । రామ జనని హఠ కరబి కి కాఊ ॥ 2 ॥
మొహి అనుచర కర కేతిక బాతా । తెహి మహఀ కుసమఉ బామ బిధాతా ॥
జౌఀ హఠ కరఉఀ త నిపట కుకరమూ । హరగిరి తేఀ గురు సేవక ధరమూ ॥ 3 ॥
ఏకఉ జుగుతి న మన ఠహరానీ । సోచత భరతహి రైని బిహానీ ॥
ప్రాత నహాఇ ప్రభుహి సిర నాఈ । బైఠత పఠఏ రిషయఀ బోలాఈ ॥ 4 ॥

భరతుడు ఆలోచింపసాగెను. "బాగుగా పండి, కోతకువచ్చిన పంట ఈతిబాధలవలన చేతికి అందక, పాడైపోయినట్లు రాముడు రాజ్యాభిషిక్తుడగు సమయమున సర్వమూ భగ్నమైనది. తల్లినెపమున విధికుతంత్రమును పన్నెను. ఇక శ్రీరామచంద్రుని పట్టాభిషేకము జరుగుటయెట్లు? నాకు ఏ ఉపాయమూ తోచుట లేదు. గురువు గారి ఆజ్ఞ మేరకు శ్రీరాముడు తప్పక తిరిగిరాగలడు. కాని వసిష్ఠ మహాముని శ్రీరామచంద్రుని మనస్సును గుర్తించియే తగిన విధముగా వచించును. కౌసల్యామాత చెప్పినచో శ్రీరఘునాథుడు మఱలి రాగలడు. కాని ఆమె శ్రీరామునిగన్నతల్లి, ఆయనను బలవంతము చేయునా? నేను అతని దాసుడను, లెక్కలోనికే రాను. నాకు కాలముగూడ అనుకూలము గాలేదు. విధాతయు ప్రతికూలముగా ఉన్నాడు. అనాలోచనతో నేను పట్టుబట్టినచో అది అధర్మమే యగును. ఏలనన సేవకుని ధర్మము కైలాసపర్వతముకంటెను గురుతరము." ఇంతకును అతనికి ఏ ఉపాయమూ తట్టలేదు. భరతుడు ఇట్లు ఆలోచించుచుండగానే తెల్లవారెను. ప్రాతఃకాలమున భరతుడు స్నానాదికములను ముగించుకొని, శ్రీరామచంద్రునకు శిరసా ప్రణమిల్లి, కూర్చొనియుండగా వసిష్ఠుడు అతనిని పిలువనంపెను. (చౌ॥ 1-4)

వసిష్ఠ భరతుల సమాలోచనలు

దో- గుర పద కమల ప్రనాము కరి, బైఠే ఆయసు పాఇ।
బిప్ర మహాజన సచివ సబ, జురే సభాసద ఆఇ ॥ 253 ॥

గురువుగారిపాదపద్మములకు ప్రణమిల్లి, ఆయన ఆజ్ఞను బడసి భరతుడు కూర్చుండెను. అదే సమయమున విప్రులు, మహాజనులు, మంత్రులు సభా సదులందఱును అచట సమావేశమైరి. (దో॥ 253)

చౌ- బోలే మునిబరు సమయ సమానా। సునహు సభాసద భరత సుజానా ॥
ధరమ ధురీన భానుకుల భానూ। రాజా రాము స్వబస భగవానూ ॥ 1 ॥
సత్యసంధ పాలక శ్రుతి సేతూ। రామ జనము జగ మంగల హేతూ ॥
గుర పితు మాతు బచన అనుసారీ। ఖల దలు దలన దేవ హితకారీ ॥ 2 ॥
నీతి ప్రీతి పరమారథ స్వారథు। కోఉ న రామ సమ జాన జథారథు ॥
బిధి హరి హరు ససి రబి దిసిపాలా। మాయా జీవ కరమ కులి కాలా ॥ 3 ॥
అహిప మహిప జహఁ లగి ప్రభుతాఈ। జోగ సిద్ధి నిగమాగమ గాఈ ॥
కరి బిచార జియఁ దేఖహు నీకేఁ। రామ రజాఇ సీస సబ హీ కేఁ ॥ 4 ॥

మునిశ్రేష్ఠుడైన వసిష్ఠుడు సందర్భానుసారముగా ఇట్లు పలికెను. "భరతా! సభాసదులారా! వినుడు శ్రీరామచంద్రుడు సర్వస్వతంత్రుడు ధర్మపరిరక్షకుడు. భగవంతుడు. సూర్యవంశమునకే సూర్యుడు. ఆయన సత్యసంధుడు, వేదమర్యాదలను కాపాడెడివాడు. శ్రీరామునిఅవతారము జగత్కల్యాణమునకై జరిగినది. ఆయన గురువులఆజ్ఞను, తలిదండ్రుల మాటను మీఱడు. దుష్టులను హతమార్చును, దేవతలను రక్షించును, నీతి, ప్రీతి, స్వార్థము, పరమార్థము అను వాటి యథార్థములను రామునివలె ఎవ్వరును ఎఱుగరు. బ్రహ్మ విష్ణు మహేశ్వరులు, సూర్యచంద్రులు, దిక్పాలకులు, మాయా జీవకాల కర్మలు, సర్పరాజు, పృథ్వీపతి మొదలగు వారిలోను, ప్రభుత్వము, యోగ సిద్ధులు, వేదశాస్త్ర విషయములు మున్నగువాటిలోను శ్రీరాముని ఆజ్ఞయే విలసిల్లుచున్నది. శ్రీరాముడు సర్వలోకములకును ప్రభువు. (చౌ॥ 1-4)

దో- రాఖేఁ రామ రజాఇ రుఖ, హమ సబ కర హిత హోఇ।
సముఝి సయానే కరహు అబ, సబ మిలి సమ్మత సోఇ ॥ 254 ॥

కావున శ్రీరాముని ఆజ్ఞను పాలించుటలోను, మనోభీష్టములను గౌరవించుటలోను మనకు మేలుగలదు. ఈ తత్త్వ రహస్యమును ఎఱింగి యోగ్యులైన మీరు, మీకు సమ్మతమైన సూచనలను చేయుడు. (దో॥ 254)

చౌ- సబ కహుఁ సుఖద రామ అభిషేకూ। మంగల మోద మూల మగ ఏకూ ॥
కెహి బిధి అవధ చలహిఁ రఘురాఊ। కహహు సముఝి సోఇ కరిఅ ఉపాఊ ॥ 1 ॥

సబ సాదర సుని మునిబర బానీ । నయ పరమారథ స్వారథ సానీ ॥
ఉతరు న ఆవ లోగ భఏ భోరే । తబ సిరు నాఇ భరత కర జోరే ॥ 2 ॥
భానుబంస భఏ భూప ఘనేరే । అధిక ఏక తేఁ ఏక బడేరే ॥
జనమ హేతు సబ కహఁ పితు మాతా। కరమ సుభాసుభ దేఇ బిధాతా ॥ 3 ॥
దలి దుఖ సజఇ సకల కల్యానా । అస అసీస రాఉరి జగు జానా ॥
సో గోసాఇఁ బిధి గతి జెహిఁ ఛేఁకీ । సకఇ కో టారి టేక జో టేకీ ॥ 4 ॥

శ్రీరాముని పట్టాభిషేకము అందఱికిని సుఖప్రదము. అదియే మంగళకరము, ఆనందదాయకము. శ్రీరామచంద్రుడు అయోధ్యకు మఱలివచ్చు మార్గమును ఆలోచింపుడు. అందఱును ఆలోచించి, సూచించిన ఉపాయమునే అనుసరింతము." నీతిని, పరమార్థమును, లోకహితమును గోరి, ముని పల్కిన వాక్యములను అందఱును ఆదరముతో వినిరి. కాని ఎవ్వరి నుండియు, ఎట్టి సమాధానమూ రాలేదు. అందఱును మూగనోము పట్టిరి. అప్పుడు భరతుడు ప్రణమిల్లి, అంజలి ఘటించి పల్కెను. "సూర్యవంశమున పెక్కుమంది రాజులు ఉద్భవించిరి. వారు ఒకరికంటె మఱియొకరు గొప్పవారు. వారి జన్మలకు కారకులు తల్లిదండ్రులు. కాని వారి శుభాశుభకర్మ ఫలములను విధాత పంచియిచ్చును. ఐనను మీ ఆశీర్వచనము సమస్త దుఃఖములను రూపుమాపి, శుభములను చేకూర్చును. ఇది లోకవిదితము. స్వామీ! విధాతనిర్ణయమును మార్చగల వారు మీరొక్కరే. మీ నిర్ణయమును ఎవ్వరునూ త్రోసిపుచ్చలేరు. (చౌ॥ 1-4)

దో- బూఝిఅ మోహి ఉపాఉ అబ, సో సబ మోర అభాగు ।
సుని సనేహమయ బచన గుర, ఉర ఉమగా అనురాగు ॥ 255 ॥

"ఐననూ మీరే మా అభిప్రాయమును అడుగుచున్నారు. ఇది నా దురదృష్టము" భరతుని వినమ్రవచనములను విని, వసిష్ఠుని హృదయమున ప్రేమ పొంగిపొరలెను. (దో॥ 255)

చౌ- తాత బాత ఫురి రామ కృపాహీఁ । రామ బిముఖ సిధి సపనెహుఁ నాహీఁ ॥
సకుచఉఁ తాత కహత ఎక బాతా । అరధ తజహిఁ బుధ సరబస జాతా ॥ 1 ॥
తుమ్హ కానన గవనహు దోఉ భాఈ । ఫేరిఅహిఁ లఖన సీయ రఘురాఈ ॥
సుని సుబచన హరషే దోఉ భ్రాతా । భే ప్రమోద పరిపూరన గాతా ॥ 2 ॥
మన ప్రసన్న తన తేజు బిరాజా । జను జియ రాఉ రాము భఏ రాజా ॥
బహుత లాభ లోగన్హ లఘు హానీ । సమ దుఖ సుఖ సబ రోవహిఁ రానీ ॥ 3 ॥
కహహిఁ భరతు ముని కహా సో కీన్హే । ఫలు జగ జీవన్హ అభిమత దీన్హే ॥
కానన కరఉఁ జనమ భరి బాసూ । ఎహిఁ తేఁ అధిక న మోర సుపాసూ ॥ 4 ॥

గురువు పలికెను. "నాయనా! నీ మాటలు సత్యమే. కాని దానికి శ్రీరామచంద్రుని కృపయే కారణము. శ్రీరామునియెడ విముఖతగలవానికి స్వప్నములోగూడ కార్యసిద్ధి గలుగదు. ఒక్క ఉపాయముతోచుచున్నది. దానిని చెప్పుటకు సంకోచముగానున్నది. సర్వస్వము నష్టపోవుచున్నప్పుడు బుద్ధిమంతులు సగమును త్యాగము చేయుటకు సిద్ధపడెదరు. కావున మీరు ఇద్దఱును (భరత శత్రుఘ్నులు) వనవాసము చేయుడు. సీతారామలక్ష్మణులను మఱల అయోధ్యకు రానిండు." ఈ మంచి, మాటలను విని, సోదరులిద్దఱును ఆనంద పరవశులైరి. వారి దేహములు హర్షపులకితములాయెను. వారి మనస్సులు ప్రసన్నములై, శరీరములు తేజోవంతములాయెను. దశరథుడు బ్రతికినట్లును, శ్రీరాముడు రాజైనంతగా సంతోషపడిరి. ఇందు హాని స్వల్పముగా లాభమధికముగా ఉన్నట్లు తోచెను. కాని రాణులకు మాత్రము సుఖదుఃఖములు సమానమనిపించెను. కావున వారు విలపింపసాగిరి. భరతుడు పలికెను. "మునీశ్వరుని ఆజ్ఞను నెఱవేర్చుటవలన జగత్తులోని సమస్త జీవుల మనోరథములీడేరును. పదునాలుగు సంవత్సరములేయేల? నేను జీవితాంతమూ వనవాసము చేయగలను. ఇంతకంటె నాకు ఆనందమును గూర్చునదియేమున్నది? (చౌ॥ 1-4)

దో- అంతరజామీ రాము సియ, తుమ్హ సరబగ్య సుజాన।
జౌఁ ఫుర కహహు త నాథ నిజ, కీజిఅ బచను ప్రవాన ॥ 256 ॥

శ్రీ సీతారాములిద్దఱును అంతర్యాములు. మీరు సర్వజ్ఞులు, జ్ఞానులు. మీరు ఈ మాటలను హృదయ పూర్వకముగా చెప్పుచున్నచో స్వామీ! ఈ ప్రతిపాదనను మార్పబోమని నిశ్చయముగా పలుకుడు." (దో॥ 256)

చౌ- భరత బచన సుని దేఖి సనేహూ । సభా సహిత ముని భఏ బిదేహూ ॥
భరత మహా మహిమా జలరాసీ । ముని మతి ఠాఢి తీర అబలా సీ ॥ 1 ॥
గా చహ పార జతను హియఁ హేరా । పావతి నావ న బోహితు బేరా ॥
ఔరు కరిహి కో భరత బడాఈ । సరసీ సీపి కి సింధు సమాఈ ॥ 2 ॥
భరతు మునిహి మన భీతర భాఏ । సహిత సమాజ రామ పహిఁ ఆఏ ॥
ప్రభు ప్రనాము కరి దీన్హ సుఆసను । బైఠే సబ సుని ముని అనుసాసను ॥ 3 ॥
బోలే మునిబరు బచన బిచారీ । దేస కాల అవసర అనుహారీ ॥
సునహు రామ సరబగ్య సుజానా । ధరమ నీతి గున గ్యాన నిధానా ॥ 4 ॥

భరతుని పలుకులను విని, వసిష్ఠుడును, సభాసదులును అతని భక్తిని మెచ్చుకొని, పరమానంద భరితులైరి. భరతునిమహిమ ఒక మహాసముద్రమైనచో మునీశ్వరుని బుద్ధి ఆసాగరతీరమున నిలబడిన ఒక నిస్సహాయురాలైన స్త్రీతో సమానము. ఆమె ఆ మహిమా సముద్రమును దాటగోరెను. ఆమె అందులకై ఉపాయమును ఎంతగానో వెదకెను. కాని నావగాని, ఓడగాని, పడవగాని, లేక కనీసము ఒక ఊతగాని దొరక లేదు. భరతుని గొప్పదనమును ఎవరు గ్రహింపగలరు? సముద్రమును ఒక గుంటలోని ఆలిచిప్పలో ఇముడ్చగలమా? వసిష్ఠుని దృష్టిలో భరతుడు

అత్యంత మహిమాన్వితుడాయెను. ఆయన సపరివారముగా శ్రీరాముని కడకు వచ్చెను. శ్రీరామచంద్ర ప్రభువు ఆయనకు నమస్కరించి, సుఖాసీనుని గావించెను. ముని ఆజ్ఞతో అందఱును కూర్చొనిరి. పిదప దేశకాలసందర్భములకు తగినట్లు ముని వచించెను. "సర్వజ్ఞా! రామా! నీవు ధర్మనీతి, గుణ, జ్ఞానములకు నిధివి. వినుము. (చౌ॥ 1-4)

దో- సబ కే ఉర అంతర బసహు, జానహు భాఉ కుభాఉ ।
పురజన జననీ భరత హిత, హోఇ సో కహిఅ ఉపాఉ ॥ 257 ॥

నీవు అందఱి హృదయములలో అంతర్యామిగా ఉందువు. వారిమంచి చెడు భావములనుగూడ ఎఱుంగుదువు. పురవాసులకును, తల్లులకును, భరతునకును ఏది శుభ ప్రదమో ఆ ఉపాయమును తెల్పుము. (దో॥ 257)

చౌ- ఆరత కహహిఁ బిచారి న కాఊ । సూఝ జుఆరిహి ఆపన దాఊ ॥
సుని ముని బచన కహత రఘురాఊ । నాథ తుమ్హారెహి హాథ ఉపాఊ ॥ 1 ॥
సబ కర హిత రుఖ రాఉరి రాఖేఁ । ఆయసు కిఏఁ ముదిత ఫుర భాషేఁ ॥
ప్రథమ జో ఆయసు మో కహుఁ హోఈ । మాథేఁ మాని కరౌఁ సిఖ సోఈ ॥ 2 ॥
పుని జెహి కహఁ జస కహబ గొసాఈఁ । సో సబ భాఁతి ఘటిహి సెవకాఈఁ ॥
కహ ముని రామ సత్య తుమ్హ భాషా । భరత సనేహఁ బిచారు న రాఖా ॥ 3 ॥
తెహి తేఁ కహఉఁ బహోరి బహోరీ । భరత భగతి బస భఇ మతి మోరీ ॥
మోరేఁ జాన భరత రుచి రాఖీ । జో కీజిఅ సో సుభ సివ సాఖీ ॥ 4 ॥

ఆర్తులైనవారు ఎప్పుడును ఆలోచించి మాట్లాడరు. జూదరులు తమఎత్తుగడలనే చూతురు-" మునీశ్వరుని మాటలను విని, రఘునాథుడు పలికెను. " మునీశ్వరా! ఉపాయమును మీరే తెల్పవలెను. మీ కోరికను నెఱవేర్చుము. మీ ఆజ్ఞను పాలించుటలోనే అందఱికిని మేలుచేకూరును. మీ నిర్ణయమును నేను శిరసావహించెదను. ఓ గురువరా! ఎల్లరును మీ ఆజ్ఞనే తప్పక తలదాల్చెదరు." మునినుడివెను. రామా! నీవు సత్యము పలికితివి. భరతుని భక్తి ముందు నా స్వీయాలోచనకు చోటులేదు. కావున నా బుద్ధి భరతునిభక్తికి తలయొగ్గినది. భరతుడపేక్షించిన దానినే చేయుట మంచిదని నా అభిప్రాయము. శంకరుడే దీనికి సాక్షి. (చౌ॥ 1-4)

దో- భరత బినయ సాదర సునిఅ, కరిఅ బిచారు బహోరి ।
కరబ సాధుమత లోకమత, నృపనయ నిగమ నిచోరి ॥ 258 ॥

మొదట భరతుని అభ్యర్థనను సావధానముగా వినుడు. దానిని గూర్చి బాగుగా ఆలోచింపుడు. పిమ్మట లోక మర్యాదను, సజ్జనుల అభిప్రాయములను, రాజనీతిని, వేదోక్త విధిని వడపోసి, ఆ విధముగా నిర్ణయింపుడు. (దో॥ 258)